03-10Pg1exHMNWJQET:Layout 1 1/1/02 7:10 AM Page 1

ఆదివారం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజస్థాన్, కేరళ, గుజరాత్‌లో మహిళల ఆయుర్దాయం ఎక్కువ
5లో

కొంపముంచిన గూగుల్ మ్యాప్: ఇద్దరు డాక్టర్లు మృతి
శ్రీకాకుళం

fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

3-10-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 244, పేజీలు : 10+6 వెల : 6.50

# మెడిసిన్‌లో ఇద్దరికి నోబెల్



## 'కొవిడ్' వ్యాక్సిన్‌ల పరిశోధనలో విశిష్ట కృషి చేసిన హంగరీ, అమెరికా సైంటిస్టులకు ప్రపంచ పురస్కారం

## కాటలిన్ కరికో, డ్రూవెయిస్‌మన్‌కు నోబెల్

**స్టాక్‌హోం, అక్టోబరు 2:** వైద్య శాస్త్రంలో విశేష కృషి చేసినందుకు కాటలిన్ కరికో, డ్రూ వెయిస్‌మన్‌ను ఈ యేడాది అత్యంత ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారం -2023 వరించింది. న్యూక్లియోసైడ్ బేస్ మాడిఫికేషన్లలో వీరు చేసిన ఆవిష్కరణలు కొవిడ్-19ను ఎదుర్కొనేందుకు సమర్థవంతమైన ఎంఆర్ఎన్ఎ వ్యాక్సిన్ల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించినందుకు గాను వీరికి ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు ప్రకటించారు. ఈ మేరకు స్వీడన్‌లోని స్టాక్‌హోంలో ఉన్న కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్‌లోని నోబెల్ బృందం సోమవారం ప్రక టిం చింది. హంగేరికి చెందిన కాటలిన్ కరికో, అమెరికాకు చెంది
≫2



సోమవారం గాంధీజయంతి సందర్భంగా న్యూఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద మహాత్మునికి నివాళులర్పిస్తున్న ప్రధాని మోదీ

# మాజీ మంత్రి బండారు అరెస్టు

## ముఖ్యమంత్రిని దూషించిన కేసు

**అనకాపల్లి,అక్టోబర్ 2,ప్రభాతవార్త:** మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తిని గుంటూరు పోలీసులు అరెస్టు చేసారు. గాంధీ జయంతి రోజున ఉదయం నుంచి విశాఖపట్నంలో గల పరవాడలో బండారు సత్యనారాయణమూర్తి ఇంటి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సిఎం వైఎస్‌జగన్మోహనరెడ్డి, మంత్రి రోజాను అసభ్య పదజాలంతో దూషించారనే కేసులో గుంటూరు పోలీసులు బండారును అరెస్టు చేసి రెండు కేసులు నమోదు చేసారు. ఉదయం ఆయన ఇంటికి పోలీసులు చేరుకున్నారనే సమాచారం రాగానే టిడిపి నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున అక్కడికి చేరుకుని పోలీసులను నిలువరించారు. ఈక్రమంలో ఉదయం నుంచి ఉద్రిక్తలు నెలకొన్నాయి. అంతకుముందు మాజీ
≫2

# ప్రతి కార్మికునికి బీమా



## కార్మిక భద్రతా చర్యలు పాటించని పరిశ్రమలపై కఠిన చర్యలు

## ప్రమాదాల్లో మరణించిన వారికి రూ.50లక్షలు ఇచ్చేట్లుగా పారిశ్రామిక భద్రతా చట్టం: సిఎం జగన్

**విజయవాడ, అక్టోబరు2 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని వివిధ పరిశ్రమల్లో పని చేసే కార్మికులకు పూర్తి స్థాయి భద్రతను కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం కార్యచరణలోకి తీసుకుని వచ్చిన కార్మిక భద్రత చట్టం అమలు చేయని ఇండస్ట్రీస్‌పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ నిర్ణయించింది. అనేక సంస్కరణలతో అమలు చేస్తున్న సేఫ్టీ విధానాలను అనుసరించని పరిశ్రమలను సీజ్ చేయాలని నిర్ణయం తీసుకుంది. ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ఈ నిర్ణయాలను అమలు చేస్తోంది. ఇందుకు వీలుగా ప్రత్యేక కార్యచరణ చేపట్టింది. ప్రతి కార్మికునికి విధిగా బీమా సౌకర్యం కల్పించే దిశలో ఆదేశాలను ప్రభుత్వం జారీ చేసింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ప్రతి పరి శ్రమలో సేఫ్టీ మేథడ్స్‌ను అమలు చేస్తోంది. ఇప్పటికే అన్ని పరి శ్రమలో కచ్చితంగా కార్మిక భద్రతా చర్యలు పాటించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత ్వం కీలకాదేశాలు జారీ చేసింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత ్వ యంత్రాంగం ఈ చర్యలను చేపట్టింది. ఏపీ సమాచార, ప్రజాసంబంధాల విభాగం నుంచి లభించిన సమాచారాన్ని అనుసరించి కార్మిక సంక్షేమంపై సీఎం జగన్ అధికారులకు పలు సూచనలు చేస్తున్నారు. కార్మిక, పారిశ్రామిక విభాగాలకు చెందిన అధికార యంత్రాంగానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కీలక మార్గదర్శకాలు జారీ చేసారు. ఈ సందర్భంలో ఆయన రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లోని పరిశ్రమలపై నిరంతర పర్యవేక్షణను కార్మిక శాఖ చేపట్టాలన్నారు. ఇందుకు సంబంధించిన నివేదికలను జిల్లా కలెక్టర్లు, కార్మిక శాఖలో ఉన్నతాధికారులు రాబట్టుకోవాలన్నారు. అభివృద్ధి చెందిన పాశ్చాత్యదేశాల్లో కాంప్లియన్స్ నివేదికలు ఇవ్వకపోతే భారీ జరిమానాలు విధిస్తారన్నారు. ఇటు వంటి విధానం మనం తీసుకునే భద్రతా చర్యల్లో ఇది అంతర్భాగం కావాలన్నారు. పారిశ్రామిక ప్రమాదాలు బాధ్యులైన వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలన్నారు. ఎవరైనా ప్రమాదాల్లో మరణిస్తే రూ.50లక్షలు ఇచ్చే విధంగా పారిశ్రామిక భద్రతా చట్టంలో అంతర్భాగంగా రావాలన్నారు. ప్రమాదకర పరిశ్రమల పరిశీలనకు కమిటీలు ఏర్పాటు చేయాలనే ముఖ్యమంత్రి జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ప్రభుత్వ విభాగాలు కొనుగోలు చేసే వస్తుసేవల్లో కనీసం 25శాతం సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల నుంచి కొనుగోలు చేసే విధంగా ఆదేశాలు జారీ చేసామన్నారు. అందులోను నాలుగు శాతం ఎస్సీ, ఎస్టీ మహిళా యాజమాన్యాలు నిర్వహిస్తున్న సంస్థల నుంచి కొనుగోలు చేస్తామన్నారు. ఇలా చేసిన కొనుగోళ్లకు చెల్లింపులు ఎప్పటికప్పుడు జరుగుతాయని స్పష్టం చేసారు. పరిశ్రమల స్థాపన ద్వారా రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధితో పాటుగా, విస్తారంగా యువ తకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. పారిశ్రామికాభివృద్ధి దృక్ప థంతోనే విశాఖపట్టణంలో హైఎండ్ ఐటీ స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. నూతన పారి శ్రామిక విధానాన్ని ఉపాధి అవకాల కల్పన, ప్రాంతాల నడుమ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణాంశాలను దృష్టిలోఉంచుకుని రూపొందించాలన్నారు. ఇటీవల వివిధ పరిశ్రమల్లో చోటు చేసుకున్న
≫2



సోమవారం న్యూఢిల్లీలో నిరాహాదీక్షలో లోకేష్‌కు సంఘీభావం తెలిపిన ఎంపి రఘురామకృష్ణరాజు, పలువురు ప్రముఖులు

## చంద్రబాబు అరెస్టుపై రెండు తెలుగు రాష్ట్రాల్లో

# నిరసన దీక్షలు

## న్యూఢిల్లీలో 'సత్యమేవ జయతే' దీక్ష ప్రారంభించిన లోకేష్

## సంఘీభావం ప్రకటించిన ప్రముఖులు

## రాజమండ్రిలో భువనేశ్వరి, హైదరాబాద్‌లో బాలకృష్ణ సతీమణి

## వైఎస్సార్సీ ఎంపి రఘురామ కృష్ణంరాజు సంఘీభావం, దీక్షలో పాల్గొన్న ముఖ్యనేతలు

**అమరావతి, అక్టోబర్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి అరెస్ట్‌ను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు నిరాహార దీక్షలు నిర్వహించారు. చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి రాజమండ్రిలోను, బాలకృష్ణ సతీ మణి వసుంధర, ఎన్టీఆర్ కుమార్తె గారపాటి లోకేశ్వరి, చలసాని చాముండేశ్వరి, నారా రోహిత్ తల్లి ఇందిర, తారకరత్న సతీమణి అలేఖ్యరెడ్డి, కుమార్తె నిష్క, నందమూరి
≫2



రాజమహేంద్రవరంలో నిరసన దీక్షలో పాల్గొన్న నారా భువనేశ్వరి

# గాంధీ స్ఫూర్తితో కదులుతున్న 'జనసేన'



సోమవారం బందరులో మౌనదీక్షలో పవన్‌కల్యాణ్, నాదెండ్ల మనోహార్

## ప్రభుత్వ అరాచక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం

## బందరులో పవన్ కల్యాణ్ మౌనదీక్ష

**విజయవాడ,అక్టోబరు2,ప్రభాతవార్త ప్రతినిధి:** శాంతి, సహనాలతో ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చుననే మహాత్మగాంధీ స్ఫూర్తితోనే జనసేన ప్రజా వ్య తిరేక విధానాలపై ఉద్యమిస్తుందని ఆ పార్టీ వ్యవస్థాపకులు పవన్ కల్యాణ్ అన్నారు. తమ పార్టీ పోరాటం ఎప్పుడు వ్యక్తులపై కాదన్నారు. అరాచక విధానాలు, నిరంకుశ వ్యవస్థపై నేరుగా గాంధేయ మార్గంలో పోరాటం చేస్తున్నామన్నారు. వ్యక్తిగతంగా జగన్ అంటే నాకు ద్వేషం లేదు, ఆయన అనుసరిస్తున్న విధానాలపై అవినీతిపై తాము యుద్ధం చేస్తున్నామన్నారు. జగనే సరిగ్గా ఉంటే, రాష్ట్రంలో అభివృద్ధి సజావుగా జరిగితే తాను రోడ్ల మీద వచ్చేవాడిని కానని స్పష్టం చేసారు. కృష్ణా జిల్లాలో పవన్ కల్యాణ్ వారాహి విజయయాత్ర కొనసాగుతుంది. రెండవ రోజు ఈ యాత్రలో భాగంగా మచిలీపట్టణం సువర్ణ కల్యాణ మండపంలో గాంధీ జయంతి కార్యక్రమంలో ఆయన పాలొ ్గన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెండుగంటల పాటు పవన్ మౌనదీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ మచిలీపట్టణం జనసేన ఆధ్వర్యంలో జరుగుతున్న మహాత్ముని జయంతిలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. పోరాటాల, పౌరుషాల పురిటి గడ్డలో తనకు ఈ ఉత్సవాల్లో పాల్గొనే ఈ అవకాశం దక్కడం సంతోషంగా ఉందన్నారు. జనసేన ప్రభుత్వం వచ్చిన తరువాత మళ్ళీ బందరులో గాంధీజయంతిని జరుపుకుందామన్నారు. రాష్ట్రంలో జరుగుతున్నన దోపిడీ, అవినీతికి అడ్డుకట్ట వేయాలన్నారు. జగన్‌పై నాకెందుకు వ్యక్తిగత శత్రుత్వం ఉంటుందన్నారు. ఆయన అనుసరిస్తున్న విధానాలను నిలదీస్తున్నానన్నారు. రాజకీయాల్లో అభిప్రాయ బేదాలు ఉండటం సహజమన్నారు. జగన్ మాదిరిగా కేసులు పెట్టి , జైళ్ళకు పంపే ఆలోచన సరికాదన్నారు. జగన్ ఆలోచనా, పాలన నిర్ణయాలను వ్యతిరేకిస్తున్నా అన్నారు. గ్రామ స్వరాజ్యాన్ని జగన్ ప్రభుత్వం చంపేసిందన్నారు.. రాజకీయాల్లో బురద పడుతుందని తెలుసునన్నారు. తాను వాటిని తట్టుకునే దిశలోనే ఆలోచన చేస్తానన్నారు. అటువంటి పరిస్ది ్థతులు ఇబ్బంది కలిగించినా, ముందుకు సాగుతానన్నారు. భారతీయ సనాతన ధర్మం చాలా గొప్పది, అన్ని ధర్మాలను, అన్ని మతాలను గుండెలో ్ల పెట్టుకుంది ఈ నెల అన్నారు. రఘుపతి రాఘవ రాజారామ్, ఈశ్వర్ అల్లా తేరేనామ్ అన్న జాతి పిత గీతంలో మన సంస్కృతి, నమ్మకం, మన ధర్మం స్పష్టంగా ఉన్నాయన్నారు. అన్ని ధర్మాలను కలిపేది సనాతన ధర్మం అన్నారు. శ్రీరాముని పాటను మహాత్మాగాంధీ మార్చి ఈశ్వర్ అల్లాతేరేనామ్
≫2

## చంద్రబాబు అరెస్టుకు నిరసన

# హైదరాబాద్‌లో ఎన్టీఆర్ కుటుంబ సభ్యుల దీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్2:** టిడిపి అధినేత చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్ట్ చేశారంటూ హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షలో ఎన్టీఆర్ కుమార్తె గారపాటి లోకేశ్వరి, నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర, గారపాటి శ్రీనివాస్, చలసాని చాముండేశ్వరి, నారా రోహిత్ తల్లి ఇందిర, తారకరత్న సతీమణి అలేఖ్యరెడ్డి, నందమూరి జయశ్రీ, సుధ, శిల్ప, దీక్షిత, రాహుల్, తారకరత్న కుమార్తె నిష్క తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌తో పాటు ఇతర ముఖ్యనేతలు, కార్యకర్తలు దీక్షకు కూర్చున్నారు. సాయంత్రం 5 గంటల వరకు టిడిపి నేతల దీక్ష కొన సాగనుంది. మరోవైపు ఎన్టీఆర్ ఘాట్‌లో
≫2

# మహాత్ముని స్ఫూర్తితో పల్లెల సమగ్రాభివృద్ధి

## గాంధీజీ ఆశించిన గ్రామ స్వరాజ్యాన్ని అమలు చేస్తున్నాం, శాస్త్రీజీ ఆశించినరీతిలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేస్తున్నాం: సిఎం జగన్

**విజయవాడ, అక్టోబర్2, ప్రభాతవార్త ప్రతినిధి :** జాతిపిత మహాత్మా గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో సమగ్ర గ్రామీణాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని ఆం ధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. గ్రామాల్లో నూతన సాంకేతిక విజ్ఞానాన్ని అందుబాటులోకకి తీసుకుని వచ్చామన్నారు. పల్లెలో ప్రతి సౌకర్యం ఇప్పుడు అందుబాటులోకి వచ్చిందన్నారు. విద్యా, వైద్యరంగాల్లో పల్లెలుకు మంచి సదుపాయాలు కల్పించామన్నారు. ఎటువంటి సంక్లిష్టమైన పరిస్థితులైనా శాంతియుతంగా, సహనంతో పరిష్కరించుకునే శక్తిని మనకు మహాత్మాగాంధీ అందించారని వ్యాఖ్యానించారు. ప్రజలంతా అభ్యున్నతి సాధించినప్పుడే మంచి సమాజ నిర్మాణం జరుగుతుందనే సందేశమిచ్చారన్నారు. మాటలకన్నా చేతలు ముఖ్యమన్న మహాత్ముని స్ఫూర్తితో ప్రజలంతా ముందుకు నడవాలనా ్నరు. జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రిల జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ ్యమంత్రి వై. యస్. జగన్మోహనరెడ్డి సోమవారం ఆయన క్యాంపు కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ గాంధీ కలలను సాకారం చేసే రీతిలో తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా గాంధీజీ ఆశించిన గ్రామీణ స్వరాజ్యస్థాపనకు కృషి చేస్తున్నామన్నారు. దేశ, జాతీయ ఆర్థిక పరిపుష్టికి వ్యవసాయరంగం దోహదం చేస్తుందన్నారు. ఆ వ్యవస్థ అభివృద్ధి చెందాలంటే రైతు క్షేమంగా ఉండాలని దివంగత ప్రధాని లాల్‌బహుదూర్‌శాస్త్రి ఆశించారన్నారు, ఆయనను ఆదర్శంగా తీసుకుని వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పులకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతు భరోసా కేంద్రాలు వ్యవసాయరంగంలో సంస్కరణలకు నాంది పలికాయన్నారు. ఆయన ఇచ్చిన నినాదం జైకిసాన్, జైజవాన్ చెవుల్లో మారుగాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యం తీసుకు వచ్చామని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన గ్రామసచివాలయ వ్యవస్థ, గ్రామ/వార్డు వాలంటరీ వ్యవస్థ అనుహ్య పాలనా మార్పులు తీసుకుని వచ్చిందన్నారు. వాలంటీర్ల వ్యవస్థ స్థాపించి అక్టోబర్ 2, గాంధీజయంతికి నాలుగేళ్ళు పూర్తయిందన్నారు. ప్రతి సచివాలయంలో 10మంది వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు అందుబాటులో ఉంటారన్నారు. సచివాలయాలు ద్వారా పూర్తి పౌరసేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఈ కార్యాలయాల్లో. అర్జీలు అందించిన 72గంటల్లో పూర్తయ్యే 10 సేవలను మొదట ఈ సచివాలయాల ద్వారా అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి సచివాలయాలను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించిన క్రమంలో అవినీతికి ఆస్కారం లేకుండా ఈ కార్యాలయాల ద్వారా సేవలు అందుతాయని విషయాన్ని అది . కారులు నిరూపిస్తున్నారు. ప్రతి గ్రామంలో, వార్డుల్లో జనభాను అనుసరించి సచివాలయాలను ఏర్పాటు చేయటం జరిగిందని వివరించారు. గ్రామాల రూపే రేఖలు మారుతున్నాయన్నారు. గ్రామాలనుంచి కూడా వర్క్ ఫ్రంను నిర్వహించుకునే అవకాశం తీసుకుని వచ్చామన్నారు. మంత్రి ఆదిమూలపు సురేష్, ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యక్రమాల పర్యవేక్షకుడు, ఎంఎల్‌సి తలశిల రఘురామ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఎన్ఐఎ సోదాలు

## మావోయిస్టు పార్టీకి నిధులు చేరవేస్తున్నారనే ఆరోపణలపై హక్కుల నేతల ఇళ్లలో తనిఖీలు

**హైదరాబాద్, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** మావోయిస్టు పార్టీ, ఆ పార్టీ నేతలకు నిధుల చేరవేస్తున్నారనే ఆరోపణలపై తెలుగు రాష్ట్రాలలో పౌరహక్కుల సంఘాల నేతలు, న్యాయవాదులు, మహిళా సంఘాల నేతల ఇళ్లపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) అధికారులు సోమవారం నాడు 60 చోట్ల సోదాలు నిర్వహించారు. సాయుధ పోలీసుల పహారా మధ్య ఈ తనిఖీలు జరగడం ఆయా ప్రాంతాలలో కలకలం రేపాయి. ఇంతకు ముందు ఎపిలో ఓ నర్సును మావోయిస్టు పార్టీలో బలవంతంగా చేర్పించారనే ఆరోపణలపై ఎన్ఐఎ అధికారులు ఏడాదిన్నర క్రితం పలుమార్లు ఎపి, తెలంగాణలో న్యాయవాదులు, హక్కుల సంఘాల నేతలు, మావోయిస్టు పార్టీ మాజీ సభ్యుల ఇళ్లలో సోదాలు జరపడం తెలిసిందే. ఈ సందర్భంగా కొందరిని ఎన్ఐఎ అధికారులు అప్పట్లో అరెస్టు చేశారు. ఆ ఘటనలు మరువక ముందే సోమవారం హైదరాబాద్, వరంగల్, నెల్లూరు, తిరుపతి, గుంటూరు, శ్రీకాకుళం, అనంతపురం, రాజమండ్రి సహా మరికొన్ని ప్రాంతాలలో ఉదయం ఆరుగంటల నుంచి ఎన్ఐఎ అధికారులు సోదాలు చేబట్టారు. హైదరాబాద్‌లో అమరుల బంధుమిత్రుల సంఘం నేత భవాని, న్యాయవాది సురేష్ ఇళ్లలో నాలుగు గంటల పాటు సోదాలు నిర్వహించారు. వరంగల్ లోని హంటర్ రోడ్డులో చైతన్య మహిళా మండలి సభ్యులు, అనిత, శాంతమ్మ ఇళ్లలో తనిఖీలు చేబట్టారు. ఈ సందర్భంగా సాయుధ
≫2

## తెలంగాణలో జనసేన

# 32 చోట్ల బరిలోకి!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్2:** వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నట్లు జనసేన పార్టీ ప్రకటించింది. ఈ మేరకు తెలంగాణలోని 32 నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్నట్లు ఆ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి వెల్లడించారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్ష నెరవేర్చడమే లక్ష్యంగా మహిళలు, యువతకు ప్రాధాన్యత కల్పిస్తూ వచ్చే ఎన్నికల్లో జనసేన పోటీ చేస్తున్నట్లు మహేందర్‌రెడ్డి తెలిపారు. పోటీ విషయమై ఐదురోజుల కిందట తమ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్
≫2



మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా సోమవారం న్యూఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము



సోమవారం లాల్‌బహుదూర్‌శాస్త్రి జయంతి సందర్భంగా లోక్‌సభలోని ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, మల్లిఖార్జున ఖర్గే తదితరులు

# మాజీ మంత్రి బండారు అరెస్టు

మంత్రి బండారుకు 41ఎ, 42బి కింద పోలీసులు నోటీసులు అందచేసారు. సత్యనారాయణమూర్తి తన ఇంటి తలుపులు తెరవలేదు. టిడిపి నేతలు వాగ్వాదానికి దిగడంతో తమకు ఇష్టం వచ్చిన రీతిలో వారిని చెదరగొట్టారు. చివరకు ఇంటి తలుపులు బద్దలుకొట్టి నోటీసులు అందచేసారు. 41ఎ, 41బి సెక్షన్ల కింద నోటీసులు అందచేసినట్టు పోలీసులు వెల్లడించారు.

**బండారుకు నారా లోకేష్ ఫోన్:** ఉద్రిక్తల వేళ బండారు సత్యనారాయణమూర్తికి టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారాలోకేశ్ ఢిల్లీ నుంచి ఫోన్‌చేసారు. ధైర్యంగా ఉండాలని, పోరాటాన్ని కొనసాగించాలని లోకేశ్ ఆయనకు చెప్పారు. అక్రమ కేసులు పెట్టే పోలీసులు భవిష్యత్లో ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని లోకేశ్ హెచ్చరించారు. వైఎస్ఆర్‌సిపి తొత్తుల్లా వ్యవహరించే ప్రతి అధికారి వివరాలు నమోదు చేయాలని బండారుసత్యనారాయణమూర్తికి లోకేష్ సూచించారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఎన్ఐఎ సోదాలు

పోలీసులు వారి ఇళ్ల బయట పహారా కాయగా పరిసర ప్రాంతాలలో ఎవరినీ రానివ్వలేదు. ఇదే సమయంలో ఎన్ఐఎ అధికారులు సోదాల సమయంలో కొన్ని పత్రాలతో పాటు మావోయిస్టు పార్టీకి సంబంధించిన సాహిత్యం, ఇంకొన్ని పత్రాలను జప్తు చేశారు. ఎపిలోని నెల్లూరులోని ఉస్మాన్ సాహెబ్‌పేటలో హక్కుల సంఘం నాయకుడు ఎల్లంకి వెంకటేశ్వర్లు, డాక్టర్ రాజారావు, తిరుపతిలోని క్రాంతి చైతన్య అనే హక్కుల సంఘం నాయకుడు ఇళ్లలో ఎన్ఐఎ అధికారులు తనిఖీలు చేబట్టారు. తిరుపతిలోని చిల్లకూరు మండలంలో కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కావలి బాలయ్య ఇంట్లో కూడా సోదాలు జరిగాయి. గతంలో బాంబు పేలుళ్ల కేసులో బాలయ్య కుమార్తె పద్మ, అల్లుడు శేఖర్ నిందిలుగా వున్నారు. దీంతో పాటు ప్రకాశం జిల్లా చీమకుర్తిలో కుల నిర్మూలన పోరాట సమితి నాయకుడు దుడ్డు వెంకట్రావు, సంత మాగులూరులో ఒరు శ్రీనివాసరావు, రాజమహేం ద్రవరంలో బొమ్మేరులో పౌరహక్కుల సంఘం నేత నాజర్, హార్లిక్స్ ఫ్యాక్టరీ ఉద్యోగి కోనాల లాజర్, శ్రీకాకుళం పట్టణంలో ప్రభుత్వ ఉపాధ్యా యుడు మిస్కా కృష్ణయ్య ఇంట్లోనూ సోదాలు జరిగాయి. దీంతో పాటు అనంతపురంలో ఉపాధ్యాయుడు శ్రీరాములు ఇంట్లోనూ ఎన్ఐఎ అధికారులు తనిఖీలు చేబట్టా రు. గుంటూరు జిల్లా కొండపాటూరులో తమలపాకుల సుబ్బారావు ఇంట్లోనూ సోదాలు జరిగాయి. సోదాల సందర్భంగా ఎన్ఐఎ అధికారులు న్యాయవాదులు, హక్కుల సంఘాల నేతలు, మహిళాసంఘాల నేతల ఇళ్లలో కొన్ని పత్రాలను జప్తు చేశారు. కొందరి వాంగ్మూలం తీసుకున్నట్లు సమాచారం. వీరంతా మావోయిస్టు పార్టీకి అనేక మార్గాలలో నిధులు చేరవేస్తున్నట్లు ఎన్ఐఎ అధికారులకు పత్రాలు లభించాయని తెలిసింది. దీనిపై విస్తృతంగా విచారించిన తరువాత ఈ తనిఖీలు చేబట్టినట్లు సమాచారం. కాగా ఈ తనఖీల తరువాత మరోదఫా సోదాలు వుండే వీలుందని తెలుస్తోంది. రెండవ దఫా తనిఖీల తరువాత కొందరిని అరెస్టుచేసే వీలుందని వార్తలు వినవస్తున్నాయి.

# తెలంగాణలో జనసేన 32 చోట్ల బరిలోకి!

నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. పార్టీ ఆవిర్భవించినప్పటి నుంచి తొమ్మిదేళ్లలో జనసేన పార్టీ తెలంగాణలో అంచెలంచెలుగా ఎదుగుతూ వస్తోందని మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. జిహెచ్ఎంసీ ఎన్నికల్లో బిజెపికి మద్దతు ప్రకటించి జనసేన పార్టీ తమ బలాన్ని చాటుకుందుని తెలిపారు. యితే ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. ఏ పార్టీతో పొత్తు ఉండదని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశంతో కలిసి వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు పవన్ కళ్యాణ్ ఇటీవలే ప్రకటించారు. అయితే తెలంగాణలో మాత్రం ఒంటిరిగానే పోటీ చేస్తామని పార్టీ తెలంగాణ ఉపాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి వెల్లడించారు. మూడు నెలల ముందు నుంచే 32 నియోజకవర్గాలకు బాధ్యులను నియమించి పార్టీ కార్యకలాపాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. జనసేన పోటీ చేస్తున్న స్థానాలు. జిహెచ్ఎంసీ పరిధిలోని మల్కాజిగిరి, కూకట్‌పల్లి, ఎల్బీనగర్, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి, పటాన్‌చెరు, సనత్‌నగర్, ఉప్పల్ నియోజకవర్గాలతో పాటు నాగర్‌కర్నూల్, వైరా, ఖమ్మం, మునుగోడు, కొత్తగూడెం, అశ్వారావుపేట, పాలకుర్తి, నర్సంపేట, స్టేషన్‌ఘన్‌పూర్, హుస్నాబాద్, వరంగల్ ఈస్ట్, ఖానాపూర్, మేడ్చల్, పాలేరు, ఇల్లెందు, మధిర నియోజకవర్గాల్లో జనసేన పోటీ చేయనున్నట్లు మహేందర్‌రెడ్డి ప్రకటించారు. ఆయా నియోజకవర్గాలకు సంబంధించిన అభ్యర్థులను త్వరలోనే ఖరారు చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఎన్నికల సమయానికి మార్పులంటే పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సూచిస్తారని తెలిపారు. త్వరలోనే తెలంగాణలో పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర ఉంటుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆ యాత్ర కృష్ణా జిల్లా అవనిగడ్డలో జరుగుతోంది.

# మెడిసిన్‌లో ఇద్దరికి నోబెల్

న డ్రూ వెయిస్‌మన్.. యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియాలో కలిసి పరిశోధనలు చేశారు. ఈ క్రమంలోనే ఎంఆర్ఎన్ఎ వ్యాక్సిన్లను కణాల్లోకి పంపినప్పుడు.. అవి ప్రతిచర్యను అడ్డుకోవడంతోపాటు, శరీరంలోని ప్రొటీన్ ఉత్పత్తిని పెంచుతాయని వీరు తమ పరిశోధనలో గుర్తించారు. దీనిపై 2005లో వీరు ఓ సిద్ధాంత పత్రాన్ని కూడా ప్రచురించారు. అప్పట్లో అది అంతగా గుర్తింపు పొందనప్పటికీ.. కొవిడ్ మహమ్మారి సమయంలో వ్యాక్సిన్ల అభివృద్ధిలో వీరి పరిశోధనలు కీలక పాత్ర పోషించాయి. వీరి పరిశోధనల కారణంగానే 2020 చివరలో రెండు ఎంఆర్ఎన్ఎ వ్యాక్సిన్లకు వైరస్ వ్యాప్తిని నిరోధించడమేకాక.. కోట్లాది మంది ప్రాణాలను కాపాడగలిగాయి అని నోబెల్ బృందం వెల్లడించింది.

వైద్య విభాగంతో మొదలైన నోబెల్ పురస్కారాల ప్రదానం వారంపాటు కొనసాగనుంది. మంగళ వారం భౌతికశాస్త్రం, బుధవారం రసాయన శాస్త్రం, గురువారం సాహిత్యం విభాగాల్లో గ్రహీతల పేర్లను ప్రకటిస్తారు. శుక్రవారం నాడు 2023 శాంతి బహుమతి, ఈ నెల 9న అర్థశాస్త్రంలో నోబెల్ పురస్కార గ్రహీతల పేర్లను వెల్లడిస్తారు.

**పెరిగిన నగదు బహుమతి:** నోబెల్ పురస్కారాల గ్రహీతలకు ఇచ్చే నగదు బహుమతిని ఈ యేడాది కొంత పెంచారు. గతేడాది గ్రహీతలకు 10 మిలియన్ల స్వీడిష్ క్రోనర్ల నగదు అందజేయగా.. ఈసారి దాన్ని 11 మిలియన్ల స్వీడిష్ క్రోనర్లకు పెంచారు. స్వీడిష్ కరెన్సీ విలువ పడిపోతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఈ పురస్కారాలను ఏ యేడాది డిసెంబరు 10న గ్రహీతలకు అందజేయనున్నారు. స్వీడన్‌కు చెందిన శాస్త్రవేత్త, ఇంజినీర్, వ్యాపారవేత్తగా పేరుగాంచిన ఆల్‌ఫ్రెడ్ నోబెల్ పేరిట ప్రపంచంలో వివిధ రంగాల్లో విశేష సేవలందించిన వారికి ఈ అవార్డును ప్రదానం చేస్తోన్న విషయం విదితమే. 1896లో ఆల్‌ఫ్రెడ్ నోబెల్ మరణించగా 1901 నుంచి ఆయన ట్రస్ట్ ద్వారా ఈ అవార్డులను యేటా ప్రదానం చేస్తున్నారు.

# గాంధీ స్ఫూర్తితో కదులుతున్న 'జనసేన'

అని జాతిపిత పాడితే మొత్తం దేశం అంగీకరించిందన్నారు. కులాల కుంపట్లు పెట్టి బాగుపడాలనుకునే వారికి చరిత్ర గట్టి బుద్ధి చెబుతుందన్నారు. బందరులోని ఆంధ్ర జాతీయ కళాశాల స్వరాజ్య నినాదాలు జోరందుకుంటున్న దశలో నిరి ్మంచారన్నారు. జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య, విశ్వనాథ సత్యనారాయణ, అడవి బాపిరాజు, నోరీ దత్తాత్రేయుడు, సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి అనేకమంది జాతిరత్నాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ కళాశాల ప్రభావితులన్నారు. ఇప్పుడు శిధిలావస్థకకు చేరుకుంటున్న నేషనల్ కాలేజీని అబివృద్ధి చేయాలన్నారు. ఇందుకు అందరి భాగస్వామ్య అవసరం అన్నారు. ప్రభుత్వం ఈ కళాశాలకు పూర్వ ప్రగతిని తీసుకుని వచ్చే దిశలో చర్యలు తీసుకోవాలన్నారు. బురద నుంచి కమలం ఎలా పూడుతుందో, ఏపీలో ఉన్న కలుషిత రాజకీయాల నుంచి నిస్వార్ధ రాజకీయాలకు చిహ్నంగా జనసేన అనే కమలం రావాలన్నారు. జనసేన ప్రజలకు స్వచ్ఛమైన రాజకీయాలతో ఉపశమనం ఇస్తుందన్నారు. రాష్ట్రంలో హక్కుల కోసం ఉద్యమిస్తే అణచివేయాలని చూస్తున్నారన్నారు. ఆ పరిస్థితి భవిష్యత్తులో ఉండదన్నారు. వచ్చే ఎన్నికలతో అరాచక శక్తులు అంతమవుతాయన్నారు. వచ్చే ఎన్నికల తరువాత రాష్ట్రంలో సీఎం జగన్ ప్రభుత్వం ఉండదన్నారు. మనం అన్ని పరిస్థితులను ఎదుర్కొనే స్థితిలో స్థిరంగా ఉండాలన్నారు. ప్రజలు జనసేన చెప్పింది నమ్ముతున్నారన్నారు. సీఎం జగన్ ప్రభుత్వ అవినీతిమయంగా మారిందన్నారు, మనం ఆయన పార్టీని సునాయాసంగా ఎదుర్కోగలమన్నారు. అయితే పకడ్బందిగా అడుగులు వేయాలన్నారు, పదేళ్ళగా మనం చేస్తున్న రాజకీయ పోరాటాన్ని ప్రజలు గుర్తిస్తున్నారన్నారు. మన చిత్తశుద్ధిని నమ్ముతున్నారన్నారు. అధికారం ముఖ్యంగా మనం ఉద్యమించడం లేదు. ప్రజలు అధికార పార్టీ ట్రిక్కులకు, జిమి ్మక్కులకు నష్టపోకుండా ప్రయత్నిస్తున్నామన్నారు. ప్రజలు మన వాదన వింటున్నారు. తొలి విడుత వారాహి యాత్ర సార్వత్రిక ఎన్నికల్లో గట్టి ముద్రవేస్తుందన్నారు. వారాహి యాత్ర కోసం పడిన కష్టం వృథా కాదన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన అధికార పార్టీ గట్టి ప్రతిఘటనను ఇస్తుందన్నారు.

మనంఎంత బలంగా ముందుకెళ్తే, రాష్ట్రానికి అంతమేలు జరుగుతుందన్నారు. జనసేన రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జ్ నాదెండ్ల మనోహర్, జనసేన ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ. మచిలీపట్టణం నియోజకవర్గం ఇన్‌చార్జ్ బండిరామకృష్ణ ఇతర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రెండుగంటల పాటు మౌనదీక్ష అనంతరం వారాహి విజయయాత్రను తిరిగి పవన్ కళ్యాణ్ కొనసాగించారు. ఆయన నాలుగవ విడుత రెండవ రోజు వారాహి విజయయాత్రకు మంచి స్పందన లభించింది. పలు కూడళ్ళు గ్రామాలో జనసేన, టీడీపీ కార్యకర్తలు ఆయనకు భారీ నీరాజనాలు పలికారు, వీరమహిళలు ఆయనకు హారతులు పట్టారు. ఆయా సభలో ఆయన వచ్చే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వం అడ్రసు గల్లంతవుతుందన్నారు. టీడీపీ-జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. వివిధ ప్రజాసంఘాలు, నిరుద్యోగ ఉపాధ్యాయుల నుంచి ఆయన వినతి పత్రాలు స్వీకరించారు.



సోమవారం హైదరాబాద్‌లో నిరసన దీక్షలో పాల్గొన్న ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు

# ప్రతి కార్మికునికి బీమా

పరిణామాలను అధ్యయనం చేసి ప్రభుత్వ పారిశ్రామిక విధానాన్ని అమలుచేయని పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది, ఆయా పరిశ్రమలను మూసివేయాల్సిన సందర్భాలో అక ్కడ పనిచేసే కార్మికులకు ప్రత్యామ్నయం కల్పించే దిశలో ప్రణాళికను రూపొందించాలని నిర్ణయించింది. పరిశ్రమలో చోటు చేసుకుంటున్న ప్రమాదాల విషయంలో అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ప్రమాదాలకు కారణాలను అన్వేషించాలన్నారు. ఎలాంటి పరిశ్రమలు ఏయే ప్రాంతాల్లో ఉన్నాయన్నదానిపై ఈ అట్లాస్‌లో వివరాలు పొందుపర్చాలన్నారు. కేటగిరి ప్రకారం ఎక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలన్న దానిపై ఈ అట్లాస్ ఉపకరించే విధంగా ఉండాలన్నారు. పరిశ్రమలు దాఖలు చేసే కాంప్లియన్స్ నివేదికలను ఏడాదికి రెండుసార్లు ఇచ్చేలా చూడాలన్నారు. వీటిపై ఎలాంటి చర్యలు తీసుకున్నామన్న అంశాన్ని సంబంధిత కంపెనీలు బోర్డులపై పెట్టాలన్నారు. కేవలం పరిశ్రమల్లోనే కాకుండా ఇండస్ట్రియల్ పార్కుల్లో కుడా నిబంధనలు అమలు చేయాల్సివుందన్నారు. ప్రమాదాల నివారణ, కార్మికులకు భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పలు సంస్కరణలను చేపట్టిందని ముఖ్యమంత్రి వైఎస్ జగనో ్మహనరెడ్డి స్పష్టం చేసారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన ప్రభుత్వం ఎంత గుణాత్మకంగా వ్యవహరిస్తోందో, అదే దిశలో కార్మికుల సంక్షే మం, భద్రత కోసం చర్యలు తీసుకుంటుందన్నారు. ఇండస్ట్రీయల్ పార్కులను వీటన్నింటిని సూచిస్తూ ఇండస్ట్రీయల్ అట్లాస్‌ను రూపొందించాలని నిర్ణయించాయమన్నారు. ఫ్యాక్టరీలపై బలమైన పర్యవేక్షణ యంత్రాంగం, థర్డ్ పార్టీ తనిఖీలు జరగాలన్నారు. పరిశ్రమల భద్రత, పర్యావరణ పరిరక్షణకు అమలు చేస్తున్న నిబంధనల పరిశీలనకు జిల్లా స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. అందుకు సంబంధించి ఉత్తర్వులను జారీ చేసినట్లు అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. జిల్లా స్థాయి కమిటీలు ఆయా పరిశ్రమలన్నింటిని మూడు నెలలలోపు తనిఖీ చేసి, నివేదికలను సమర్పించాల్సి ఉంటుంది. ప్రమాదకర పరిశ్రమలు, ఖనిజాలు, రసాయనాల నిల్వచేసి, తయారు చేసేవి, రక్షణ రంగానికి అవసరమైన పేలుడు పదార్థాల నిల్వ, తయారీ కర్మాగారాలు, ప్రమాదాలు జరగడానికి ఆస్కారమున్న రెడ్ కేటగిరిలో ఉండే పరిశ్రమలపై ఖచ్చితంగా జిల్లా స్థాయి కమిటీలు పర్యవేక్షణ నిర్వహించాల్సి ఉంటుందన్నారు.

# చంద్రబాబు అరెస్టుకు నిరసన

నందమూరి హరికృష్ణ కుమార్తె సుహాసిని దీక్ష చేపట్టారు. ఆమెతో పాటు కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. చంద్రబాబుపై పెట్టిన ఆక్రమ కేసులను ఎత్తివేయాలని ఈ సందర్భంగా కార్యకర్తలు డిమాండ్ చేశారు.' సైకో పోవాలి... సైకిల్ రావాలి' అంటూ నినాదాలు చేశారు.

# నాబార్డు రుణాల్లో 7వ స్థానంలో తెలంగాణ

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డు) రుణాలు తీసుకున్న రాష్ట్రాల్లో తెలంగాణ 7వ స్థానంలో నిలిచింది. దేశవ్యాప్తంగా రాష్ట్రాల్లో ఏ మేరకు రైతులకు బ్యాంకుల్లో అప్పులు ఉన్నాయో అనే వివరాలను నాబార్డు గణాంకాలు వెల్లడించాయి. ఈ రుణాల్లో ఆంధ్రప్రదేశ్‌ది రెండో స్థానం కాగా, తెలంగాణ 7వ స్థానంలో ఉంది.

## వారం - వర్జ్యం

తేది : 03-10-2023, మంగళవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, బహుళపక్షం
చవితి ఉ.6.12, కృత్తిక సా.6.03,
వ.ఉ.6.13-7.48, దు.ఉ.8.21-9.09,
2) రా.10.44-11.32
శుభసమయం - లేదు, హస్త కార్తె
రాహుకాలం - మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** సంతాన విషయమై దీర్ఘాలోచనలు సాగిస్తారు. ప్రయాణాలు సానుకూల పడతాయి.

**వృషభం :** మీ వ్యూహాలు ఫలిస్తాయి. ఎవరినీ లెక్క చేయకుండా మొండి వైఖరిని అవలంభిస్తారు.

**మిథునం :** గృహావసర ఖర్చులు అధికంగా ఉంటాయి. మీకు దక్కిన అధికారపత్రం ద్వారా లాభపడతారు.

**కర్కాటకం :** కుటుంబ సభ్యుల ప్రేమాభిమాలు మానసిక సంతోషానికి కారణం అవుతాయి.

**సింహం :** ఖర్చు పెట్టే ప్రతి రూపాయికి ఓ అర్థం ఉంటుంది. విదేశీ అవకాశాలు కలిసి వస్తాయి.

**కన్య :** మీ పై వచ్చిన నిందల బరువును దించుకోగలుగుతారు. ధనాదాయ మార్గాలు కలిసివస్తాయి.

**తుల :** సంఘంలో మీ స్థాయి గౌరవం పెంపొందుతాయి. కాంట్రాక్టులు, లాభిస్తాయి.

**వృశ్చికం :** మనస్సును కదిల్చి వేసే విధంగా కొన్ని సంఘటనలు చోటు చేసుకుంటాయి.

**ధనుస్సు :** వృత్తి, ఉద్యోగ వ్యాపారాలలో అధిక శ్రమను కలిగి ఉంటారు. వస్తులాభం.

**మకరం :** పెద్దగా అనుభవం లేని అంశాలపట్ల ఈ రోజు దృష్టిని సారిస్తారు. ధనలాభ సూచన.

**కుంభం :** కొత్తవారిని నమ్మి కీలకమైన బాధ్యతను వారికి అప్పగిస్తారు. వాహన యోగం.

**మీనం :** సర్వసాధారణమైన విషయాలకు భావోద్వేగం కలిగి ఉంటారు. పొదుపు అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# చంద్రబాబు అరెస్టుపై రెండు తెలుగు రాష్ట్రాల్లో నిరసన దీక్షలు

జయశ్రీ, సుధ శిల్ప, పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తదితరులు నిరాహార దీక్ష చేపట్టారు. తెదేపా జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం నిరాహారదీక్ష చేపట్టారు. న్యూఢిల్లీలోని లోథి రోడ్డులో ఏర్పాటుచేసిన శిబిరం వద్ద సోమవారం ఉదయం మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసిన లోకేష్' సత్యమేవ జయతే' పేరుతో దీక్ష ప్రారంభించారు.. ఎపి నుంచి తరలివచ్చి నాయకులు, కార్యకర్తలు సేవ్ డెమొక్రసీ, సేవ్‌ఆంధ్రప్రదేశ్ అంటూ నినాదాలతోహోరెత్తించారు. లోకేష్ చేపట్టిన దీక్షకు ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజెయు) జాతీయ అధ్యక్షుడు కె.శ్రీనివాసరెడ్డి, ఆంధ్రప్రదేశ్ మేధావుల సంఘం నాయకుడు చలసాని శ్రీనివాస్, పామర్రు మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సిపి నాయకుడు డివై దాస్, వివిధ రంగాల ప్రముఖులు సంఘీభావం తెలిపారు.. ఢిల్లీలో నివసిస్తున్న తెలుగు ప్రజలు, మహిళలు, యువత పెద్దఎత్తున నిరశన దీక్షలో పాల్గొనాననరు.. హిందూ, ముస్లీం, సంఘాల పెద్దలు, ఢిల్లీ తెలుగు పాస్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు దీక్షా శిబిరంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి సంఘీభావం తెలిపార. లోకేష్‌కు మద్దతుగా దీక్షలో ఎంపిలు కనకమేడల రవీంద్రకుమార్, కేశినేని నాని, రామ్మోహన్‌నాయుడు, రఘురామకృష్ణరాజు, మాజీఎంపి కంభంపాటి రామ్మోహన్‌రావు, మాజీ మంత్రి కొండ్రు మురళీ, మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, పార్టీ ముఖ్యనేతలు దామచర్ల సత్య, ముళ్లపూడి బాపిరాజు, దూండీ రాజేష్, భూమా జగత్ విఖ్యాతరెడ్డి, కురుబ సవిత, బ్రహ్మం చౌదరి, మన్నె శివనాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. వైసీపీ ఎంపి రఘురామకృష్ణంరాజు లోకేష్ నిరాహారదీక్షకు మద్దతు పలికారు. న్యూఢిల్లీలో నిరాహారదీక్షను విరమించిన తరువాత నారాలోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన సాగుతోందని విమర్శించారు. ప్రశ్నించిన వారిని కేసులు పెట్టి వేధిస్తున్నారని అన్నారు. స్కిల్ డెవలప్‌మెంటు వ్యవస్థను ప్రవేశపెట్టి లక్షలాది మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపినందుకు చంద్రబాబునాయుడిని అన్యాయంగా జగన్‌మోహన్‌రెడ్డి అరెస్ట్ చేసి జైలుకు పంపించారని అన్నారు. ఎపిలో సైకోలా వ్యహరిస్తున్న జగన్ ఫ్యాక్షన్ పాలన సాగిస్తూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాలరాసి, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 45ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఏ తప్పుచేయని చంద్రబాబును అక్రమ కేసులో ఇరికించి 23 రోజులుగా జైలులో నిర్బంధించారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు ఎమర్జెన్సీని తలపిస్తున్నాయని, జగన్ ప్రభుత్వ అరాచకపాలనకు నిరసనగా దీక్ష చేపట్టినట్టు తెలిపారు.

చంద్రబాబునాయుడు అహర్నిశలు శ్రమిస్తే ఎపీకి పెట్టుబడులు వచ్చాయని. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత పరిశ్రమలు తరలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏమీ లేని కేసులో చంద్రబాబుపై దొంగకేసులు పెట్టి జైలుకు పంపించారని అన్నారు. అరెస్ట్ నిరసనగా మోతమోగిద్దాం కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పార్టీ సానుభూతిపరులు, ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అమ్మ భువనేశ్వరి ఇచ్చిన పిలుపుమేరకు దీక్షలు చేశామని, దీనికి రెండు రాష్ట్రాలతో పాటు వివిధ ప్రాంతాల్లో దీక్షా శిబిరాలు విజయవంతంగా జరిగాయని అన్నారు. తనపై మూడు కేసులు నమోదు చేశారని, కొందరు వైసీపీ మంత్రులు తనను జైలుకు పంపిస్తామని చెబుతున్నారని చెప్పారు. ఎన్ని కేసులు పెట్టినా తగేది లేదని, పోరాటం సాగిస్తామని ఆయన అన్నారు.



సోమవారం మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి చిత్రపటాలవద్ద పూలు చల్లి నివాళులర్పిస్తున్న జనసేన అధినేత పవన్‌కళ్యాణ్



సోమవారం అమృత్‌సర్‌లోని స్వర్ణాలయంలో సేవలో భాగంగా పాత్రలను శుభ్రపరుస్తున్న రాహుల్

# స్వర్ణదేవాలయంలో పాత్రలను శుభ్రం చేసిన రాహుల్‌గాంధీ

**అమృత్‌సర్, అక్టోబర్ 2:** సిక్కుల పవిత్ర క్షేత్రమైన పంజాబ్ అమృత్‌సర్‌లోని స్వర్ణదేవాలయాన్ని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపి రాహుల్‌గాంధీ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అక్కడ అకల్ టక్త్‌ను సందర్శించారు. అనంతరం సేవలో పాల్గొని భక్తులు ఉపయోగించిన గిన్నెలను శుభ్రం చేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.



సోమవారం 'సత్యమేవ జయతే' దీక్షలో రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, టిడిపి నేతలు



## పద్మనాభం ఘటనపై తీవ్రంగా స్పందించిన సిపి రవిశంకర్

### ఎస్ఐ మల్లేశ్వరావుతో పాటు ఇద్దరు కానిస్టేబుళ్ల సస్పెన్షన్

### అధికార దుర్వినియోగానికి పాల్పడితే చర్యలంటూ హెచ్చరికలు

**విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త:** విశాఖలోని పద్మనాభం పోలీసుల ఘటనపై పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ తీవ్రంగా స్పందించారు. ఒక దొంగతనం కేసులో ముద్దాయిని ఈనెల ఒకటవ తేదీన స్టేషన్‌కు పిలిచి విచారణ పేరుతో ముద్దాయి కాలు విరగొట్టారని ప్రాధమిక విచారణలో తేలడంతో సదరు ఇద్దరు స్టేషన్ కానిస్టేబుళ్లతో పాటు ఎస్ఐ ఆర్.మల్లేశ్వరరావు,కానిస్టేబుల్స్ కె.శ్రీనివాసరావు, కె.సతీష్‌లను తక్షణమే విధుల నుండి సస్పెండ్ చేశారు. పోలీసు శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బంది పూర్తి పారదర్శకంగా తమ విధులు నిర్వర్తించాలని, విధులతో ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, అధికార దుర్వినియోగానికి పాల్పడినా, విధులలో అలసత్వం ప్రదర్శించినా తక్షణమే వారిపై కఠిన చర్యలు ఉంటాయనీ, ఎట్టి పరిస్థితులతోనూ ఇటువంటి సంఘటనలు పునరావృతం కారాదని ఈ సందర్భంగా సీపీ హెచ్చరించారు.

## కానిస్టేబుల్ నరేంద్ర కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుంది: ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి



నరేంద్ర(ఫైల్)

**ఎ కొండూరు, అక్టోబరు 2, ప్రభాతవార్త:** పోలీస్ శాఖ విధి నిర్వహణలో నీతి నిజాయితీగా అంకి తభావంతో పనిచేస్తున్న ఏలూరు జిల్లా ఆగిరిపల్లి పోలీస్ కానిస్టేబుల్ గంధం నరేంద్ర-30పై వినాయక నిమజ్జనం ఊరేగింపులో కొందరు సంఘ విద్రోహులు దాడిచేసి హత్యకు పాల్పడడం పట్ల ఎన్టిఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలి గడ్డ రక్షణనిధి సోమవారం పోలిశెట్టిపాడులో మీడియా సమావేశంలో మాట్లాడుతూ తీవ్రంగా ఖండించారు. ఎ కొండూరు మండలం పోలిశెట్టిపాడు గ్రామానికి చెందిన కానిస్టేబుల్ నరేంద్ర ఒక సామాన్య మధ్య తరగతి కుటుంబంలో పుట్టి కష్టపడి డిగ్రీవరకు చదువుకొని సుమారు 5 సంవత్సరాల క్రితం పోలీస్ శాఖ ఉద్యోగంలో చేరి గంపలగూడెం స్టేషన్ అనంతరం ఆగిరిపల్లి స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కానిస్టేబుల్ నరేంద్రపై వినాయక నిమజ్జనం ఊరేగింపులో కొందరు దాడి చేయడం తీవ్రంగా గాయపడిన కానిస్టేబుల్‌ను మెరుగైన వైద్య సౌకర్యం కోసం హైదరాబాద్ అపోలో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ చిన్నవయస్సులో మృతి చెందడం చాలా బాధాకరమని ఈ దాడిలో మృతి చెందిన కానిస్టేబుల్ నరేంద్ర భౌతిక కాయాన్ని ఎమ్మెల్యే రక్షణనిధితో పాటు విజయవాడ డిసిపి వేజెండ్ల అనిత, తిరువూరు మైలవరం సిఐలు ఆర్ బీమరాజు మోహన్‌రెడ్డి పోలీస్ సిబ్బంది సందర్శించి ఘనంగా నివాళులర్పించి మూడు రౌండ్లు గాలిలో కాల్పులు జరిపి పోలీసు వందనాలు సమర్పించి, ప్రభుత్వ లాంచనాలతో పోలిశెట్టిపాడు గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. ప్రభుత్వం నుండి పోలీస్ శాఖ నుండి మృతుడి భార్యకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించేవిధంగా కృషిచేస్తానని ఎమ్మెల్యే రక్షణనిధి బాధిత కుటుంబానికి హామీ ఇచ్చారు. నరేంద్ర భౌతికకాయంపై పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా జోహార్లర్పించారు. కానిస్టేబుల్‌కు భార్య, ఇద్దరు సంతానం ఉన్నారు. ఈ అంత్యక్రియల్లో ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, చెన్నారావు (రాడ్), టి.వెంకటేశ్వరరెడ్డి, వాసం రామకృష్ణ వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లాలో దారుణం

### కసాయిగా మారిన సవతి తల్లి

### రెండేళ్ల బాలికను కర్కశంగా గొంతు నులిమి హతమార్చిన వైనం

### సరియాపల్లి గ్రామంలో అమానవీయ ఘటన

### నిందితురాలిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసిన ఎస్ఐ కె.రవీంద్ర

**ముంచంగిపుట్టు, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** అల్లూరి సీతా రామరాజు జిల్లాలో దారుణం జరిగింది. రెండేళ్ల చిన్నారిని సవతి తల్లి అతి కిరాతకంగా చంపిన ఘటన ముంచంగిపుట్టు మండలం, బంగారుమెట్ట పంచాయితీ సరియాపల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి స్థానిక ఎస్సై కె. రవీంద్ర వెల్లడించిన కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ముంచంగిపుట్టు మండలం బంగారు మెట్ట పంచాయితీ సరియాపల్లి గ్రామానికి చెందిన వంతల భాస్కరరావు పెదబయలు మండలం అరడకోట పంచాయితీ నిమ్మగుంట గ్రామానికి చెందిన పాంగి శాంతితో 2011 సంలో వివాహం అయ్యిందని, వీరికి ఒక కుమారుడు ఒక కుమార్తె అను ఇద్దరు సంతానంతో వంతల భాస్కరరావు తాపీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుండగా పాప జన్మించి మూడునెలల తర్వాత మొదటి భార్య అయిన పాంగి శాంతి అనారోగ్యంతో మృతి చెందిందని, అయితే కొంత కాలం పాటు మృతురాలి ఇద్దరు పిల్లలను భాస్కర్‌రావు తల్లి చూసుకుంటూ ఉండేదని, ఈ తరుణంలో 2021లో పెదబయలు మండలం కుడుముసార పంచాయితీ కరకపల్లి గ్రామానికి చెందిన నిమ్మలమ్మను భాస్కరరావు రెండవ వివాహం చేసుకున్నాడని, ఆమెకు ఒక పాప జన్మించిందని,అయితే మొదటి భార్య పిల్లలను రెండవ భార్య అయిన నిమ్మలమ్మ సక్రమంగా చూసుకునేది కాదని, నిత్యం మొదటి భార్య పిల్లలను కొట్టడం తిట్టడం చూస్తూ ఉండేదని,భర్త పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. అయితే ఈ విషయమై తాను తన తల్లి పలుమార్లు నిమ్మలమ్మను మందలించే వాళ్లమని అయినా పట్టించుకోకుండా మొదటి భార్య పిల్లలు నాకు వద్దని ఎలగైనా వదిలించుకుందామని నిత్యం తనతో గొడవ పడుతూ ఉండేదని, తాను తాపీ పనులకు ప్రతి రోజు ఉదయం వెళ్లి సాయంత్రం వస్తూ ఉండేవాడని, తన మొదటి భార్య పిల్లలను రెండవ భార్య అయిన నిమ్మలమ్మ సక్రమంగా చూడకపోవడంతో తన కుమారుడిని అరడకోట పంచాయితీ పందిగుంట ఎంపీపీ పాఠశాలలో ఒకటవ తరగతిలో చేర్పించానని, రెండేళ్ల వయసున్న కుమార్తె హార్షిణిని పాఠశాలకు పంపడం వీలుకానందున తన తల్లి దగ్గరే ఉంచాలని, అయితే రెండవ భార్య అయిన నిమ్మలమ్మ తన తల్లితో మొదటి భార్య పిల్లల విషయమై తరచూ గొడవలు పడుతూ ఉండేదని, ఇదిలా ఉండగా ఆదివారం నాడు తనకు కూలి పని ఏమీ లేకపోవడంతో మధ్యాహ్నం 2 గం. ల సమయంలో సోలగంపుట్ గ్రామంలో జరిగే వాలీబాల్ ఆటను చూసేందుకు వెళ్లానని, తిరిగి సాయంత్రం మూడు గం.కు ఇంటికి వచ్చి చూసేసరికి ఇంట్లో రెండవ భార్య అయిన నిమ్మలమ్మ గాని, నా కుమార్తె హర్షిని గాని ఎవరూ లేకపోవడంతో ఇంటి చుట్టూ ప్రక్కల వారిని అడగగా నాభార్య నిమ్మలమ్మ నా కుమార్తె అయిన హర్షిణిని తీసుకుని కొండపైకి వెళ్లినట్లు చుట్టు ప్రక్కల వారు చెప్పగా నేను అంతా వెతికినా ఎక్కడా కనిపించకపోవడంతో తర్వాత పొలానికి వెళ్లి చూడగా నా భార్య నిమ్మలమ్మ తన చిన్న కుమార్తెతో ఉన్నదని, నిమ్మలమ్మను పిలిచి హార్షిణి ఎక్కడ అని ప్రశ్నించగా తనకు ఏమీ తెలియదని చెప్పడంతో తన కుటుంబ సభ్యులతో కలిసి గట్టిగా మండలించడంతో హర్షిణిని ఎలాగైనా వదిలించుకోవాలని ఉద్ధేశ్యంతో హార్షిణిని చంపాలనే నిశ్చయించుకున్నానని, గ్రామ సమీప కొండ వద్దకు తీసుకుని వెళ్లి హత్య చేయాలని ఉద్ధేశ యంతో పీకను గట్టిగా చేతులతో పిచికి చంపి వేసి చివరిగా ఒక రాయిని పీక మీద పెట్టి కాలుతో తొక్కి చంపేశానని, తర్వాత చనిపోయిందని నిర్ధారించుకుని తిరిగి వచ్చేశానని, నిందితురాలు నిమ్మలమ్మ తన కుటుంబ సభ్యుల దగ్గర అంగీకరించ చడంతో తామంత కలిసి కొండ వద్దకు వెళ్లి చూడగా తన కుమార్తె హార్షిణి విగతజీవిగా పడి ఉందని, తన మొదటి భార్యకు చెందిన ఇద్దరు పిల్లలు తనకు పట్టనందుకున వారిని ఎలాగైనా వదిలించుకోవాలని ఉద్దేశ్యంతో హార్షిణి హతమార్చిందని, తన కుమార్తెను చంపిన నిమ్మలమ్మపై కఠిన చర్యలు తీసుకోవాలని భర్త భాస్కరరావు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడని, ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితురాలను అదుపులోకి తీసుకుని కేసును దర్యాప్తు చేస్తున్నామని, అదే విధంగా బాలిక మృతదేహాన్ని పోస్టు మార్టం నిర్వహించి మృతదేహాన్ని తండ్రి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందని ముంచంగిపుట్టు ఎస్సై కె.రవీంద్ర తెలిపారు.



తమిళనాడు ముఖ్యమంత్రిచే సన్మానం పొందుతున్న షార్ డైరెక్టర్

## షార్ డైరెక్టర్ రాజరాజన్‌కు స్టాలిన్ సత్కారం

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 2 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోట డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్‌ను సోమవారం తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ సత్కరించారు. పలువురు అంతరిక్ష పరిశోధన సంస్థ శాస్త్రవేత్తల సమక్షంలో రాజరాజన్‌కు ఈ సత్కారం లభించింది. ఇటీవల చంద్రయాన్-3 విజయంతో పాటు ఆదిత్య ఎల్1 ప్రయోగం తర్వాత ఇస్రో శాస్త్రవేత్తలకు సర్వత్రా అభినందనలు అందుతున్నాయి. ఇందులో భాగంగా చెన్నైలో జరిగిన ఒక కార్యక్రమంలో ఎంకె స్టాలిన్ పలువురిని సత్కరించారు. వారిలో రాజరాజన్ కూడా ఉన్నారు. మరో రెండురోజుల్లో ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో షార్ తమిళనాడులోనూ ఈ కార్యక్రమాల ఏర్పాట్లు నిర్వహిస్తోంది.

## భువనేశ్వరి బస్సుయాత్ర కాదు... హెలికాప్టర్ యాత్ర చేయవచ్చు

### దీక్షకు అర్హత ఉందో లేదో చూసుకోవాలి

### టిడిపి దీక్షలపై స్పీకర్ తమ్మినేని విమర్శలు



**తిరుపతి, అక్టోబర్ 2 ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు కాదు...ఎవరైనా దీక్ష చేయవచ్చు. అయితే దీక్ష చేసే ముందుఅర్హత ఉందో లేదో చూసుకోవాలని, తప్పుచేసి జైల్లో ఉన్న వ్యక్తి దీక్ష చేస్తే జనం నమ్మేపరిస్థితిలో లేరని రాష్ట్ర స్పీకర్ తమ్మినేని సీతారామ్ అన్నారు. ప్రజలకన్నీ తెలుసని, సమయం వచ్చినపుడు వారి కర్తవ్యాన్ని నిర్వహిస్తారని అన్నారు. తప్పుచేసి మోసం చేయాలని చూసే పరిస్థితి లేదు. తప్పుచేసిన వారికి శిక్ష తప్పదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. భువనేశ్వరి బస్సుయాత్ర కాదు హెలికాప్టర్ యాత్ర చేసుకోవచ్చని అది వారిష్టమని వ్యంగ్యాంస్త్రాలు సంధించారు. పవన్‌కల్యాణ్ మాటల్ని పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. జనం జగన్‌తో ఉన్నారని, ఆరునెలలు ఆగితే పవన్‌కు,చంద్రబాబుకు ఊహించని తీర్పునిస్తారని తమ్మినేని అన్నారు. సోమవారం తిరుపతి సమీపంలోని శిల్పారామంలో జరిగిన ఓ కార్యక్రమంలో స్పీకర్ పాల్గొని టిడిపిపై వ్యాఖ్యలు చేశారు.

## నవరాత్రి బ్రహ్మోత్సవాలకు 14న 'అంకురార్పణ'

**తిరుమల,అక్టోబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు శ్రీమహావిష్ణువురూపమైన తిరుమల శ్రీవేంకటేశ్వరునికి ఆ బ్రహ్మదేవుడే విచ్చేసి నిర్వహించే బ్రహ్మోత్సవాల్లో రెండవసారి జరిగే నవరాత్రి బ్రహ్మోత్సవాలకు 14వతేదీ రాత్రి అంకురార్పణ జరగనుంది. ఆ రోజు సాయంత్రం నిత్యకైంకర్యాలన్నీ పూర్తిచేసుకున్న తరువాత రాత్రి 7గంటలకు శ్రీనివాసుడి సర్వసేనాధిపతి విశ్వక్సేనుడు ఆలయం నుంచి వెలుపలకు వచ్చి నాలుగుమాఢవీధుల్లో ఊరేగుతూ ఏర్పాట్లను పర్యవేక్షిస్తారు. వైఖానస ఆగమంలోని క్రతువుల్లో అంకురార్పణం,బీజావాహనం అత్యంత ముఖ్యమైంది. ఏదైనా ఉత్సవం నిర్వహించే ముందు అది విజయవంతం కావాలని కోరుతూ స్వామివారిని ప్రార్థించేందుకు అంకురార్పణ నిర్వహిస్తారు. భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టమన్ను సేకరించి సుగంధద్రవ్యాలను నాటుతారు. మొలకలొచ్చేవరకు నీరుపోస్తారు. ఈ ఏడాది అధికమాసం రావడంతో నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు.





సోమవారం వైఎస్సార్సీ కేంద్రకార్యాలయంలో జరిగిన గాంధీ జయంతి వేడుకల్లో సజ్జల రామకృష్ణారెడ్డి, మంత్రి అంబటి, తదితరులు, మహాత్మాగాంధీ చిత్రపటానికి నివాళులర్పించిన పార్టీ నేత శిద్ధా రాఘవరావు తదితరులు

## మహాత్మా గాంధీ మార్గం ఆచరణీయం

**అమరావతి, అక్టోబర్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** మహాత్మాగాంధీ చూపిన మార్గం ఆచరణీయమని, మాజీ మంత్రి వైకాపా నేత శిద్ధా రాఘవరావు అన్నారు. సోమవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మహాత్మాగాంధీ జయంతి వేడుకల్లో ఆయన మాట్లాడారు. మంత్రులు పార్టీ పెద్దలు పాల్గొన్న ఈ వేడుకల్లో శిద్ధారాఘవరావు పాల్గొని మహాత్ముని చిత్రపటానికి నివాళులర్పించారు.. మహాత్ముడి జీవితం అందరికీ ఆదర్శనీయమని, ఆయన చూపిన మార్గంలోమనందరం ప్రయాణించాలని పేర్కొన్నారు.

## అహింసను మించిన ఆయుధం లేదని ప్రపంచానికి చాటిన మహాత్ముడు: గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

### రాజ్‌భవన్‌లో ఘనంగా గాంధీజీ, శాస్త్రీజీ జయంతి

### నేతల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి, ఆవరణలో మొక్కలు నాటిన గవర్నర్

**విజయవాడ, అక్టోబరు 2, ప్రభాతవార్త ప్రతినిధి :** అహింసను మించిన ఆయుధం లేదని ప్రపంచానికి చాటి చెప్పిన మహాత్ముని జీవితం ఆచరణీయమని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్‌అన్నారు. కేవలం భారతీయులే కాక ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ అహింసా దినోత్సవం గా జరుపుకోవడం భారతీయులుగా మనకు గర్వకారణమన్నారు. సోమవారం మహాత్మాగాంధీ 154వ జయంతి దివంగత ప్రధాని లాల్‌బహుదూర్ శాస్త్రి జయంతి 119వ జయంతి వేడుకలు రాజ్‌భవన్‌లో ఘనంగా నిర్వహించారు. గవర్నర్ జాతిపిత గాంధీ.దివంగత ప్రధాని లాల్ బహుద్దూర్ శా స్త్రిల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ సత్యం, న్యాయం పట్ల విశ్వాసంతో యావత్ ప్రపంచానికి మార్గదర్శిగా నిలిచారన్నారు. అహింసా మార్గంలో శాంతిని నెలకొల్పడానికి గాంధీజీ చేసిన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. భారతదేశ స్వాతంత్ర ఉద్యమానికి మార్గదర్శకత్వం వహించిన గొప్ప నాయకుడిని స్మరించుకోవడానికి, ఆయన కలలు కన్న భారతదేశ నిర్మాణం విషయంలో పునరంకితం కావడానికి జయంతి వేడుకలు ప్రేరణగా నిలుస్తాయన్నారు. మహాత్మాగాంధీ శాంతియుత పౌరహక్కుల ఉద్యమాల్లో భాగంగా 1930 నాటి ఉప్పు పన్నుపై దండి మార్చ్, 1942లో క్విట్ ఇండియా ఉద్యమం ఆలంబనగా బ్రిటీష్ పాలకులు భారతదేశాన్ని విడిచి వెళ్లాలన్న వత్తిడి తీసుకురాగలిగారన్నారు. స్ఫూర్తిదాయకమైన గాంధీజీ ఆలోచనల ఫలితంగానే లక్షలాది మంది ప్రజల స్వాతంత్ర్య ఉద్యమాలకు సమిధలుగా మారారన్నారు.గాంధీజీ తన చివరి శ్వాస వరకు దేశంలో సామాజిక సమస్యల నిర్మూలనకు కృషి చేశారని, కుల వ్యవస్థ, అంటరానితనం నిర్మూలన, సమానత్వం, సామాజిక న్యాయం సాధన వంటి విషయాల్లో అలుపెరుగని పోరాటం చేశారని గవర్నర్ అన్నారు. మరోవైపు లాల్ బహుదూర్ శాస్త్రిజయంతిని ఈ రోజు కూడా జరుపుకుంటున్నామని, 'జైజవాన్ జై కిసాన్' అన్న శాస్త్రీజీ నినాదం మనందరి మనస్సులలో శాశ్వతంగా నిలిచిపోతుందన్నారు. లాల్ బహుదూర్ శాస్త్రి సామాన్యులతో అత్యంత సన్నిహితంగా మెలిగిన నేపధ్యంలో ప్రజా జీవితం దేశ ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. లాల్‌బహుదూర్ శాస్త్రి బలమైన నాయకునిగా దేశ ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నప్పటికి వినయంతో, మృదువుగా మాట్లాడేవారని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్‌అన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ వారి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ అనిల్‌కుమార్ కుమార్ సింఘాల్, తదితరులు పాల్గొన్నారు.



సోమవారం మహాత్మాగాంధీ,లాల్ బహుద్దూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారి చిత్రపటాల వద్ద నివాళులు అర్పిస్తున్న ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

## పవన్ కల్యాణ్ వారాహి యాత్ర ఫ్లాప్: మంత్రి అంబటి రాంబాబు



**విజయవాడ,అక్టోబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజకీయాల్లో చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ల పొత్తు అనైతికమని ఏపీ జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు.చంద్రబాబుతో కలిస్తే జన ఆదరణ ఉండదనే విషయం పవన్ గుర్తించాలన్నారు. సోమవారం తాడేపల్లిలోని వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అంబటి రాంబాబు మాట్లాడుతూ ఏపీలో చంద్రబాబు పక్కా అనైతికకు నిదర్శనమన్నారు. ఆయన తరువాత అంతటి అనైతిక వ్యక్తి పవన్ కల్యాణ్ అన్నారు.పవన్ కృష్ణాజిల్లాలో వారాహి యాత్ర ఫ్లాప్ అయిందన్నారు.యాత్ర ఫ్లాప్ కావడంతో ఇప్పుడు పవన్‌కు తన పరిస్థితి అర్ధమై ఉం టుందన్నారు.కొండ నాలికకు మందేస్తే, ఉన్న నాలిక ఊడిందన్న చందాన వారాహి యాత్ర తయారైందన్నారు.చంద్రబాబుతో కలిసి వస్తున్నానని చెప్పగానే వారాహి-4 యాత్ర ఫ్లాప్ అయిందన్నారు.కాపులు ఎక్కువగా ఉండే ప్రాంతాలకు వెళ్లి పవన్ సభలు పెడుతున్నారన్నారు.ఇదంతా చంద్రబాబు జిమ్మిక్కుఅన్నారు.పవన్ సభలకు వెళ్లండి అని లోకేశ్ ట్వీట్ చేసారన్నారు. సాయంత్రం ఆరుగంటలైనా జనం పవన్ సభకు రాలేదన్నారు.చంద్రబాబుతో పొత్తును ప్రజలు ఛీకొట్టారన్నారు.బీజేపీతో ఉన్నానంటారు,టీడీపీతో వెళ్తున్నానంటారు బీజేపీతో పొత్తుతో ఉంటూనే టీడీపీతో కలిసేందుకు సిగ్గులేదా? అని పవన్ అంబటిని ప్రశ్నించారు. పవన్ ఎంచెబుతారో అని ప్రజలంతా ఎదురు చూసారన్నారు. జైలుకెళ్ళి చంద్రబాబును పరామర్శించి పొత్తు పెట్టుకున్నారు. చంద్రబాబుతో పొత్తు ప్రకటన తరువాత పవన్ బాడీ లాంగ్వేజ్ మారి పోయిందన్నారు. రాజకీయాలకు పనికి రాని వ్యక్తి అన్నారు.

## ఎపిలో సిఐడి యంత్రాంగం జగన్ వ్యక్తిగత సైన్యం(జెపిఎస్)గా మారిపోయింది: సిపిఐ రామకృష్ణ



**విజయవాడ,అక్టోబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సీఐడీ యంత్రాంగం జగన్ వ్యక్తిగత సైన్యం(జెపీఎస్)గా మారిపోయిందని సీపీఐ రాష్ట్ర సమితి కార్యదర్శి, మాజీ ఎంఎల్‌ఏ కె.రామకృష్ణ వ్యాఖ్యానించారు.చంద్రబాబు జైలు రిమాండ్ అనంతరం ఆందోళన చేస్తున్నవారిపై అక్రమంగా కేసులు పెట్టి,అరెస్ట్‌లు చేస్తున్నారని టీడీపీ,ఇతర విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఇందుకు నిరసిస్తూ టీడీపీ.జనసేన కార్య కర్తలు నిర్వహిస్తున్న 'సత్యమేవ జయతే దీక్ష'కు రామకృష్ణ సంఘీభావం తెలి పారు.ఈ సందర్భంగా ఆయన విజయవాడలో సోమవారం మీడియాతో మాట్లా డుతూ అత్యంత చట్టవిరుద్ధంగా పోలీసులు రాష్ట్రంలో విపక్షాల ఉద్యమాలను అణచివేస్తున్నారన్నారు.శాంతియుతంగా ఆందోళనలను చేపట్టినా అడ్డుకుంటున్నా రన్నారు.పూర్తిగా జగన్ ప్రభుత్వ కనుసన్నల్లో పోలీసులు ఉన్నారన్నారు.రౌడీ శక్తులను ఉద్దేశపూర్వకంగా పెంచి పోషిస్తున్నారన్నారు. వైకాంగ్రెస్‌పార్టీ అరాచ కాలకు హద్దు లేకుండా పోయిందన్నారు.ఎలాంటి ఆధారాలు లేకుండా తెలుగుదేశం అధినేత చంద్రబాబును అరెస్ట్ చేయడం దారుణమన్నారు. అరెస్ట్ చేసిన ఇన్ని రోజులకు కూడా సీఐడీ అధికారులు ఆధారాల కోసం వెతుక్కుంటున్నారని విమర్శించారు.చంద్రబాబు అరెస్ట్ వెనుక కచ్చితంగా భారతీయ జనతా పార్టీ హస్తం ఉం దన్నారు.ప్రధాని నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్‌షాలు ఈ వ్యవహారంలో కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు. బిజెపియేతర విపక్షాలు, ముఖ్యంగా టీడీపీ,జనసేనలతో కలిసి సిపిఐ వచ్చే ఎన్నికలకు వెళ్ళాలను కుంటుందన్నారు.వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో వైకాంగ్రెస్ గల్లంతు కావడం ఖాయమన్నారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నదే తమ పార్టీ ఆలోచన అన్నారు.

## ఐటీ ఉద్యోగాలకు కేంద్రంగా మారనున్న విశాఖ

### రెండెకరాల ఆసామికి హెరిటేజ్ ఎలా వచ్చిందో?

### ఉత్తమ పీడియాట్రిక్ కార్డియాక్ సెంటర్‌గా హృదయాలయంకు గుర్తింపు

### టిడిపి మూడు ముక్కలు కాబోతోంది: ఎంపీ విజయసాయి రెడ్డి



**విశాఖపట్నం, అక్టోబర్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** రాబోయే రోజుల్లో విశాఖపట్నం ఐటీ ఉద్యోగాలకు కేంద్రంగా మారనున్నదని, వచ్చే అయిదేళ్లలో విశాఖలో అయిదు లక్షల ఉద్యోగాలకు కల్పనకు అవకాశం ఉందని ప్రముఖ ఐటీ సంస్థ పల్సస్ గ్రూపు సర్వే నివేదికలో వెల్లడైందని రాజ్యసభ సభ్యులు వి.విజయ సాయి రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా సోమవారం పలు అంశాలపై ఆయన స్పందించారు. విశాఖలో ఒక్క ఆర్టిఫిషీయల్ ఇంటెలిజెన్స్ విభాగంలోనే 50 వేల ఉద్యోగాల కల్పనకు అవకాశం ఉందని , రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే ఐదేళ్లలో పది లక్షల ఐటీ ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉందని నివేదికలో వెల్లడించిందన్నారు. రెండు ఎకరాల అసామికి హెరిటేజ్ ఎలా వచ్చిందో ప్రజలకు బాగా తెలుసునన్నారు. మా కంపెనీలో రెండు శాతం షేర్లు అమ్మితే 400 కోట్ల రూపాయలు వస్తాయని, అవినీతికి పాల్పడే కర్మ మాకేమిటి అని చంద్రబాబు ఇప్పుడు చెబితే నమ్మే పరిస్థితిలో ఎవ్వరూ లేరన్నారు. ఎల్లో మీడియా ఫోటో షూట్ల కోసం కంచాలు పగలగొట్టడం, పుష్టిగా భోంచేసి దీక్షలు చేయడం వెగటుగా ఉందన్నారు. బల్లి శాస్త్రం ప్రకారం ముందుగా చంద్రబాబుకు దోష పరిహారం చేయించడం ఉత్తమమని సూచించారు. రౌడీయిజం చూపిస్తా, ఉరికిస్తా అంటూ శకునం చెప్పిన బల్లి కుడితిలో పడటం కర్మఫలమేనని అన్నారు. చిన్నారులకు పునర్జన్మనిస్తున్న పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం నిరుపేదల పాలిట దేవాలయమని అటువంటి దేవాలయం ఉత్తమ పీడియాట్రిక్ కార్డియాక్ సెంటర్‌గా తమిళనాడు గవర్నర్ చేతులు మీదుగా అవార్డు అందుకోవడం మిక్కిలి సంతోషకర మన్నారు. పద్మావతి చిల్డ్రన్స్ హార్ట్ సెంటర్ సీఎం జగన్ మానస పుత్రిక అని అన్నారు. త్వరలోనే టీడీపీ మూడు ముక్కలు కాబోతోందని ఆయన జోస్యం చెప్పారు. చంద్రబాబు జైలుపాలైనా నాయకులు,కార్యకర్తలు పెద్దగా పట్టించుకోవడం లేదన్నారు. ప్రస్తుతం టీడీపీ దయనీయ స్థితిలో ఉందన్నారు.40 యేళ్లుగా ఆపార్టీకి మద్ధతు ఇస్తున్న వ్యాపార వర్గాలు, బిసి వర్గాలు ఆలోచనలో పడ్డాయన్నారు.

# భోళాశంకరుని దర్శనానికి భక్తుల తహతహ

### తొక్కిసలాట, 8వేల పూజలు, పోలీసుల రంగప్రవేశం

**శ్రీకాళహస్తి,అక్టోబరు 2 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వాయులింగేశ్వరుని దర్శనానికి భక్తులు తహ తహలాడుతున్నారు. వెసవి సెలవులు కావటం,వారాంతం రద్దీతో ఆలయం కిట కిట లాడుతుంది. సోమవారం ఉదయం నుంచి ఆలయంలో రద్దీ విపరీతంగా ఉండటంతో ఆలయ సిబ్బంది, పాలకమండలి గమనించి తమ వల్లకాదని భావించో ఏమో కాని పోలీసుల సహాయం కోరారు. మహాశివరాత్రి తరువాత పోలీసులు ముందుజాగ్రత్తగా రంగప్రవేశం చేయటం ఇదే మొదటి సారి. ఆలయ ప్రోటోకాల్ కానిస్టేబుల్ నరేష్‌తో ఇక్కడి ఆలయంలో సోమవారం రద్దీ ఉంటుందని అంతేకాక వరుస సెలవులతో ఆదివారం రాత్రినుంచే పట్టణంలో ఎటు చూసినా జనం జనం అన్నట్లు ఉండటంతో సిఐ అంజూ యాదవ్ డివైయస్‌పి బీమారావుతో చర్చించారు. దాంతో డివైయస్‌పి భీమారావు, సిఐ అంజూ యాదవ్,ఎస్ఐ రాఘవేంద్ర వారి సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. ఒక్కొక్క అధికారి ఒక్కొక్క చోట విధులు నిర్వహించారు. రోజూ 30 నుంచి 35వేల మంది భక్తులు దర్శనానికి వస్తున్నారు.ఈ సోమవారం సుమారు 45 వేల మంది భక్తులు వచ్చిన భక్తులకు సుదర్శనం,సత్వర దర్శనం ఇఓ సాగర్‌బాబు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చొరవ చూపారు.

**దక్షిణకైలాసం భక్త సందోహం:** దక్షిణ భారత దేశంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. సోమవారం ఆలయం భక్తులతో కిట కిటలాడింది. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పూజల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు.దాంతో రద్దీ చోటు చేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజల కోసం భక్తులు నిరీక్షించారు.ఉదయం నుంచి ఆలయంలోనూ, పట్టణంలో భక్తుల రద్దీ చోటు చేసుకుంది.దేవస్థానం అందించిన సమాచారం మేరకు సోమవారం 45వేల మంది దర్శనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఇక వరుస సెలవులతో రద్దీ పెరుగుతుందని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఓ వికెసాగర్‌బాబులు వివరించారు.సోమవారం ఉదయం నుంచి భక్తులు రద్దీగా కనబడ్డారు.ముఖ్యంగా ఆలయంలో నిర్వహించే అభిషేకాలకు రద్దీ చోటు చేసుకుంది.ప్రత్యేకదర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన వారు పదివేల మంది కాగా రాహుకేతుదోష నివారణ పూజలు ఎనిమిది వేల మంది జరిపించుకున్నారు. అభిషేకాలకు రద్దీ ఏర్పడింది. రికార్డు స్థాయిలో 273 మంది అభిషేకాలు జరిపించుకోగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రభిషేకాలు 60 జరిగాయి.అర్చనలు 110,గోపూజలకు 92 మంది దీపారాధన 39 హోమాలు 5 జరిగినట్లు అధికారులు వివరించారు.

**రాహుకేతు పూజలకు నిరీక్షణ:** సోమవారం ఉదయం నుంచి ఎండలను సైతం లెక్క చేయక రాహుకాల సమయంలో పూజలు చేయించుకొవటానికి వచ్చిన భక్తులు ఎండలను లెక్క చేయలేదు. పూజలకు హాజరయ్యారు. ఆది, సోమవారాల్లో రోజూ 40వేల మంది భక్తులు తగ్గటం లేదు.ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నామని ఇఓ సాగర్‌బాబు వివరించారు. మిగిలిన రోజుల్లో కనీసం 20వేలు తగ్గటం లేదు. దాంతో ఆలయ ఆదాయం గణనీయంగా పెరుగుతుంది.



ఆలయంలో దర్శనం కోసం కిటకిటలాడుతున్న భక్తజనసందోహం



టిడిపి జాతీయ కార్యాలయంలో మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్‌శాస్త్రి చిత్రపటాలకు నివాళి అర్పిస్తున్న దృశ్యం

## టిడిపి కార్యాలయంలో మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి

**అమరావతి, అక్టోబర్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను తెదేపా జాతీయకార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.మహనీయుల త్యాగాలు చిరస్మరణీయమని, వారు చూపిన మార్గంలో నేటితరం పయనించాలని అన్నారు.ఈ సందర్భంగా బాపూజీ, లాల బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు..పార్టీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి,పార్టీ మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు, సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ 'సత్యమేవ జయతే' దీక్ష చేపట్టారు. ఆధారాలు లేని కేసుపెట్టి ఆయన్ని అన్యాయంగా జైలుకు పంపారని నిరసన తెలిపారు. చంద్రబాబును వెంటనే డిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు. సాయంత్రం 5గంటలకు దీక్షను విరమించారు.

3-10Pg4 :Layout 1 1/1/02 7:17 AM Page 1



వార్త

ఎన్నడూ ప్రేమించని వ్యక్తి ఎన్నడూ జీవించనట్లే లెక్క.

-జాన్‌గే

# వాయిదా పద్దుల్లోకి 'జమిలి'


ఒకే దేశం ఒకే ఎన్నిక ఈ నినాదం సుమారుగా గడచిన నాలుగైదేళ్లుగా నలుగుతోంది. ప్రధానిగా నరేంద్రమోడీ ఆధ్వర్యంలో ఎన్డీయే ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి కూడా ఈ ప్రతిపాదనలు మారుమోగుతూనే ఉన్నాయి. ప్రభుత్వ వ్యయం దుబారా కావడం అరికట్టడంతోపాటు దేశంలో నిరంతర ఎన్నికల ప్రక్రియకు తెరదించాలన్నది మంచి ఉద్దేశ్యమే. అమలు కార్యాచరణ మాత్రం సవాళ్లతో కూడుకున్నదే. విడతల వారీగా ఎన్నికలు నిర్వహిస్తుండటంవల్ల బోలెడంత ప్రజాధనం దుబారా అయిపోతున్న దన్నది అధికార పార్టీ ఆవేదన. అంతేకాదు ఓటింగ్ మెషిన్ల వినియోగం, బ్యాలట్‌పత్రాల రవాణా, సిబ్బంది అసలు విధులు పక్కనపెట్టిఎన్నికల విధుల్లో నిమగ్నంకావడం వంటివి ఇప్పటివరకూ రాష్ట్రాల్లో ఎన్నికల తంతు కొనసాగుతూ వచ్చింది. ఇకపై ఇలాంటి దుబారా,సమయంవృధా వంటి వాటికి తెరదించేక్రమంలో ఎన్డీయేప్రభుత్వం జమిలి ఎన్నికల ప్రతిపాదనను తెచ్చింది. జమిలిపై ముసాయిదా రూపకల్పనకు అన్నిరంగాల నుంచి అభిప్రాయసేకరణ జరిపి తుది నివేదికను అందించేందుకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ అధ్యక్షతన కమిటీఏర్పాటయింది. ఈ కమిటీ ముందు న్యాయశాఖకార్యదర్శి, లాకమిషన్‌ఛైర్మన్‌లు ఇప్పటికే తమతమ సిఫారసులను అందచేసారు. అయినప్పటికీ కూడా రాజ్యాంగ సవరణ అవసరం కావడంతో ఈ జమిలి ప్రస్తావన పక్కకుపోయింది. పైగా ఇందుకోసం రాష్ట్రాల అసెంబ్లీల పదవీకాలాన్ని కొన్నింటికి కుదించాల్సి వస్తుంది. మరికొన్నింటికి పొడిగించాల్సి ఉంటుంది. వీటన్నింటినీ కొనసాగించేందుకు కొంతకాలం రాష్ట్రపతిపాలన, లేదా ఆపద్ధర్మ ప్రభుత్వాలు అనివార్యం అవుతాయి. ఇపుడు లోక్‌సభతోపాటే రాష్ట్రాల అసెంబ్లీలు, మున్సిపాలిటీలు పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలనేది ప్రస్తుత పాలకుల ప్రధాన నిర్ణయం. ఇందుకోసం అనేక రకాలుగా ఏకాభిప్రాయ సాధనకు కృషిచేసినా ప్రతిపక్షాలు ససేమిరా అంటున్నాయి. ముందు ఇవిఎంల స్థానంలో బ్యాలట్ పత్రాలను తీసుకురండి అన్న నినాదాన్ని లేవనెత్తాయి. ఇప్పటికిప్పుడు సాధ్యపడదని, 2029నాటికి ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంటుందని అత్యున్నత న్యాయ సంస్థ లాకమిషన్ తనసిఫారసులు అందించింది. ఇందుకు సంబంధించి రాజ్యాంగ సవరణలు కూడా చేయాల్సి ఉంటుందని, ఆ బిల్లులను ఆమోదింపచేసుకోవడం ద్వారా చట్టరూపంలోకి మార్చుకోవాల్సి ఉంటుంది. దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించాలంటే కొన్ని రాష్ట్రాలు విపక్షాల పాలనలోఉన్నాయి. మరికొన్ని రాష్ట్రాలు మిత్రపక్షాల పాలనలోఉన్నాయి. ఇంకొన్నింట బిజెపిమద్దతుతో గెలిచిన రాష్ట్రాలున్నాయి. దేశంలోనిమొత్తం అన్ని రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల ఎన్నికలు ఒకేసారి నిర్వహించడం ఈ సమయంలో కష్టం అని లాకమిషన్ నివేదించింది అక్షర సత్యమే. ఇటీవలే కొన్నిఅసెంబ్లీలకు ఎన్నికలు కూడా ముగిసాయి. 2024లో లోక్‌సభతోపాటే ఎన్నికలు నిర్వహిస్తే ఈ అసెంబ్లీలు కూడా రద్దయిపోతాయి. అందువల్ల ప్రజలనుంచి తీవ్ర వ్యతిరేకతకూడా వస్తుంది. అందువల్లనే ముందు జనాభా గణన, నియోజకవర్గాల పునర్విభజన అంశాలు తెరపైకివచ్చాయి. వీటన్నింటినేపథ్యంలో ఇపుడు లాకమిషన్ చేసే సిఫారసులే కీలకంగా నిలుస్తున్నాయి. పదవీకాలం కుదించడం,పొడిగించడం వంటివాటికి కూడా రాజ్యాంగసవరణ అవసరం అవుతుంది. అలాగే ఏకకాలంలో క్షేత్రస్థాయివరకూ ఎన్నికలునిర్వహించడం కష్టం అవుతుందని, పార్లమెంటు, అసెంబ్లీలకుఒకపర్యాయం, రెండో విడతగా మున్సిపాలిటీలుపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించుకోవచ్చునిచెపుతోంది. లోక్‌సభ, అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఉపయోగపడేవిధంగా ఉమ్మడి ఓటర్లజాబితాను నిర్ధారించేందుకు లాప్యానెల్ ఒకయంత్రాంగాన్ని రూపొందిస్తున్నట్లు ఇపుడు ఎన్నికలసంఘం రాష్ట్రఎన్నికల కమిషన్లు నిర్వహిస్తున్న దాదాపు ఒకే విధమైన కసరత్తు కోసం వ్యయాన్ని, మానవవనరులు ఉపయోగించడాన్ని కూడా తగ్గించేందుకు వీలుగా లాకమిషన్ కసరత్తులు చేస్తున్నట్లు తెలుస్తోంది. 2029నుంచి మాత్రమే అన్నిఎన్నికలను ఒకేసారి నిర్వహించే విధంగా సిఫారసు చేస్తుందని సమాచారం. లోక్‌సభ,అసెంబ్లీ, మున్సిపాలిటీ,పంచాయతీ, సహకార సొసైటీలు, నీటిసంఘాలు ఇలా చెప్పుకుంటూ పోతే ఐదేళ్లకాలవ్యవధిలో నిరంతరం ఎన్నికలు జరుగుతూనే ఉంటాయి. ఈనిరంతర ఎన్నికల వ్యవస్థనునిర్మూలించి కేవలం రెండేరెండు అంచెల్లో ఎన్నికల ప్రక్రియను ముగించేందుకు ప్రభుత్వం సిద్ధ పడుతోంది. లోక్‌సభ, అసెంబ్లీ, స్థానికసంస్థల ఎన్నికలు అంటే పంచాయతీ, మున్సిపాలిటీలు, జిల్లాపరిషత్‌లు కలిసిఎలా నిర్వహించవచ్చో సిఫారసుచేయాల్సిన బాధ్యత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఉన్నతస్థాయి కమిటీకి ఉంది. కోవింద్ ప్యానెల్ యొక్క నిబంధనలను దృష్టిలో ఉంచుకుని జాతీయ రాష్ట్ర ఎన్నికలతోపాటు స్థానికసంస్థల ఎన్నికలను కూడా చేర్చడానికి లాకమిషన్ పరిధిని కూడా విస్తరించాల్సిన అవసరం ఉంది. మూడంచెల ఎన్నికలను ఏడాదిలో రెండుదశల్లో నిర్వహించాలి. మొదటిదశలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించగా రెండోదశలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించడమే సముచితమని చెపుతున్నారు. వైవిధ్యమైన వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఇదే ఆచరణాత్మక విధానంగా చెపుతున్నారు. 2018 ఆగస్టులో లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఏకకాలంలోఎన్నికలు నిర్వహించాలన్న మోడీ ప్రభుత్వ ప్రతిపాదనను గత లాకమిషన్ ఆమోదించింది. ఎన్నికల ప్యానెల్ తన ముసాయిదా నివేదికలో ప్రస్తుత రాజ్యాంగపరిధిలో ఈ కసరత్తుచేయలేమని తేల్చేసింది. ఐదేళ్లలోపు ఈ జమిలి ఎన్నికల నిర్వహణ కష్టసాధ్యమేనని కూడా తెగేసి చెప్పడంతో జమిలి ఇపుడు వాయిదాల పర్వంలోకి వెళ్లిపోయిందని చెప్పక తప్పదు.

భగవంతునికి మనమేమి సమర్పించపలేం. సర్వం మనకాయన ప్రసాదించాడు.



స్వామి వివేకానంద

ఏదో ఒకటి చెప్పటానికిగాను ప్రబోధం చేయవద్దు. ఏదైనా ముఖ్యంగా చెప్పవలసింది ఉంటేనే బోధించు.



రిచర్డ్ వాట్లే

# ప్రజావాక్కు



## మణిపూర్‌ను పట్టించుకోరా?

గత ఐదు మాసాలుగా మణిపూర్‌లో హింస జరుగుతూనే ఉంది. కూకీలు, నాగాలు, మైతీస్ మధ్య హింస చెలరేగుతూనే ఉంది. ప్రత్యేకంగా కూకీలు, నాగాలకు చెందిన అనేకులు తమ గృహాలను కోల్పోయి, పక్కరాష్ట్రాల్లో తలదాచుకుంటున్నారు. మరికొంత మంది ప్రభుత్వం కల్పించిన తాత్కాలిక రిలీఫ్ క్యాంప్‌లో జీవిస్తున్నారు. మహిళలు, చిన్నపిల్లలు ఆహారం, పాలు దొరకక అల్లాడిపోతున్నారు. సరైన సదుపాయాలు లేక మణిపూర్ ప్రజలు గత ఐదుమాసాలుగా ఇబ్బందులను ఎదుర్కొంటూనే ఉన్నారు. శాంతిభద్రతలను కాపాడడంలో రాష్ట్ర ప్రభుత్వ విఫలమైంది. మహిళలపై సాయుధదళాలు, కామాంధులు లైంగిక హింసలకు పాల్పడడం సిగ్గుచేటు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే తగిన చర్యలు తీసుకుని, మణిపూర్‌లో సాధారణ పరిస్థితులు ఉండేలా చూడాల్సిన బాధ్యత ఉంది.

- వాణి, హైదరాబాద్

## మహిళా పోలీసు అధికారుల కొరత

తెలంగాణరాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లోని స్థానిక పోలీస్‌స్టేషన్లలో మహిళా కానిస్టేబుళ్ల అధికారిణుల కొరత ఉంటోంది. అందువల్ల స్టేషన్‌కి వచ్చే మహిళలు ఇబ్బంది పడుతున్నారు. ఇంటిచుట్టుపక్కల నివాసంఉంటోన్నవారితోగాని,ఇతర వ్యక్తులతోగాని ఏవైనాగొడవలు జరిగినపుడు కొంతమంది అసభ్య కరమైన పదజాలంతో దూషిస్తూ తిడుతుంటారు. అప్పుడు వారు స్థానిక పోలీస్‌స్టేషన్‌లలో ఫిర్యాదుచేస్తారు. అయితే గొడవ జరిగిన సందర్భంలో అనుచితంగా మాట్లాడిన మాటలను మగ పోలీస్ అధికారులతో చెప్పడానికి మహిళలు ఇబ్బందిపడుతుంటారు. కావున స్టేషన్‌లలో మహిళాకానిస్టేబుల్ అధికారులను నియమిస్తేబాగుంటుంది. మగపోలీసుఅధికారులు ఆడవారిని ముట్టుకోవడం, వారిపై చేయిజేసుకునే అధికారంలేదు. కావున ఈ నియమాన్ని పోలీస్‌అధికారులందరూ గుర్తుంచుకోవాలి.

- ఎన్.శ్వేతారెడ్డి, హైదరాబాద్

## మణిపూర్‌ను పట్టించుకోరా?

రోజురోజుకు పర్యావరణ కాలుష్యం పెరుగుతున్నది. ఇందుకు ఎవరినో నిందించడం కాదుకాని, దీన్ని పరిరక్షించు కోవాల్సిన బాధ్యత మనందరిపైఉంది. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా పలురకాల వస్తువుల అవసరం పెరిగింది. వీటిని తయారుచేయాలంటే పరిశ్రమలఅవసరం కూడా ఉంది. దీంతో పరిశ్రమలు పెరిగిపోతున్నాయి. పరిశ్రమలలో నెలకొన్న వ్యర్థాలను బయటికి వదలడం వల్ల నీటికాలుష్యం, వాతావరణ కాలుష్యం పెరిగిపోతున్నది.

- ఎ.శోభారాణి, ఉప్పల్

## అవగాహన కల్పించాలి

ప్రజల చేతప్రజల కొరకు ప్రజలే ఎన్నుకున్న ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్యం అంటారు. కానీ ప్రస్తుతం ఈ విధానం కాలక్రమేణా క్రమంగా కనుమరుగవుతూ వస్తోంది. ఎన్నికల్లో గెలవడానికి రాజకీయ పార్టీలన్నీ ఒకరితో మరొకరు పోటీపడి సంక్షేమ పథకాలు, ఉచిత హామీలు అని మేనిఫెస్టోలో ప్రకటించి గెలిచాక వాటిని తీర్చడానికి ప్రభుత్వ రాబడిని ఖర్చు చేస్తున్నాయి. కొన్నిసార్లు ప్రభుత్వంలోని ఖజానా సరిపోక వివిధ బ్యాంకుల నుంచి వేలకోట్ల రూపాయలను అప్పుగా తెచ్చి ఖర్చు చేస్తున్నారు. ఇలా చేయడం వల్ల క్రమంగా రాష్ట్రం అప్పుల పాలవుతోంది. వీటిని తీర్చడానికి మళ్లీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రలందరి మీద వివిధ ప్రత్యక్ష, పరోక్ష పన్నుల రూపంలో టాక్స్‌లను విధిస్తోంది. ఇలా చేయడం వల్ల ఆర్థిక భారం మొత్తం చివరకు ప్రజలు మీదే పడుతోంది.

- కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

## మహిళలపై పెరుగుతున్న హింస

ఇటీవల కాలంలో భారతదేశంలో మహిళలపై లైంగిక దాడులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. పట్టపగలే ఒంటరిగా మహిళలు రోడ్డుపై నడవడం కాదు ఇంట్లో కుటుంబ సభ్యుల మధ్య జీవిస్తున్న బాలికలకు, మహిళలకు కూడా భద్రత లేదు. రౌడీ మూకలు ఇండ్లలోకి జొరబడి మహిళలపై అత్యాచారాలకు పాల్పడుతున్నారు. ఇటీవల మధ్య ప్రదేశ్‌లో 12 సంవత్సరాల బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డారు. ఆ బాలిక తీవ్రమైన అనారోగ్యంతో సాయం కోసం ఇంటింటికి వెళ్లి కోరినా, ఎవరూ సాయం చేసేందుకు ముందుకు రాలేదు. మానవత్వం ఎంతగా మసకబారిపోతున్నదో దీనిబట్టి అర్థం చేసుకోవచ్చు.

- రూతు, నంద్యాల

## డెంగ్యూతో జాగ్రత్త

తెలుగురాష్ట్రాల్లో డెంగ్యూ జ్వరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ప్రత్యేకంగా పిల్లలు,మహిళలు ఈవ్యాధి బారినపడుతున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండని కారణంగా ఈ వ్యాధికి గురవుతున్న సంఖ్య పెరుగుతున్నది. దీంతో ప్రభుత్వ ఆసుపత్రులు రోగులతో నిండిపోతున్నది. డెంగ్యూ జ్వరంతో బాధ పడుతున్నవారు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎప్పటికపుడు వైద్యుల పర్యవేక్షణలో ఉండాలి. వైద్యులు సూచించిన మందులనే వేసుకోవాలి. అంతేకాక ప్రత్యేకంగా గర్భిణులు ఏరకమైన జ్వరాలకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. సీజన్ మారినప్పుడు మరింత అప్రమత్తంగా ఉండాలి. ప్రస్తుతం వర్షాకాలం పోయి, శీతాకాలం ప్రారంభం అయ్యింది. ఈ సీజన్‌లో చంటిపిల్లల్ని జాగ్రత్తగా కాపాడుకోవాలి. వృద్ధులు, పిల్లలు చలిబారిన పడకుండా చూసుకోవాలి.

- పి.శామ్యూల్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రిజర్వేషన్ల తక్షణ అమలుకు పరిష్కార మార్గాలు

ప్రజాప్రాతినిధ్య చట్టంలో ఒక చిన్న సవరణ ద్వారా ఎలాంటి రాజ్యాంగ సవరణ అవసరం లేకుండా రిప్రజెంటేటివ్ ఆఫ్ పీపుల్స్ యాక్ట్ 1951 ప్రకారం మహిళా రిజర్వేషన్లు ఇవ్వవచ్చును. దాని గురించి లోక్‌సత్తా గత 20 ఏళ్లుగా పోరాడుతుంది. మొత్తం 1952 నుంచి ఇప్పటి వరకు అసెంబ్లీలకు పార్లమెంటుకు పోటీ చేసిన వారి మహిళల వివరాలు వారి గెలుపు శాతం కూడా గమనిస్తే పోటీ చేసే మహిళల గెలుపు శాతం పురుషుల కంటే ఎక్కువగా ఉందని అధికారిక లెక్కలు తెలుపుతున్నాయి. ప్రజాప్రతినిధ్యం చట్టంలో చిన్న మార్పుల ద్వారా మహిళా రిజర్వేషన్లు ఇప్పటికిప్పుడు ఎలా కల్పించవచ్చో ఆధారాలతో సహా ఒక నివేదిక రూపంలో లోక్‌సత్తా ఉద్యమ సంస్థ ఒక పుస్తకాన్ని ప్రచురించింది. ఆ ప్రతిపాదనను దేశంలోని అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పక్షాలకు, ఎమ్మెల్యేల ఎంపిలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రధానమంత్రితో సహా పార్టీలకు అతీతంగా వారికి విజ్ఞప్తి చేస్తూనే ఉన్నారు. కానీ సులభమైన మార్గాన్ని విడిచిపెట్టి కఠినమైన రాజ్యాంగసవరణ అనే ఒక 'ఇనుప గుగ్గిళ్ల'ను మనదేశ ప్రజల చేత మింగిస్తున్నారు.



బండారు రామ్మోహన్‌రావు

మహిళా రిజర్వేషన్ బిల్లు చట్టసభల ముందుకు వచ్చిన ప్రతిసారి అందరూ మహిళా రిజర్వేషన్ అనే అద్దంలో తమ మొహం చూసుకుందామని అనుకుంటున్నారు. అలాగే ఆ క్రెడిట్ తమఖాతాలో వేసుకోవాలని ఎవరికి వారు ప్రయత్నం చేస్తున్నారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు అనే పిల్లి మెడలో ఎవరూ గంట కట్టడం లేదు. మొత్తానికి ఎన్డీయే ప్రభుత్వం పిల్లి మెడలో గంట కట్టింది. ప్రస్తుతం చట్టసభల్లో కేవలం ఎస్సీ, ఎస్టీ వారి జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గం డిలిమిటేషన్ జరిగిన ప్రతిసారి దేశంలో ఎస్సీ, ఎస్టీ జనాభా పెరిగినప్పుడల్లా దానికి అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ సీట్ల సంఖ్య కూడా పెరుగుతుంది. ఇక గత మూడు దశాబ్దాలుగా మహిళా రిజర్వేషన్ల బిల్లుచర్చకు వచ్చినప్పుడల్లా సమాజంలోని మిగతా అన్నివర్గాల రిజర్వేషన్లు అప్పుడే జ్ఞాపకం వస్తాయి. ఇది కావాలని అధికార ప్రతిపక్షాల పార్టీలు చేసే కుట్ర. అలాంటి ఎదుటి వారి మీద నెపం మోపి వాళ్లు వద్దంటున్నారని తప్పించుకోవడానికి సాకుగా మాత్రమే ఉపయోగించుకుంటున్నారు. రిజర్వేషన్లు అమలు చేయకుండా తప్పించుకుంటున్నారు. మొత్తానికి మహిళా రిజర్వేషన్ బిల్లు ఉభయసభలో పాస్ అయినా కూడా అమలు కావడానికి మరొక దశాబ్దకాలం పట్టేటట్లు ఉంది. అలా కాకుండా వెంటనే జనాభా లెక్కలు పూర్తి చేసి డిలిమిటేషన్ కూడా చేయడానికి రేపటి 2024 ఎన్నికల్లో అమలు చేయడానికి సమయం సరిపోదు. ఇక ప్రస్తుతం ప్రభుత్వం చెప్పే ప్రాసెస్ చూస్తే 2029 ఎన్నికలలో కూడా మహిళా రిజర్వేషన్లు అమలు చేసే అవకాశం లేదు. దానికి మరో ఐదేళ్లు ఆగాలి. అంటే 2034 వరకు ఆగాల్సిందే. అంటే మనం ఎక్కాల్సిన మహిళా రిజర్వేషన్ అనే రైలు జీవిత కాలం లేటు అన్నట్లుగా మహిళా రిజర్వేషన్ల అమలుకు మరొక దశాబ్దకాలం పట్టేటట్లుగా ఉంది. డిలిమిటేషన్ అనే ప్రక్రియను అడ్డం పెట్టుకొని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం అలాగే ప్రతిపక్షాలు కూడా ఆడుతున్న నాటకం బట్టబయలు చేయాలి. అదేమిటంటే ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో తెలంగాణలో ప్రస్తుతం ఉన్న 119 సీట్లను 153కి పెంచాలని ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 175 సీట్లను 225కి పెంచాలని స్పష్టంగా పేర్కొన్నారు. కానీ దానికి కూడా డిలిమిటేషన్ ప్రక్రియ 2026 దాకా మొదలు పెట్టే అవకాశం లేదని కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే ప్రభుత్వం సాకుగా చూపిస్తుంది. కానీ మనసుంటే మార్గం ఉంటుందని అవసరమైతే ఇవన్నీ అడ్డంకులు కావని మనకి జమ్మూకాశ్మీర్‌లో డిలిమిటేషన్ ప్రక్రియ మొదలు పెట్టి పూర్తి చేసింది కూడా జమ్మూ కాశ్మీర్ అడ్డంరాని డిలిమిటేషన్ ప్రక్రియ తెలుగు రాష్ట్రాలకు అలాగే ప్రస్తుత మహిళా బిల్లుకు ఎందుకు అడ్డం వస్తుంది. ఒకే దేశం ఒకేచట్టం కదా మరి ఈ ప్రశ్న ప్రతిపక్షాలు కూడా వేయడం లేదు. అందుకే మహిళా రిజర్వేషన్ అమలు ప్రక్రియ ఎంత దూరం పోతే అంత మంచిది అని అన్ని సాంప్రదాయ పార్టీలు మహిళలను మోసం చేస్తున్నాయి. అందుకే దశాబ్ద కాలం పట్టినా సరే ప్రస్తుతం ఈ మహిళా బిల్లు పాస్ అయింది కదా అని ఎప్పుడో పెట్టే బిరియాని కోసం ఈ రోజు నుండి మహిళా ఆశావహ అభ్యర్థులు పస్తులు ఉండాల్సిందేనా. అలాకాకుండా ఇప్పటికిప్పుడు ఏమైనా పరిష్కార మార్గం ఉందా అని ఆలోచించాలి. మొదటిది జమ్మూ కాశ్మీర్‌లో ఎలా ఈ డిలిమిటేషన్ అనే వైతరణి నదిని ఎలా దాటారు దాని ప్రకారం ప్రక్రియను వెంటనే ప్రారంభించాలి. ప్రస్తుతం 2011 జనాభా లెక్కలు అందుబాటులో ఉన్నాయి. కనుక వాటి ప్రకారం దేశంలో ఇప్పుడున్న సీట్ల సంఖ్యలతోనే మహిళా రిజర్వేషన్లు అమలు చేయవచ్చు. ఇప్పటికే తెలంగాణ మున్సిపల్ శాఖా మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహా మరికొందరు మహిళల కోసం అవసరమైతే మా సీట్లనే త్యాగం చేస్తామని ఘనంగా ప్రకటిస్తున్నారు. వారు ప్రకటించినట్లుగానే 33 శాతం మహిళలకు లాటరీ ద్వారా గాని లేక ఆయా నియోజకవర్గాల్లో మహిళా ఓటర్ల సంఖ్యను బట్టి నిర్ణయించవచ్చు. మహిళా ఓటర్ల సంఖ్యలో దేశంలోని ఏ నియోజకవర్గం తీసుకున్నా కూడా పురుషుల ఓట్లకు మహిళల ఓట్ల సంఖ్యకు వ్యత్యాసం అరశాతం లేక ఒక్క శాతం కంటే ఎక్కువ తేడా ఉండదు. కనుక ఇప్పుడు ఈ లెక్కల గొడవ ఎందుకు అనుకుంటే ఒకవేళ లెక్కలు తీసినా కూడా ఎవరైనా కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకునే అవకాశం ఉంటుంది. కనుక ప్రస్తుతం పంచాయతీరాజ్ వ్యవస్థలో చేస్తున్నట్లు లాటరీ పద్ధతిలో అవుతే దీన్ని ఎవరు కాదనరు. అలాగే రొటేషన్‌సిస్టం కూడా పెట్టుకోవచ్చు. అప్పుడు మంత్రుల మాటలకు విలువ ఉంటుంది. ఎవరి సీటుపోయినా వారు బాధపడాల్సిన అవసరం ఉండదు. ఇక ఇలా కాకుండా ఈరాజ్యాంగ సవరణ ద్వారా ఇది అమలు అయినప్పుడు అమలు అవుతుంది. ప్రజాప్రాతినిధ్య చట్టంలో ఒక చిన్న సవరణ ద్వారా ఎలాంటి రాజ్యాంగ సవరణ అవసరం లేకుండా రిప్రజెంటేటివ్ ఆఫ్ పీపుల్స్ యాక్ట్ 1951 ప్రకారం మహిళా రిజర్వేషన్లు ఇవ్వవచ్చును. దాని గురించి లోక్‌సత్తా గత 20 ఏళ్లుగా పోరాడుతుంది. మొత్తం 1952 నుంచి ఇప్పటి వరకు అసెంబ్లీలకు పార్లమెంటుకు పోటీ చేసిన వారి మహిళల వివరాలు వారి గెలుపు శాతం కూడా గమనిస్తే పోటీ చేసే మహిళల గెలుపు శాతం పురుషుల కంటే ఎక్కువగా ఉందని అధికారిక లెక్కలు తెలుపుతున్నాయి. ప్రజాప్రతినిధ్యం చట్టంలో చిన్న మార్పుల ద్వారా మహిళా రిజర్వేషన్లు ఇప్పటికిప్పుడు ఎలా కల్పించవచ్చో ఆధారాలతో సహా ఒక నివేదిక రూపంలో లోక్‌సత్తా ఉద్యమ సంస్థ ఒక పుస్తకాన్ని ప్రచురించింది. ఆ ప్రతిపాదనను దేశంలోని అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పక్షాలకు, ఎమ్మెల్యేల ఎంపిలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రధానమంత్రితో సహా పార్టీలకు అతీతంగా వారికి విజ్ఞప్తి చేస్తూనే ఉన్నారు. కానీ సులభమైన మార్గాన్ని విడిచిపెట్టి కఠినమైన రాజ్యాంగసవరణ అనే ఒక 'ఇనుపగుగ్గిళ్ల'ను మనదేశ ప్రజల చేత మింగిస్తున్నారు. మహిళా రిజర్వేషన్లు ఇవ్వడానికి ఇష్టం లేని సాంప్రదాయ రాజకీయ పక్షాలు ముఖ్యంగా అధికారంలో ఉన్న పక్షాలు రాజ్యాంగ సవరణకు వస్తున్నఅడ్డంకులను ఒక అవకాశంగా వాడుకుంటున్నాయి. ఆర్పియాక్ట్‌లో చిన్నసవరణ చేసి ప్రతి పార్టీ 33 శాతంగాని లేక అంతకంటే మించికూడా నిర్ణయించిన మేరకు రిజర్వేషన్లు మహిళలకు ఇవ్వకపోతే వారి పార్టీ గుర్తింపురద్దు చేస్తామనే ఒక కండిషన్ పెడితే సరిపోతుంది. అన్ని పార్టీలు తప్పక మహిళలకు నిర్ణయించిన శాతం మేరకు ప్రాతినిధ్యం ఇవ్వాల్సి ఉంటుంది. ఈ ప్రతిపాదన తెచ్చినప్పుడల్లా కొందరు ఇందులో వాదన కూడా ఎందుకు తెస్తారు ఆడవాళ్లు మగవాళ్లతో పోటీ చేసే గెలవగలుగుతారా అనే ప్రశ్న మనముందు ఉంచుతారు. ప్రస్తుతం ఎలాంటి మహిళా రిజర్వేషన్లు లేకుండానే ప్రస్తుత పార్లమెంటులో 82 మంది మహిళలు ఉన్నారు. వారందరూ మహిళల మీద మహిళలే పోటీ చేసి గెలిచిన వారు కాదు కదా. చాలా మంది పురుషులతో పోటీ పడి గెలిచినవారున్నారు. కానీ వారిలో కొందరు రాజకీయ కటుంబ వారసులుగా వచ్చినవారు ఉంటారు. ఉదాహరణకు సుప్రియ సులే, కళిమొని, కల్వకుంట్ల కవిత, ఇలా ఒక 20, 30 మంది పేర్లను మనం చెప్పగలుగుతాం కానీ మిగతావారు ఎలాంటి రాజకీయ కుటుంబ నేపథ్యం నుంచి రానివారు కూడా చాలా మంది పురుషులతో పోరాడి వివిధ రాష్ట్రాల శాసనసభలకు పార్లమెంటుకు గెలిచి వచ్చినవారే. మరి ఇలా ఎందుకు ప్రయత్నం చేయకూడదంటే మహిళా రిజర్వేషన్ల చిక్కుముడి ఎన్నిరోజులు వీడకపోతే పురుషాధిక్య సమాజంలో వారికి అంత మంచిది కనుక ఇలా సులభమైన పరిష్కారాలవైపు చూడరు. ముహూర్తం ఆసన్నమైన భావాలు ముందుకు వస్తే ఎలాంటి అవరోధాలు అడ్డంకులుగా మారకుండా ఉంటాయనడానికి నేటి మహిళా బిల్లు గురించి సన్నాయినొక్కులు నొక్కుతూనే తప్పనిసరి మద్దతు ఇవ్వాల్సిన పరిస్థితి అని రాజకీయ పార్టీలకు అనివార్యమైంది. దీన్ని మనం అర్థం చేసుకోవాలి. ఇప్పటికే ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలు అన్నీ మహిళల పేరు మీదుగానే ఇవ్వడానికి ప్రధాన కారణం మహిళా ఓటు బ్యాంకును కొల్లగొట్టడానికే అని వేరేగా చెప్పనవసరం లేదు. మరొకసారి మహిళా ఓటు బ్యాంకును కొల్లగొట్టడానికి అన్ని రాజకీయ పక్షాలు తప్పనిసరిగా ఇప్పుడు వచ్చిన మహిళా బిల్లును ఆహ్వానించారు. దానికి అనుగుణంగా అనుకూలంగా ఓటు వేశారు. ఈ విజయాన్ని గమనిస్తే మనకు అర్థం అవుతుంది. మహిళలు అలాగే మహిళా అభ్యున్నతి కోరుకునే పురుషులు కూడా రాజకీయ పార్టీల మీద ఒత్తిడి పెడితే తప్పక ఆకాశంలో సగం అవకాశాల్లో సగం మహిళలకు దక్కుతాయని పార్లమెంటులో పాసైనా ఇప్పటి మహిళా బిల్లు ఒక ఉదాహరణ మాత్రమే. ఎలాగూ మహిళా రిజర్వేషన్ల బిల్లు పాస్ అయింది. కనుక అందులో పేర్కొన్నట్లుగానే 33 శాతం రిజర్వేషన్లు ఆయా రాజకీయ పార్టీలు మహిళలకు ఇస్తే సరిపోతుంది. ఇలా మరో 10, 15 ఏళ్ల తర్వాత అమలు కావలసిన రిజర్వేషన్లు రేపు 2024 ఎన్నికలకే అమలు చేయవచ్చును. రాజకీయ పక్షాలు ఆవైపుగా ఆలోచించాలి.

# వాస్తవికతకు దూరమవుతున్న కెనడా

కనుమ ఎల్లారెడ్డి

కెనడా కళ్ళు ఉండి చూడలేని కబోధి అని తెలుస్తోంది. నిజ్జార్ హత్య ఉదంతం రెండు దేశాల మధ్య చిచ్చు పెడుతోంది. భారత్ శాంతి కాముక దేశం అని పేరు. ఎట్టి పరిస్థితులలోనూ భారత్ ఉగ్రవాదచర్యలను ప్రోత్సహించదు. ఈ విషయం కెనడాకు చెప్పినా, కెనడా అపరిపక్వతగా వ్యవహరిస్తోంది. వాస్తవాలు అంగీకరించడం లేదు, తెలుసుకోవాలన్న స్థితి కూడా కెనడాకు లేదు. నిజ్జార్ భారతీయుడు అనే ఒక నెపం తప్పా మరేమి లేదు. కెనడాలో సిక్కు మతస్తులు ఎక్కువ. వారి మద్దతు కెనడా ప్రభుత్వానికి అత్యవసరం. అది గ్రహించే కెనడా సిక్కులకు మద్దతు పలుకుతోంది. పదే, పదే నిజ్జార్ హత్య వెనుకల భారత్ ఏజెంట్లు వున్నారని ట్రూడో అంటున్నారు. దానికి భారత విదేశాంగ మంత్రి యస్.జైశంకర్ నిజ్జార్ హత్య కంటే కెనడా ప్రభుత్వం ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని, ఇది కెనడాకు మంచిది కాదని హితబోధ చేశారు. అయినా కెనడా, భారత్ హస్తం ఉందని పదే పదే చెబుతుండటంతో జైశంకర్ తీవ్రంగా ఖండించారు. అమెరికా పర్యటనలో ఉన్న జైశంకర్, భారత్ ఎప్పుడూ ఉగ్రవాదం ప్రోత్సహించదని, మేం వాస్తవాలు చెబుతున్నాం అని గట్టిగా చెప్పారు. కెనడా చాలా అపరిపక్వంగా మాట్లాడుతోందని నిజా నిజాలు చూడటం లేదని చెప్పారు. నిజ్జార్ హత్య వెనకాల భారత్ హస్తమే ఉంటే మేం ఉపేక్షించడం. అందుకు తగిన చర్యలు తీసుకునేవాళ్లం. అతని ఆటలు భారత్‌లో సాగకే కెనడాకు పారిపోయి తన ప్రాబల్యం చూపిస్తూ ఒకపక్క ట్రూడో ప్రభుత్వానికి అండగా ఉంటూ తన విధానాన్ని వ్యాపింపచేశాడు. ఇంకా ఎందరో భారత్‌లో పలు నేరాలుచేసి కెనడాలోఉన్నారు. వారిని తమకు అప్పగించాలని భారత్ చేసిన విజ్ఞప్తి కెనడాపట్టించుకోలేదు. నిజ్జార్ హత్యపై ఎటువంటి వాస్తవాలు చూపకుండా అనేక నిందలు వేస్తోంది. ఇది భారత్ చాలాతీవ్రంగా పరిగణిస్తోంది. కెనడాప్రభుత్వ ఉదాసీన వైఖరే ఇందుకుకారణం. భారత్ ఎట్టిపరిస్థితుల్లోనూ అబద్దాలు చెప్పదు. నిజ్జార్‌హత్య ఆధారాలు అడుగుతుంటే నీళ్లు నములుతోంది.అక్కడే దానివైఫల్యం కనపడుతోంది. ఇందుకు భారత్‌ను వేలెత్తిచూపడం దాని అపరిపక్వత వైఖరే కారణం. ఈ విషయంలో ఎవరు ఏమనుకున్నా, అగ్రదేశానికి మా జవాబు చెప్పాం. దీనిపై తేల్చుకోవాల్సింది ఇక కెనడాయే. భారత్ ఎవరి చట్రంలోలేదు. నిజాలు వెల్లడిచేయడమే భారత్‌కుతెలుసు. మేం నాలుగు గోడల మధ్య లేం. నిజాలు చెప్పటమే మాకు తెలుసు. ఈ విషయం కెనడా గ్రహిస్తే మంచిది. మేం మరీ మరీ చెబుతున్నాం. నిజ్జార్ హత్యతో మాకు ఎటువంటి సంబంధం లేదు.

# అప్పులు-రాజధానిపై 'కాగ్' చెప్పిందేమిటి!

బొల్లిముంత సాంబశివరావు

రాష్ట్ర ప్రభుత్వ అప్పులు, రాజధాని ఏర్పాటు పైన వైసిపి, టిడిపి పార్టీల మధ్య తీవ్ర వాదోపవాదాలు, విమర్శలు నిరంతరం కొనసాగుతున్నాయి. అప్పులు మీ పాలనలో ఎక్కువ అంటే, మీ పాలనలోనే ఎక్కువ అంటూ విమర్శించుకుంటున్నారు. రాజధాని ప్రకటనలో చంద్రబాబు లాభీ ఆర్థిక ప్రయోజనాలు ఇమిడి ఉన్నాయని వైసిపి, రాజధాని మార్పు విషయంలో వైసిపి లాభి ప్రయోజనాలు ఉన్నాయని టిడిపిలు వాదులాడుకుంటున్నాయి. ఈ విమర్శల, ప్రతి విమర్శల నేపథ్యంలో కాగ్ నివేదిక వీటిపై నిగ్గు తేల్చిన విషయాలు ఏమిటన్నది చూద్దాం! ఎపి ఆర్థిక స్థితిగతులపై 31-3-22న కంట్రోలర్ అండ్ ఆడిటర్ (కాగ్) సమర్పించింది. ఇందులో రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, రెవిన్యూ, రవాణా, రాజధాని తదితర అంశాలను ప్రస్తావించింది. 2021-22 సంత్సరానికి రాష్ట్ర ప్రభుత్వ మొత్తం అప్పులు, 3,72,503 కోట్లుగా ఉందని కాగ్ నివేదిక పేర్కొంది. ఇందులో 99% మేర రుణాలు 13.99% వడ్డీతో తీసుకున్నవని చెప్పింది. 2018 నుండి 2022 వరకు అంతర్గత రుణాలు77.54% పెరిగాయని నివేదిక వెల్లడించింది. గడిచిన ఐదుసంవత్సరాల్లో తలసరి రుణం 61% పెరిగిందని, బడ్జెటేతర రుణాలు కూడా కలుపుకుంటే తలసరి రుణభారం 92,796 రూపాయలుగా పేర్కొంది. వచ్చే ఏడేళ్లలో 1,29,817 కోట్ల రుణాల్ని తీర్చాల్సి ఉందని కాగ్ వివరించింది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో రెవిన్యూ ఖర్చులు 4.25% పెరిగాయి. మొత్తం అప్పుల్లో టిడిపి, వైసిపి ప్రభుత్వాలు చేసిన అప్పులను కూడా నివేదిక ప్రస్తావించింది. 2014-15 నుంచి 2019 ఫిబ్రవరి వరకు చంద్రబాబు ప్రభుత్వం చేసిన అప్పులు ఈ విధంగా ఉన్నాయి. రాష్ట్ర విభజన తర్వాత అప్పుల వాటాలో ఆంధ్రప్రదేశ్‌ది 97,123.93 కోట్లుగా ప్రస్తావించింది. 2014-15లో కొత్తగా చేసిన అప్పు 21,481 కోట్లు కాగా, పాత అప్పుల చెల్లింపు 9,099 కోట్లు, నికర అప్పు 1,48,743 కోట్లు. 2015-16లో కొత్త అప్పులు 77,265 కోట్లు ఉంటే తీర్చిన అప్పు 50,859 కోట్లు, నికర అప్పు 1,73,854 కోట్లు. 2016-17లో చేసిన అప్పు 93,619 కోట్లు అయితే తీర్చిన అప్పు 61,963 కోట్లు కాగా నికర అప్పు 2,01,314 కోట్లు, 2017-18లో చేసిన కొత్త అప్పు 1,33,687 కోట్లు, తీర్చిన అప్పు 1,08,853 కోట్లు. నికర అప్పు 2,23,706 కోట్లు. 2018-19లో చేసిన అప్పు 1,36,084 కోట్లు, పాత అప్పుల తీర్చినది 97,940 కోట్లు. నికర అప్పు2,37,510 కోట్లు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేసిన అప్పులు ఇలా ఉన్నాయి. 2019-20లో కొత్తగా చేసిన 1,57,859 కోట్లు కాగా, పాత అప్పులు తీర్చింది 1,13,197 కోట్లు. పాత అప్పుతో కలిపి నికర అప్పు 3,01,802కోట్లు. అది 2020-21లో 3,60,333 కోట్లకు, 2021-22కి 3,98,903కోట్లకు నికర అప్పు చేరుకుంది. 2023 నాటికి రాష్ట్రం మొత్తం అప్పు 4,42 లక్షల కోట్లని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రకటించారు. ఇందులో చంద్రబాబు ప్రభుత్వం చేసిన 2,37,510 కోట్లు కాగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేసింది 2 లక్షల 5 వేల కోట్లు. టిడిపి వైసిపి ప్రభుత్వం చేసిన అప్పులు ఇంకా ఎక్కువగా చెబుతున్నది. టిడిపి, వైసిపి చేసిన అప్పులు అత్యధిక మొత్తం వడ్డీల చెల్లింపులకే వినియోగించటం గమనించాల్సిన అంశం. వడ్డీలభారం ఏవిధంగా ఉంది వెల్లడౌతోంది. కేంద్ర ప్రభుత్వం పంచాయితీలకు ఇచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ బకాయిలకు జమ చేసిందని చెబుతున్నారు. పరిమితికి మించి అప్పులు ఉండటంవలన రాష్ట్రం అప్పుల పాలైందని, ఉద్యోగులకు సకాలంలో జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని తన నివేదికలో కాగ్ పొందుపర్చింది. ఇందుకు కారణం సంక్షేమ పథకాలుగా పేర్కొంటూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తొలి 7 నెలల్లో రాష్ట్రానికి వచ్చిన మొత్తం రాబడులు 1,25,111 కోట్లు కాగా, అందులో సగం సంక్షేమ పథకాలకు ఉపయోగించారని, మిగతా సగం పాతఅప్పుల మీద వడ్డీలు చెల్లించటానికి, సబ్సిడి బిల్లులు, ఉద్యోగుల జీతాలకు, పెన్షన్లకు వినియోగించారని, కేవలం 8,739కోట్లు మాత్రమే పెట్టుబడి వ్యయం చేశారని పేర్కొంది. సంక్షేమ పథకాల వల్లే రాష్ట్రం అప్పుల పాలైందని కాగ్ చెప్పటం సరైన విశ్లేషణ కాదు. బడా పెట్టుబడిదారులకు ఇస్తున్న లక్షల కోట్ల రాయితీలను గమనిస్తే, సంక్షేమ పథకాలకు ఇచ్చేది చాలా తక్కువ. ప్రజల చేతుల్లో డబ్బులు అందటం వలన మార్కెట్‌లో ప్రజల కొనుగోలుశక్తి పెరిగిన రాష్ట్ర ఆదాయం పెరుగుతుంది. అందువల్ల సంక్షేమ పథకాలు రాష్ట్ర అప్పులకు కారణం కాదు. సంక్షేమ పథకాల అవసరం లేకుండా ప్రజల ఆర్థిక పరిస్థితి పెరిగే విధంగా భూసంస్కరణలు అమలు జరపకపోవటం, ఉపాధి అవకాశాలు కల్పించకపోవటం, పారిశ్రామిక విస్తరణకుచర్యలు తీసుకోకపోవటం వలన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతి, పరిశ్రమాధిపతులకు రాయితీలు కారణంగా రాష్ట్రం అప్పుల పాలైంది. గత టిటిపిప్రభుత్వం, నేటి వైసిపి ప్రభుత్వం, ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలే. రెండు ప్రభుత్వాలు బడా పెట్టుబడిదారుల, భూస్వాముల ప్రయోజనాలు కాపాడేవే. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను వీరి ప్రయోజనాల కోసం ఉపయోగించటం వల్లే రాష్ట్రం అప్పుల పాలైంది. టిడిపి, వైసిపి ప్రభుత్వాలు అప్పులపై అప్పులు చేస్తూ ప్రజలపై రుణభారం మోపుతున్నాయి. ప్రజలుఉద్యమాల్లోకి రాకుండా తమ చుట్టూ తిప్పుకునేందుకే సంక్షేమ పథకాలు ప్రకటిస్తున్నాయి. అమరావతి రాజధాని గురించి కూడా తన నివేదికలో కాగ్ పేర్కొన్నది. అమరావతిరాజధాని అనేది రాష్ట్రంపై అంతులేని ఆర్థిక భారాన్నిమోపుతుందని కాగ్ నివేదిక హెచ్చరికచేసింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు తక్షణం, బహిష్యత్తులోనూ మోయలేని ఆర్థిక భారాన్ని కలిగిస్తుందని నివేదిక స్పష్టంచేసింది. గ్రీన్ ఫీల్డ్ రాజధాని పేరుతో నిపుణుల కమిటీసిఫార్సులకు విరుద్ధంగా ప్రభుత్వభూములు విస్తారంగా ఉండే భూముల ప్రాంతాన్ని వదిలి వేసి బయట వ్యక్తుల నుంచి చాలా ఎక్కువ భూములను పూలింగ్ పేరుతో సేకరించిందని స్పష్టంచేసింది. రాజధాని విషయంలో టిడిపి ప్రభుత్వం అనుసరించిన విధానాలను, భూసేకరణను కాగ్ తీవ్రంగాతప్పుపట్టింది. తగిన విధానం లేకుండా నామినేషన్లపై మాస్టర్ ప్లాన్ కన్సల్టెంట్ ఎంపిక, ఆర్థిక ప్రణాళికలేకుండా సిఆర్‌డిఎ 33,476కోట్ల ప్యాకేజీ ఒప్పందాలను తప్పుపట్టింది. నిబంధనలకు విరుద్ధంగా జలవనరుల పరిధిలో అనధికారిక గ్రీవెన్స్ సెల్ నిర్మాణం చేపట్టి పనులను 2017 నుంచి 2019 వరకు ప్రారంభించలేదని వెల్లడించింది. కాంట్రాక్ట్ పనుల్లో 1,282.83 కోట్లు అడ్డగోలుగా అడ్వాన్స్‌లు ఇచ్చిందని నామినేషన్లపై కన్సల్టెన్సీలకు, కన్సల్టెట్లకు ధారపోసింది. 28.96 కోట్లుగా నివేదిక వెల్లడించింది. అంతే కాకుండా లోప భూయిష్టంగా డిపిఆర్ ఉన్నాయని, కేంద్రం వివరణ కోరినా స్పందించలేదని, అమరావతిలో పేదలకు, రైతులకు కౌలు చెల్లింపుల్లోనూ అక్రమాలు జరిగాయని నివేదిక వెల్లడించింది.

'కాగ్' నివేదిక రాజధానిగా అమరావతిని ప్రకటించటాన్ని తప్పుపట్టింది. శివరామకృష్ణ కమిషన్ సిఫార్సులకు, నిపుణుల సూచనలకు భిన్నంగా చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటం సరికాదని, ఆ నిర్ణయంలో స్వార్థపర ప్రయోజనాలు ఉన్నాయని పేర్కొంది. 'కాగ్' నివేదికను వైసిపి, టిడిపి పార్టీలు తమకు అనుకూలంగా ఉన్న భాగాలను తీసుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ అప్పుల గురించి కాగ్ పేర్కొన్న దాన్ని తీసుకుని తన రాజకీయ ప్రయోజనం కోసం వైసిపి ప్రభుత్వంపై టిడిపి విమర్శలకు ఉపయోగించుకుంటున్నది. రాజధాని విషయంపై టిడిపిపై విమర్శ కోసం కాగ్ పేర్కొన్న దాన్ని వైసిపి ఉపయోగిస్తున్నది. ఈ రెండు పార్టీలు కాగ్ నివేదికను తమ రాజకీయ ప్రయోజనాల కోణంలోనే చూస్తున్నాయి తప్ప అప్పులు, రాజధాని విషయంలో తమ తప్పుడు విధానాలను అంగీకరించే స్థితిలో లేవు.

3-10Pg5:Layout 1 1/1/02 7:18 AM Page 1



# రాజస్థాన్, కేరళ, గుజరాత్, ఉత్తరాఖండ్, జమ్మూకాశ్మీర్‌లలో మహిళల ఆయుర్దాయం ఎక్కువ!

**న్యూఢిల్లీ, అక్టోబరు2:** సాధారణంగా పురుషులతో పోలిస్తే మహిళల ఆయుర్దాయం మెజారిటీ కేసుల్లో కొంచెం తక్కువగా ఉంటుంది. కానీ, మనదేశంలోని కొన్ని రాష్ట్రాల్లో మహిళల ఆయుర్దాయం పురుషులతో పోలిస్తే ఎక్కువగా ఉంటున్నట్లు యూఎన్‌పిఎ ఇండియా ఏజింగ్ రిపోర్ట్ 2023 తెలిపింది. ప్రస్తుత వృద్ధాప్య జనాభా, వృద్ధుల సామాజిక, ఆర్థిక స్థితిగతులపై ఈ నివేదిక దృష్టి సారించింది. రాజస్థాన్, హర్యానా, గుజరాత్, ఉత్తరాఖండ్, కేరళ, హిమాచల్ ప్రదేశ్, జమ్మూకాశ్మీర్‌లో 60 యేళ్ల మహిళల ఆయుర్దాయం అక్కడి నుంచి 20 ఏళ్లుగా ఉంటోంది. 60 ఏళ్ల వ్యక్తి మరో 18.3 ఏళ్లు సగటున జీవించవచ్చు. విడిగా మహిళల్లో అయితే 19 ఏళ్లు ఉంటే, పురుషుల్లో ఇది 17.5 ఏళ్లుగానే ఉంది అని ఈ నివేదిక తెలిపింది. ఇక ఇక్కడ చెప్పుకున్న రాష్ట్రాల్లో అయితే 60 ఏళ్ల మహిళలు, ఇంకా 20 ఏళ్లకు పైనే జీవించే పరిస్థితులు నెలకొన్నాయి. 2050 నాటికి మనదేశంలో వృద్ధాప్య జనాభా రెట్టింపై, మొత్తం జనాభాలో 20 శాతానికి చేరుకుంటుందని ఈ నివేదిక అంచనావేసింది. 2022 నాటికి 60 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయసున్నవారు 14.9 కోట్ల మంది ఉన్నారు. దేశ జనాభాలో ఇది 10.5 శాతానికి సమానం. 2050 నాటికి వీరి సంఖ్య 20.8 శాతానికి చేరుకుంటుంది. అంటే సంఖ్యా పరంగా 34.7 కోట్ల మంది వృద్ధ జనాభా పెరుగుతుందన్న మాట.



గాంధీజయంతి సందర్భంగా న్యూఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా



సోమవారం జమ్మూలో స్కూలు పిల్లలు మహాత్మాగాంధీకి నివాళులర్పించిన దృశ్యం

# ప్రజల వాక్స్వాతంత్ర్యాన్ని హరించివేస్తున్న ట్రూడో

## 'స్పేస్ ఎక్స్' సిఇఒ ఎలాన్ మస్క్ విమర్శ

**ఒట్టావా, అక్టోబరు 2:** కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోపై స్పేస్‌ఎక్స్ వ్యవస్థాపకుడు , సిఇఒ ఎలాన్ మస్క్ విరుచుకుపడ్డారు. వాక్ స్వాతంత్ర్యాన్ని అణచివేస్తున్నారని దుయ్యబట్టారు. ఇది సిగ్గుచేటు చర్య అని విమర్శించారు. ఆన్‌లైన్ స్ట్రీమింగ్ కంపెనీలు ఖచ్చితంగా ప్రభుత్వం వద్ద రిజిస్టర్ చేసుకోవాలని ఇటీవల ట్రూడో ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీన్ని ప్రముఖ జర్నలిస్ట్ గ్లెన్ గ్రీన్‌వాల్డ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దీనికి స్పందిస్తూ మస్క్‌పై వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలో అత్యంత అణచివేతతో కూడిన



ఆన్‌లైన్ సెన్సార్‌షిప్ నిబంధనలు కెనడాలో ఉన్నాయని గ్లెన్ తన పోస్టులో రాసుకొచ్చారు. పాడ్‌కాస్ట్‌లను అందించే స్ట్రీమింగ్ సంస్థలపై నియంత్రణ కోసం ట్రూడో ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా ఆయా కంపెనీలు ప్రభుత్వం వద్ద అధికారికంగా నమోదు చేసుకోవాలని ఆదేశించినట్లు వెల్లడించారు. దీనిపై మస్క్ స్పందిస్తూ కెనడాలో వాక్ స్వేచ్ఛను అణచివేసేందుకు ట్రూడో ప్రయత్నిస్తున్నారు. సిగ్గుచేటు అని రాసుకొచ్చారు. ఇలా వాక్ స్వేచ్ఛపై ట్రూడో ప్రభుత్వం దాడి చేస్తోందంటూ గతంలోనూ విమర్శలున్నాయి. కొవిడ్ వ్యాక్సిన్లను తప్పనిసరి చేస్తూ 2022 ఫిబ్రవరిలో కెనడా ప్రభుత్వం తీసుకొచ్చిన ఆదేశాలను అక్కడి ట్రక్కు డ్రైవర్లు తీవ్రంగా వ్యతిరేకించారు. పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. వీరిని అణచివేసేందుకు కెనడా చరిత్రలోనే ట్రూడో తొలిసారి ఎమర్జెన్సీ అధికారాలను అమలు చేశారు. మరోవైపు భారత్, కెనడా మధ్య దౌత్యసంబంధాలు రోజురోజుకీ దిగజారుతున్న విషయం తెలిసిందే. ఖలిస్థానీ ఉగ్రవాది హార్దీప్‌సింగ్ నిజ్జర్ హత్యలో భారత్ ఏజెన్సీల హస్తం ఉందంటూ ట్రూడో చేసిన ఆరోపణలు ఇరు దేశాల మధ్య నిప్పు రాజేశాయి. వీటిని తీవ్రంగా ఖండించిన భారత్ ఆధారాలు చూపించాలని బలంగా డిమాండ్ చేస్తోంది.

ఈ క్రమంలో భారత్ ఇప్పటికే ఆ దేశవాసులకు వీసా సేవలను నిలిపివేసింది. మరోవైపు భారత్‌లోని కెనడా సీనియర్ దౌత్యాధికారిని తిప్పి పంపింది. ఇక్కడ కెనడా దౌత్య సిబ్బంది సంఖ్యను తగ్గించుకోవాలని సూచించింది.

# మహాత్మునికి దేశ ప్రజల నివాళులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 2:** జాతిపిత మహాత్మాగాంధీ 154వ జయంతి సందర్భంగా యావద్దేశం ఆయనను స్మరించుకుంటోంది. రాష్ట్రపతి ద్రౌపదీముర్ము, ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ప్రధానమంత్రి నరేంద్రమోడీ తదితరులు సోమవారం ఢిల్లీలోని రాజ్‌ఘాట్‌కు చేరుకుని గాంధీజీ స్మారకస్థలి వద్ద అంజలి ఘటించారు. భారతీయులతోపాటు పలువురు విదేశీ నేతలు, ప్రతినిధులు కూడా మహాత్ముడి సేవలను గుర్తుచేసుకుని సామాజిక మాధ్యమాల్లో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. గాంధీజీ సిద్ధాంతాలు కేవలం ఆలోచనల్లో నుంచి వచ్చినవి కాదని, నిరంతర అభ్యాస ఫలితాలని రాష్ట్రపతి ద్రౌపదీముర్ము అన్నారు. ఆయన సిద్ధాంతాల ప్రకారం.. జీవితానికి ఉపయోగపడని తత్వం.. 'ధూళి వంటి నిర్జీవమైనదే'. మహాత్ముడి మాటలు, చేతలు, ఆలోచనల్లో ఐకమత్యమే స్ఫురించేదని, అందుకే ప్రస్తుతానికి కూడా ఆయన ఆలోచనలు మనకు ఉపయోగపడుతున్నాయని ముర్ము అన్నారు.

## జాతిపిత బోధనలు.. మన మార్గాన్ని వెలిగించాయి

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నివాళులర్పిస్తూ.. గాంధీ జయంతి సందర్భంగా ఆ మహాత్ముడికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నా, ఆయన బోధనలు మన మార్గాన్ని ఎల్లప్పుడూ ప్రకాశింపజేస్తూనే ఉంటాయని అన్నారు. యావత్ ప్రపంచంపై ఆయన చెరగని ముద్ర వేశారన్నారు. ఐకమత్య స్ఫూర్తి, దయ వంటి సుగుణాలను మరింతగా వ్యాప్తి చేసేలా ఆయన ప్రేరేపించారని అన్నారు. మహాత్ముడి కలలను సాకారం చేసేందుకు మనమంతా కృషి చేద్దాం.. గాంధీ సిద్ధాంతాలను అనుసరిస్తూ మన మధ్య ఐకమత్యాన్ని, సామరస్యాన్ని పెంచుకుందామని, అలాగే యువతరం స్వప్నాలను నెరవేరుద్దామని ప్రధాని అన్నారు. సత్యం, అహింస, సామరస్యంతో భారత్‌ను ఏకం చేసే మార్గాన్ని మహాత్ముడు మనకు చూపించారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. బాపు జయంతి సందర్భంగా ఆయన శతకోటి వందనాలంటూ ఆయన నివాళులర్పించారు. చిరస్థాయిగా నిలిచిన మహాత్మాగాంధీ జీవితం మనలను కదిలిస్తుందని భారత్‌లోని అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి గాంధీజీకి నివాళుర్పించారు.ఆయన అహింసా సందేశం.. ప్రపంచవ్యాప్తంగా సమానత్వం, న్యాయం కోసం ఓ ఆశాజ్యోతిని గాంధీజీ వెలిగించారన్నారు. మార్టిన్ లూథర్‌కింగ్, అమెరికా పౌర హక్కుల ఉద్యమంపై గాంధీజీ పెనుప్రభావం చూపించారని, ఆయన ఆదర్శాలకు ఎంతశక్తిఉందో చెప్పేందుకు ఇదే నిదర్శనమన్నారు.

# కొంపముంచిన గూగుల్ మ్యాప్ ఇద్దరు డాక్టర్లు మృతి

**తిరువంతపురం, అక్టోబరు 2:** కేరళలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. గూగుల్ మ్యాప్‌ను అనుసరిస్తున్న కారు ఎడమవైపుకు వెళ్లాల్సి ఉండగా పొరపాటున నేరుగా వెళ్లడంతో కారు పెరియార్



నదిలో మునిగిపోయింది. ఈ ప్రమాదంలో ఇద్దరు డాక్టర్లు మృతి చెందగా మరో ముగ్గురు మాత్రం సురక్షితంగా బయటపడ్డారని పోలీసులు తెలిపారు. ఆదివారం అర్ధరాత్రి ఇద్దరు డాక్టర్లతో పాటు మరో ముగ్గురు కలిసి హోరువానలో కారులో వెళుతున్నారు. వీరు కొచ్చిన్ నుంచి కొండగల్లూర్ గూగుల్ మ్యాప్ ఆధారంగా తిరిగి వెళుతుండగా వర్షం మరింత జోరుగా కురిసింది. మధ్యలో వారు ఎడమవైపు వెళ్లాలని మ్యాప్ సూచించగా వారు పొరపాటున నేరుగా వెళ్లిపోయారు. ఎదురుగా మొత్తం నీరు కనిపిస్తున్నప్పటికీ అక్కడ రోడ్డు నీటిలో మునిగి ఉంటుందని భావించి కారును అలాగే ముందుకు పోనిచ్చారు. కారు నీటిలోకి వెళ్లిన క్షణాల వ్యవధిలోనే ఒదులోకి జారుకుని పూర్తిగా మునిగిపోయింది. కారు మునిగిపోవడాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు ఫోన్ చేయగా, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వారిలో ముగ్గురు మాత్రం చిన్న చిన్న గాయాలతో బయటపడ్డారని, వారిని స్థానిక ఆసుపత్రికి తరలించామన్నారు. మిగిలిన ఇద్దరు మాత్రం ఆ నీటిలో గల్లంతయ్యారన్నారు. గజ ఈతగాళ్లు రంగంలోకి దిగి నదిలో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టగా వారిద్దరు అప్పటికే మృతిచెందడంతో మృతదేహాలను మాత్రం వెలికితీశారు. మృతులు అద్వైత్ (29), అజ్మల్ (29) ఇద్దరూ కొచ్చిన్‌లో ఒకే ప్రైవేట్ ఆసుపత్రిలో డాక్టర్లుగా పనిచేస్తున్నారని పోలీసులు తెలిపారు.

# ఢిల్లీ పోలీసుల అదుపులో కరుడుగట్టిన ఐసిస్ ఉగ్రవాది

**న్యూఢిల్లీ, అక్టోబరు 2:** ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు కీలక ముందడుగు వేశారు. కరుడుగట్టిన ఐఎస్ఐఎస్ ఉగ్రవాది షానవాజ్ అలియాస్ షఫీ ఉజామా(32)ను అరెస్టు చేశారు.



అతడిని మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదిగా జాతీయ దర్యాప్తు సంస్థ లోగడే ప్రకటించింది. అతడి తలపై రూ.3 లక్షల రివార్డు ఉంది. పుణె ఐసిస్ మాడ్యూల్ కేసులో ఎన్ఐఎ వాంటెడ్ లిస్ట్‌లో ఉన్నాడు. పుణె పోలీసుల కస్టడీ నుంచి తప్పించుకున్న అతడి కోసం ఎప్పటి నుంచో వేట కొనసాగుతోంది. ఈ కేసుతో సంబంధం ఉన్న మరికొందరిని కూడా ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఢిల్లీకి చెందిన షఫీ ఉజామా వృత్తిరీత్యా ఇంజనీర్, పుణె కేసులో పోలీసుల కస్టడీ నుంచి తప్పించుకున్న అతడు ఢిల్లీలో తలదాచుకుంటున్నాడు. విదేశాల్లోని వారి ఆదేశాలకు అనుగుణంగా ఉత్తరాదిన ఉగ్రదాడులకు పన్నాగం పన్నినట్లు పోలీసులు తెలుసుకున్నారు. ఐఇడిల తయారీలో వినియోగించే పేలుడు పదార్థాలను అతడి నుంచి స్వాధీనం చేసుకున్నారు. షఫీ ఉజామా, మరో ఇద్దరిని పుణె మాడ్యూల్ కేసులో కొత్రూడ్ పోలీసులు జులై 18న అరెస్ట్ చేశారు. పోలీసు వాహనం నుంచి షఫీ కిందకు దూకేసి తప్పించుకోగా, ఇన్నాళ్లకు మళ్లీ చిక్కాడు.

# నేడు సిద్దిపేటలో పట్టాలెక్కనున్న రైలు

## ప్రారంభానికి సర్వం సిద్ధం - రోజుకు రెండు మార్లు రాకపోకలు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట ప్రజలు దశాబ్దాల కాలంగా ఎదురు చూస్తున్న రైలు కల నేటితో సాకారం కానుంది. మనోహరాబాద్ నుంచి కొత్తపల్లి రైల్వే మార్గంలో భాగంగా సిద్దిపేట నుంచి కాచిగూడ వరకు రైలు ఈనెల 3న ప్రారంభం కానుంది. రైల్వే ట్రాక్, స్టేషన్ల నిర్మాణం పూర్తి కావడంతో సిద్దిపేటకు పుష్-పుల్ డీజిల్ రైలు పట్టాలెక్కనుంది. దశాబ్దాల కాలంగా సిద్దిపేటకు రైలు కూత ఎన్నికల నినాదం మిగిలిపోవడంతో బిఆర్ఎస్ సర్కారు అధికారంలోకి రాగానే సిఎం కెసిఆర్, మంత్రి తన్నీరు హరీష్‌రావులు ప్రత్యేక చొరవ ఫలితంగా పనులు ముమ్మరంగా సాగాయి. సుమారు 1160 కోట్ల అంచనా వ్యయంతో రైల్వే లైన్ పనులు చేపట్టి పూర్తి చేశారు. సిద్దిపేట నుంచి హైదారాబాద్ 116 కిలో మీటర్ల మేర రైలు ప్రయాణించనుంది. సిద్దిపేట నుంచి ప్రారంభమయ్యే రైలు దుద్దెడ, లకుడారం, కొడకండ్ల, గజ్వేల్, బేగంపేట, పోచారం, మనోహరాబాద్, మేడ్చల్, గుండ్లపోచంపల్లి, బొల్లారం, మల్కాజిగిరి స్టేషన్ల మీదుగా కాచిగూడకు చేరుకుంటుంది. సిద్దిపేటకు రైలు కూత వస్తుండడంతో ఈ ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సిద్దిపేట నుంచి కాచిగూడ వరకు రైలును ప్రారంభించడానికి సంబంధితశాఖ అధికారులు పూర్తి ఏర్పాట్లు చేశారు. సిద్దిపేట నుంచి ప్రతి రోజు ఉదయం 6-45 గంటలకు, సాయంత్రం 5-45 గంటలకు బయలు దేరి హైదారాబాద్ వెళ్తుంది. ప్రస్తుతం డీజిల్ రైలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రయాణ సమయం 3 గంటలు పడుతుందని సంబంధిత అధికారులు తెలిపారు. కాగా సిద్దిపేట నుంచి రైలును ప్రధానమంత్రి నరేంద్రమోడీ నిజామాబాద్ నుంచి మధ్యాహ్నం 3 గంటలకు వర్చువల్‌గా ప్రారంభించనున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. సిద్దిపేట నుంచి కాచిగూడ వరకు త్వరలోనే రూ.150 కోట్లతో



ఎలక్ట్రిఫికేషన్ పనులు ప్రారంభించడం జరుగుతుందని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు తెలిపారు. ఎలక్ట్రిఫికేషన్ పనులు పూర్తి అయితే సిద్దిపేట నుంచి గంటన్నరలోపే రైలు ప్రయాణంలో హైదారాబాద్‌కు చేరుకుంటారని వివరించారు.

త్వరలో సిద్దిపేట నుంచి బెంగూళురు, తిరుపతికి రైలే నడిచే విధంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. దశాబ్దాల కాలంగా ఎన్నికల నినాదాలకే పరిమితమైన సిద్దిపేట రైలు కల నెరవేరడంతో మంత్రి హరీష్‌రావు సంతోషం వ్యక్తం చేశారు.



# దేశంలో కరోనా తాజా కేసులు -36

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్2:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 36 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,98,874కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,66,411మంది కోలుకోగా 431మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,032కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,71,616కి చేరగా, 80,22, 919మంది వరకు కోలుకున్నారు. 1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,308కి చేరింది.అందులో 68,35, 244మంది కోలుకున్నారు.72,043మంది మరణించారు.



# యుఎస్‌లోని డెట్రాయిట్‌లో చంద్రబాబుకు మద్దతుగా ప్రదర్శన

**అమరావతి, అక్టోబర్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం చంద్రబాబు అరెస్టును నిరసిస్తూసోమవారం వివిధ దేశాల్లో పార్టీ నాయకులు, చంద్రబాబు అభిమానులు నిరసన దీక్ష చేపట్టారు.. యుఎస్ఎలోని ఫిలాన్‌డెల్ ఫియాలో 'నారీ ఫర్‌నారా' కార్యక్రమం చేపట్టారు. పెద్దఎత్తున మహిళలు పాల్గొని చంద్రబాబుకు దీక్షకు మద్దతుగా సంఘీభావం ప్రకటించారు. అదేవిధంగా డెట్రాయిట్‌లో తెలుగు శ్రేణులు, తెలుగువారు ప్రదర్శన నిర్వహించి చంద్రబాబు కుటుంబానికి తోడుగా మేం ఉన్నామంటూ నినాదాలు చేశారు. చంద్రబాబుకు వెంటనే విడుదల చేయాలని కోరారు. యుకెలోని బ్రిస్టాల్‌లో తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో చంద్రబాబుకు మద్దతుగా ప్రదర్శన చేశారు. లండన్ పార్లమెంట్ ఎదురుగా ఉన్న మహాత్మాగాంధీ విగ్రహం వద్ద 'సత్యమేవ జయతే' దీక్షను చేపట్టారు.. అక్రమంగా అరెస్టయిన చంద్రబాబు రాజమహేంద్రవరం జైలులో చేసిన దీక్షకు సంఘీభావం తెలుపుతున్నామని ప్రకటించారు.. ఈ సందర్భంగా లండన్‌ను ఆందోళన చేసిన తెలుగువారిని కలిసినవారిలో యుకెలో భారత రాయబారి దొరైస్వామి, స్థానిక భారత సంతతి ఎంపి వీరేంద్ర శర్మ తదితరులు ఉన్నారు. జర్మనీ సెంట్రల్ లోకేషన్‌లో ప్రతిభ అనే తెలుగు ఉద్యోగి చంద్రబాబు నాయుడు దౌర్జన్యంగా అన్యాయంగా జైలులో పెట్టారని అన్నారు.

# బిసి రిజర్వేషన్ బిల్లుకోసం ఉద్యమిస్తాం

## సామాజిక న్యాయ జెఎసి అధ్యక్షుడు ప్రొ.ప్రభంజన్‌యాదవ్

**హైదరాబాద్, అక్టోబరు 2 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ మెడలు వంచైనా సరే చట్టసభల్లో బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు చర్యలు చేపట్టేందుకు దేశవ్యాప్తంగా బీసీలంతా ఐక్యంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని సామాజిక న్యాయజేఏసీ అధ్యక్షుడు ప్రొఫెసర్ ప్రభంజన్‌యాదవ్ అన్నారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో 2023-2024లోపు



శాసనసభ, పార్లమెంట్ స్థానాల్లో బీసీలకు రిజర్వేషన్‌లు సాధించాలనే సంకల్పంతో 101 మంది మేధావులు, సామాజిక-రాజకీయ ముఖ్యులతో రౌండ్‌టేబుల్ సమావేశం సామాజిక న్యాయ జేఏసీ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ ప్రభంజన్‌యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో పలు డిమాండ్లను ఆమోదించారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలను చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని, అన్ని విశ్వవిద్యాలయాల్లో, జిల్లా ప్రధాన కేంద్రాలలలో రౌండ్ టేబుల్ సమావేశాలను నిర్వహించాలని, రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాలను కవర్ చేస్తూ ర్యాలీలు నిర్వహించాలని, మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనారిటీలకు కూడా రిజర్వేషన్‌లను కల్పించాలని, కులగణన వెంటనే చేపట్టాలని సమావేశం డిమాండ్ చేసింది. బీసీ రిజర్వేషన్‌లు సాధించుకునేందుకు ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని అన్నారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లోని 33 జిల్లాల్లోను డిమాండ్ల సాధన కోసం వివిధ రూపాల్లో ఆందోళన చేపడుతామని సమావేశం హెచ్చరించింది. ఈ సమావేశంలో వంగా రాములు గౌడ్, మేకపోతుల నరేందర్‌గౌడ్, బత్తుల సిద్దేశ్వర్, పిట్ల నాగేశ్‌ముదిరాజ్, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్, వెన్నెపూజ పరుశురాజ్, సోగరా బేగం, దాసోజు లలిత, రోజా నేతా, ఆకుల పద్మ,నాగుల శ్రీనివాస్‌యాదవ్, ఎలిచాల దత్తాత్రేయ, నిమ్మల వీరన్న, బాలాజీ నాయక్, మేడి రమణ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

# చర్చిపైకప్పు కూలి 10 మంది మృతి - 60 మందికిపైగా గాయాలు



**మెక్సికో, అక్టోబరు 2:** మెక్సికోలో ప్రమాదం చోటు చేసుకుంది. ఓ చర్చి పైకప్పు కూలి పది మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 60 మందిది తీవ్రగాయాలపాలయ్యారు. తామౌలిపాస్ రాష్ట్రం సియుడాడ్ మదెరో నగరంలో ఈ ఘటన చోటు చేసుకుంది. స్థానిక శాంటాక్రూజ్ చర్చి లో 100 మందికి పైగా స్థానికులు ప్రత్యేక ప్రార్థనలోన్ల పాల్గొన్నారు. ఆ సమయంలో చర్చి పైకప్పు ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ఘటనలో ముగ్గురు చిన్నారులు సహా మొత్తం 10 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 60 మంది తతీవ్రంగా గాయపడ్డారు. మరో 30 మంది శిథిలాల కింద చిక్కుకున్నారు. రంగంలోకి దిగిన సహాయ బృందాలు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. శిథిలాల కింద చిక్కుకుపోయిన వారిని రక్షించేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు.

# విమాన ప్రమాదంలో భారతీయ బిలియనీర్ సహా ఆరుగురు దుర్మరణం

**హరారే, అక్టోబరు 2:** జింబ్వాలో ఘోర విమాన ప్రమాదం చోటు చేసుకున్నది. ఈ ఘటనలో భారత సంతతికి చెందిన బిలియనీర్, ఆయన తనయుడితో పాటు మరో నలుగురు దుర్మరణం చెందారు. భారత్‌కు చెందిన హర్పాల్‌సింగ్ రంధావా రియోజిమ్ పేరుతో మైనింగ్ కంపెనీని నిర్వహిస్తున్నారు. అలాగే నికెల్, రాగి తదితర లోహాలను శుద్ధి చేస్తుంటారు. జింబావ్వే రాజధాని హరారే నుంచి మురోవా వజ్రాల గనికి వెళుతుండగా ప్రైవేట్ జెట్‌లో వెళుతున్న సమయంలో మషావా ప్రాంతంలో విమానం ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో విమానంలో ఉన్న ఆరుగురు మరణించారు. ఈ ఘటనకు గురైన విమానాన్ని సెసెనా 206గా గుర్తించారు. ఈ సింగిల్ ఇంజిన్ ఎయిర్‌క్రాఫ్టులు, సాంకేతిక లోపంతో విమానం గాల్లో ఉన్న సమయంలోనే పేలిపోయినట్లు తెలుస్తున్నది. ఈ ఘటనలో హర్పాల్‌తో పాటు ఆయన తనయుడు, మరో



నలుగురు మృతి చెందారని రంధావా స్నేహితుడు, సినీనిర్మాతల హోప్‌వెల్ చినోనో తెలిపారు. అలాగే కంపెనీ సైతం ఓ ప్రకటన విడుదల చేసింది. విమాన ప్రమాదానికి కారణాలను తెలుసుకుంటున్నట్లు పేర్కొంది.

# బీహార్‌లో ఒబిసి, ఇబిసిలే 63 శాతం - కులగణన సర్వేలో వెల్లడి

**పాట్నా, అక్టోబరు 2:** బీహార్‌లో కులగణన సర్వే నివేదికను ప్రభుత్వం విడుదల చేసింది. ఇతర వెనుకబడిన తరగతులు, అత్యంత వెనుకబడిన తరగతులు కలిపి రాష్ట్ర జనాభాలో 63 శాతంగా ఉన్నట్లు నివేదిక వెల్లడించింది. ఈ రిపోర్టును రాష్ట్ర డెవలప్‌మెంట్ కమిషనర్ వివేక్ సింగ్ సోమవారం విడుదల చేశారు. తాజా నివేదిక ప్రకారం బీహార్ రాష్ట్ర జనాభా దాదాపు 13.07 కోట్లు. వీరిలో అత్యంత వెనుకబడిన తరగతుల వారు 36 శాతంగా ఉన్నారు. ఇతర వెనుకబడిన తరగతుల వారి వాటా 27.13 శాతంగా తేలింది. కులాలవారీగా చూస్తే ఒబిసి వర్గానికి చెందిన యాదవుల జనాభా అత్యధికంగా ఉందని నివేదిక తెలిపింది. మొత్తం రాష్ట్ర జనాభాలో వీరి వాటా 14.27 శాతంగా ఉన్నట్లు పేర్కొంది. షెడ్యూల్డ్ కులాల జనాభా 19.7 శాతం. షెడ్యూల్డ్ తెగల జనాభా 1.7 శాతంగా నమోదైంది. జనరల్ కేటగిరీకి చెందిన వారి జనాభా 15.5 శాతంగా ఉన్నట్లు తేలింది. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టడం వీలుకాదని కేంద్ర ప్రభుత్వం తేల్చి చెప్పిన విషయం తెలిసిందే. దీంతో తమ రాష్ట్రంలో ఈ ప్రక్రియ చేపడతామని బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ గత ఏడాది జూన్‌లో ప్రకటించారు. ఈ యేడాది జనవరిలో కులాలవారీగా జనాభా లెక్కల సేకరణ ప్రారంభమైంది.



రాష్ట్రంలోని 38 జిల్లాల్లో, రెండు దశల్లో ఈ ప్రక్రియ పూర్తి చేశారు. అయితే, కులగణను వ్యతిరేకిస్తూ పాట్నా హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. న్యాయస్థానం వాటిని కొట్టివేస్తూ సర్వేకు అనుమతించింది. దీంతో ఈ విషయం సుప్రీంకోర్టుకు వెళ్లింది. ప్రస్తుతం ఈ అంశం సర్వోన్నత న్యాయస్థానం పరిధిలో ఉంది. కులగణన నివేదిక నేపథ్యంలో అధికార కూటమిలోని భాగస్వామ్య పక్షాలన్నింటితో సమావేశం ఏర్పాటు చేసే యోచనలో ఉన్నట్లు నితీశ్‌కుమార్ సోమవారం మీడియాతో అన్నారు.

# మృత్యుంజయునికి కోటి దండాలు స్వామి అమ్మవార్లకు నిత్యోత్సవం

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 2 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిట లాడింది. శ్రీకాళహస్తీశ్వరాలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. కుడివైపు చూస్తే మృత్యుంజయస్వామి ప్రతిష్టిత లింగం దర్శనమిస్తుంది. ఎడమవైపు నిత్యకళ్యాణోత్స వం దర్శనమిస్తుంది. ఇక సోమవారం ఆలయంలో నిత్యోత్స వం ప్రత్యేక ఆకర్షణ. భక్తులకు పండగే పండగ అన్నట్లు ఉంటుంది.ముఖ్యంగా సోమవారం ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తులు అభిషేకాల్లో పాల్గొనటానికి పరుగులు తీస్తుంటారు.ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు.కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం,మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.



**మృత్యుంయస్వామికి ప్రత్యేకాలంకారాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారంప్రత్యేకాభిషేకాలు,అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు.ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు.ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పచ్చకర్పూరంతో అభిషేకాలు నిర్వహించారు.ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలు రకాల సుగంధ పరిమళపుష్పాలు,గజమాలలు, వెండి నాగాభరణలతో శోభాయమానంగా అలంకరించి ధూప,దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

**నిత్యకళ్యాణం భక్తుల సంబరం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆధ్యాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్స వానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు.

# కొందరి పుట్టుకే దేశానికి ప్రమాదకరం

## శ్రీ.శ్రీ.శ్రీ స్వరూపా నందేంద్ర సరస్వతి మహాస్వామి

**కాణిపాకం, అక్టోబర్ 2 ప్రభాతవార్త:** సనాతన ధర్మం పట్ల అవగాహన లేకుండా జీవిస్తున్న విషపురుగుల కన్నా నీచమైన పురుగులుగా జీవిస్తున్న వారి పుట్టుకు దేశానికే ప్రమాదకరమని విశాఖ శ్రీశారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపా నంద్రేంద్ర సరస్వతి మహాస్వామి అన్నారు. సోమవారం కాణిపాకం పర్యటనకు విచ్చేసిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాణిపాకం దేవస్థానంలో స్వామివారి బ్రహోత్స వాలు దేదీప్యమానంగా జరుగుతున్నాయని తెలిపారు. ఇదే సనాదన ధర్మమన్నారు. అయితే సనాతన ధర్మం పట్ల అవగాహన లేకుండా కొంతమంది రాజకీయ నాయకులు విషపురుగుల కన్నా నీచమైన పురుగులుగా జీవిస్తున్నారని తెలిపారు. ఇందుకు ఉదాహరణే తమిళనాడు సీఎం స్టాలిన్ కుమారుడి వ్యాఖ్యలని అన్నారు. దేవాలయాల చుట్టూ ఎంతో మంది కులమతాలకు అతీతంగా ప్రత్యక్షంగా,పరోక్ష ంగా జీవనం సాగిస్తున్నారని తెలిపారు. సనాతన ధర్మం ఎంతో ఉన్నతమైనదని స్వామీజీ తెలిపారు. విలేకరుల సమావేశంలో ఆలయ ఈఓ వెంకటేశు, మాజీ ఛైర్మన్ మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాణిపాకం శ్రీవరసిద్ది వినాయక స్వామి వారిని విశాఖ శ్రీశారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపా నంద్రేంద్ర సరస్వతి మహాస్వామి సోమవారం దర్శించుకున్నారు. దేవస్థానం ఆహ్వానం మేరకు స్వామివారి బ్రహ్మోత్స వాల్లో పాల్గొనేందుకు స్వామీజీ సోమవారం కాణిపాకం విచ్చేశారు. ఈసందర్భంగా ఆలయంలో జరిగిన పలు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయనకు దేవస్థానం తరపున ముందుగా ఘనస్వాగతం పలికారు. ఆలయానికి చేరుకున్న స్వామీజీకి ఆలయ ఈఓ ఎ.వెంకటేశు, మాజీ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, అర్చకులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికి దర్ శన ఏర్పాట్లు చేశారు. అనంతరం స్వామీజీ స్వామివారి సేవలో పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. వీరికి స్వామివారి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. అలాగే ఆలయంలో జరిగిన సంకటమర చతుర్థివ్రతంలో స్వరూపా నంద్రేంద్ర సరస్వతి మహాస్వామి పాల్గొని స్వామి అమ్మవార్లకు ప్రత్యేకపూజలు చేశారు. అలాగే భక్తులకు సంకటహార చతుర్థివ్రతం మహత్యం గురించి ఆధ్యాత్మికోపన్యాసం చేశారు.అనంతరం స్వామివారికి సంకటహార చతుర్థి సందర్భంగా జరిగే స్వామివారి స్వర్ధరథోత్స వంలో పాల్గొని స్వామి,అమ్మవార్లకు ప్రత్యేపూజలు చేశారు. అనంతరం ఆలయ పుష్కరిణిలో జరిగిన కోనేరుహారతి పూజా కార్యక్రమంలో స్వామీజీ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఏఈఓలు ఎస్వీ,కృష్ణారెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, రవీంద్రబాబు, హేమమాలిని, హరిమాధవరెడ్డి, సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్ పెక్టర్‌లు బాబు, సురేష్, స్థానిక సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డి, ఎంపీటీసీ సుధీర్‌లతో పాటు ఉత్స వ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.



స్వరూపా నంద్రేంద్ర సరస్వతి మహాస్వామికి స్వాగతం పలుకుతున్న ఆలయ ఇఒ, అర్చకులు

# మహాత్ముని మార్గం సదా ఆచరణీయం

## మహాత్మా గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రిలకు నివాళులర్పించిన రైల్వే అధికారులు - ముగిసిన స్వచ్ఛ భారత్ పక్షోత్సవం

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 2 ప్రభాతవార్త** జాతిపిత మహాత్మాగాంధీ, స్వాతంత్ర్య భారత రెండో ప్రధాన మంత్రి లాల్ బహదూర్ శాస్త్రిలో త్యాగనిరతి, రాజనీతిలవల్లే నేడు మనం స్వేచ్ఛ, స్వాతంత్ర్యాన్ని సంపూర్ణంగా అనుభవిస్తున్నామని డిఆర్ఎం మనీష్ అగర్వాల్ పేర్కొన్నారు. మహాత్మా గాంధీ 154వ, జైజవాన్-జైకిసాన్ నినాదం సృష్టి కర్త మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి 119వ జయంతి, స్వచ్ఛతా పక్షోత్స వం ముగింపు వేడుకలు సోమవారం జరిగాయి. రైల్వే క్రీడా మైదానంలో జరిగిన కార్యక్రమంలో మహాత్మా గాంధీచిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రైల్వే స్టేషన్ ప్రాంగణం నుంచి సైకిల్ ర్యాలీ, డివిజనల్ రైల్వే ఆసుపత్రిలో ప్రత్యేక రక్తదానం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఎం మనీష్ అగర్వాల్ మాట్లాడుతూ.. గత తొమ్మిది ఏళ్ల నుంచి ఏటా సెప్టెంబర్ 16 నుంచి అక్టోబర్ 02 వరకు స్వచ్ఛతా పక్షోత్స వాన్ని జరుపుకుంటున్నామన్నారు. మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిలు ఆశించిన స్వరాజ్యం, సుపరిపాలనలు అందించడమే వారికి మనమిచ్చే ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్థానిక రైల్వే ఆసుపత్రిలో జరిగిన కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆర్‌పిఎఫ్ సిబ్బంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలోఅదనపు డిఆర్ఎం సూర్యనారాయణ, సిఎంఎస్ డాక్టర్ ప్రభావతి గజలక్ష్మితోపాటు, జయశంకర్‌చౌహాన్, ప్రదీప్‌బాబు, శీతల్ బన్సల్, అక్కిరెడ్డి, మంగాచార్యులు, నవీన్‌కుమార్, రామస్వామి, టి.మురళీ కృష్ణ, రైల్వే పాఠశాల ప్రిన్సిపాల్ మధుసూధన్‌రావులతోపాటు ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు, సీనియర్ సబార్డినేట్లు ఆర్‌పిఎఫ్ విభాగం ఐపిఎఫ్ రమేష్‌గౌడు, ఎస్ఐపిఎఫ్‌లు ఆనందప్ప, జయప్రకాష్‌రెడ్డి, రైల్వే పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, అధిక సంఖ్యలో రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పర్యావరణ పరిక్షణను పాటిస్తానని రైల్వే సిబ్బందిచే ప్రతిజ్ఞచేయిస్తున్న డిఆర్ఎం మనీష్ అగర్వాల్



# గాలిగోపురం వద్ద భద్రతపై ఆకస్మిక తనిఖీలు

**తిరుమల,అక్టోబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు కాలినడకన వచ్చే భక్తులకు నడకమార్గాల్లో తీసుకున్న భద్రత చర్యలపై సోమవారం రాత్రి టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఆకస్మిక తనిఖీలు చేశారు. ఇటీవల నడకమార్గాలకు ఆనుకుని వున్న అటవీప్రాంతాల్లో వన్యప్రాణులు సంచారం తగ్గడంతో భక్తుల భద్రత ఎలా ఉందనే అంశంగా ఆయన స్వయంగా తనిఖీలు చేశారు. విజిలెన్స్, గూర్ఖా, సెక్యూరిటీ సిబ్బందితోకలసి నడచి వస్తున్న భక్తులను, అక్కడి దుకాణాదారులను పలకరించి వివరాలు సేకరించారు.



# చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ ‘సత్యమేవ జయతే’ భువనేశ్వరి నిరాహార దీక్ష

## ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు దీక్షలో కూర్చున్న భువనేశ్వరి

## పిల్లల చేతులమీదుగా నిమ్మరసం తీసుకుని 5.10 గంటలకు దీక్ష విరమణ

## మా కుటుంబం మొత్తాన్ని జైల్లో పెట్టినా కార్యకర్తలు టిడిపిని నడిపిస్తారు

## చంద్రబాబు అరెస్టుతో చనిపోయిన 105 కుటుంబాలను స్వయంగా కలుస్తా:భువనేశ్వరి

**ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా బ్యూరో,అక్టోబర్ 2, ప్రభాతవార్త** : సత్యమేవ జయతే పేరుతో తాను చేసిన దీక్ష చంద్రబాబు నాయుడు కోసమో తన కుటుంబం కోసమో కాదని ప్రజల కోసం, అన్యాయాన్ని ప్రశ్నించడం కోసమని నారా భువనేశ్వరి అన్నారు. నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ రాజమహేంద్రవరంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు భువనేశ్వరి నిరాహార దీక్ష చేశారు. రాజమహేంద్రవరంలోని కోరుకొండ రోడ్డులోని క్వారీ సెంటర్‌లో భువనేశ్వరి దీక్షలో కూర్చున్నారు. అంతకముందు విద్యానగర్‌లోని క్యాంప్ కార్యాలయం నుండి బయలు దేరిన భువనేశ్వరి కంబాల చెరువులోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి దీక్షా స్థలికి వెళ్లి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహానికి, తండ్రి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి దీక్షను ప్రారంభించారు. ఈ దీక్షకు వివిధ వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి మద్దతు తెలిపారు. యువత, ముస్లిం మహిళలు, గృహిణిలు, ఉద్యోగస్తులు దీక్షా వేదిక వద్దకు వచ్చి సంఘీభావం తెలిపారు. చంద్రబాబు అరెస్టు అక్రమమని నినదించారు. చంద్రబాబుతోనే మేము అంటూ మద్దతు తెలిపారు. భువనేశ్వరికి చిన్నారులు నిమ్మరసం అందించి దీక్షను విరమింపజేశారు. తరలివచ్చిన మహిళలు, ప్రజలనుద్దేశించి భువనేశ్వరి ప్రసంగిస్తూ మా కుటుంబాన్ని జైల్లో పెట్ట డంపైనే ప్రభుత్వ ధ్యాస ఉందని అన్నారు. అరెస్టుతో కుటుంబంలో ఉన్న నలుగురం నాలుగు దిక్కులయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబును జైల్లో పెటా క బ్రాహ్మణి, తాను రాజమహే ంద్రవరంలో ఉన్నామని, లోకేష్ న్యాయం కోసం ఢిల్లీలోనే ఉన్నాడన్నారు. తమ కుటుంబానికి ఈ పరిస్థితి ఎదురవుతుందని ఏనాడూ అనుకోలేదని బాధను వ్యక్తం చేశారు. చంద్రబాబు అరెస్టుతో రాష్ట్రంలో 105 మంది చనిపోయారని, వారి కుటుంబాలను కలిసి పలకరిస్తానన్నారు. వారి కోసం నిలబడతామని హామీ ఇచ్చారు. నిజం గెలివాలి అనేది మన నినాదం దీని కోసం నేను కూడా ప్రజల వద్దకు వస్తాను కలిసి పోరాటం చేద్దాం అని భువనేశ్వరి పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో నిజం గెలవాలి.. ప్రజలు నిలవాలి.. మనకు మళ్లీ స్వాతంత్ర్యం రావాల్సి ఉంది. నేను ప్రజలతోనే ఉంటూ ప్రజల కోసమే పోరాడుతూ.. చంద్రబాబు , కుటుంబం కోసం నేను దీక్ష చేయలేదు. గాంధీ జయంతి రోజున ప్రజల కోసం అన్యాయాన్ని వెలుగెత్తి చెప్పడానికి దీక్ష చేశా. మహాత్మాగాంధీ దేశం కోసం బ్రిటీషు వాళ్లతో పోరాడి స్వాతంత్ర్యం తీసుకొచ్చారు. అలాంటి వ్యక్తికే జైలు జీవితం తప్పలేదు. జైలు నుండి గాంధీ ఎన్నోసార్లు బయటకు వచ్చారు. మళ్లీ జైలుకు వెళ్లారు. నా వెనుక మీ అందరూ ఇచ్చిన ధైర్యం ఉంది. కుటుంబానికి సమయం కేటాయించాలి అని గతంలో చంద్రబాబు పై ఒత్తిడి తెచ్చేదాన్ని. కానీ ఇప్పుడు చెప్తున్నా నా ఆయుష్షు కూడా పోసుకుని చంద్రబాబు మరిన్ని రోజులు బతకాలి. ప్రజలకు సేవలు అందించాలి. సత్యమేవ జయతే అహింసా అనే పదాలు నమ్మి దీక్షలో కూర్చున్నా. ఎన్టీ ఆర్ టిడిపిని ప్రజల కోసం ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ ఎంతో నిజాయితీ పరులు. ఆ నీడ కిందే మా కుటుంబం ముందుకు నడిచింది. చంద్రబాబు కూడా అదే స్ఫూర్తితో పార్టీని ముందుకు నడిపారు. ఎన్టీఆర్, చంద్రబాబు సీఎంలుగా చేసినా మా కుటుంబంపై అవినీతి మచ్చ లేదు. అది ఎన్టీఆర్ మాకు నేర్పించిన క్రమశిక్షణ. ఎన్టీ ఆర్, చంద్రబాబు సీఎంలుగా ఉన్నా ఏనాడూ ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేయలేదు. అవినీతి చేసినట్లుగా మా కుటుంబంపై ఒక్క ఆరోపణ కూడా లేదు. మా పని మేము చేసుకుంఊట వెళ్లే వాళ్లం. ఎన్టీ ఆర్ స్ఫూర్తితో చంద్రబాబు పార్టీని ముందుకు నడిపిస్తున్నారు. యువతకు మంచి చేదా మనే చంద్రబాబు ఆలోచిస్తారు. 25 ఏళ్ల క్రితమే ఐటీ గురించి ఆలోచించారు. సైబరాబాద్‌ను చంద్రబాబు నిర్మించారు. బిల్‌గేట్స్, బ్లిల్‌క్లింటన్ లాంటి గొప్ప వ్యక్తులు చంద్రబాబు లీడర్‌షిప్‌పై ఉన్న నమ్మకంతోనే వచ్చి పెట్టు బడులు పెట్టారు. హైదరాబాద్ అభివృద్ధి అయ్యిందంటే దాని వెనుక చంద్రబాబు హార్డ్‌వర్క్ ఉంది. రోజుకు 18 గంటలు పనిచేసే వారు. రాష్ట్ర విభజన అయ్యి సీఎం అయ్యాక అమరావతి, పోలవరం గురించే నిత్యం ఆలోచించే వారు. అమరావతి సైబరాబాద్‌ను మించిపోవాలని కల కనేవారు. రాష్ట్ర విభజనకు ముందు 9 ఏళ్లు సీఎంగా చేసినా విభజన తర్వాత 5 ఏళ్లు పాటు చంద్రబాబు పడిన కష్టం నేను ఏనాడూ చూడలేదు. విభజనతో రాష్ట్రంలో అప్పులు, రాళ్ల రప్పలు తప్ప ఏమీ లేవు. ఒక ఇళ్లు కట్టాలంటే కనీసం 2 ఏళ్లు పడుతుంది. అలాంటి ఆదాయం లేని రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలంటే 10 ఏళ్లు పడుతుంది. కానీ 5 ఏళ్లలోనే ఎందుకు చేయలేదని హేళన చేశారు. ప్రజలు చేసిన పొరపాటుకు ఉన్నది కూడా పోయింది. మీరంతా మళ్లీ ఆలోచించి ఓటు వేయాలి. మమ్మల్నందరినీ అరెస్టు చేసినా మా బిడ్డలైన కార్యకర్తలు టిడిపి జెండాను ఎగురవేసి ముందుకు తీసుకెళా్తరు. మేము లోపలున్నా టిడిపిని ముందుకు నడిపిస్తారు. చంద్రబాబుపై నమ్మకం ఉంచిన మీ అందరినీ చూస్తుంటే నాకు చాలా సంతోషంగా ఉంది. చంద్రబాబును అరెస్టు చేశాక మద్దతుగా ప్రజలు దీక్షలు, ర్యాలీలు చేశారు. దీన్ని నేను మర్చిపోలేను. చంద్రబాబు ఇచ్చిన వెలుగుతోనే చాలా కుటుంబాలు సవ్యంగా నడుస్తున్నాయి.

# సామాన్య భక్తులకు త్వరితగతిన దర్శనం

## - విఐపి బ్రేక్, ఎస్ఎస్‌డి టోకెన్లు రద్దు

## - క్యూలైన్లలో భక్తుల సౌకర్యాలపై టిటిడి చైర్మన్ భూమన

**తిరుమల,అక్టోబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** పెరటాసి మాసం...వారాంతం,వరుస సెలవులతో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి భారీగా తిరుమలకు చేరుకున్న భక్తులకు త్వరితగతిన స్వామివారి దర్శనం చేయించేందుకే తొలి ప్రాధాన్యతనిస్తున్నట్లు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే తిరుమల ఆలయంలో జారీచేసే విఐపి బ్రేక్ దర్శనాలు, సుపథం, ఎస్ఎస్‌డి టైమ్‌స్లాట్ టోకెన్లు జారీని రద్దుచేయడం జరిగిందన్నారు.దాదాపు ఐదుకిలోమీటర్లు మేర వెలుపల క్యూలైన్లలో భక్తులు నిరీక్షిస్తుండటం ,తగిన వసతులు కల్పించడంపై సోమవారం మధ్యాహ్నం చైర్మన్ కరుణా కర్‌రెడ్డి తనిఖీలు చేశారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఆరోగ్యఅధికారిణి డాక్టర్ శ్రీదేవి, డిఎఫ్ఒ శ్రీనివాసులు, విజిఒలు గిరిధర్,బాలిరెడ్డి, సిఐలు జగన్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్, టిటిడి పిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలిసి కరుణాకర్‌రెడ్డి తిరుమల వెలుపల క్యూలైన్లను తనిఖీ చేశారు. క్యూలైన్లలో నిలబడి ఉన్న భక్తులను పలకరించి అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అధికారులు అందరూ అప్రమత్తంగా ఉంటూ క్యూలైన్లలో భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తుండటం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అటవీశాఖ అనుమతినిస్తే తిరుమలకు కాలినడక మార్గాల్లో మధ్యాహ్నం 2గంటల తరువాత చిన్నపిల్లలను అనుమతించే విషయం పరిశీలిస్తామన్నారు. వన్యమృగాల నుండి ఎలాంటి ముప్పులేదని అటవీఅధికారులు ధృవీకరిస్తే తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు.



# ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి చూపాలి

## - ప్రభుత్వం అన్ని రకాల ప్రోత్సాహకాలు అందిస్తోంది

## - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి

**మడకశిర టౌన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త** మడకశిర నియోజకవర్గంలో రసాయనిక ఎరువులు,మందులకు స్వస్తి పలుకుతూ నియోజకవర్గంలో అధిక శాతం మంది రైతులు ప్రకృతి వ్యవసాయం బాట పట్టారని, రాష్ట్ర ప్రభుత్వం వారికి అనేక ప్రోత్సా హకాలు అందజేయడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం శ్రీసత్యసాయి జిల్లా మడకశిర మండల పరిధిలోని గోవిందపురం, రొళ్ల మండలం ఆర్.వడ్రహట్టి గ్రామ సమీపాన రైతులు నాగరాజు, హనుమంతరాయ, కరియమ్మలు ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేసిన కంది, అలసంద, ఆముదం, అనప, గోరు చిక్కుడు ఇతర అంతర పంటలను, గోవిందపురంలో అనిత లక్ష్మి 5 ఎకరాల్లో అంతర పంటలను, నీలకంఠాపురంలో మోహన్‌దాస్ మూడు ఎకరాల అంతర్ పంటలను ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీ జవహర్‌రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తిప్పేస్వామి, జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, సబ్ కలెక్టర్ కార్తిక్, రైతు సాధికార సంస్థ వైస్ చైర్మన్ విశ్రాంతి ఐఎఎస్ అధికారి విజయ్‌కుమార్, ఎస్పీ మాధవరెడ్డి, వ్యవసాయసలహా మండలి చైర్మన్ రమణారెడ్డి, జడ్పిటిసి అనంతరాజు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. ప్రకృతి వ్యవసాయం సాగుపై ఆరాతీశారు. రైతులు చేసిన పంటల సాగు గురించి వివరించిన అనంతరం ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. రైతులు ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యం ఇవ్వడం నిజంగా అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో ఇలాగే మరింత మంది ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు అడుగులు వేయాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించే దిశగా ప్రకృతి వ్యవసాయాన్ని రైతులు సాగు చేసి అధిక లాభాలను అర్జించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అభివృద్ధి అధికారి సుబ్బారావు,



సేంద్రీయ వ్యవసాయంలో పరిశీలిస్తున్న రాష్ట్ర ప్రభుత్వప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి

డిపిఎం లక్ష్మానాయక్, ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్, జిల్లా అగ్రిగోల్డ్ మెంబర్ హనుమంతరెడ్డి, ప్రకృతి వ్యవసాయ పంట సాగు చేస్తున్న రైతులు నాగరాజు, కరియమ్మ, అనుమప్ప, నరసింహమూర్తి, తిమ్మరాజు, అనిత, ఎంపిపి కవిత, డ్వామా పిడి రామాంజినేయులు, డిఆర్‌డిఏ పిడి నరసయ్య, డిఎల్‌డిఓ శివారెడ్డి, డిపిఓ విజయ్‌కుమార్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.శుభదాస్, రొళ్ల ఎంపిడిఓ ఆజాద్, తహశీల్దారు హసీనా సుల్తానా, మడకశిర తహశీల్దారు ముర్షవలి, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు జడ్‌పిఎన్ఎస్ రమేష్ ఇతరులు పాల్గొన్నారు.

# కనకదుర్గమ్మకు 156గ్రాముల బంగారు సూత్రాలు

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 2, ప్రభాతువార్త:** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ కనకదుర్గమ్మకు అలంకారం నిమిత్తం విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు సోదరి సికింద్రాబాదు నివాసి పి.పద్మావతి, నాగశ్రీనివాస్ దంపతులు కుటుంబ సభ్యులతో సహా 156 గ్రాముల బరువు గల బంగారు చైన్‌తో 2 సూత్రాలను ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబుకు అందచేశారు. దాతలకు దర్శన ఏర్పాట్లు గావించిన అనంతరం శ్రీ స్వామి అమ్మవార్ల ప్రసాదము, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం అందచేయగా, వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయంలోని నిత్య ఆర్జిత సేవల్లో విశేషముగా భక్తులు పాల్గొని శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనం గావించుకున్నారు.

**- నిత్యాన్నదాన విరాళం :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై నిత్య నిరతాన్నదాన పథకమునకు విజయనగరం పూపాటి రేగ మండలంకు చెందిన పులప కాశీబాబు, నాగమణి కుటుంబ సభ్యులతో సహా రూ.1,01,116/-లు విరాళమును ఆలయాధికారులకు అందచేశారు. దాతలకు దర్శనానంతరం శ్రీ స్వామి అమ్మవార్ల ప్రసాదము, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం అందచేయగా, వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.




150 గ్రాముల మంగళసూత్రాలను అందచేసున ఎమ్మెల్యే వెల్లంపల్లి సోదరి

**- గాంధీ జయంతి వేడుకలు :** ఆలయ మహామండపం 6వ అంతస్తులో గాంధీ జయంతి సందర్భంగా ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, ఈవో దర్భముళ్ల భ్రమరాంబ మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో

ఆలయ ఈఈ'లు కెవిఎస్ కోటేశ్వరరావు, లింగం రమాదేవి, వైదిక సిబ్బంది, సహాయ ఈవో, పర్యవేక్షకులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో స్వచ్ఛతా కార్యక్రమాన్ని నిర్వహించిన దక్షిణ మ ధ్యరైల్వే

**మెట్టుగూడ, అక్టోబర్ 2 ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి నరేంద్రమోది పిలుపు మేరకు స్వచ్ఛతా హిసేవ కార్యక్రమాన్ని విశాఖపట్నం.... సికింద్రాబాద్ మధ్య నడుస్తున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో 14 నిమిషాల పాటు స్వచ్ఛతా కార్యక్రమాన్ని దక్షిణ మధ్యరైల్వే సిబ్బంది, అధికారులు విజయవంతంగా నిర్వహించారు.రైలును పూర్తిగా శుభ్రపరిచారు. జీఎం అరుణ్‌కుమార్ జైన్ ఈ ఛాలెంజ్‌ను స్వయంగా పర్యవేక్షించారు. మెకానికల్. క్లీనింగ్ సిబ్బంది మొత్తం వంధే భారత్ 16 కోచ్‌లను కేవలం 14 నిమిషాల వ్యవధిలో శుభ్రం చేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ప్రయాణికులకు ఉన్నత శ్రేణీ శుభ్రత, సౌకర్యవంతమైన రైలు అనుభవాన్ని అందించేందుకు ఈ ఛాలేంజ్‌ను తీసుకున్నామని వెల్లడించారు. ప్రపంచ స్థాయి సేవలను అందించాలనే నిబద్ధతకు ఈ సవాలు ఒక ఉదహారణ అన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని క్రమం తప్పకుండా నిర్వహిస్తామని చెప్పారు. వందే భారత్ రైళ్లలో వంద కంటే ఎక్కువ సీట్ల సామర్థ్యాన్ని నమోదు కావడం పట్ల జీఎం సంతోషాన్ని వ్యక్తం చేశారు.



# చిక్‌జాజూర్ పాసింజర్ 20 వరకు రద్దు - బెళగావి-మణుగురు ఎక్స్‌ప్రెస్ నవంబర్ 30 వరకు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 2 ప్రభాతవార్త** అనంతపురం జిల్లా నైరుతీ రైల్వే హుబ్లీ డివిజన్ పరిధిలోని బళ్లారి-రాయదుర్గం సెక్షన్, సోమలాపురం-రాయదుర్గం స్టేషన్ల మధ్య ఇంజనీరింగ్ విభాగానికి చెందిన పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నందున గుంతకల్లు-చిక్‌జాజూర్-గుంతకల్లు మధ్య తిరిగే నెంబర్ 07585/86 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను నేటి (ఈ నెల 03 మంగళవారం) నుంచి ఈ నెల 20 వరకు రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. అలాగే ఈ నెల 07న, హొస్పేట్- బళ్లారి-హొస్పేట్‌ల మధ్య తిరిగే నెంబర్ 07397/95, హరిహర్- బళ్లారి-హరిహర్‌ల మధ్య తిరిగే నెంబర్ 07396, బళ్లారి నుంచి హొస్పేట్ వెళ్లే నెంబర్ 07398, హొస్పేట్ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 07393 బయల్దేరే ప్రత్యేక డెమో ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు బోగీల సంబంధించిన యాంత్రిక పిరియాడికల్ ఐఓ హెచ్ సర్వీసింగ్ పనుల కారణంగా రద్దు చేశారు. దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్‌లో జరుగుతున్న రైలు మార్గాం పనుల కారణంగా బెళగావి నుంచి మణుగురు వెళ్లే నెంబర్ 07335 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను నవంబర్ 30 వరకు, మణుగూరు నుంచి బెలగావి వెళ్లే నెంబర్ 07336 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 01 వరకు ఖాజీ పేట మణుగురుల మధ్య పాక్షికంగారద్దు చేశారు. ఈ రైళ్లు ఆయా నిర్ణీత తేదీల వరకు బెళగాని-ఖాజీ పేట-బెళగావిల మధ్య సాగుతాయి.

# వైసీపీ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా దామా బాధ్యతలు



11లో

శుభాకాంక్షలు తెలియజేసిన పలువురు



# ఐటీ ఉద్యోగాలకు కేంద్రంగా మారనున్న విశాఖ నగరం

రెండెకరాల ఆసామికి హెరిటేజ్ ఎలా వచ్చిందో? -ఉత్తమ పీడియాట్రిక్ కార్డియాక్ సెంటర్‌గా హృదయాలయంకు గుర్తింపు -టీడీపీ మూడు ముక్కలు కాబోతోంది :ఎంపీ విజయసాయి రెడ్డి



విశాఖపట్నం, అక్టోబర్ 2, ప్రభాతవార్త ప్రతినిధి

రాబోయే రోజుల్లో విశాఖపట్నం ఐటీ ఉద్యోగాలకు కేంద్రంగా మారనున్నదని, వచ్చే అయిదేళ్లలో విశాఖలో అయిదు లక్షల ఉద్యోగాలకు కల్పనకు అవకాశం ఉందని ప్రముఖ ఐటీ సంస్థ పల్సస్ గ్రూపు సర్వే నివేదికలో వెల్లడైందని రాజ్యసభ సభ్యులు వి. విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా సోమవారం పలు అంశాలపై ఆయన స్పందించారు. విశాఖలో ఒక్క ఆర్టిఫీసియల్ ఇంటెలిజెన్స్ విభాగంలోనే 50 వేల ఉద్యోగాల కల్పనకు అవకాశం ఉందని, మిగతా 11లో

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే మహాత్మకు నిజమైన నివాళి

స్వగ్రామంలో పరిసరాలను పరిశుభ్రం చేసినా డిప్యూటీ సీఎం బూడి



11లో

# కాలుష్య నిర్మూలనకు సహకరించండి

నగర మేయర్ గొలగాని, కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ



11లో

## మాజీ మంత్రి బండారు సత్యనారాయణని కలిసిన గంటా

నిరాహార దీక్షలో పాల్గొన్న టీడీపీ శ్రేణులు



విశాఖపట్నం, అక్టోబర్ 2, ప్రభాతవార్త

మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు సోమవారం మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తిని అరెస్టు చేస్తున్నారనే వార్త తెలుసుకుని హుటాహుటిన బండారు సత్యనారాయణమూర్తి స్వగ్రామం వెన్నెలపాలెంలో వారి నివాసంలో మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే మిగతా 11లో

## ఈపీడీసీఎల్‌లో మహాత్మాగాంధీ జయంతి


11లో

ఉద్రిక్తల నడుమ మాజీ మంత్రి

## బండారు సత్యనారాయణ మూర్తి అరెస్టు


11లో

## విద్యుత్ ప్రమాదాలను నివారిద్దాం

ఏపీఈపిడిసిఎల్ సీఎండి పృధ్వీతేజ


11లో

## జాతిపిత మహాత్మునికి ఘన నివాళి



విశాఖపట్నం అక్టోబర్ 2, ప్రభాతవార్త

స్వాతంత్ర సాధనకు అహింస మార్గంలో అలుపెరగని పోరాటం చేసిన యోధుడు జాతిపిత మహాత్మ గాంధీని భారత ప్రజల గుండెల్లో ఎన్నటికి నిలిచే ఉంటారి నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె మహాత్మగాంధీ జయంతి సందర్భంగా జివిఎంసీ సెంట్రల్ పార్కు వద్ద ఉన్న ఆయన విగ్రహానికి డిప్యూట మేయర్ జియ్యాని శ్రీధర్ జివిఎంసి మిగతా 11లో

## ప్రజాగ్రహానికి గురికాక తప్పదు...



విశాఖపట్నం, అక్టోబర్ 2, ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రజల స్వేచ్ఛా స్వాతంత్రాలు హక్కులను హరిస్తున్న వైసీపీ ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురికాక తప్పదని తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంట్ ఇన్చార్జి ఎం శ్రీభరత్ మిగతా 11లో

## దక్షిణ, తూర్పు నియోజకవర్గాల్లో నిరసనలకు సంఘీభావం -టీడీపీ పార్లమెంట్ ఇన్చార్జి ఎం.శ్రీభరత్



రాజకీయ లబ్ధి కోసమే ...

## చంద్రబాబుని అరెస్టు చేశారు

మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి వెల్లడి


11లో

పేదల పట్ల ఆరోగ్య సంజీవిని

## ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు : ముత్తంశెట్టి


11లో

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



విశాఖపట్నం, అక్టోబర్ 2, ప్రభాతవార్త

జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను సోమవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. దీనిలో భాగంగా జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా.ఎ మల్లికార్జున అధికారులతో కలిసి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు మిగతా 11లో

అల్లూరి జిల్లాలో దారుణం 11లో

## కసాయి తల్లిగా మారిన సవతి తల్లి

పద్మనాభం పోలీసుల ఘటనపై తీవ్రంగా స్పందించిన సీపీ రవిశంకర్

## అన్ని పంచాయతీల్లో ఉపాధిహామీ మొదటి విడత గ్రామసభలు

రాజవొమ్మంగి, అక్టోబరు 2, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో గల 19 పంచాయతీలో అక్టోబరు రెండో తేదీ నుండి మహాత్మాగాంధీ ఉపాధిహామీ గ్రామసభలు ప్రారంభమవుతాయని యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, ఏపిఓ సురేష్‌కుమార్ తెలిపారు. 2024..25సం.లో చేపట్టబోయే ఉపాధిహామీ పనుల ప్రణాళిక, లేబర్‌బడ్జెట్, తయారు చేసి గ్రామసభల్లో పనులను తీర్మానం చేయడం జరుగుతుందని యంపిడిఓ అన్నారు. ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్ ఆద్వర్యంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్, విలేజ్ సర్వేయరు,అగ్రికల్చర్, హార్టీకల్చర్, సెరీకల్చర్ అసిస్టెంట్లు, గ్రామసమైఖ్య ఓబిలు, ఫీల్డ్‌అసిస్టెంట్లు, వలంటీర్లు టీమ్‌గా ఏపిఓ, జెఇ పర్యవేక్షణలో గ్రామసభల్లో పాల్గొంటారని యంపిడిఓ వెల్లడించారు. గ్రామసభలు వివరాలు ఇలా ఉన్నాయి. మొదటివిడతలో భాగంగా 2తేదీన జడ్డంగి,, 3న లోదొడ్డి, దూసరపాము, 4న కొండపల్లి, శరభవరం, 5న మారేడు బాక, లాగరాయి, 9తేదీన తంటికొండ, బడదనాంపల్లి, 10 తేదీన గడుఓకుర్తి, 11 తేదీన చికిలింత, 12న కింద్ర, 13 తేదీన అమీనాబాద్, 18న కిర్రాబు, చెరుకుంపాలెం, 20 తేదీన రాజవొమ్మంగి, వంచంగి, 27 తేదీన లబ్బర్తి, వాతంగిల్లో గ్రామసభలు జరుగుతాయన్నారు. రెండో విడత గ్రామసభలులో 6తేదీన జడ్డంగి, లోదొడ్డి, 7న దూసరపాము, కొండపల్లి, శరభవరం, 10తేదీన మారేడుబాక, 11న లాగరాయి, 12 తేదీన తంటికొండ, 13 బడదనాంపల్లి, గడుఓకుర్తి, 16 తేదీన చికిలింత, అమీనాబాద్, 17న కింద్ర, 21 న చెరుకుంపాలెం, కిర్రాబు, 25తేదీన రాజవొమ్మంగి, 31 తేదీన లబ్బర్తి, వాతంగిలో గ్రామసభలు జరుగుతాయని ఏపిఓ సురేష్‌కుమార్ వివరించారు.

## పిహెచ్‌సిలో చనిపోయిన శిశువు ప్రసవం

### రెండో కాన్పులో కూడా దక్కని సంతానం

రాజవొమ్మంగి, అక్టోబరు 2, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో జెడ్డంగి ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం ఉదయం ఏడు గంటలు సమయంలో చనిపోయిన మగశిశువుకి గిరిజన మహిళ జన్మనిచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి. వంచంగి పంచాయతీ జి.కొత్తపల్లి గ్రామానికి చెందిన వలంటీరు కత్తుల బుజ్జమ్మ గత నెల 25 తేదీన రెండో కాన్పులో ప్రనసవానికి జెడ్డంగి పిహెచ్‌సిలో చేరడం జరిగిందని భర్త సంజురెడ్డి తెలిపారు. సోమవారం బుజ్జమ్మ చనిపోయిన మగశిశువు జన్మించడం జరిగింది. జెడ్డంగి పిహెచ్‌సి వైద్యాధికారిణి డా.యామిని ప్రియను ప్రభాతవార్త పోన్‌లో వివరణ కోరగా ప్రేగులు మెడకు చుట్టుకుని ప్రసవించే సరికి శిశువు చనిపోవడం జరిగిందని తెలిపారు. మొదటి కాన్పులో పుట్టిన శిశువు కూడా చనిపోవడం జరిగిందని కుటుంబీకులు తెలిపారు. పిహెచ్‌సి మంచంపై చనిపోయిన శిశువుని ప్రక్కన పెట్టుకుని తల్లి బాధను చూసిన అక్కడ అందరూ కన్నీటి పర్యంతమవుతున్నారు. చనిపోయిన శిశువుని జి.కొత్తపల్లి తరలించారు. తల్లి బుజ్జమ్మ పిహెచ్‌సిలో వైద్యసేవలు పొందుతుంది..

## ఉపాధిహామీ పనులు అందరికీ ఉపయోగకరం

### జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి



రాజవొమ్మంగి, అక్టోబరు 2, ప్రభాతవాం మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిపనులు వలన ప్రతీ ఒక్కరికీ జీవనోపాధితో బాటు సమాజ అభివృద్ధికి ఎంతో ఉపయోగకరమని రాజవొమ్మంగి జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి అన్నారు. అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామసచివాలయం వద్ద సోమవారం సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అద్యక్షతన ఉపాధిహామీ మొదటి గ్రామసభ జరిగింది. ఈసందర్భంగా ఏపిఓ సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఉపాధిహామీ పనులు మన రాష్ట్రంలో మొట్టమొదటగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ డా. వై.యస్. రాజశేఖర్‌రెడ్డి పాలనలో ప్రారంబించడం జరిగిందన్నారు. ఉపాధిహామీ పనుల్లో భూముల అభివృద్ధి చేయడం వలన జీవనోపాధితో బాటు ఆస్థుల భద్రత జరుగుతుందన్నారు. మండలపరిషత్ అద్యక్షురాలు గోము వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఉపాధిహామీ పనులు గుర్తించడానికి ప్రతీ పంచాయతీలో గ్రామసభలు జరుగుతున్నట్లు వెల్లడించారు. ఉపాధిహామీ పథకంలో వనాలు పెంపకానికి తోడ్పాటును అందిస్తారన్నారు. సర్పంచ్ మురళీకృష్ణ మాట్లాడుతూ ఉపాధిహామీ ఒకే పనిని పలుమార్లు చేయడం వలన ఉపయోగం ఉండదని అన్నారు. జెఇ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధిహామీలో తుప్పలు తొలగింపు లేదన్నారు. అనంతరం సచివాలయంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి యంపిపి వెంకటలక్ష్మి, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి పూలమాలలను వేసారు. సచివాలయం ప్రక్కల స్వచ్ఛత హే సేవ కార్యక్రమంలో సర్పంచ్, యంపిపి, జెడ్‌పిటిసి పాల్గొని పిచ్చిమొక్కలు, చెత్తను తొలగించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, వైసిపి కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, యంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, ఏపిఓ సురేష్‌కుమార్, జెఇ శ్రీనివాసరావు, టిఏ దుర్గశ్రీను, ఫీల్డ్‌అసిస్టెంట్ కోపూరి మల్లేశ్వరరావు, విఓఏలు సిహెచ్.పద్మసుందరి, నీలాద్రి సంధ్య, నెల్లిపూడి ఉమామహేశ్వరి, బి,ప్రకాశం, మేట్లు సత్యనారాయణ, కృష్ణ, రాజేష్, వెంకన్న కిషోర్, టి.రాంబాబు, గాంధీ, ప్రసాద్, ఉపాధిహామీ వేతనదారులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాలతో నేటి వైసిపి ప్రభుత్వ పాలన

### యంపిపి గోము వెంకటలక్ష్మి

రాజవొమ్మంగి, అక్టోబరు 2, ప్రభాతవార్త



మహాత్మాగాంధీ ఆశయాలకు అనుగుణంగా నేడు ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహ న్‌రెడ్డి పాలన జరుగుతుందని రాజవొమ్మంగి యంపిపి గోము వెంకటలక్ష్మి అన్నారు. అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి సచివాలయంలో సోమవారం సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అద్యక్షతన గాంధీజయంతి కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా గాంధీజీ చిత్రపటానికి జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, యంపిపి గోము వెంకటలక్ష్మి, ఏపిఓ సురేష్‌కుమార్ పూలమాలలను వేసారు. అనంతరం సచివాలయం ప్రక్కనే ఉన్న పిచ్చిమొక్కలు, చెత్తను సర్పంచ్, యంపిపి, జెడ్‌పిటిసి స్థానిక ప్రజలతో కలిసి తొలగించారు. స్వచ్ఛత హేసేవ కార్యక్రమం ప్రజల ఆరోగ్య భద్రతకు ఉపయోగకరమని యంపిపి వెంకటలక్ష్మి అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, యంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, వైసిపి జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, ఫీల్డ్‌అసిస్టెంట్ కోపూరి మల్లేశ్వరరావు, టిఏలు దుర్గశ్రీను, విఓఏలు నీలాద్రి సంధ్య, సిహెచ్. పద్మసుందరి, బి.ప్రకాశం, నెల్లిపూడి ఉమామహేశ్వరి, మేట్లు, గ్రామప్రజలు పాల్గొన్నారు. జెడ్డంగి పోలీస్‌స్టేషన్‌లో గాంధీజయంతి రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పోలీస్‌స్టేషన్‌లో సోమవార ం మహాత్మాగాంధీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి ఎస్‌ఐ టి.రఘునా థరావు పూలమాలలను వేసారు. ఈకార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ విశ్వ కిషోర్, సిబ్బంది పాల్గొన్నారు. ఈఆటో ఫోటోతో వాడగలరు

## టిడిపి సస్పెండ్ వర్గం దీక్షను విరమింపచేసిన టిడిపి నాయకులు

పాయకరావుపేట, అక్టోబర్ 2 ప్రభాతవార్త



చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి అధిష్టానం ఇచ్చిన పిలుపుమేరకు టిడిపి నాయకులు కలిగట్లన్ను ఆధ్వర్యంలోపాయకరావుపేటలో టిడిపి సస్పెండ్ వర్గం నేతలు గొర్లెరాజబాబు, ముక్కురిజనార్ధనరావులు కొంతమంది టిడిపి నాయకుల సహాయంతో సోమవారం నిరాహారదీక్ష చేసారు. అయితే ఈదీక్షకు సంఘీభావంగా మరికొంతమంది టిడిపినాయకులు యాళ్ళవరహాలబాబు, దేవవరపువెంకటరమణ, బత్తిననాగరాజు, వీసంమహేష్ తదితరులు దీక్షాశిబిరానికి వచ్చి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేసారు. అనిత వ్యతిరేకవర్గంగా ముద్రపడిన సస్పెండ్ నేతలు ఇటీవల మాజీఎమ్మెల్యే అనితతో పాటు తిరిగే కొంతమంది టిడిపి నేతలు వచ్చి సంఘీభావం తెలిపి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేయడం చర్చానీయాంశమైంది.

## భవన నిర్మాణ కార్మికులకు విద్యుత్ భద్రతా సూచనలు పాటించండి

### సబ్‌ఇంజనీర్ సురేష్‌కుమార్

రాజవొమ్మంగి, అక్టోబరు 2, ప్రభాతవార్త

భవన నిర్మాణ కార్మికులు విద్యుత్ భద్రతా సూచనలను భవనాల నిర్మాణ సమయాల్లో పాటించాలని రాజవొమ్మంగి సబ్‌ఇంజనీర్ గంటి సురేష్‌కుమార్ సోమవారం పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ లైన్లు క్రింద ఎటువంటి భవన నిర్మాణాలు చేయరాదన్నారు. ఇనుపవువ్వలు , లోహపు పరికరాలు విద్యుత్ లైన్ల క్రింద తప్పనిసరి పరిస్థితుల్లో వస్తువులు చేపట్టవలసి వస్తే జాగ్రత్తలు పాటించాలన్నారు. జెసిబిలు, ప్రోక్లయిన్లు , బోర్లు డ్రిల్లింగ్ పనులు చేసే సందర్భాల్లో విద్యుత్ లైన్లు చూసుకోవాలన్నారు. విద్యుత్ స్థంభం ఆనుకుని ఇంటి నిర్మాణాలు చేయరాదన్నారు. అదే లోడుతో వెళ్ళే వాహనాలు విద్యుత్ లైన్లను చూసుకుని వెళ్ళాలన్నారు. ప్రమాదవశాత్తూ ఎవరైనా కరెంటు షాక్‌కు గురైన వెంటనే వారిని నేరుగా ముట్టుకోరాదన్నారు. విద్యుత్ సరఫరా చేసిన పిదప షాక్ గురైన వ్యక్తిని ముట్టుకోవాలన్నారు. విద్యుత్ అధికారుల సూచనలను పాటించాలన్నారు.

## కశింకోటలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

కశింకోట,అక్టోబర్ 2 ప్రభాతవార్త

గాంధీ జయంతి సందర్భంగా మండలంలోని చింతలపాలెం గ్రామంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గోతిని శ్రీనివాసరావు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్రి దుర్గానాయుడు.కశింకోట మండల తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి,గ ఆటా యుసినెస్ కన్వీనర్ జెర్రిపోతుల సూకునాయుడు,నారిపిల్లి ప్రసాద్,జగత మల్లినాయుడు,బుడిరెడ్డి బాబూరావు,బుడిరెడ్డి వీరునాయుడు,తిర్రి సురేష్,కోన నాగేష్,జనసేన నాయకులు కోన శ్రీను,కోన శేఖర్,మరియు టీడీపి,జనసేన నాయకులు పాల్గొన్నారు.

## గాంధీవిగ్రహానికి వినతిపత్రం అందచేసిన జర్నలిస్టులు!!

పాయకరావుపేట, అక్టోబర్ 2 ప్రభాతవార్త



సేవ్‌జర్నలిజం డే సంధర్బంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారంకోసం ఇండియన్ జర్నలిస్టు యూనియన్ ఇచ్చిన పిలుపుమేరకు పాయకరావుపేట ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆపరిధిలోని పత్రికా విలేఖరు ల సమక్షంలో అనకాపల్లి జిల్లా ఏపియూబ్ల్యూజే కార్యదర్శి కోరాడచంద్రరావు పాయకరావుపేట మెయిన్‌రోడ్ పాతపంచాయితీ కార్యాలయం ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి సమస్యలతోకూడిన వినతిపత్రం అందచేసారు. అనంతరం అక్కడనుండి మెయిన్‌రోడ్‌మీదుగా మంగవరం రోడ్ జంక్షన్ వరకూ ర్యాలీచేసి అనంతరం అక్కడ మానవహారం నిర్వహించారు. జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ర్యాలీలో జర్నలిస్టులు నినాదాలు చేసారు. ఈసంధర్బంగా జిల్లాకార్యదర్శి చంద్రరావు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం జర్నలిస్టుల ఇళ్ళస్థలాలకోసం ప్రత్యేకపథకాన్ని తీసుకువస్తానన్న హామీని నెరవేర్చాలని కోరారు. అదేవిధంగా కరోనా బారినపడి చనిపోయిన జర్నలిస్టులకు ప్రభుత్వం రూ5లక్షలు ఇస్తానన్న హామీ నెరవేర్చాలన్నారు. అక్రిడేషన్ మంజూరుకు అడ్డగోలుగా ఉన్న కొన్ని నిభందనలను తొలగించాలని డిమాండ్ చేసారు. కేంద్రప్రభుత్వం రద్దుచేసిన వర్కింగ్‌జర్నలిస్టు చట్టాన్ని పునరుద్దరించాలని, జర్నలిస్టు ప్రమాదభీమాహెల్థుస్కీములు అమలుచేయాలని డిమాండ్‌చేసారు. జర్నలిస్టుల భద్రతకు ఒకప్రత్యేక చట్టం తీసుకురావాలని జర్నలిస్టు గతంలో ఉన్న రైల్వేపాసులు తిరిగి పునరుద్దరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రింట్ మీడియా పాయకరావుపేట ప్రెస్‌క్లబ్ కార్యదర్శి దాసరిశ్రీనివాసకుమార్, గౌరవఅధ్యక్షులు సత్యనారాయణ, జిల్లాకార్యవర్గసభ్యులురమణ, కెరమణ, జ్యోతిరాజు, సఖిలేటిరాము, పిప్రసాద్, మురళి, కుమార్, విప్రసాద్, జిప్రసాద్,పెంటయ్య, శేఖర్, జివిరమణ, రమేష్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు కుందూరురాణా, గౌరవఅధ్యక్షులు లోవరాజు, కార్యదర్శి లోవరాజు, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామఅభివృద్ధిపై చర్చాకార్యక్రమం

పాయకరావుపేట, అక్టోబర్ 2 ప్రభాతవార్త



గాంధీజయంతిని పురస్కరించుకుని సోమవారం మండలంలో పలుపంచాయితీలలో ఈవేడుకలు నిర్వహించారు. గాంధీ మహాత్ముని చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసంధర్బంగా నిర్వహించిన గ్రామసభలలో ఇఓపిఆర్‌డి సత్యనారాయణ ఆయాపంచాయి తీల వారీగా గ్రామఅభివృద్ధిపై చర్చాకార్యక్రమం నిర్వహించారు. కేశవరం, వెంకటనగరం , శ్రీరామపురం, పెంటకోట, వెంకటనగరం, రాజవరం తదితర పంచాయి తీలలో జరిగిన ఈకార్యక్రమంలో కార్యదర్శులు, సర్పంచులు, వార్డుసభ్యులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడు లక్ష్మీనారాయణకు ఘనసన్మానం

నక్కపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త



2023 సంవత్సరానికి గాను విశాఖపట్నం జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఉపాధ్యాయుడు లక్ష్మీనారాయణకు చినదొడ్డిగల్లు గ్రామస్థులు హైస్కూలు ప్రాంగణంలో గాంధీజీ విగ్రహం వద్ద ఘనంగా సన్మానించారు. ఈసంధర్భంగా లక్ష్మీనారాయణ సేవలను పలువురు కొనియాడారు. ఈఅవార్డుకు లక్ష్మీనారాయణ తగిన వ్యక్తి అని అలాగే ఇంకా మరెన్నో అవార్డులు స్వీకరించి గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమానికి ఎంపీటీసి తోటసత్తిబాబు, ప్రైమరీస్కూలు పేరెంట్సు కమిటీచైర్మన్ రౌతులక్ష్మణరావు, మాజీ ఎంపిటిసి దమ్ముఅప్పారావు, కొమిరెడ్డిరమణ, బాబ్జి, చందకతాతబాబు, చందకబుల్లయ్య, జాగురమణ, అలబాల అప్పలరాజు, చొప్పమంగరాజు, గ్రామస్థులు తదితరులు హాజరయ్యారు.

## డి.మల్లవరంలో బస్‌షెల్టర్‌నిర్మాణానికి శంఖుస్థాపన

కొయ్యూరు, అక్టోబర్2, ప్రభాతవార్త



అరకుఎంపి గొడ్డేటిమాధవి నిధులతో ఇప్పటికే మండలంలోని కొండగోకిరి, ఆడాకులలో బస్‌షెల్టర్ల నిర్మాణాలకు స్థానిక ప్రజాప్రతి నిధులు శంఖుస్థాపన లుచేసిన విషయం విధితమే. ఇందులోభాగంగా మండలంలోని బాలారం పంచాయితీ డి.మల్లవరంలోనూ అరకుఎంపి గొడ్డేటిమాధవి రూ.5లక్షలు నిధులతో బస్‌షెల్టర్ నిర్మాణానికి సోమవారం నేనుసైతం ఛారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకఅధ్యక్షులు కె.శివప్రసాద్ తో కలిసి స్థానిక వైసిపిసీనియర్‌నేత మామిడిరమణ చేతులమీదుగా శంఖుస్థాపన చేసారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపినాయకులు రాంబాబు, అప్పారావు, లక్ష్మణరావు, రాజాబాబు, రాజేశ్వరి,గంగాయమ్మ, లక్ష్మి, నీలావతి తదితర గ్రామస్థులు పాల్గొని, బస్‌షెల్టర్ నిర్మాణానికి శంఖుస్థాపన చేయడంపై హర్షంవ్యక్తంచేస్తూ, అరకుఎంపి గొడ్డేటిమాధవికి కృతజ్ఞతలు తెలిపారు.

## 'అరెస్టు'లతో తగ్గదు 'టిడిపి'ఖలేజా..అర్ధమైందా..రాజా?

### ఒక్కరోజుదీక్షలో జిసిసిమాజీచైర్మన్ ఎంవివి,తెలుగుతమ్ముళ్లు,జనసైనికులు

కొయ్యూరు, అక్టోబర్2, ప్రభాతవార్త



అక్రమఅరెస్టులతో భయపెట్టినంత మాత్రాన టిడిపిశ్రేణుల మనోధైర్యాన్ని దెబ్బతీయలేరని, టిడిపిఖలేజా ఇంతకింత రెట్టింపవుతుందితప్పా, తగ్గదని జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్ అన్నారు. టిడిపిఅధినేత చంద్రబాబు అక్రమఅరెస్టును నిరశిస్తూ పార్టీఆదేశాలమేరకు సోమవారం గాంధీజయంతి సంధర్భంగా మండలకేంద్రమైన రాజేంద్రపాలెంలో టిడిపినేతలు,కార్యకర్తలు ఒక్కరోజు దీక్షను చేపట్టారు. ముందుగా జాతిపిత గాంధీజి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రోజంతా సాగిన దీక్షలో టిడిపి నేతలు మాట్లాడుతూ- పాలనలో పూర్తిగా విఫలమైన అధికారపార్టీ చేసేదిలేక ప్రతిపక్షనేతలను ఇబ్బందిపెట్టి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గట్టెక్కాలని చూస్తున్నారన్నారు. అందుకు తమనేత చంద్రబాబును ఇప్పటికే అక్రమంగా అరెస్టుచేయడంతోపాటు లోకేష్‌ను, ఇతర రాష్ట్రస్థాయి టిడిపినేతలను అరెస్టులతో భయపెట్ట ప్రయత్నిస్తున్నారన్నారు. వైసిపిపాలన పట్ల రోజురోజుకూ ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను సర్వేలద్వారా గ్రహించిన అధికారపార్టీనేతలు చేసేదిలేక ప్రతిపక్షనేతలను అక్రమంగా అరెస్టుచేయడం విడ్డూరమన్నారు. స్కిల్‌డెవలప్‌మెంట్‌లో ఎటువంటి స్కాంలేదని, ఆ స్కిల్ వల్ల ఉద్యోగాలు పొందిన వేలమంది విద్యార్థులు రోడ్డెక్కి చెబుతున్నాసరే వైసిపినేతలకు ఏమాత్రం కనబడలేదని,వినబడలేదని ఎద్దేవాచేసారు.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జపసైనికులతో కలిసి ముందుకువెళ్లి అధికారాన్ని చేజెక్కించుకుంటామని ధీమావ్యక్తంచేసారు. దీక్షలో ఎఎంసి మాజీచైర్మన్ డి.చిట్టిబాబు, మాజీజెడ్పీటిసి గాడిశ్రీరామ్మూర్తి, లోతాభీమరాజు, అనిశెట్టిచిరంజీవి, శివరామరాజు, ఐటిడిపి కురుజు శ్రీనుబాబు, సర్పంచులు పీటాసింహాచలం, జనుమూరి వెంకటలక్ష్మి, మాకాడబాలరాజు, అప్పనఅప్పలనరస, ఖాన్, సాంబమూర్తి, చంద్రరావు, పాంగిరాజుబాబు, మేడిబోయినచిన్నా, మట్టపర్తిఅప్పలరాజు, బాచి, జగిలెబాలరాజు, నేమానిసత్యనారాయణ, లోతావీర్రాజు, కృష్ణమనాయుడు, పుల్లయ్య, బేతాళఅప్పారావు, ఆనంద్ తదితర తమ్ముళ్లు దీక్షలో పాల్గొనగా జనసైనికులు సాగినబుజ్జిబాబు, గూడెంలక్ష్మణ్, సుధీర్, నివాస్, రాజేష్, అనిశెట్టినాని తదితరులు పాల్గొని దీక్షకు సంపూర్ణమద్ధతు ప్రకటించారు.

## సంఘం పటిష్టతకు కృషి చేద్దాం


### అనకాపల్లి ప్రెస్ క్లబ్ నాయకులు

కశింకోట,అక్టోబర్ 2 ప్రభాతవార్త

అనకాపల్లి ఏపీడబ్ల్యూజే అనకాపల్లి ప్రెస్ క్లబ్ పటిష్టతకు ప్రతి ఒక్కరం కృషి చేయాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు.స్థానిక జార్జ్ క్లబ్ ఆవరణలో సోమవారం అనకాపల్లి క్లబ్ అధ్యక్షులు కోయిలాడ చంద్ర శేఖర్ అధ్యక్షతను జరిగిన జనరల్ బాడీ సమావేశంలో జిల్లా అధ్యక్షులు పెంటకోట జోగినాయుడు,జిల్లా కార్యదర్శి కోరాడ చంద్రరావు,జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార ్యదర్శి ఆళ్ల వెంకట అప్పారావు,జిల్లా నాయకులు మల్ల పాల్గొన్నారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముందుగా జిల్లా మహా సభను విజయవంతం అయ్యేందుకు సహకరించిన ప్రతి ఒక్క జర్నలిస్టుకు కృతజతలు తెలియజారు.అనంతరం అనకాపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అనకాపల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ సర్వారావు (అవ్వ)(జనసేన)ను ఏకగ్రీవంగా ఎనుకోవడం జరిగింది.ఉపాధ్యాక్షులుగా మల్ల రాము (జ్యోతి),కోశాధికారి డి.రామచంద్ర రావు(విజన్),సహాయ కార్యదర్శులుగా ఎన్.ఎస్.ఎన్ మూర్తి(ఆంధ్రప్రభ),శరగడం సీతారాం (లీడర్),అనకాపల్లి ప్రెస్ క్లబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సీనియర్ జర్నలిస్టు మద్దాల కృష్ణారావు(విశాఖ సమాచారం),కార్యవర్గ సభ్యులుగా ఎం నారాయణమూర్తి (సాక్షి ),కర్రి గంగాధర్(లీడర్),బొడ్డపు కిరణ్(చైతన్య వారధి) గంగాధర్ (వైజాగ్ ఎక్స్ప్రెస్)పావాడ సత్యానారావు (లీడర్),బీమర శెట్టి గణేష్ (ఆంధ్రజ్యోతి),నంబారు సత్యారావు (వార్త) లను ఏకాగ్రీవంగా ఎనుకోవడం జరిగింది.నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు అనకాపల్లి ప్రెస్ క్లబ్ పటిష్టత కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## చంద్రబాబు అరెస్టును నిరశిస్తూ కాగడాలప్రదర్శన

కొయ్యూరు, అక్టోబర్2, ప్రభాతవార్త



టిడిపిఅధినేత చంద్రబాబునాయుడు అక్రమఅరెస్టును నిరశిస్తూ జిసిసిమాజీచైర్మన్, టిడిపినేత ఎంవివిప్రసాద్ నేతృత్వంలో ఆదివారంరాత్రి మండలంలోని బాలారం గ్రామంనుండి కంఠారం గ్రామంవరకు కాగడాలప్రదర్శన నిర్వహించారు. ఈ కాగడాల ప్రదర్శనలో స్థానిక బాలారం సర్పంచ్ అప్పనఅప్పలనరస, మాజీజెడ్పీటిసి గాడిశ్రీరామ్మూర్తి, టిడిపినేతలు అనిశెట్టిచిరంజీవి, కురుజుశ్రీనుబాబు, కాకూరుచంద్రరావు, బి,శివరామరాజు, పాంగిరాజు, మాకాడబాలరాజు, బండారుసాంబమూర్తి, భాస్కర్రావు, బొడ్డుప్రసాద్, ఎరుకనాయుడు, అప్పననాగేశ్వర్రావు, సూరిశెట్టిరమణ, సింహాచలం, చింతలరమణ, కునిశెట్టిసత్తిబాబు, జోగారావు తదితరులు, పెద్దఎత్తున మహిళలు పాల్గొని చంద్రబాబుకు మద్ధతుగా, వైసిపిప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు.

## భద్రతా నియామాలు పాటించడం-ప్రమాధాలు నివారించడం



మాకవరపాలెం అక్టోబరు 2 ప్రభాతవార్త : విధ్యుత్ ఉద్యోగులు భద్రతా నియమాలను తు.చ తప్పకుం గా పాటిస్తూ విధ నిర్వహణలో తగిన రీతిలో జాగ్రత్తలు పాటించాలని మండల విధ్యుత్‌శాఖ ఇంజనీరింగ్ అధికారి బాలకృష్ణ సూచించారు. ఈమేరకు సోమవా రం విద్యుత్ ఉద్యోగుల భద్రతా నియమాల తోపాటు వినియోగదారులు విద్యుత్ పట్ల తీరుకోవలపసిన జాగ్రత్తలను తెలియజేసారు. ఈక్రమంలో విధ్యుత్ వినియోగదారులు తీసుకోవలని భద్రతా నియమాలు పట్ల వారిలో అవగాహ కల్పించే రీతిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.మాకవరపాలెం విధ్యుత్ సబ్-స్టేషన్ నుంచి ప్రధాన రహదారి గుండా విధ్యుత్ ఉద్యోగులు బద్రతా నియాలు తీసుకోవలసిన జాగ్రత్తలుపై నినాధాలు చేస్తూ చేపట్టిన ర్యాలీ పలువురుని అకట్టుకుంది. ప్రధానంగా విధ్యుత్ ఉద్యోగులు బద్రతా పరికరాలు ధరించి విన్నూత రీతిలో ఎల్రటానిక్ సహాయంతో నడిచే ద్విచక్రవాహనాలు ర్యాలీలో ప్రత్యేక అకర్శణగా నిలిచాయి. ఈసందర్భంగా అంతకు ముందు సబ్-స్టేషన్ అవరణలో విధ్యుత్ ఉద్యోగులచే భద్రతా ప్రాణాలుపై సిబ్బందితో ప్రతిజ్ఞన చేయించారు. ఈసందర్బంగా ఇంజనీరింగ్ అధికారి బాలకృష్ణ మాట్లాడుతూ ఉద్యోగులు భద్రతకు స్వాగతం పలికి ప్రమాధాలకు స్వస్తి పలకాలని పిలుపు నిచ్చారు. భద్రతా పరికరాలు ధరించడం భారంగా కాకుండా భాధ్యతగా స్వీకరించినప్పడే ప్రమాదాలను నివారణకు సాధ్యమన్నారు.భద్రతా పరికరాలైన ఎర్త్‌రాడ్స్ హెల్మెట్ గ్లౌసు సేఫ్టీబూట్స్ సేఫ్టీబెల్ట్ విధ్యుత్ ఉద్యోగులు విది నిర్వన్విహణలో శరీరంలో అ;తరంలో భాగాలుగా భావించాలన్నారు. అదే విదంగా ఎఇ బాలకృష్ణ వినియోగదారులకు తీసుకోవలసిన జాగ్రత్తలు సూచించారు.భద్రతా సూచనలు పాటించడం వలన ప్రమాదాలు నివారణకు ఎంతో దోహదపడు తుందన్నారు.తెడిపడిన విధ్యుత్ తీగలను తాకరాదని, తడిచేతులతో విధ్యుత్ తీగలను పట్టుకునే ప్రయత్నం చేయరాదన్నారు.ఇంటి దాబాలపైన విద్యుత్ తీగల సమీపంలో బట్టలు అరపెట్టరాదన్నారు.పంటపొలాలకు విద్యుత్ కంచెలు వేయరాదని ఇది ప్రమాధంతోపాటు చట్టరీత్యా నేరమని తెలిపారు. ప్రస్తుత వర్షాలు పడుతున్న తరుణలో విధ్యుత్ ట్రాన్స్ పార్మర్లు గాని స్థంబాలు కాని తాకడం ప్రమాధమని హెచ్చరించారు.విధ్యుత్ స్థంభములు వరిగినా లైన్లు ప్రమాధంగా ఉన్నా వెంటనే 1912 ఫిర్యాధు చేయాలని తెలియజేసారు. కార్యక్రమంలో విద్యుత్ లైన్-ఇన్‌స్పెక్టర్ మాణిక్యాలరావు విధ్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాసవి, వనిత, యూత్‌క్లబ్‌ల ఆధ్వర్యంలో గాంధీ జయతి వేడుకలు

చోడవరం, అక్టోబరు 2, ప్రభాతవార్త



చోడవరం వాసవిక్లబ్ వనితా క్లబ్ మరియు యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా చోడవరం ఆర్యవేశ్య సంఘం భవనంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. గాంధీ ప్రతిమకు పూలమాలలతో అలంకరించి సభ్యులంతా గాంధీ జీవితం గురించి ఆయన సాధించిన పోరాటాల గురించి చక్కని సందేశాలు ఇచ్చారు. అలాగే గాంధీ జయంతి వేడుకలను ముఖ్యఅతిథిగా వాసవియన్ గోల్డెన్ స్టార్ కేసీజీఎఫ్ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కలగర్ల శేషగిరిరావు, క్యాబినేట్ సెక్రటరీ కే.మధు, కిరాణా వర్తక సంఘం ప్రెసిడెంట్ పసుమర్తి వెంకట, ఆర్యవైశ్య సంఘం భవనం ప్రెసిడెంట్ కొల్లూరు మంగరాజు, వాసవిక్లబ్ ట్రెజర్ బోగవిల్లి గణేష్, యూత్ క్లబ్ ప్రెసిడెంట్ కొల్లూరు మణికుమార్, సెక్రటరీ కేతవరపు రామకృష్ణ, ట్రెజరర్ పూసర్ల కిరణ్, చార్టర్ ప్రెసిడెంట్ సత్యవరను శ్రీనివాసరావు, పూర్వపు అధ్యక్షులు వాసవిక్లబ్ సభ్యులు, వాసవి యూత్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరసన

చోడవరం, అక్టోబరు 2, ప్రభాతవార్త



గాంధీ జయంతి సందర్భంగా చోడవరం, బుచ్చియ్యపేట మరియు రావికమతం సమగ్ర శిక్ష ఉద్యోగులు తమను శాశ్వత ఉద్యోగులుగా పరిగణించాలని నిరసన తెలియజేస్తూ గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. మూ డు మండలాల సమగ్ర శిక్ష ఉద్యోగులు చోడవ రం ఎంఈవో కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు దేముడు నాయుడు మరియు బ్రహ్మాజీ అధ్యక్షతన సమావేశమై ఎప్పటినుంచో అపరిష్కృతంగా వున్న సమస్యలపై చర్చించి అనంతరం మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో వున్న మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలతో సత్క రించి తమను వెంటనే రెగ్యూలర్ చేయాలని సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని పదవి విరమణ వయసు 62ఏళ్లకు పెంచాలని ప్రతి నెల ఒకటవ తేదీన వేతనాలు చెల్లించాలని కోరుతూ మోకాళ్లపై కూర్చుని వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి చోడవరం నాలుగు రోడ్ల జంక్షన్‌లో గాంధీ విగ్రహానికి సామూహికంగా పూలమాలలతో సత్కరించి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో చోడవరం, బుచ్చియ్యపేట మరియు రావికమతం మండలాల అన్ని విభాగాల సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

## పోలీసులపై దాడి .. ఇద్దరికి గాయాలు

పాయకరావుపేట, అక్టోబర్ 2 ప్రభాతవార్త

అనకాపల్లిజిల్లా పాయకరావుపేట మండలం గుంటపల్లిగ్రామం నిమజ్జనంలో కొంతమంది యువకులు పోలీసులపై దాడికి పాల్పడ్డారు. ఈసంఘటనలో ఒక ఎస్సై, ఒకకానిస్టేబుల్, ఒక హోంగార్డుకు గాయాలు తగిలాయి. వినాయక నిమజ్జనం సంధర్భంగా గుంటపల్లిగ్రామం బందోబస్తుకు పోలీసులు వెళ్ళారు. గ్రామంలో నిమజ్జనం సంధర్భంగా అల్లర్లు జరిగే అవకాశం ఉందని గుర్తించిన పోలీసులు ఎస్సీకాలనీ వైపు నిమజ్జనం చేసే వ్యక్తులు వెళ్ళరాదని సూచించారు. దీనిపై ఆగ్రహించిన యువకులు ఒకకానిస్టేబుల్ హోంగార్డుపై దాడిచేసారు. ఈదాడిలో కానిస్టేబుల్, హోంగార్డుకు తీవ్రగాయాలు అయ్యాయి. విషయం తెలిసిన ఎస్సైసంఘటన స్థలంనకు వెళ్ళగా ఎస్సైపై కూడా దాడిచేసారు. అయితే జరిగిన సంఘటనలు అన్నీ ఒక కానిస్టేబుల్ హోంగార్డు ఇచ్చిన పిర్యాదుపై కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా గాంధీ జయంతి వేడుక

అరకులోయ, అక్టోబర్ 2, ప్రభాతవార్త:




అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం కళాశాలకు చెందిన రాజనీతి శాస్త్ర విభాగం మరియు జాతీయ సేవా పథకం ఆద్వర్యంలో గాంధీ జయంతి వేడక ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ జాతి పిత మహాత్మ గాంధీ మనందరికి ఆదర్శ ప్రాయుడన్నారు. రాజ నీతి శాస్త్ర విభాగాధిపతి పి నాగబాబు మాట్లాడుతూ గాంధి గొప్ప రాజనీతి తత్వ వేత్తే కాక గొప్ప స్వాతంత్ర సమర యోధుడని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె పుష్ప రాజ్, ఐక్యూఏసి కో ఆర్డినేటర్ పి కొండబాబు, ఎన్ఎస్ఎస్ పిఓ లు వై విజయలక్ష్మి, ఎం అనిత కుమారి, అధ్యాపకులు ఎల్ గణేష్, పి సుందరి రాణి, బి గుర్రయ్య, ఎస్ రాజు, గోపాలకృష్ణ, జి సంధ్య, వి కామేశ్వరావు, ఎస్ అప్పారావు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు భోదనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మ గాంధీ అడుగుజాడల్లో నడవాలి

### ఆమ్ ఆద్మీ పార్టీ అల్లూరి జిల్లా ఇంచార్జి - సుజాత సాల్మాన్

అరకులోయ, అక్టోబర్ 2, ప్రభాతవార్త



జాతిపిత మహాత్మ గాంధీజి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని, ఆయన ఆశయాలను నెరవేర్చాలని ఆమ్ ఆద్మీ పార్టీ అల్లూరి జిల్లా ఇంచార్జి సుజాత సాల్మాన్ అన్నారు. సోమవారం అరకులోయ లో మహాత్మ గాంధీ 154 వ జయంతి వేడుకలను ఆమ్ ఆద్మీ పార్టీ నాయకురాలు సుజాత సాల్మాన్ ఆద్వర్యంలో ఘనంగా జరిపారు. దీనిలో బాగంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళుర్పించారు. అనంతరం స్థానిక ఎన్‌టిఆర్ గార్డెన్, అలాగే వాలీబాల్ క్రీడామైదానం వద్ద పేరుకుపోయిన చెత్తా, చెదారాలను తొలగించారు. ఈ సందర్బంగా సుజాత సాల్మాన్ మాట్లాడుతూ స్థానికంగా ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం పిచ్చి మొక్కల మద్య ఉండడం చాలా బాధనిపించిందన్నారు. రాజకీయ నాయకులు కనీసం పట్టించుకోకపోవడం విచారకరమని పేర్కొన్నారు. గాంధీజి చెప్పినట్లు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలంటే చీపురు పట్టాలని, అలాగే ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ అధ్యక్షుడు అరవింద్ క్రేజీవాల్ చెప్పినట్లు ప్రస్తుతం ఉన్న రాజకీయాల్లో ఉన్న అవినీతి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ చీపురు పట్టాలని పిలుపునిచ్చి నట్లు తెలిపారు. కాగా జాతి పిత మహాత్మ గాంధీజి స్పూర్తిగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడ వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు భిమల, సామ్యూల్, ఇసాక్ ప్రసాద్, మహేష్, స్టీఫెన్, రాదిక , లక్ష్మి, బాబురావు, మోహన్ మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిల్లలకు క్రికెట్ వాలీబాల్ కిట్లు పంపిణీ

పాయకరావుపేట, అక్టోబర్ 2 ప్రభాతవార్త

గాంధీజయంతిని పురస్కరించుకుని పాయకరావుపేట మంగవరంరోడ్ వద్ద ఉన్న కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం వద్ద పిసిసి డెలిగేట్ జగతాశ్రీనివాస్ ఆధ్వర్యంలో గాంధీమహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఈకార్యక్రమం పురస్కరించుకుని కాంగ్రెస్‌పార్టీ తరుపున పిల్లలకు క్రికెట్ వాలీబాల్ కిట్లు శ్రీనివాస్ పంపిణీచేసారు. ఈకార్యక్రమంలో పట్టణపార్టీనాయకులు పోలవరపుఅప్పలరాజు, యూత్‌అధ్యక్షులు కర్రిహేమంత్, సుబ్బరాజు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి ఏజెంట్ల సమస్యల పరిష్కారానికి కృషి

**-రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు**



జగదాంబ, అక్టోబర్ 2, ప్రభాతవార్త:

ఎల్ఐసి ఏజెంట్ల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితోకృషి చేస్తానని రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు అన్నారు. లైఫ్ ఇన్సురెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (లియాఫీ), సిటీ బ్రాంచ్-1(671) ఎల్ఐసి ఏజెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో జరిగిన 16వ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ లియాఫీ సెక్రటరీ జనరల్‌గా 25 ఏళ్ళపాటు సేవలందించిన నాగుమంత్రి గజపతిరావును అభినం దించారు. సమాజంలో ఎల్ఐసి ఏజెంట్లు నమ్మకమైన సేవలందిస్తున్నారని కొనియాడారు. ప్రజలకు నిస్వార్థసేవలనందించివారి మన్ననలు పొందాలన్నది తన అభిమతమని జివిఎం నరసింహారావు పేర్కొన్నారు. లియాఫీ మాజీ సెక్రటరీ జనరల్ ఎన్.గజపతిరావు మాట్లాడుతూఎల్ఐసి ఏజెంట్ల కీలక సమస్యలను ప్రధానినరేంద్రమోడీ దృష్టికి తీసుకువెళ్ళిపరిష్కరించిన జివిఎల్ నరసింహారావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమస్యలను క్షుణ్ణంగా తెల్సుకుని వాటి పరిష్కారం కోసం భాధ్యతతో కృషిచేసే వ్యక్తి జివిఎల్ నరసింహారావు అన్నారు. అటువంటి వ్యక్తి భవిష్యత్‌లో మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు.లియాఫీ ప్రస్తుత సెక్రటరీ జనరల్ బి.మార్కండేయులు ప్రసంగిస్తూ దేశవ్యాప్తంగా 14 లక్షల మంది ఎల్ఐసి ఏజెంట్లు పనిచేస్తునానరని,సమస్యలను సమిష్టిగా ప్రనాళికాబద్ధంగా పరిష్కరించుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎల్ఐసి ఏజెంట్ల సంఘం నాయకులు బి.తిరులరావు, వేణు గోపాల్‌రెడ్డి,ఎన్వీఆర్వీరావు, కెవి.రమణ, పద్మనాభుడు, బి.ఈవ్వరరావు, డి.శివకుమార్, రామారావు, సి.రవికుమార్, గురునాయుడు, సీనియర్ బ్రాంచి మేనేజర్ చక్రవర్తి వివిధ బ్రాంచ్‌లకుచెందిన ఎల్ఐసి ఏజెంట్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎయు ప్రాజెక్టులకు జాతీయ గుర్తింపు

**-వీసీ ప్రసాద్‌రెడ్డి సేవలు**



విశాఖపట్నం, అక్టోబర్ 2, ప్రభాతవార్త:

ఆంధ్రాయూనివర్సిటీకి మరోసారి జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. ప్రతిష్టాత్మక మేకింగ్ ఇండియా ఎంప్లాయిబుల్ అవార్డు తాజాగా లభించగా ఇన్నోవేషన్ ఇంక్యూబేషన్ ఎంటర్ప్యూనర్ షిప్‌లో అభివృద్ధికి దక్కిన గౌరవంగా దీనిని పలువురు భావిస్తున్నారు. ఏయూ వీసీ ఆచార్య పి వి జి డి ప్రసాదరెడ్డి వర్సిటీ అభివృద్ధికి అందించిన సేవలు ప్రశంసనీయమని సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు ఏయూ సైకాలజీ విభాగం పరిశోధక విద్యార్థి గంట్ల శ్రీనుబాబు కొనియాడారు. ఈ మేరకు వీసీ ప్రసాదరెడ్డి ని సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకొని శ్రీనుబాబు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సింహాద్రి నాధుడి జ్ఞాపికను వీసీ ప్రసాద్‌రెడ్డికి బహుకరించారు. గత నాలుగేళ్లలో వర్సిటీ అసాధారణమైన రీతిలో అభివృద్ధి సాధించిందన్నారు. విద్యార్థులకు ఉపకరించే పరిశోధన శాలలు, వసతి సముదాయాల నూతన భవన నిర్మాణాలే ఇందుకు నిదర్శనమన్నారు.


## 2025 నాటికి 4 వేలు ఉద్యోగాలు



ఆరిలోవ, అక్టోబర్ 2, ప్రభాతవార్త:

దేశాలలో 330కి పైగా షోరూములతో, ప్రపంచ వ్యాప్తంగా 6వ అతి పెద్ద జ్యువెలరీ రిటైలర్‌గా పేరుగాంచిన మలబార్ గోల్డ్ అండ్ డైమాండ్స్ 2025 ఆర్థిక సంవత్సరం నాటికి మహారాష్ట్రలో రూ. 1000 కోట్ల పెట్టుబడి పెట్టడం ద్వారా 4 వేలు ఉద్యోగాలను సృష్టిస్తుందని మీడియా ప్రతినిధి తెలిపారు. ముంబై నగరంలోని అంధేరీ ఈస్ట్ మలబార్ నేషనల్ హాబ్ పేరుతో భారత వ్యాపార కార్యకలాపాలను కేం ద్రీకరిస్తూ ఈ హాబ్ ప్రారంభోత్సవం జరుపుకున్న సందర్భంగా ఈ ప్రకటన విడుదల చేసిందన్నారు. మలబార్ గ్రూప్ చైర్మన్ ఎంపీ అహమ్మద్,లోక్మత్ మీడియా గ్రూప్ చైర్మన్, విజయ్ దర్దాబీ, మలబార్ గ్రూప్ వైస్ చైర్మన్ కేపీ అబ్దుల్ సలాంతో పాటు ఇతన అధికారిక ప్రముఖులు సమక్షంలో ఈ అత్యాధునిక సదుపాయాన్ని మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర పడ్నవిస్ ప్రారంభించారన్నారు.

## మహాత్ముని ఆశయం స్ఫూర్తిదాయకం



**కెల్ల సునీత సత్యనారాయణ**

ఆరిలోవ, అక్టోబర్ 2, ప్రభాతవార్త:

దేశ స్వాతంత్ర్య సమరయోధుడు మహాత్మా గాంధీ ఆశయాలు స్ఫూర్తిదాయకమని కార్పొరేటర్ కెల్ల సునీతసత్యనారాయణ అన్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక 13వ వార్డు ఆరిలోవ వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో మహాత్మాగాంధీ 135వ జయంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ప్రతి ఒక్కరు మహాత్మాగాంధీని స్మరించుకోవడం ఎంతో అవసరమని దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. పార్టీ నాయకులు వెంకటరెడ్డి, పాండ్రంకి శ్రీను, పోలారావు, విమల కొండమ్మ, భాగ్యరాజ్, లీలకృష్ణసాయి పాల్గొన్నారు.

## బాలగంగాధర్ తిలక్ ఆశయసిద్ధికి యంత్రాంగం కృషి

**-జిల్లా కలెక్టర్ డా.మల్లికార్జున**



జగదాంబ, అక్టోబర్ 2, ప్రభాతవార్త:

ఆజాదీకా అమృత్ మహోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో స్వాతంత్ర్య సమరయోధులు బాలగంగాధర్ తిలక్ విగ్రహాలను ఏర్పాటు చేయాలని నగరానికి చెందిన ప్రముఖ వాస్తు, జ్యోతిష్య పండితులు లక్కోజు శివరామ జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జునకు ఆయన ఛాంబర్‌లో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అప్పట్లో వినాయకచవితి ఉత్సవాలను వేదికగా తీసుకున్న ఆయన స్వాతంత్ర్య సముపార్జనలో ప్రతీ ఒక్కరినీ భాగస్వామ్యం చేసిన మహోన్నతుడని గుర్తు చేశారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా కులమతాలకు అతీతంగా నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాలలో ఆయన చిత్రపటం ఉండేలా చర్యలు చేపట్టాలని కోరారు. భావితరానికి బాలగంగాధర్ తిలక్ ఆశలు, ఆశయాలు, స్వాతంత్ర్య సముపార్జనలో ఆయన పోషించిన పాత్ర చాలా కీలకమైనదని, చెరగని ముద్ర వేసిన వివిధ అంశాలు పాఠశాలల్లో విద్యా అంశంగా చేర్చేలా ప్రభుత్వానికి సిఫారసులు చేయాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధులు బాలగంగాధర్ తిలక్ ఆశయ సిద్ధికి జిల్లా అధికార యంత్రాంగం కృషిచేస్తుందని హామీ ఇచ్చారు.

## ప్రారంభమైన వన్యప్రాణుల వారోత్సవాలు



ఆరిలోవ, అక్టోబర్ 2, ప్రభాతవార్త :

ఇందిరా గాంధీ జంతు ప్రదర్శనశాలలో 69వ వన్యప్రాణుల వారోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఛీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శ్రీకంఠనాథరెడ్డి, జూ క్యూరేటర్ నందనీ సలారియా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బెల్టాపిఇకల కోసం నిర్వహించిన డ్రాయింగ్ పోటీలో దాదాపు 200 మంది పాల్గొని వన్యప్రాణుల పట్ల తమ సృజనాత్మకతను, ప్రేమను డ్రాయింగ్ ద్వారా ప్రదర్శించారు. ఈ సందర్భంగా శ్రీకంఠనాథరెడ్డి మాట్లాడుతూ వన్యప్రాణి వారోత్సవాల మొదటి రోజు కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొని తమ మద్దతు తెలియజేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పర్యావరణ వ్యవస్థలో ప్రతి జాతి ప్రాముఖ్యత గురించి తెలియజేస్తూ ఇతర జాతులతో పోల్చి చూస్తే మానవుల పాత్ర గురించి తెలియజేశారు. జూ క్యూరేటర్ నందనీ సలారియా మాట్లాడుతూ డ్రాయింగ్ పోటీలలో పాల్గొన్న వారి సృజనాత్మక ప్రతిభను అభినందించారు. వన్య ప్రాణులు మరియు సహజ వాసస్థానాలను రక్షించడం ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహనను పెంపొందించడం తమ వంతు ప్రయత్నాలను కొనసాగించేలా ప్రోత్సహించారు. కార్యక్రమంలో సీపీఈ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆదినారాయణ, అసిస్టెంట్ క్యూరేటర్ గోపి, గోపాల నాయుడు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు భారతి, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంవీవీ, దామాను కలిసిన జగ్గుపిల్ల



ఆరిలోవ, అక్టోబర్ 2, ప్రభాతవార్త :

విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన జగ్గుపిల్ల అప్పలరాజు సోమవారం విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణను, విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షులు దామా సుబ్బారావును మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జగ్గుపిల్ల అప్పలరాజుకుశాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఆయనతో పాటు పార్టీ నాయకులు జగ్గుపిల్ల సతీష్, బీజపు పైడిరాజు, సి.హెచ్ శ్రీను పాల్గొన్నారు.

## గాంధీ ఆశయాలను ప్రతిఒక్కరూ పాటించాలి



జగదాంబ,అక్టోబర్ 2,ప్రభాతవార్త:

మహాత్మాగాంధీ ఆశయాలను ప్రతిఒక్కరు పాటించాలని హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి మంత్రి శ్యాంప్రసాద్ అన్నారు. విశాఖలోని రామ్‌నగర్‌లోని హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్ కార్యాలయంలో గాంధీజి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి శ్యామ్‌ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వారి హక్కులను కాపాడుకునేందుకు పోరాటం చేయాలన్నారు. ప్రతి ఒక్కరు విద్యావంతులు కావాలన్నారు. గాంధీజి ఆశయాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింతగా అమలుచేయాలన్నారు. మానవ హక్కుల హరించకుండా ప్రభుత్వాలు పనిచేసినప్పుడు గాంధీజి కలలకన్న స్వరాజ్యం వచ్చినట్టు అని ఉద్ఘాటించారు. మానవ హక్కుల కౌన్సిల్ సభ్యుల కె.రవికుమార్,ఎన్.అప్పారావు, సీతమహాలక్ష్మి,వివిఎస్ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ అహింసా మార్గం ద్వారానే ప్రపంచ శాంతి

**-గాంధీ 154వ జయంతిలో గీతం అధ్యక్షుడు**



విశాఖపట్నం, అక్టోబర్ 2, ప్రభాతవార్త

వంద సంవత్సరాల కిందటి కంటే నేటి ప్రస్తుత యుద్ధ వాతావరణంలోనే గాంధీ అహింసా మార్గానికి అధిక ప్రాధాన్యత ఉందని గాంధీ మార్గమే ప్రపంచాని శాంతియుత పరిష్కారాలు చూపగలదని గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సోమవారం జరిగిన మహాత్మా గాంధీ 154వ జయంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గాంధీ మార్గం సత్యం, ధర్మం అహింసలపై ఆధారపడిందని ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపగలిగిన శక్తి గాంధీ మార్గానికి ఉందని పేర్కొన్నారు. గాంధీ చూపిన సత్యం ధర్మం అహింసను మనస్ఫూర్తిగా ఆచరిస్తే సమాజంలో విలువలు పెరుగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా మహాత్మాగంధీ విగ్రహం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో గీతం ఉపాధ్యక్షుడు ప్రొపెసర్ ఎమ్ గంగాధరరావు, గీతం ప్రొవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై. గౌతమ్‌రావు, జిమ్‌సర్ ప్రొ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి. గీతాంజలి రిజిస్ట్రార ప్రొఫెసర్ డి గుణశేఖరన్ వివిద కళాశాల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

## డా.ఎంవివిఎస్ మూర్తికి గీతం నివాళి



విశాఖపట్నం, అక్టోబర్ 2, ప్రభాతవార్త

గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ మేనేజ్‌మెంట్ గీతం విద్యాలయాన్ని స్థాపించడానికి స్వర్గీయ ఎమ్ వి వి ఎస్ మూర్తి కి మహాత్మాగంధీ స్ఫూర్తి అని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సోమవారం జరిగిన డాక్టర్ ఎమ్ వి వి ఎస్ మూర్తి ఐదవ వర్ధంతి కార్యక్రమంలో గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ పేర్కొన్నారు. గీతం సమీపంలోని డాక్టర ఎమ్ వి వి ఎస్ మూర్తి స్మృతివనం వద్ద నివాళులర్పించిన అనంతరం ఎమ్ శ్రీభరత్ మాట్లాడుతూ సాధారణ రైతు కుటుంబ నుంచి వచ్చి పారిశ్రామిక రాజకీయ విద్యారంగాలలో డా. ఎమ్ వి వి ఎస్ మూర్తి తనదైన ముద్ర వేశారని పేర్కొన్నారు. జీవితంలో విజయాలను అపజయాలను సమంగా స్వీకరించడం అంకితభావం కష్టపడే తత్వం డా. ఎమ్ వి వి ఎస్ మూర్తి నుంచి నేర్చుకోవాలసిన విషయాలన్నారు. ఎంత కష్టం అయినా గాంధీ మార్గంలో డా. ఎం వి వి ఎస్ మూర్తి సాగించిన ప్రయాణాన్ని గీతం కొనసాగిస్తుందన్నారు. కార్యక్రమంలో గీతం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎమ్ గంగాధరరావు, గీతం కార్యదర్శి ఎమ్ భరద్వాజ్ డాక్టర్ ఎం వి వి ఎస్ మూర్తి చిన్న కుమారుడు ఎమ్ లక్ష్మణరావు, గీతం ప్రొవైస్ ఛాన్సలర్ ప్రొ. వై గౌతమ్‌రావు, జిమ్‌సర్ ప్రొ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి గీతాంజలి రిజిస్ట్రార ప్రొఫెసర్ డి గుణశేఖరన్ ఎమ్ వి వి ఎస్ మూర్తి కుటుంబ సభ్యులు వివిధ కళాశాలల డీన్‌లు ప్రిన్సిపాల్స్ బోధన బోధనేతర సిబ్బంది ఎమ్ వి వి ఎస్ మూర్తికి నివాళులర్పించారు.

## ఘనంగా హెబ్రోన్ యూత్ రిట్రీట్



**-ముఖ్య అతిథి డా.జాన్‌వెస్లీ**

జగదాంబ, అక్టోబర్ 2,ప్రభాతవార్త

ఉయ్యూరులోని ఇమ్మానియేల్‌చర్చ్‌లో డాక్టర్ జాన్‌డేవిడ్,డాక్టర్ జ్యోతి హోప్ హాస్పిటల్స్ ఉయ్యూరు, అధినేతలు ఆధ్వర్యంలో ఘనంగా హెబ్రోన్ యూత్‌రిటీట్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స కార్పొరేషన్‌చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్‌వెస్లీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన డా.జాన్‌వెస్లీ ముందుగా గాంధీ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. పోటీల్లో పాల్గొన్న వారందరూ విజేతలేనని రాబోయే రోజుల్లో మీరందరూ దేశంగర్వించదగ్గ గాయకులుగా తయారవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. బక్తిగీతాలు ఆలపించడం అంటేనే దేవుని స్తుతించడం అన్నారు. ఆ విధంగా దేవుని కొలిచే భాగ్యం పాటల ద్వారా మనుషులకు కలుగుతుందన్నారు. పోటీలలో గెలుపు ఓటములు సహజమని ఓడిపోయిన వారు కుంగిపోకుండా ధైర్యంతో లక్ష్యం చేరే విధంగా కష్టపడి పనిచేయాలన్నారు.ఏ లక్ష్యం లేకుండా జీవితంలో ప్రయాణం చేసేవాడు వికలాంగునితో సమానమన్నారు.నా వల్ల ఏ పనైనా సాధ్యమనే లక్ష్యంతోనే పనిచేయాలన్నారు.మనిషి ప్రవర్తన మీదే తన ఎదుగుదల ఉన్నత స్థితి ఆధారపడి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా డాక్టర్ జాన్‌డేవిడ వ్యవహరించారు. ప్రతి సంవత్సరం అధేవిధంగా యూత్ రిట్రీట్‌లు క్రమం తప్పకుండా తమ సంస్త ద్వారా నిర్వహించికృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లోగాయనీ, గాయకులందరినీ సంఘటితం చేసి వారిలోని ప్రతిభను వెలికి తీయడమే ఈ కార్యక్రమంయొక్క ముఖ్యోద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా జెకె క్రిష్టోఫర్, షారోన్ సిస్టర్, ఫిలిప్, లిలియన్ వ్యవహరించారు.హెబ్రోన్ క్రిస్టియన్ అసెంబ్లీ సంఘ పెద్దలు సాంబశివరావ, నీరిక్షణరావు, లక్ష్మీనారాయణ, అధిక సంఖ్యలో యువత పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మాగాంధీ జయంతి



అగనంపూడి , అక్టోబర్ 2, ప్రభాతవార్త

జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతి వేడుకలు మహాత్మా గాంధీ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు చిత్తా రామారావు ఆధ్వర్యంలో 79వ వార్డు పరిధిలో అగనంపూడి సత్రం సెంటర్లో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బ్రహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ గున్నంటి పూర్ణానంద శర్మ దువ్వాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ముఖ్య అతిధులుగా విచ్చేసి మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సభికులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్దించడంలో మహాత్మాగాంధీ పోషించిన పాత్ర ఎనలేదనిదని తెలిపారు. మనం స్వేచ్ఛ వాయువులు పీలుస్తున్నామంటే అది బాపూజీ చలవ మాత్రమేనని ప్రతి ఒక్కరూ గుర్తు ఎరగాలన్నారు అక్టోబర్ 2గాంధీ జయంతిని ప్రతి ఒక్కరూ దేశవ్యాప్తంగా పండుగ వాతావరణం లో జరుపుకోవాలని పిలుపునిచ్చారు ఇంకా ఈకార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యలమంచిలి అప్పారావు, స్థానిక ప్రజాసంఘాల నాయకులు గజేంద్ర రావు చిత్త సన్యాసిరావు మేడిశెట్టి గణేష్ ముత్యాల అప్పారావు చిత తలబ్బాయి చిత్త గణేష్ మామిడి కనకరాజు, సతీష్, విజయ్‌రాంబాబు మోటూరు వెంకటరమణ, మజ్జి శ్రీను, పి రమణ ఎస్ నాగేశ్వరరావు అప్పారావు బొర్రమాంబ పారాయణ సేవా సమితి అధ్యక్షులు చిత్తా జానికి దేవి శోభారాణి గౌతమి రత్నం అదిలక్ష్మీ కనకమహాలక్ష్మీ, సుహాసిని వెంకటి వసంత తదితరులు పాల్గొన్నారు. ముందుగా పూర్ణ శ్రీనివాసరావులను దుస్సాలువాలతో ఘనంగా సత్కరించారు.

## వేద చైతన్య దీపిక ఎప్పుడూ నృత్యంపై మక్కువ



విశాఖపట్నం, అక్టోబర్ 2, ప్రభాతవార్త

వేద చైతన్య దీపిక 11ప్రొపెషనల్ ఎప్పుడూ నృత్యంపై మక్కువ చూపుతుంది 8 సంవత్సరాల వయస్సులో పి.ఉషారాణి దగ్గర కూచిపూడి నృత్యం నేర్చేకోవడం ప్రారంభించారు. తరువాత 12 సంవత్సరాల వయస్సులో పద్మభూషన్ డాక్టర వెంపటి చిన సత్యం ప్రియశిష్యుడైన గురు హరిరామమూర్తి దగ్గర నృత్యం అభ్యసిం చారు. ఒక దాశాబ్దానికి పైగా విరామం తీసుకున్నారు. కానీ నృత్యం పట్ల ఆమెకున్న అభిరుచి అంకితభావం ఆమెను నేమాని విశ్వశాంతి దగ్గర నృత్యం అభ్యసించేలా చేశాయి. 7 సంవత్సరాలు వయస్సులో నటరాజ పరమేశ్వరన్ నుంచి ఆంధ్ర నాట్యం నేర్చుకోవడం ప్రారంబించారు. దాదాపు 5సంవత్సరాలు కొనసాగించారు. డా వెంపటి చిన సత్యం తో పాటు పలు సహ కళాభిమానుల నుంచి ఆమె తన ప్రదర్శనలకు ప్రశంసలు అందుకున్నారు. దేశ వ్యాప్తంగా నాట్యరంగంలో పలు పోటీల్లో కూడా విజేతగా నిలిచారు. ఏయూలో డ్యాన్స్‌లో ఎంఏ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీనుంచి డ్యాన్స్‌లో ఎంఫిల్ పూర్తి చేశారు. అన్నామలై యూనివర్సిటీ లో నటువ్వాంగమ్ కోర్సు కూడా పూర్తి చేశారు. ఆమె 2011లో తన ఎంఏ తర్వాత తన స్వంత నృత్యం సంస్థ విశ్వకూచిపూడి కళాక్షేత్రాన్ని ప్రారంభిచడం ద్వారా నృత్య ఉపాధ్యయురాలిగా తన వృత్తిని ప్రారంభించారు.

## ఘనంగా గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి

**-చొక్కాకుల అప్పారావు**



జగదాంబ, అక్టోబర్ 2,ప్రభాతవార్త

జాతిపిత మహాత్మాగాంధీ, భారతరత్న ఆజీ ప్రధానమంత్రి లాల్‌బహుదూర్‌శాస్త్రి జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం కొత్తవలస బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు చొక్కాకుల అప్పారావు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు కొత్తవలస బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు చొక్కాకుల అప్పారావు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు.వారి జీవితాలు ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం ఉపాధ్యక్షురాలు చొక్కాకుల జగదీశ్వరి, బిజెపి సీనియర్‌నాయకులు మన్యం దేవుడు, వెంపలి గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహానికి దండ వేసే అర్హత వైసీపీకి లేదు

**-తెలుగు శక్తి అధ్యక్షుడు బివి రామ్**



విశాఖపట్నం, అక్టోబర్ 2, ప్రభాతవార్త

మహాత్మాగాంధీ విగ్రహానికి దండ వేసే అర్హత వైసీపీ పార్టీకి లేదని తెలుగుశక్తి అధ్యక్షుడు బివి రామ్ అన్నారు. సోమవారం మహాత్మాగాంధీ 154వ జయంతి సందర్భంగా జీవీఎంసీ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ చెడు వినకు, చెడు చూడకు, చెడు మాట్లాడకు అని చెబితే ప్రస్తుతం వైసీపీ నేతలు ఎమ్మెల్యేలు, మంత్రలు చెడు చూడు చెడు విను, చెడు మాట్లాడు అనే రీతిలో ముందుకు సాగుతున్నారు అన్నారు.ఎన్నో త్యాగాలు చేసి స్వాతంత్రం సాధించారని కులమత వర్గ వ్యతిరేకంగా నిస్వార్థమైన పాలన సాగాలని గాంధీ ఆకాంక్షించారు అన్నారు. గాంధీజీ ఆకాంక్షలు గాంధీజీ కలలు కన్న స్వాతంత్ర్యన్ని జగన్ తూట్లు పొడుస్తున్నారని రామ్ విమర్శించారు ప్రస్తుతం రాష్ట్రంలో వైసీపీ పాలన రాక్షస పాలనగా సాగుతుందన్నారు. గాంధీ కన్న కలలు ఇవేనా అని రామ్ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కక్షపూరిత చర్యలు మానుకోవాలని లేకపోతే ప్రజలు తరిమి కొడతారన్నారు. గాంధీ సిద్ధంతాలు పాటిస్తున్నాం కాబట్టి జగన్ పరిపాలన ఇంకా సాగుతుందన్నారు. కార్యక్రమంలో పి వి వసంతరావు, 14వ వార్డు టీడీపీ అధ్యక్షులు అలూరి విష్ణు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎం వి వి మూర్తి ఘాట్‌కు వెళ్లి ఆయన వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు.

## 16వ గ్లోబల్ టయోటా డ్రీమ్‌కార్ ఆర్ట్ కాంటెస్ట్‌లో శ్రీప్రకాష్ విద్యార్థులు

**- విజేతల విజయోత్సవ వేడుకలు**

**-3000 యుఎస్ డాలర్లు, అమెజాన్ గిఫ్ట్ వోచర్ అందుకున్న వి.శృతిమనోజ్ఞ**



జగదాంబ, అక్టోబర్ 2, ప్రభాతవార్త:

టయోటో డ్రీమ్‌కార్ కాంటెస్ట్‌లో తమ విద్యార్థుల విజయాన్ని పురస్కరించుకుని వుడా చిల్డ్రన్ ఎరీనాలో శ్రీప్రకాష్ విద్యాసంస్థలు సగర్వంగా ఒక అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ కార్యక్రమం సృజనాత్మకతను, కళాత్మకతను, ప్రతిభను చాటిన శ్రీప్రకాష్ చిన్నారుల ప్రయాణంలో ఒక మైలురాయి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యఅతిథులు కోస్టల్ కార్పొరేషన్‌డైరెక్టర్ జీజా వల్సరాజ్ విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ చైర్మన్ సి.రాఘ వేంద్రరావు,డిసిహెచ్‌ఎండి డా.కె.రాధాకృష్ణ, ప్రొఫెసర వి.రమేష్,శ్రీప్రకాష్ విద్యానికేతన్ డైరెక్టర్ చిట్టూరి వాసుప్రకాష్ జ్యోతి ప్రజ్వలనగావించారు. మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపాటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆత్మీయ ప్రార్థనతో ఈ కార్యక్రమం మొద లైంది.కోస్ట్రల్ కార్పొరేషన్ డైరెక్టర్ జీజా వల్స రాజ్ విద్యార్థులను ఉద్దేశిస్తూ విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ చైర్మన్ సిహెచ్. రాఘ వేంద్రరావు విద్యార్థులను ఉద్దేశిస్తూ డిసిహెచ్‌ఎండి డా.కె.రాధాకృష్ణ విద్యార్తులను ఉద్దేశిస్తు ప్రొపెసర్ వి.రమేష్ విద్యార్థులను ఉద్దేశిస్తు శ్రీప్రకాష్ విద్యానికేతన్ చిట్టూరి వాసు ప్రకాష్ విద్యార్థులను ఉద్దేశిస్తు విద్యార్థులచే ప్రదర్శింపబడిన ఒక లైవ్ బాండ్ సంగీతం, డాన్స్‌క్లబ్ తరంగ్,ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమ ముఖ్యోద్దేశం 16వ గ్లోబల్ టయోటా డ్రీమ్ కార్ ఆర్ట్ కాంటెస్ట్‌లో 90 దేశాల నుండి 7లక్షలకు పైగా ఎంట్రీలు రాగా, 26 ఎంట్రీలు గుర్తింపుకోసం ఎంపిక చేయబడ్డాయి. అందులో విశాఖపట్నం శ్రీప్రకాష్‌కు చెందిన పదో తరగతి విద్యార్థిని వి.శృతి మనోజ్ఞబెస్ట్ ఫైనలిస్టుగా ఎంపికై 3000 యుఎస్ డాలర్లను, అమెజాన్ గిఫ్ట్ వోచర్‌ను అందుకోవడమే కాకుండా, బెంగుళూరులో సన్మాన సత్కారాన్ని పొందింది.




## స్వచ్ఛతా సేవా, రక్తదాన శిబిరాలు నిర్వహించిన క్రెడాయ్




జగదాంబ, అక్టోబర్ 2,ప్రభాతవార్త

ప్రధానమంత్రి నరేంద్రమోడి స్వచ్ఛతా సేవా కార్యక్రమాల పిలుపులో భాగంగా విశాఖపట్నం క్రెడాయ్ విశాఖపట్నం చాప్టర్ రామకృష్ణాబీచ్ కాళీమాత టెంపుల్ ఎదురుగా గల బీచ్‌లో ఉదయం 10 నుంచి 11 గంటలవరకు బీచ్‌క్లీనింగ్ కార్య క్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఇమ్మిడేయేట్ పాస్ట్‌చైర్మన్ క్రెడాయ్‌విశాఖపట్నం, జనరల్ సెక్రటరీ క్రెడాయ్ ఎపి శ్రీబయాన శ్రీనివాసరావు, అధ్యక్షుడు, క్రెడాయ్‌విశాఖపట్నం, దామేందర్ వరద, ఇతర ఎగ్జిక్యూటివ్ మెంబర్లు, సివైడబ్ల్యు కోఆర్డినేటర్ బి.వి.శ్రీధర్, ఇతర యూత్ వింగ్ సభ్యులు పాల్గొన్నారు. గాంధీ జయంతి సందరభ్రంగా , దాని సిఎస్ఆర్ కార్యకలాపాలలో భాగంగా, క్రెడాయ్ విశాఖపట్నం చాప్టర్, రోటరీక్లబ్ వైజాగ్ సహకారంతో, ఎవిఎస్ రాజా బ్లడ్‌బ్యాంక్, కెఎస్ఆర్ కాంప్లెక్స్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. సోమవారం ఇక్కడ మొత్తం 50 యూనిట్ల రక్తాన్ని దాతల నుండి సేకరించారు. ఇందులో క్రెడాడయ్ ఎపి ప్రధానకార్యదర్శి బయానా శ్రీనివాస్‌రావు, క్రెడాయ్ విశాఖపట్నం చాప్టర్ వైస్‌ప్రెసిడెంట్ ఇ.అశోక్‌కుమార్, జాయింట్‌కార్యదర్శులు కె.శ్రీనివాస్, పి.నరసింహారావు, కోశాధికారి కెవిఆర్ రాజు (రమేష్) కార్యవర్గ సభ్యులు, ఎం.కృష్ణమోహన్;పవన్‌శంకా, క్రెడాయ్ యూత్ వింగ్ కోఆర్డినేటర్ బి.వి.శ్రీధర్ ఇతరులు క్రైడాయ్ విశాఖపట్నం అధ్యాయం ఎల్లప్పుడూ ముందంజలో ఉంది పేదలకు, సిఎస్ఆర్‌కు సంబంధించిన కార్యక్రమాలు చేపట్టడం దీనికి విశ్వాసం కల్గించే అంశం. ఇది విఎల్ నిర్వహించేటటువంటి ముఖ్యమైన సందర్భాలలో విచిత్ర శిబిరాలు,జయంతి, గణతంత్ర దినోత్సవం తదితరాలు.



## ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జన్మదిన వేడుకలు



వి.ఆర్.పురం, అక్టోబర్ 2, ప్రభాతవార్త

జాతిపిత మహాత్మా గాంధీ 154వ జన్మదిన వేడుకలను సోమవారం వి.ఆర్.పురం మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. రేఖపల్లిలోని వైసిపి మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు నివాస గృహంలో ఆ పార్టీ నాయకులు గాంధీజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కన్వీనర్ సత్తిబాబు మాట్లాడారు. గాంధీజీ భారతదేశ స్వాతంత్ర్యం కోసం చేసిన సేవలు, పోరాటాలను ఆయన కొనియాడారు. మానవజాతి ఉన్నంత వరకు ఆ మహనీయుని జ్ఞాపకాలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. గాంధీజీ అనుసరించిన సత్యం, అహింస మార్గాలను ప్రతీ ఒక్కరు ఆచరించటమే, ఆ మహనీయునికి మనమిచ్చే ఘనమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ముత్యాల శ్రీనివాస్ రావు, బొడ్డు సత్యనారాయణ, చిక్కాల బాలు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

నక్కపల్లి, అక్టోబర్ 2, ప్రభాతవార్త



జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను సోమవారం మండలం మొత్తం ఆయా శాఖల కార్యాలయాల్లో ఘనంగా అధికారులు, ప్రజాప్రతినిధులు జరుపుకున్నారు. దీనిలో భాగంగా మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా మండల స్థాయి ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాయకరావుపేట శాసన సభ్యులు ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం, ధర్మం, అహింసా మార్గాలు ప్రతి ఒక్కరూ అనుసరించాలని పేర్కొన్నారు. దేశ ప్రజలకు మార్గనిర్దేశం చేసి, స్వాతంత్రం కోసం పోరాడిన గాంధీజీ అడుగు జాడలలో అందరూ నడవాలన్నారు. గాంధీ అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం సాధించారని, ప్రతిఒక్కరూ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందన్నారు. ఆ మహాత్ముని ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్క భారతీయుడు పనిచేసినప్పుడు ఈ భారతదేశం మన నివసిస్తున్న సమాజం అభివృద్ధి పనులను నడుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ శ్రీనివాసరావు, తహశీల్దార్ అంబేద్కర్, మండల పరిషత్ ఏవో దెందుకూరు సీతారామరాజు, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసలకాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, సర్పంచ్ నేతలు జయ రత్నకుమారి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, పిఎసిఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, సింహాచల దేవస్థానం బోర్డు ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు లొడగల చంద్రావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లు రమణ, కోల్నాటి బుజ్జి, మెరుగు కొర్లయ్య, అల్లాడ కొండబాబు, గొడుగులు బంగారు రాజు, దేవరపు వెంకట సత్తయ్య, మామిడి సత్తిబాబు, పల్లా చిన్నబ్బాయి, మాజీ జెడ్పిటిసి నీలాద్రి ఈశ్వరరావు, హనుమంతు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## మీగడ సత్యనారాయణమూర్తిని పరామర్శించిన ఎమ్మెల్యే గొల్ల బాబురావు

నక్కపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త



టిడిపి నాయకుడు, చిరంజీవి యూత్ నాయకులు మీగడ సత్యనారాయణ మూర్తిని పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు సోమవారం పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన సత్తిబాబు ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలిసిన ఎమ్మెల్యే బాబురావు వెళ్లి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయనతో పాటు పరామర్శించిన వారిలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వైఎస్ఆర్ నాయకులు జనపరెడ్డి శేషారత్నం, అద్దేపల్లి నూక నాయుడు, సూరకాసుల గోవిందు, దేవవరపు వెంకట సత్తయ్య, అల్లాడ కొండబాబు, గొడుగుల బంగార్రాజు, అల్లాడ రమణబాబు తదితరులు ఉన్నారు.

## ఘనంగా మహాత్ముని విగ్రహావిష్కరణ

### తన సిద్ధాంతాలతో ప్రపంచానికి మార్గం చూపించిన మహనీయుడు : వైకాపా రాష్ట్ర నేత వీసం

నక్కపల్లి, అక్టోబర్ 2, ప్రభాతవార్త



జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతి సందర్భంగా నక్కపల్లి సచివాలయం వద్ద సోమవారం ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఘనంగా పంచాయితీ కార్యదర్శి పివిపి రాజశేఖర్, సర్పంచ్ నేతల జయ రత్నకుమారిల ఆధ్వర్యంలో పట్టణ మున్సి పల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఘనంగా ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ మహాత్మా గాంధీ సిద్ధాంతాలతో ఈ ప్రపంచానికే ఒక మంచి మార్గాన్ని చూపించిన మహాత్ముడని అన్నారు. మహాత్మా గాంధీ జాతికి అందించిన సేవలను కొనియాడారు. నేటి సమాజం మహాత్మా గాంధీ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తే మంచి ఫలితాలు చూడగలుగుతామని అన్నారు. మహాత్మా గాంధీ చూపించిన మార్గాల వైపు ప్రతి ఒక్కరు నడవాలని అప్పుడే ఈ సమాజంలో శాంతియుతమైన వాతావరణాన్ని చూడగలుగుతామని రామకృష్ణ చెప్పారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం ఎవరైతే పని చేస్తారో వారిని సమాజం ఎప్పుడు మర్చిపోదని అన్నారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో జడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఉపసర్పంచ్ వీసం రాజు, మాజీ సర్పంచులు తుమ్మ కల్యాన్, ఎల్లేటి సత్యనారాయణ, మీసాల ఉమామహేశ్వరరావు (బాబులు), గుడివాడ పిఎసిఎస్ అధ్యక్షులు పొదగల్ల పాపారావు, వార్డు సభ్యులు గొడుగుల బంగార్రాజు, అల్లాడ కొండబాబు, కొల్నాటి నానాజీ, సురేష్, కొల్నాటి దుర్గాప్రసాద్, సుభానితోపాటు పలువురు వార్డు మెంబర్లు సీనియర్ అసిస్టెంట్ కుమార్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి కార్యకర్త కుటుంబానికి సిఎం సహాయనిధి చెక్కు అందజేత

నర్సీపట్నం, అక్టోబర్ 2, ప్రభాతవార్త



నర్సీపట్నం నియోజకవర్గం గొలుగొండ మండలం సిహెచ్.ఎర్రవరం గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పాలు అనుకుని ప్రమాదవశాత్తు చనిపోవడం జరిగింది. దీంతో ఆ కుటుంబ సభ్యులు నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ను సంప్రదించగా వారి కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఎమ్మెల్యే చొరవ తీసుకొని ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 2 లక్షల రూపాయలను మంజూరు చేయించడం జరిగింది. దీనికి సంబంధించిన చెక్కును ఆ కుటుంబ సభ్యులకు సోమవారం ఎమ్మెల్యే పార్టీ కార్యాలయంలో గొలుగొండ మండలం పార్టీ నాయకులు, పెద్దల సమక్షంలో అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందించినట్టు తెలియజేస్తూ, సహాయ నిధి నుండి ఆర్థిక సహకారం అందించిన ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డికి, అందుకు కృషి చేసిన ఎమ్మెల్యే గణేష్ ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ జెడ్పిటీసీ సుర్ల వెంకట గిరిబాబు, ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్షలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

నర్సీపట్నం, అక్టోబర్ 2,ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ సమగ్ర శిక్షలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని సోమవారం నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో గల గాంధీ విగ్రహానికి సమగ్ర శిక్షలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్వశిక్ష అభియాన్ జిల్లా యూనియన్ వైస్ ప్రెసిడెంట్ పేరూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ రెగ్యులర్ చేయడంతో పాటు తక్షణమే సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమానవేతనం అమలు చేయాలని, వెంటనే ఎంటిఎస్ అమలు చేసి ఈపిఎఫ్, ఇఎస్ఐ సదుపాయం కల్పించాలని, ప్రతి నెల 1వ తేదీకి వేతనాలు చెల్లించాలని, ఇప్పటికే మూడు నెలలుగా ఇవ్వని వేతనాలకి బడ్జెట్ రిలీజ్ చేసి వేతనాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## విద్యావేత్త లస్సంగి రాధాకృష్ణకి నివాళులర్పించిన జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర

ముంచంగిపుట్టు, అక్టోబర్ 2, ప్రభాతవార్త



విద్యావేత్త, ప్రొఫెసర్ లస్సంగి రాధాకృష్ణకి ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర ఘనంగా నివాళులర్పించారు. రాధాకృష్ణ పెద్దకర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సుభద్ర కుటుంబంతో రాధాకృష్ణకి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తక్కువ వయసులోని రాధాకృష్ణ మరణం తనెంతో బాధించిందన్నారు. గిరిజనులకు ఆశాజ్యోతి మాదిరిగా నిలుస్తారనుకున్న రాధాకృష్ణ అకాల మరణం ఆదివాసీ జాతికి తీరని లోటు అన్నారు. ఎంతోమంది విద్యార్థులను తయారు చేయాల్సిన ప్రొఫెసర్ని గుండెపోటు రూపంలో ఆ భగవంతుడు మనకు దూరం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అరబీరు జగబంధు, నాయకులు మార్తి పాల్గొన్నారు.



మండల పరిషత్ కార్యాలయం వద్ద మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేడ్కర్కు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు ఉన్న దృశ్యం... (నక్కపల్లి- ప్రభాతవార్త)

## మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గిరిజాగృతి మెడికల్ క్యాంపు



ముంచంగిపుట్టు, అక్టోబర్ 2, ప్రభాతవార్త

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గిరి జాగృతి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం అల్లూరి సీతా రామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం జారెల పంచా యితీ మండిబా గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాలవేసి స్వతంత్ర సంగ్రామంలో గాంధీజీ చేసిన త్యాగాలు అహింస ఉప్పు సత్యాగ్రహం సత్యమునే పలకవలెను చెడు చూడకండి చెడు మాట్లాడకండి కులమతాల భేదాలకు అతీతంగా ఉండండి అని ఇచ్చిన ఆయన పిలుపు సింపుల్ లివింగ్ ఐ థింకింగ్ గాంధీజీ ఆశయాలను సాధిద్దాం అనుకుంటూ నినాదాలు చేసి ప్రతిజ్ఞ చేయడమైనది. ఈ మెడికల్ క్యాంపుకు జరల చుట్టుపక్కల గ్రామాల నుండి 150 మంది పాల్గొన్నారు విదేశాల్లో డాక్టర్గా పనిచేసే గైనిక్ విభాగంలో అత్యంత అనుభవం ఉన్న డాక్టర్ శెట్టి బోజ్జమ్మ పేషెంట్లకు బిపి ఆక్సిజన్ చూసి జబ్బులు అడిగి తెలుసుకుని మందులు ఇవ్వడం అయినది నర్స పూర్ణిమ మోరి సింహాచలం గిరిజాగృతి అసోసియేషన్ అధ్యక్షులు కొరతం ఈశ్వరరావు గిరిజాగృతి ట్రెజరీ బిటిఏ జిల్లా అధ్యక్షుడు సర్పంచ్ నైకం భాగ్యవతి సురేష్ దగ్గరుండి ఆర్గనైజింగ్ చేశారు. గిరి జాగృతి ప్రతినిధులు కంభ అప్పలకొండ మోరి నూకరాజు అంగన్వాడీ టీచర్ పలాస సరోజిని హెల్పర్ గంపరయి భానుప్రియ గంగాధర్ మన్మధరావు ఆశా వర్కర్స్ మటన్ కుమారి అంజి రమణమ్మ వంతల కౌసల్య మైకం కాలిమా ఊర్మిళ సావిత్రి నీలమ్మ గౌరమ్మ రంగమ్మ కొండమ్మ పాల్గొన్నారు.

## బాపూజీ ఆశయ సాధన దిశగా అందరూ కృషి చేయాలి

### గాంధీజీ మార్గాన్ని అనుసరిస్తూ సిఎం జగన్ పరిపాలన సాగుతుంది :

### ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు



మాడుగుల, అక్టోబర్ 2, ప్రభాతవార్త

తారువ ఉపముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో జాతిపిత గాంధీజీ జన్మదిన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామాలు సస్యశ్యామలంగా ఉండాలన్న మహాత్మ ఆశయ సాధనకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ కట్టుబడి పనిచేస్తున్నారని, తదనుగుణంగా గ్రామాలలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అందిస్తున్నామని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు తెలిపారు. గాంధీ జయంతి పురస్కరించుకొని సోమవారం తారువ క్యాంప్ కార్యాలయంలో ఆయన మహాత్మునీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంత్రి మాట్లాడుతూ గాంధీజీ స్ఫూర్తితో గ్రామ స్వరాజ్యం, స్వచ్ఛభారత్ సాకారానికి పాటుపడాలన్నారు. ఆ మహనీయుల అడుగుజాడలలో శాంతి సౌభ్రాతృత్వం కొరకు కృషి చేయాలన్నారు. అంతకముందు స్వగ్రామం తారువలో గ్రామస్తులతో కలిసి 5 కిలోమీటర్ల మేర, ఉదయం 8 నుండి 12 వరకు శ్రమదానం చేసి పరిసరాలను శుభ్రం చేశారు. ఓ.ఎస్.డి, ఎం.పోలినాయుడు. పి.ఏ, గవిరెడ్డి చిట్టిబాబు, గ్రామ కార్యదర్శి అప్పలనాయుడు ప్రజాప్రతినిధులు, అధికారులు ఉపముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వగ్రామంలో పరిసరాలు పరిశుభ్రం చేసిన డిప్యూటీ సీఎం



మాడుగుల, అక్టోబరు 2, ప్రభాతవార్త

స్వచ్ఛత హే సేవా కార్యక్రమంలో భాగంగా సొంత గ్రామం తారువలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు సోమవారం పరిసరాలు పరిశుభ్రం చేశారు. గ్రామం నుండి మారేపల్లి, పెదనంది పల్లి శివారు వరకు ఉదయం 8గం.ల నుండి మధ్యాహ్నం 12 వరకు గ్రామస్థులు (యువతి, యువకులు, పెద్ద చిన్న) అంత ఏకమై, మంత్రితో పాటు శ్రమదానం చేసి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ ఆశయాల్లో ఒక్కటని ప్రతి ఒక్కరు దీనిని అనుసరించి ఎవరు ప్రాంతాన్ని వారు పరిశుభ్రం చేసుకుంటున్నారు. గ్రామంలో ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని చెప్పారు.

## గాంధీ జయంతి సందర్భంగా పరిసరాలు పరిశుభ్రత

మాడుగుల, అక్టోబర్ 2, ప్రభాతవార్త



మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు సోమవారం మండలంలో అతి పంచాయతీలను పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా గ్రామ సర్పంచ్లు స్థానిక ప్రజాప్రతి నిధులు ప్రభుత్వ ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దానిలో భాగంగానే మాడుగుల బస్సు స్టాండ్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ వి రామధర్మజ, సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ ఎస్.శ్రీనివాసరావు, వైసిపి నాయకులు బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

### అల్లూరి 125 రూపే నాణాన్ని విడుదల చేయాలి : పడాల వీరభద్రరావు




అడ్డతీగల, అక్టోబరు2, ప్రభాతవార్త

స్థానిక అడ్డతీగల మండల కేంద్రంలో గల శ్రీ సూర్య స్కూలులో జరిగిన జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం ప్రథమ వార్షికోత్సవం, నూతన కార్యవర్గ ఎన్నికలు, ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విశ్రాంత ఏపీ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ ఎం.వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ అల్లూరి ఏ ఆశయాల కోసమైతే పోరాడాడు ఆ ఆశయాలు నేటికీ నెరవేరలేదని వాటికోసం యువత ఉద్యమించాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న చాలామంది యోధులు రోజుల్లో పట్టుబడి పోతే అల్లూరి 2సం.లు సాయుధ పోరాటం చేసి అప్పుడు పట్టుబడి ప్రాణ త్యాగం చేశాడని, అలా పట్టు పడకుండా ఉండడానికి గిరిజనులే కారణమని అల్లూరి పితురిలో వేలాది మంది గిరిజనులు ఆహుతై పోయారని అన్నారు. జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు మాట్లాడుతూ అల్లూరి 125 నాణాన్ని విడుదల చేయాలని కోరుతూ జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం కేంద్ర ప్రభుత్వాన్ని, ప్రధాని మోడీనికి లేఖలు వ్రాశామని, నిర్లక్ష్యంతో పట్టించుకోలేదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అల్లూరి చరిత్ర పట్ల నిర్లక్ష్యం చూపుతున్నాయని, చరిత్రలో ఇప్పటికీ సాక్షిభూతంగా ఉన్న అడ్డతీగల వాస్తవ పోలీస్ స్టేషన్ అసాంఘిక కార్యకలాపాలతో శిథిలావస్థకు చేరుకుంటున్నదని పడాల వీరభద్రరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇటీవల తంతి తపాలా శాఖ గవర్నర్చే విడుదల చేసిన అల్లూరి సీతారామరాజు చరిత్రకు సంబంధించిన మోనోగ్రామ్ పుస్తకాన్ని పడాల వీరభద్రరావు, డా.ఎం వెంకటేశ్వర్లు కలిసి ఆవిష్కరించారు. సంఘం జాతీయ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. సభలో పాల్గొన్న నూతన అధ్యక్షులుగా రాజాసాగి సత్యనారాయణ రాజు, ఉపాధ్యక్షులుగా పుచ్చల రామకృష్ణ, వేటుకూరి కృష్ణంరాజు, ప్రధాన కార్యదర్శిగా యిళ్ళ శ్రీకాంత్, కార్యదర్శులుగా వెల్లాల నాగార్జున, శ్యామల వరలక్ష్మి, లక్కాకుల బాబ్జి, సివంగి నాగేశ్వరరావు, రామన శ్రీనివాసరావు, వాడపల్లి శేషాచార్యులు, హరదీపక్, కోశాధికారిగా బళ్ళా శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా సిహెచ్. సుబ్బారావు, దంగేటి సత్తిబాబు, ఆడారి నాగ సత్యనారాయణ, కోన సత్యనారాయణచే పడాల వీరభద్ర రావు ప్రమాణ స్వీకారం చేయించారు. అడ్డతీగల పోలీస్ స్టేషన్ నందు సంఘం ఏర్పాటు చేసిన అల్లూరి విగ్రహానికి సిఐ వై.రాంబాబు, ఎస్ఐ జి.అప్పలరాజులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా గాంధీ జయంతి

పాడేరు,అక్టోబర్2,ప్రభాతవార్త



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.వనం చిట్టి అబ్బాయి ఆదేశాల మేరకు సోమవారం కళాశాలలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఐక్యూ ఏసీ, జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ చరిత్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించడమైనది. దీనిలో భాగంగా కళా శాల ఐక్యూఎస్సీ కోఆర్డినేటర్ పి.కోటేశ్వరరావు మాట్లాడుతూ సత్యం అహింస శాంతి, ఈ మూడు సూత్రాలు గాంధీజీ ఆశయాలని యువత అందరూ సేవా రంగాల్లో ముందుండాలని యువత ఆలోచన విధానం శాంతియుతంగా ఉండాలని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.రమేష్ జి.గౌరీ శంకర్రావు మాట్లాడుతూ గాంధీ 10 సూత్రాలను యువత ప్రతి ఒక్కరూ తూచా తప్పకుండా పాటించి వాటిని ఆచరణలోకి తీసుకురావాలని సూచించారు. దేశంలో మార్పు కోరుకుంటే మొదట అది నీ నుంచే ప్రారంభం కావాలని విధి నిర్వహణకు మించిన దేశ సేవ లేదని నిరక్షరాస్యతను నిర్మూలించిన వాడే దేశం ప్రగతి పథంలో నడుస్తుందని తెలియజేశారు. చరిత్ర విభాగాధిపతి ఇవి జయలక్ష్మి, అప్పలనాయుడు మాట్లాడుతూ ఔన్నత్యం సంపద వలన రాదు అని సద్గుణాల వలన వస్తుంది వ్యక్తిత్వాన్ని కోల్పోయిన వ్యక్తి తన సర్వస్వాన్ని కోల్పోయినట్లేనని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ కళాశాల సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి



మాడుగుల, అక్టోబర్ 2, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ సమగ్ర శిక్షలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులని వెంటనే రెగ్యులర్ చెయ్యాలని తక్షణమే సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమానవేతనం అమలు చేయాలని కోరుతూ సోమవారం వారంతా గాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేశారు. వెంటనే ఎం.పి.ఎస్ అమలు చేసి ఈపీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం కల్పించాలని ప్రతీ నెలా 1వ తేదీకి వేతనాలు చెల్లించాలని ఇప్పటికే మూడు నెలలుగా ఇవ్వని వేతనాలకి బడ్జెట్ రిలీజ్ చేసి వేతనాలు ఇవ్వాలని కోరుతున్నారు. గాంధీ జయంతినీ పురస్కరించుకొనీ మాడుగుల నియోజక వర్గ వారీగా (వి.మాడుగుల, చీడికాడ, దేవరాపల్లి, కె.కోటపాడు మండలలా సమగ్ర శిక్ష కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు మహాత్మా గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ప్లకార్డులు పట్టుకొని శాంతి యుతంగా నిరసన తెలియచేశారు.

## ఘనంగా జాతిపిత మహాత్మాగాంధీ జయంతి



పాడేరు, అక్టోబర్2, ప్రభాతవార్త

భారత దేశానికి స్వాతంత్ర్యం సంపాదించి పెట్టిన మన జాతి పిత మహాత్మాగాంధీ 155వ జయంతి పురస్కరించుకొని, అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు మెయిన్ రోడ్డులో ఉన్న శ్రీనివాస లాడ్జి ఆవరణలో గల మహాత్మా గాంధీ విగ్రహానికి ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ వికాస్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు అడపా బొంజు నాయుడు విగ్రహానికి ముందు జ్యోతి ప్రజ్వలన చేసి, అగర వత్తులు వెలిగించి, పూలమాలలు వేసి, మహాత్మా గాంధీ అమర్ రహే హై, జై భారత్, జై జై.భారత్, భారత్ దేశ్ హమారా హై అనే నినాదాలు చేస్తూ గాంధీ మహాత్ముని జయంతి శుభాకాంక్షలు తెలియచేశారు. శ్రీనివాస్ లాడ్జి నిర్వాహకులు డీ.ఈశ్వరరావు, వారి సిబ్బంది, శంకర్ రావు, వసంతకుమారిలు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి బీజేపీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ, స్థానిక వ్యాపార ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారని నిర్వాహకులు డి.ఈశ్వరరావు పత్రికల వారికి తెలిపారు.

## మహాత్మ గాంధీకి ఘన నివాళులర్పించిన బీజేపీ నేతలు

పాడేరు, అక్టోబర్2, ప్రభాతవార్త



దేశ స్వాతంత్ర పోరాటంలో గాంధీజి పాత్ర మరువలేనిదని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వరరావు అన్నారు, గాంధీ జయంతి సందర్భంగా పాడేరు గుడివాడ వీధిలో ఉన్న గాంధీజి విగ్రహాలనికీ పూలమాలలు వేసి బీజేపీ శ్రేణులతో కలిసి ఘననివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పూర్వ రాష్ట్ర కార్యదర్శి మఠం శాంతకుమారి, ఎస్సి మోర్చా కొనసీమ జోనల్ ఇన్చార్జి పెనుమాక రవికుమార్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మినుముల గోపాల పాత్రుడు, బీజేవైఎం అరకు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండబాబు, బీజేపీ జిల్లా కార్యదర్శి వాడపల్లి అబ్బులు, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాకర చిన్నయ్య, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి పాంగి లక్ష్మి, స్థానిక యువత తదితరులు పాల్గొన్నారు.

## బాపూజీ, శాస్త్రీజీలకు ఘన నివాళులు

పాడేరు అక్టోబర్2,ప్రభాతవార్త



జాతిపిత మహాత్మాగాంధీ, భారత మాజీ ప్రధాని, భారత రత్నలాల్ బహదూర్ శాస్త్రిలకు ఘన నివాళులర్పించారు. వారివురి జయంతి సందర్భంగా ఐటిడిఏపి. ఓ.వి. అభిషేక్ ఐటిడిఏ కార్యాలయంలో సోమవారం గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ మహాత్ముడి నీతి సూత్రాలు, సిద్ధాంతాలు ఆదర్శనీయమన్నారు. జై జవాన్ జైకిసాన్ లాల్ బహదూర్ శాస్త్రి నినాదమున్నారు. ఈకార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వేంకటేశ్వరరావు, పరిపాలనాధికారి ఎం.హేమలత, ఐటిడిఏ పి.హెచ్, ఓ,ఎన్, అశోక్, పరిశ్రమల శాఖ ఎడి నవీన్ కుమార్ ఐటిడి ఏ సిబ్బంది.తదితరులు పాల్గొన్నారు.



## మరో గ్రంథాలయ ఉద్యమం

పాడేరు,అక్టోబర్2,ప్రభాతవార్త

మరో గ్రంథాలయ ఉద్యమంలో భాగంగా సోమవారం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు అంబేద్కర్ కూడలి వద్ద ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఫ్యాప్టో చైర్మన్ రావుల జగన్ మోహన రావు, గిరిజన ఉద్యోగుల సంఘం పూర్వపు అధ్యక్షులు కుడుముల. కాంతారావు, ఎస్టియు ప్రధాన కార్యదర్శి గిడ్డి వరలక్ష్మీ, ఏపిటిఎఫ్ ఉపాధ్యక్షులు ఎ.శ్యాంసుందర్, పాడేరు మండలం అధ్యక్షులు కె.పోతురాజు, సోంబాబు, బాబురావు, సల్లంగి తిరుపతిరావు, గిరి తదితరులు ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో నాయకులు మాట్లాడుతూ పాఠశాలల్లో కళాశాలల్లో గ్రంథాలయాలు లేవనీ, విద్యార్థులకు గ్రంథాలయ పుస్తకాలు చదివే అలవాటు పోయిందనీ పాఠశాలల్లో సగం మంది విద్యార్థులకు చదవడం రావడం లేదనీ, సాహిత్యం భాషా సంస్కృతి పట్ల సమాజమే అవగాహన కోల్పోయిందనీ, మాతృభాషను చదివి అర్థం చేసుకునే సామర్థ్యం పిల్లలకు లేదనీ, పుస్తకాలు చదివే అలవాటు లేకపోవడం వల్ల విద్యార్థులు యువత ఆలోచన శక్తిని కోల్పోతున్నారనీ, సెల్ఫోన్ టెక్నాలజీ సోషల్ మీడియా పిల్లల్ని విధ్వంసం చేస్తుందనీ, పాఠశాలల్లో రాయడం అనే ప్రక్రియ వల్ల చదవడం అవగాహన చేసుకోవడం అడుగంటి పోయిందనీ, మరో గ్రంథాలయ ఉద్యమం ద్వారా మనమేం చేయాలనీ, పాఠశాలలు కళాశాలలో గ్రంథాలయాలు ఏర్పాటు చేసి పుస్తక పఠనాన్ని అలవాటు చేయాలనీ, గ్రంథాలయ ఉద్యమం ద్వారా పాఠశాలల్లో అక్షరాస్యత శాతాన్ని పెంపొందించాలన్నారు. కథలు కవిత్వం నవలలు చరిత్ర మొదలైన సాహిత్య అభిరుచిని పెంపొందించే కార్యక్రమాలు చేయాలి తెలుగు భాషా దినోత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా భాషా పండుగలా జరుపుకోవాలనీ, యువతకు రచనల్లో వర్క్ షాప్లు నిర్వహించాలనీ, సంచార గ్రంథాలయాలను నిర్వహించాలనీ, తెలుగు యూనివర్సిటీని ఏర్పాటు చేసుకోవాలనీ, సహకార పద్ధతిలో పుస్తకాలను ప్రచురించి పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు.

## గిరిజన సంఘం పోరాట ఫలితంగానే కళాకారులకు గుర్తింపు కార్డులు మంజూరుకు సానుకూల స్పందన

### ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్

అరకులోయ, అక్టోబర్ 2, ప్రభాతవార్త




ఆదివాసి గిరిజన సంఘం పోరాట ఫలితంగానే కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వడానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించినట్లు ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఆదివాసి కళాకారులకు గుర్తింపు కార్డులు ఇస్తామని ప్రభుత్వ అధికారులు ప్రకటించడం హర్షణీయమని, గుర్తింపుకార్డు ఇచ్చి, కళాకా రులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అలాగే ఒక కళాకారుడికి రూ.5 వేలు పెన్షన్, బస్సు రాయితులు ఇవ్వాలన్నారు. సోమవారం ఆదివాసీ గిరిజనసంఘం మండల అధ్యక్షులు జి.బుజ్జిబాబు కొర్రా మగ్గన్న లతో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ ఆదివాసీ ప్రాంతంలో పురాతన వివిధ కళారూపాలైన, ఆదివాసీ వాయిద్యం, ఆదివాసీ థింసా, మయూరి థింసా కొమ్ము కోయ నృత్యం, కర్రల కోలాటం, టొయిల నాటకం, సంకిడి నాటకం, బుడియ నాటకాకం, బలి పండగ నాటకం, సంకు పండగ నాటకం, బారిజాల నాటకం, నంది పండగ నాటకం సరిబోయి నాటకం, ఆదివాసీ పెళ్లి నృత్యం, ఆదివాసీ బ్యాండ్ బాజా, ఆదివాసీ ఒలేక్ భజన, కర్ర నృత్యం, కళా రూపాల్లో ప్రావీణ్యం కలిగిన ఆదివాసీ కళాకారులు అల్లూరి సీతారామరాజు జిల్లాలో వేల సంఖ్యలో ఉన్నారని తెలిపారు. ప్రతి కళా కారున్ని గుర్తించి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని ఇప్పటికే ఆదివాసీ గిరిజన సంఘం వందల దరఖాస్తులు పాడేరు ఐటిడిఏ పరిధిలో అధికారులకు సమర్పించిందన్నారు. దీనిపై ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు సచివాలయ పరిధిలో దండోరా వేయించాలని, ప్రతి మండల కేంద్రంలో దరఖాస్తులు స్వీకరించాలని ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. దరఖాస్తు చేసుకునే కళాకారులకు ఏమైనా సందేహం ఉంటే ఆదివాసి గిరిజన సంఘం నాయకులకు సంప్రదించాలని తెలియజేసారు.

## క్లీన్ అరకుకోసం జగనన్న స్వచ్ఛ సంకల్పం.. ఘనంగా గాంధీ జయంతి వేడుక



అరకులోయ, అక్టోబర్ 2, ప్రభాతవార్త

అరకు నియోజకవర్గం కేంద్రం ఆదివాసి గిరిజనం మ్యూజి యం గాంధీ పార్క్ వద్ద సోమవారం ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు, వైసీపీ శ్రేణుల తో కలిసి స్థానిక ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ డైరెక్టర్ శోభా సోమేశ్వరి గాంధీ జయంతి వేడుక ను ఘనంగా జరిపారు. దీనిలో భాగంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం గాంధీ జయంతిని పురస్కరించుకుని గ్రామీణ పట్టణ నగర ప్రజలకు మెరుగైన పరిశుద్ధ సేవలు అందించడమే లక్ష్యంగా ఏపీ సర్కార్ చేపట్టిన మహా యజ్ఞం క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) జగనన్న స్వచ్ఛ సంకల్పం ను చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా అరకులోయ పరిసర ప్రాంతంలో ఉన్న చెత్తలను తొలగించి జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ గాంధీజీ మార్గమును పాటిద్దాం ఆయన కలలను సాధిద్దామన్నారు. పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్య భద్రత, ప్రజలు ఆరోగ్యకరమైన పరిసరాల్లో ఆహ్లాదంగా జీవనం సాగించడమే జగనన్న స్వచ్ఛ సంకల్పం ప్రధాన ఉద్దేశమని, చెత్త సేకరణ రవాణా శుద్ధికరణ ద్వారా పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత జగనన్న స్వచ్ఛ సంకల్పం వంద రోజులపాటు కొనసాగుతుందని చెప్పారు. ప్లాస్టిక్, పాలిథిన్ కవర్ల నిషేధంకు అందరూ సహకరించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్రాన్ని స్వచ్ఛత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రధాన ధ్యేయంగా పెట్టుకున్నారని బిన్ ఫ్రీ, లీటర్ ఫ్రీ, గార్బేజ్ ఫ్రీ, రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్ది జాతీయ స్థాయి స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీల్లో ఉత్తమ ర్యాంకు సాధించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని తెలియ జేసారు. గాంధీ జయంతి వేడుకల్లో, జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో అరుకువేలి డుంబ్రిగూడ ఎంపీపీలు రంజపల్లి ఉషారాణి బాకా ఈశ్వరి డుంబ్రిగుడ మండల జడ్పిటిసి సభ్యురాలు చటారి జానకమ్మ, అరుకువేలి, డుంబ్రిగుడ మండలల వైస్ ఎంపీపీలు వర్యులు కిల్లో రామన్న, కొర్ర సుమంజలి, శెట్టి ఆనందరావు, కంచాడి లలిత వైసిపి పార్టీ ఆంధ్ర రాష్ట్ర కార్యదర్శి జర్సింగ్ సూర్యనారాయణ, అరుకు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన కిల్లో రాజా రమేష్ బోస్ అల్లూరు జిల్లా వైసీపీ పార్టీ కార్యదర్శి శెట్టి వెంకట రావు అల్లూరి జిల్లా వైసీపీ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు కొర్ర గాసి, మండి లక్ష్మీ, వైసిపి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు లబుడు బారికి కిరణ్ కుమార్, అల్లూరి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు గెడ్డం నరసింగ రావు, అరుకువేలి, డుంబ్రిగుడ మండలాల వైసీపీ పార్టీ అధ్యక్షులు లోక్కోయి లక్ష్మణ్ కుమార్, చిక్కుడు మల్లేష్, అల్లూరి జిల్లా వైసీపీ సోషల్ మీడియా మొశ్య రంజిత్ కుమార్, అరుకువేలి, డుంబ్రిగుడ పిఎసిఎస్ చైర్మన్లు బూర్జ హస్తిన కుమార్ లోక్కోయి ముద్దు నాయుడు, అరకువేలి మండల సచివాలయ కన్వీనర్ పట్టాసి సంపత్ కుమార్, స్థానిక ఎంపీటీసీ ఎంపీటీసీ లబుడువారికి భీమరాజు, దురియా ఆనంద్ కుమార్, అరుకువేలి మరియు డుంబ్రిగుడ మండలాల వైసిపి పార్టీ మహిళ అధ్యక్షులు బురిడీ సుమిత్ర, బంగురు శాంతి డుంబ్రిగుడ మండలం మాజీ జెడ్పిటిసి మండ్యా గురు శ్రీరాములు, గిరిజన సంక్షేమ శాఖ జేఈ అభిషేక్, అరకువేలి మండల ఎంపీడీవో అధికారి నగేష్, బిపెదలబుడు గ్రామ పంచాయితీ ఈఓ రాజ్ కుమార్, వర్తక సంఘం అధ్యక్షులు కాపుగంటి కృష్ణారావు, బేతా రాజారావు, ప్రజాప్రతినిధులు, వైసిపి పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఐటీ ఉద్యోగాలకు కేంద్రంగా...

7వ పేజీ తరువాయి..

రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే అయిదేళ్లలో పది లక్షల ఐటీ ఉద్యోగాల కల్పించే అవకాశం ఉందని నివేదికలో వెల్లడించిందన్నారు. రెండు ఎకరాల అసామికి హెరిటేజ్ ఎలా వచ్చిందో ప్రజలకు బాగా తెలుసునన్నారు. మా కంపెనీలో రెండు శాతం షేర్లు అమ్మితే 400 కోట్ల రూపాయలు వస్తాయని, అవినీతికి పాల్పడే కర్మ మాకేమిటి అని చంద్రబాబు ఇప్పుడు చెబితే నమ్మే పరిస్థితిలో ఎవ్వరూ లేరన్నారు. ఎల్లో మీడియా ఫోటో షూట్ల కోసం కంచాలు పగలగొట్టడం, పుష్టిగా భోంచేసి దీక్షలు చేయడం వెగటుగా ఉందన్నారు. బల్లి శాస్త్రం ప్రకారం ముందుగా చంద్రబాబుకు దోష పరిహారం చేయించడం ఉత్తమమని సూచించారు. రౌడీయిజం చూపిస్తా, ఉరికిస్తా అంటూ శకునం చెప్పిన బల్లి కుడితిలో పడటం కర్మఫలమేనని అన్నారు. చిన్నారులకు పునర్జన్మనిస్తున్న శ్రీపద్మావతి చిన్నపిల్లల హృదయాలయం నిరుపేదల పాలిట దేవాలయమని అటువంటి దేవాలయం ఉత్తమ పీడియాట్రిక్ కార్డియాక్ సెంటర్‌గా తమిళనాడు గవర్నర్ చేతులు మీదుగా అవార్డు అందు కోవడం మిక్కిలి సంతోషకరమన్నారు. శ్రీ పద్మావతి చిల్డ్రన్స్ హార్ట్ సెంటర్ సీఎం జగన్ మానస పుత్రిక అని అన్నారు. త్వరలోనే టీడీపీ మూడు ముక్కలు కాబోతోందని ఆయన జోస్యం చెప్పారు. చంద్రబాబు జైలుపా లైనా నాయకులు,కార్యకర్తలు పెద్దగా పట్టించుకోవడంలేదన్నారు. ప్రస్తుతం టీడీపీ దయనీయ స్థితిలో ఉంద న్నారు.40 ఏళ్లగా ఆపార్టీకి మద్ధతు ఇస్తున్న వ్యాపార వర్గాలు, బీసీ వర్గాలు ఆలోచనలో పడ్డాయన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే మహాత్మకు నిజమైన నివాళి

విశాఖపట్నం, అక్టోబర్ 2, ప్రభాతవార్త

స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా సొంత గ్రామం తారువలో పరిసరాల పరిశుభ్రం చేసినా డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు గ్రామం నుంచి మారేపల్లి, పెదనంది పల్లి శివారు వరకు ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు గ్రామస్థులు (యువతి యువకులు పెద్ద చిన్న) అంతా ఏకమై బూడి ముత్యాలనాయుడు తోపాటు శ్రమదానం చేసి పరసరాలను పరిశుభ్రం చేశారు.

## కాలుష్య నిర్మూలనకు సహకరించండి

విశాఖపట్నం, అక్టోబర్ 2, ప్రభాతవార్త

కాలుష్య నిర్మూలన కు అందరూ సహకరించాలని నగర్ మేయర్ గొలగాని హరివెంకటకుమారి, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ నగర ప్రజలకు పిలుపు నిచ్చారు. సోమవారం వారిరువురూ నగర కాలుష్య నిర్మూలనలో భాగంగా మేయర్ గొలగాని హరివెంకటకుమారి తమ క్యాంపు కార్యాలయం నుంచి ప్రజా రవాణా అయిన ఆటోలో ప్రయాణించగా కమిషనర్ సాయికాంత్ వర్మ విద్యుత్ వాహనంపై ప్రయాణించి జీవీఎంసీ సెంట్రల్ పార్కు వద్ద ఉన్న మహాత్మ గాంధీ విగ్రహం వద్దకు చేరుకొని మహాత్మాగాంధీ జయంతి, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి కార్యక్రమాలు నిర్వహించి అనంతరం తిరిగి వారి క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని నగరంలో శబ్ద కాలుష్య వాయు కాలుష్యం విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా నగర ప్రజలు సాధ్యమైనంత వరకు ప్రజా రవాణాన్ని ఉపయోగించాలని కాలుష్య రహిత వాహనాలను వినియోగించాలని ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచాలని ఈసందర్భంగా విజ్ఞప్తి చేశారు. కాలుష్య నియంత్రణకు జివిఎంసి ఇప్పటికే ఎన్నో చర్యలు చేపట్టిందని అందులో భాగంగా ప్రతి సోమవారం ఉద్యోగులతో పాటు అధికారులు ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగిస్తున్నారని పర్యావరణ పరిరక్షణ కొరకు గాంధీ జయంతి పురస్కరించుకొని అక్టోబర్ 1న స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల లో భాగంగా శ్రమదాన కార్యక్రమం చేపట్టామని అక్టోబర్ 2న సుమారు రెండు లక్షల విత్తన బంతులను నేవీ అధికారుల సహకారంతో హెలికాప్టర్లో ఏడుకొండలపై జార విడవడం జరుగుతుందని తెలిపారు. అలాగే కాలుష్య నియంత్రణకు స్వచ్ఛంద సంస్థలు పరిశ్రమలు వ్యాపార సంస్థలు విద్యాసంస్థలు సహకరించాలని కోరారు.

## ఈపీడీసీఎల్‌లో మహాత్మాగాంధీ జయంతి

విశాఖపట్నం, అక్టోబర్ 2, ప్రభాతవార్త

అహింసనను మించిన ఆయుధం లేదని ప్రపంచానికి చాటి చెప్పిన మహాత్ముని జీవితం ఆచరణీయమని ఏపీఈపీడీసీఎల్ సిఎండి పృధ్వీతేజ్ ఇమ్మడి అన్నారు. ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం మహాత్మాగాంధీ 154వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీతమ్మధారలోని సంస్థ కార్పొరేటర్ కార్యాలయ ఆవరణలో ఉన్న మహాత్మ గాంధీ కాంశ్య విగ్రహానికి సంస్థ సీఎండి పృధ్వీతేజ్ ఇమ్మడి డైరెక్టర్లు రమేష్‌ప్రసాద్, ఎ వి వి సూర్య ప్రతాప్ సిజిఎంలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా సిఎండి మాట్లాడుతూ అహింసా సత్యాగ్రహం అనే అయుదాలతో మహాత్మాగాంధీ యావత్ ప్రపంచానికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. మహాత్ముని జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ విధి నిర్వహణ్తలో అంకిత భావంతో వినియోగదారులకు నాణ్యమైన సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు అచ్చిరామికుమార్, డి సుమన్‌కళ్యాణి, ఓ సింహాద్రి, బి రామచంద్రప్రసాద్ జనరల్ మేనేజర్లు కార్పొరేటర్ కార్యాలయం సిబ్బందితో పాటు విశాఖపట్నం సర్కిల్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్రిక్తల నడుమ మాజీ మంత్రి ....

అనకాపల్లి,అక్టోబర్ 2,ప్రభాతవార్త

మాజీ మంత్రి బండారుసత్యనారాయణమూర్తిని గుంటూరు పోలీసులు అరెస్టుచేసారు. గాంధీ జయంతిరోజున ఉదయం నుంచి విశాఖపట్నంలోగల బండారు సత్యనారాయణమూర్తి ఇంటి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది.సీఎం వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి, మంత్రి రోజాను అసభ్య పదజాలంతో దూషించారనే కేసులో గుంటూరు పోలీసులు బండారును అరెస్టు చేసి రెండు కేసులునమోదుచేసారు. ఉదయం నుంచి ఇంటి వద్ద పోలీసులు చేరుకున్నారనే సమాచారం రాగానే టిడిపి నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున అక్కడికి చేరుకుని పోలీసులను నిలువరించారు. ఈక్రమంలో ఉదయం నుంచి ఉద్రిక్తత నెలకొన్నాయి. అంతకుముందు మాజీ మంత్రిబండారుకు 41ఎ, 42బి కింద పోలీసులు నోటీసులు అందజేసారు. సత్యనారాయణమూర్తి తన ఇంటి తలుపులు తెరవలేదు. టిడిపి నేతలు వాగ్వాదానికి దిగడంతో తమకు ఇష్టం వచ్చిన రీతిలో వారిని చెదరగొట్టారు. చివరకు ఇంటి తలుపులు బద్దలుకొట్టి నోటీసులు అందచేసారు. 41ఎ, 41బి సెక్షన్ల కింద నోటీసులు అందజేసినట్టు పోలీసులు వెల్లడించారు.

### బండారుకు నారా లోకేష్ ఫోన్...

ఉద్రిక్తల వేళ బండారు సత్యనారాయణమూర్తికి టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారాలోకేశ్ ఢిల్లీ నుంచి ఫోన్‌చేసారు. ధైర్యంగా ఉండాలని, పోరాటాన్ని కొనసాగించాలని లోకేశ్ ఆయనకు చెప్పారు. అక్రమ కేసులు పెట్టి పోలీసులు భయపెట్టలేరని ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని లోకేశ్ హెచ్చరించారు. వైఎస్‌ఆర్‌సిపి తొత్తుల్లా వ్యవహరించే ప్రతి అధికారి వివరాలు నమోదు చేయాలని బండారు సత్యనారాయణమూర్తికి లోకేశ్ సూచించారు.

## జాతిపిత మహాత్మునికి ఘన నివాళి

7వ పేజీ తరువాయి..

కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ తో కలిసి ఘన నివాళులర్పించారు. అనంతరం లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా సెంట్రల్ పార్కు వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ సత్యం అహింస మార్గములతో దేశమును వర్ధిల్లే మహాత్మాగాంధీ అని కొనియాడారు మహాత్మాగాంధీ గుజరాత్ లోని పోరుబందర్ లో జన్మించారని న్యాయశాస్త్రాన్ని అభ్యసించి న్యాయవాదిగా పనిచేశారని ఆనాటి రాజకీయ పరిస్థితులను అవగాహన చేసుకొని స్వాతంత్ర్య సాధన కొరకు అహింస అనే సిద్ధాంతాన్ని నమ్మి బ్రిటిష్ వారిపై అహింస మార్గంలోనే పోరాడారని తెలిపారు. ఆయన ఆయుధాలు చేత కర్ర మాలు పడకదం ముకురుకానిదే శుభ్రం చేయడం అన్ని కుల మతాలు సమానమే అని చాటి చెప్పడం ఆయన సిద్ధాంతమన్నారు. గాంధీ కలలు గన్న భారతదేశాన్ని మనం ఇప్పుడు చూస్తున్నామన్నారని తెలిపారు. అనంతరం జివిఎంసి కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ మాట్లాడుతూ బ్రిటిష్ బానిసత్వం నుంచి విడిపించటానికి సత్యం అహింస మార్గాన్ని ఎన్నుకొని బ్రిటిష్ వారిపై పోరాటం చేసి గాంధీ మహాత్మ ప్రయత్నించారని తెలిపారు. భారత ప్రజలకు వాటి చెప్పిరని నేడు భారతీయులు స్వేచ్ఛ జీవనం అనుభవించారని తెలిపారు. హింసను మించిన పాపం లేదని భారత ప్రజలకు చాటి చెప్పారని తెలిపారు ఈకార్యక్రమంలో కార్పొరేటర్లు స్టాలిన్, టౌన్‌ప్లానింగ్ అధికారి బిపిన్ కుమార్ జైన్, జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు ప్రధాన ఇంజనీరు రవికృష్ణంరాజు, డిసి ఫణిరామ్, కార్పొరేటర్ నల్లనయ్య, జోనల్ కమిషనర్లు పర్యవేక్షక ఇంజనీర్లు ఇతర జివిఎంసి ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

7వ పేజీ తరువాయి..

అర్పించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ చూపిన సత్యం ధర్మం అహింసా మార్గాల ప్రతి ఒక్కరూ అనుసరించాలని పేర్కొన్నారు. దేశ ప్రజలకు మార్గనిర్దేశం చేసి స్వాతంత్య్రం కోసం పోరాడిన గాంధీజీ అడుగు జాడలలో అందరూ నడవాలన్నారు. గాంధీ అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్య్రం సాధించారని ప్రతిఒక్కరూ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందన్నారు. ఈకార్యక్రమంలో డీఆర్వో కె మోహన్ కుమార్ ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, ఎస్ డి సి ఎస్ లక్ష్మారెడ్డి, సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ వి మణిరామ్, కలెక్టరేట్ ఏ ఓ ఈశ్వరరావు పలువురు జిల్లా అధికారులు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పద్మనాభం పోలీసుల ఘటనపై తీవ్రంగా స్పందించిన సీపీ రవిశంకర్

### ఎస్సై మల్లేశ్వరరావుతో పాటు ఇద్దరు కానిస్టేబుల్స్ సస్పెండ్ -అధికార దుర్వినియోగానికి పాల్పడితే చర్యలంటూ హెచ్చరికలు

విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త

విశాఖలోని పద్మనాభం పోలీసుల ఘటనపై పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ తీవ్రంగా స్పందించారు. ఒక దొంగతనం కేసులోముద్దాయిని ఈనెల ఒకటవ తేదీన స్టేషన్‌కు పిలిచి విచారణ పేరుతో ముద్దాయి కాలు విరగొట్టారని ప్రాథమిక విచారణలో తేలడంతో సదరు ఇద్దరు స్టేషన్ కానిస్టేబుళ్లతో పాటు ఎస్సై/ఎస్ఆర్.మల్లేశ్వర రావు, కానిస్టేబుల్స్ కే. శ్రీనివాసరావు, కే. సతీష్‌లను తక్షణమే విధుల నుండి సస్పెండ్ చేశారు. పోలీసు శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బంది పూర్తి పారదర్శకంగానూ తమ విధులు నిర్వర్తించాలని, విధులలో ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, అధికార దుర్వినియోగానికి పాల్పడినా, విధులలో అలసత్వం ప్రదర్శించినా తక్షణమే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, ఎట్టి పరిస్థితులలోనూ ఇటువంటి సంఘటనలు పునరావృతం కారాదని ఈ సందర్భంగా సీపీ హెచ్చరించారు.

## విద్యుత్ ప్రమాదాలను నివారిద్దాం

విశాఖపట్నం, అక్టోబర్ 2, ప్రభాతవార్త

విద్యుత్ ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా భద్రతాచర్యలు చేపట్టాలని ఏపీఈపీడీసీఎల్ సిఎండి పృధ్వీతేజ్ ఇమ్మడి పిలుపు నిచ్చారు. విశాఖలో ఉన్న సంస్థ కార్పొరేట్ కార్యాలయం ఆవరణలో విత్యుత్ భద్రత అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న సిఎండి పృధ్వీతేజ విద్యుత్ భద్రత అవగాహన రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు ముందుగా సంస్థ సిబ్బందితో క్షే త్రస్థాయి నుంచి అధికారుల వరకు ప్రతీ ఒక్కరూ భద్రతా సూచనలును తప్పకుండా ఆచరిస్తామని విశాఖపట్నం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజీనిర్ ఎల్ మహేంద్రనాథ్ ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా సిఎండి మాట్లాడుతూ విద్యుత్ భద్రతాసూచనలపై ప్రజకు అవగాహన కల్పించేందుకు ఏపీఈపిడిసిఎల్ ఇప్పటివరకు ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తున్నప్పటికీ కొన్ని సందర్భాల్లో విద్యుత్ ప్రమాదాలను ఎదుర్కొంటున్నామన్నారు. భద్రతా ప్రమాణాలు పాటించని కారణంగా కొంతమంది సిబ్బందితో పాటు సామాన్యులు కూడా ప్రాణాలు కోల్పోవడం ద్వారా వారి కుటుంబాలకు ఏర్పడుతున్న లోటు చాలా బాధిస్తుందన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరిగిన తరువాత సమీక్షించుకోవడం కాకుండా వాటిని అరికట్టేందుకు తగు చర్యలను సమర్ధవంతంగా అమలు చేయాలని ఆధికారులను ఆదేశించారు. విద్యుత్ ప్రమాదాలను అరికట్టేందుకు తగు చర్యలను సమర్ధవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ ప్రమాదాలను అరికట్టేందుకు ప్రత్యేకప్రణాళికను రూపొందించామని ఇందులో భాగంగా సంస్థ పరిధిలోని11జిల్లాలో ఉన్న శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాజమండ్రి, ఏలూరు సర్కిళ్లలోని వినియోగదారులకు సిబ్బందికి విడివిడిగా భద్రతా సూచనలను ప్రత్యేకంగా తయారుచేసి వాటిని భద్రతా అవగాహన రథంద్వారా ప్రచారాన్ని ప్రారంభించామన్నారు వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు విద్యుత్ ప్రమాదాలను అరికట్టేందుకు విద్యుత్ భద్రత అంశాలపై అవగాహన కార్యక్రమాలను గాంధీ జయంతిని పురస్కరించుకొని ప్రారంభించామని ఇకనుంచి ప్రతినెలా 2వ తేదీన క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు భద్రతా అవగాహన కార్యక్రమాలను సంస్థ పరిధిలోని అన్ని సెక్షన్ కార్యాలయంల్లోను తప్పకుండా నిర్వహించాలని సిఎండి ఆదేశించారు. ఇందులో భాగంగా భవన నిర్మాణ కార్మికులు కొబ్బరి పామాయల్ మొదలగు తోటల యజమానులు రైతు కూలీలు ట్రాన్స్పోర్ట్ వాహనాల డ్రైవర్లకు ప్రత్యేకంగా సూచనలను రూపొందించామన్నారు.విద్యుత్ భద్రతా సూచనలను వినియోగదారులందరూ పాటించి విద్యుత్ ప్రయాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు పాటించి విద్యుత్ శాఖ వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వినియోగదారులు విద్యుత్ సంబంధిత సమస్యల పరిష్కారం కొసం టోల్ ఫ్రీ నంబర్ 1912కు ఫోన్ చేసి విద్యుత్ సమస్యలు తెలియజేయవచ్చన్నారు. ఆపరేషన్స్ డైరెక్టర్ బి రమేష్‌ప్రసాద్ మాట్లాడుతూ సిఎండి ఆదేశాల మేరకు విద్యుత్ భద్రత చర్యలు అమలు కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించామన్నారు. భద్రత సూచనలకు సబంధించిన ఆడియోలను తయారుచేసి సంస్థ పరిదిలోని అన్న సెక్షన్ కార్యాలయాలకు ఇప్పటికే పంపించడం జరిగిందన్నారు. గాంధీ జయంతి సందర్భంగా ప్రారంభించిన వాహనాల ద్వారా అవసరమైన బోట ప్రచారం చేస్తూ విద్యుత్ ప్రమాదాలను నివారిస్తామన్నారు. కార్పొరేట్ కార్యాలయం నుంచి విద్యుత్ ఉద్యోగులందరూ ప్లకార్డులు చేతపట్టి భద్రత పాటించని పని కావచ్చు మన పాలిట హాని భద్రతకు స్వాగతం పలుకుదాం ప్రమాదాలకు స్వస్తి పలుకుదాం భద్రతా పరికరాలు కాకూడదు బరువు ఆవయవాలకు దొరవకవు విడిబాగాలు అరువు భాద్యత భవివత నిస్తుంది. భద్రత బ్రతుకు నిస్తుంది. ప్రతీ విజయం వెనుక ఒక లక్ష్యం ప్రతీ ప్రమాదం వెనుక ఒక నిర్లక్ష్యం భద్రత మూడక్షరాల భగవద్గీదత పాటిస్తే వారికి అది రోనగీత చెట్లు నాటిస్తే కాలుష్య నివారణ వంటి భద్రతా నినాదాలతో ర్యాలీ తీయడం జరిగింది. ఈకార్యక్రమంలో సిఎండి పృధ్వీతేజ్ డైరెక్టర్లు బి రమేష్‌ప్రసాద్, ఎ వి వి సూర్యప్రతాప్ సిజిఎంలు విశాఖపట్నం సర్కిల్ ఎస్‌ఈ ఎల్ మహేంద్రనాద్, ఈఈలు బి సింహాచలంనాయుడు, బి కె నాయుడు, పోలాకి శ్రీనివాసరావు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాగ్రహానికి గురికాక తప్పదు...

7వ పేజీ తరువాయి..

హెచ్చరించారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు ఖండిస్తూ దక్షిణ నియోజకవర్గంలోని దర్వారకానగర్ గాంధీ విగ్రహం, తూర్పు నియోజకవర్గం ఎంవీపీ డబుల్ రోడ్డు బీచ్ రోడ్డులో టిడీపీ శ్రేణులు, మహిళలు సోమవారం చేపట్టిన సత్యగ్రహ దీక్షలో ఆయన పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి భారతీయ పౌరుడికి వర్తించే భావ ప్రకటన స్వేచ్ఛా హక్కుకు రాష్ట్రంలో భంగం వాటిల్లడం విచారకరమన్నారు. ప్రజీ సమస్యలపై ప్రశ్నిస్తున్నారనే కారణంతోనే చంద్రబాబు అక్రమంగా అరెస్ట్ చేశారు. మినహా ఎటువంటి అవినీతికి అవకాశం లేదని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన తప్పుగ్రహించి చంద్రబాబును బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే...గత 21రోజులుగా ఆవరోధాలన్నీ ఎదుర్కొని నిరసనలు కొనసాగుతున్న టీడీపీ శ్రేణులు అభినందించారు. అంతకు ముందు మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధి కోసమే ...

విశాఖపట్నం, అక్టోబర్ 2, ప్రభాతవార్త

రాజకీయ లబ్దికోసమే చంద్రబాబుని అరెస్టు చేశారు అని శాసనసభ మాజీ సభ్యులు తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జి గండి బాబ్జి అన్నారు అన్యాయంగా చంద్రబాబుని అరెస్ట్ చేసినందుకు రాజమహేంద్రవరం జైల్లో ఉన్న చంద్రబాబు మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ఒకరోజు నిరాహార దీక్ష చేస్తున్నందుకు నారా భువనేశ్వరి సంఘీభావంగా ఆమె నిరాహార దీక్ష ఏస్తున్నారు. ఆమెకు మద్దతుగా సోమవారం దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రమం దగ్గర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి గండి బాబ్జి విశాఖపార్లమెంటు తెలుగుదేశం పలార్టీ ఇంచార్జి ఎం శ్రీభరత్ మహాత్మాగాంధీ , లాల్ బహుదూర్ శాస్త్రి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా బాబ్జి మాట్లాడుతూ చంద్రబాబును అరెస్టు చేసి ఈరోజకు 24రోజులైంది జైల్లో చంద్రబాబు పేరు లేనప్పటికీ అన్యాయంగా అరెస్టు చేశారు. అని అన్నారు. వైసీపీ ప్రభుత్వం చేసిన పాపం ఊరుకునే పోదు 16నెలలు జైల్లో ఉన్న జగన్మోహన్‌రెడ్డి నాయకులను జైల్లో పెట్టాలని ఉద్దేశంతో చంద్రబాబును జైల్లో పెటి ంచారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో అవినీతి జరగలేదని స్వయానా ప్రాజెక్టులో భాగస్వామ్యంగా ఉన్న కంపెనీలు సీఈవోలే చెప్పారు. అని అన్నారు. నిజంగా తప్పు జరిగితే అధికారంలోకి విచ్చిన తప్పు జరిగితే అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే విచారణ జరిపించి అరెస్టు చేయాలి నాలుగున్నర సంవత్సరాల తర్వాత కాదు అని అన్నారు. ఎన్నికల దగ్గర పడుతున్న సమయంలో రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే చంద్రబాబు ను అరెస్టు చేశ్యారు అని అన్నారు. సుప్రీంకోర్టు లో మాకు న్యాయం జరుగుతుందని నమ్మకం ఉంది స్కిల్ కేసులో చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారు రానున్న ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయం అని ఆశాభావం వ్యక్తం చేశారు. జగన్ మాయమాటలు నమ్మకుండా రాష్ట్ర ప్రజలు రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెపుతారని అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం బాగుపతుం దని అని అన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజకవర్గం నాయకులు వార్డు అధ్యక్షులు జిల్లా కార్యవర్గ సభ్యులు క్లస్టర్ ఇన్చార్జిలు తెలుగుదేశం మహిళలు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పేదల పట్ల ఆరోగ్య సంజీవిని ...

విశాఖపట్నం, అక్టోబర్ 2, ప్రభాతవార్త

ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్మాణం చేపడుతున్న ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు లలో భాగంగా 5.70లక్షలు రూపాయలు వ్యయంతో ఆయుర్వేద వైద్య కేంద్రం నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టిశ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని ముఖ్య అధిధిగా ఆనందపురం మండలం శొంట్యాం లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆమె మాట్లాడుతూ వైద్యం అందని పేదల కొసం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్య పెడితే ఆయన కుమారుడైన జగనన్న ఏకంగా వాడ వాడలా ఆరోగ్య కేంద్రాలే నిర్మిస్తున్నారని కొన్ని చోట్ల వైద్యులు ఉంటే హాస్పిటల్ లు ఉండవు హాస్పటల్ లు ఉంటే వైద్యులు ఉండరు జగనన్న పాలనలో రెండు ఒకేచోట ఉండటం తో ప్రజలకు వైద్యం మరింత చేరువైంది అని అదే రీతిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చొరవతో ఆనందపురం మండలం శొంట్యాం గ్రామంలో ఆయుర్వేద వైద్య కేంద్రం నిర్మాణం కి శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉందని ఆయుర్వేదం పాశ్చాత్య దేశాల్లో ఉన్నా అయుర్వేదం అనేది మన భారత దేశంలో పుట్టింది దాని కోసం తెలియని భారతీయలేడు ఈ ఆయుర్వేద వైద్యం వలన ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ కలగవని దీనిని ప్రతీ ఒక్కరు వాడవచ్చు అని శొంట్యాంలో నిర్మించబోవుచున్న ఈ డ్రగ్ టస్టింగ్ ల్యాబరేటరీ తో కూడిన ఆయుర్వేద వైద్య కేంద్రం లోనే మందులు తయారు చేయడంతో పాటు ఇక్కడ తయారు చేసిన మందుల రాష్ట్రంలో ఎక్కడ తయారు చేసిన మందులు నైనా శొంట్యాం లోనే తయారు చేసి టెస్టింగ్ చేసి ఎగుమతి చేయడం జరుగుతుంది అని ఇక్కడ నిర్మాణం చేపట్టడం వలన 150మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశం కలుగుతుంది అని అంతేకాక విశాఖ రాజధానిగా వస్తున్న తరుణంలో భీమిలి కి అత్యంత ప్రాధాన్యత తో పాటు అభివృద్ధి చెందుతుందని అని మాట్లాడారు ఈసందర్భంగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ పేద ప్రజలు వైద్యం కోసం ఎలాంటి ఇబ్బంది పడకుండా చేయి పట్టుకొని నడిపించి జనం ఆరోగ్య సమస్యలు తెలుసుకోవడం తోపాటు వాటిని పరిష్కరించే బహుత్తరమైన జగనన్న సురక్ష కార్యక్రమంకి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం విదితమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలనా ఆలోచనా విధానం లో వైద్య విధానంలో దేశంలోనే మిగతా ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా శ్రద్ధ వహించి ఇలాంటి ఉచితం తో కూడిన వైద్యం చేసే సాహసం ధైర్యం దేశంలోని మిగతా ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ తరహాలో ప్రజలు ఆరోగ్యం ప్రత్యేక శ్రద్ధ వహించి ఇలాంటి ఉచితం తో కూడిన వైద్యం చేసే సాహసం ధైర్యం దేశంలో ఏ ప్రభుత్వం చేయలేదని ఇలా చేయడం ఒక్క జగనన్న ఆలోచనకే సాధ్యం అయిందని పేద మధ్య తరగతి బుడుగు బలహీన వర్గాల ప్రజలు కి మంచి కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలనే ఉద్దేశంతో ఇప్పటికే రాష్ట్రంలో పల్లె పట్టణాలు లో ఆరోగ్య కేంద్రాలు నిర్మాణం చేపట్టి నైపుణ్యం కలిగిన వైద్యులను ఏర్పాటు చేసామని దీనివలన ఖరీదైన వైద్యం అందక మరణాలు పాలు అయ్యే ప్రతి పేదవాడికి వైద్యం అందించామని ఉచిత వైద్యం విషయంలో తండ్రి ఒక అడుగు వేస్తే ఆయన కుమార్డు పది అడుగులు వేసి ఎన్నో నూతన ఆవిష్కరణలు చేయడంతో పాటు 15మెడికల్ కాలేజీలు నిర్మాణం చేపట్టిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని నేను ప్రాతినిధ్యం వహించిన భీమిలి నియోజకవర్గం శొంట్యాం లో రాష్ట్రం మొత్తం మీద ఆయుర్వేద వైద్య కేంద్రం నిర్మాణం చేపట్టడం చాలా సంతోషం గా ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జున, వైద్యనిపుణులు, వైద్య బృందం మండలం యంపిపి జెడ్పిటీసీ వైస్ యంపిపిలు పార్టీ అధ్యక్షులు సర్పంచ్ లు యంపిటిసిలు సచివాలయం కన్వీనర్లు గృహ సారధులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి బండారు సత్యనారాయణని కలిసిన గంటా

7వ పేజీ తరువాయి..

గంటా శ్రీనివాసరావు కలిసారు. అనంతరం గాంధీ జయంతి సందర్భంగా జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి అక్కడే నిరాహార దీక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు బండారు సత్యనారాయణమూర్తి మాజీ శాసనసభ్యులు విశాఖ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఎమ్మెల్సీ లు దువ్వారపు రామారావు చిరంజీవి రావు , ఎమ్మెల్యేలు గణబాబు, వెలగపూడి రామకృష్ణబాబు, మాజీ ఎమెమ్మెల్సీ బుద్ధ నాగజగదీశ్వరరావు, ఎలమంచిలి నియోజకవర్గం ఇన్చార్జి ప్రగఢ నాగేశ్వరరావు అనకాపల్లి నియోజకవర్గం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ ఈ నిరాహార దీక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైసీపీ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా దామా బాధ్యతలు

విశాఖపట్నం, ప్రభాతవార్త

విశాఖ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా దామా సుబ్బారావు సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా నగరంలోని వైసీపీ కార్యాలయంలో ఆయనకి ఛాంబర్‌ను కేటాయించారు. దీనిలో భాగంగా పలువురు చైర్మన్లు, డైరెక్టర్లు, నాయకులు,మహిళా నేతలు, యువత కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అల్లూరి జిల్లాలో దారుణం...

### రెండేళ్ల బాలికను కర్కశంగా గొంతు నులిమి అతి కిరాతకంగా హతమార్చిన వైనం -సరియాపల్లి గ్రామంలో అమానవీయ ఘటన -నిందితురాలిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసిన ఎస్సై కె.రవీంద్ర

ముంచంగిపుట్టు, అక్టోబర్ 2, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలో దారుణం జరిగింది. రెండేళ్ల చిన్నారిని సవతి తల్లి అతి కిరాతకంగా చంపిన ఘటన ముంచంగిపుట్టు మండలం, బంగారుమెట్ట పంచాయితీ సరియాపల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి స్థానిక ఎస్సై కె. రవీంద్ర వెల్లడించిన కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ముంచంగిపుట్టు మండలం బంగారు మెట్ట పంచాయితీ సరియాపల్లి గ్రామానికి చెందిన వంతల భాస్కరరావు పెదబయలు మండలం అరడకోట పంచాయితీ నిమ్మగుంట గ్రామానికి చెందిన పాంగి శాంతితో 2011 సంలో వివాహం అయ్యిందని, వీరికి ఒక కుమారుడు ఒక కుమార్తె అను ఇద్దరు సంతానంతో వంతల భాస్కరరావు తాపీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుండగా పాప జన్మించి మూడు నెలల తర్వాత మొదటి భార్య అయిన పాంగి శాంతి అనారోగ్యంతో మృతి చెందిందని, అయితే కొంత కాలం పాటు మృతురాలి ఇద్దరు పిల్లలను భాస్కర్‌రావు తల్లి చూసుకుంటూఉండేదని, ఈ తరుణంలో 2021 సం.లో పెదబయలు మండలం కుడుముసార పంచాయితీ కరకపల్లి గ్రామానికి చెందిన నిమ్మలమ్మను భాస్కరరావు రెండవ వివాహం చేసుకున్నాడని, ఆమెకు ఒక పాప జన్మించిందని, అయితే మొదటి భార్య పిల్లలను రెండవ భార్య అయిన నిమ్మలమ్మ సక్రమంగా చూసుకునేది కాదని, నిత్యం మొదటి భార్య పిల్లలను కొట్టడం తిట్టడం చూస్తూ ఉండేదని, భర్త పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. అయితే ఈ విషయమై తాను తన తల్లి పలుమార్లు నిమ్మలమ్మను మందలించే వాళ్లమని అయినా పట్టించుకోకుండా మొదటి భార్య పిల్లలు నాకు వద్దని ఎల్లగైనా వదిలించుకుందామని నిత్యం తనతో గొడవ పడుతూ ఉండేదని, తాను తాపీ పనులకు ప్రతి రోజు ఉదయం వెళ్లి సాయంత్రం వస్తూ ఉండేవాడని, తన మొదటి భార్య పిల్లలను రెండవ భార్య అయిన నిమ్మలమ్మ సక్రమంగా చూడకపోవడంతో తన కుమారుడిని అరడకోట పంచాయితీ పంది గుంట ఎంపీపీ పాఠశాలలో ఒకటవ తరగతిలో చేర్పించానని, రెండేళ్లు వయసున్న కుమార్తె హర్షిణిని పాఠశాలకు పంపడం వీలుకానందున తన తల్లి దగ్గరే ఉంచాలని, అయితే రెండవ భార్య అయిన నిమ్మలమ్మ తన తల్లితో మొదటి భార్య పిల్లల విషయమై తరచూ గొడవలు పడుతూ ఉండేదని, ఇదిలా ఉండగా... ఆదివారం నాడు తరకు కూలి పని ఏమీ లేకపోవడంతో మధ్యాహ్నం 2 గం. ల సమయంలో సోలగంపుట్ గ్రామంలో జరిగే వాలీబాల్ ఆటను చూసేందుకు వెళ్లాలని, తిరిగి సాయంత్రం మూడు గం.కు ఇంటికి వచ్చి చూసేసరికి ఇంట్లో రెండవ భార్య అయిన నిమ్మలమ్మ గాని, నా కుమార్తె హర్షిని గాని ఎవరూ లేకపోవడంతో ఇంటి చుట్టూ ప్రక్కల వారిని అడగగా నాభార్య నిమ్మలమ్మ నా కుమార్తె అయిన హర్షిణిని తీసుకుని కొండపైకి వెళ్లినట్లు చుట్టు ప్రక్కల వారు చెప్పగా నేను అంతా వెతికినా ఎక్కడా కనిపించకపోవడంతో తర్వాత పొలానికి వెళ్లి చూడగా నా భార్య నిమ్మలమ్మ తన చిన్న కుమార్తెతో ఉన్నదని, నిమ్మలమ్మను పిలిచి హర్షిణి ఎక్కడ అని ప్రశ్నించగా తనకు ఏమీ తెలియదని చెప్పడంతో తన కుటుంబ సభ్యులతో కలిసి గట్టిగా మందలించడంతో హర్షిణిని ఎలాగైనా వదిలించుకోవాలని ఉద్దేశ్యంతో హర్షిణిని చంపాలనే నిశ్చయించుకున్నానని, గ్రామ సమీప కొండ వద్దకు తీసుకుని వెళ్లి హత్య చేయాలని ఉద్దేశ్యంతో పీకను గట్టిగా చేతులతో పిచికి చంపి వేసి చివరిగా ఒక రాయిని పీక మీద పెట్టి కాలుతో తొక్కి చంపేశానని, తర్వాత చనిపోయిందని నిర్థారించుకుని తిరిగి వచ్చేశానని, నిందితురాలు నిమ్మలమ్మ తన కుటుంబ సభ్యుల దగ్గర అంగీకరించడంతో తామంత కలిసి కొండ వద్దకు వెళ్లి చూడగా తన కుమార్తె హర్షిణి విగతజీవిగా పడి ఉందని, తన మొదటి భార్యకు చెందిన ఇద్దరు పిల్లలు తనకు పట్టనందుకున వారిని ఎలాగైనా వదిలించుకోవాలని ఉద్దేశ్యంతో హర్షిణి హతమార్చిందని, తన కుమార్తెను చంపిన నిమ్మలమ్మపై కఠిన చర్యలు తీసుకోవాలని భర్త భాస్కరరావు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడని, ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితురాలను అదుపులోకి తీసుకుని కేసును దర్యాప్తు చేస్తున్నామని, అదే విధంగా బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని తండ్రి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందని ముంచంగిపుట్టు ఎస్సై కె.రవీంద్ర తెలిపారు.

## జాతిపిత గాంధీ అడుగుజాడల్లో నడవాలి

### ఆమ్‌ఆద్మీ పార్టీ అల్లూరి జిల్లా ఇంచార్జి సుజాత సాల్మాన్

అరకులోయ, అక్టోబర్ 2, ప్రభాతవార్త:



జాతిపిత మహాత్మ గాంధీజి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని, ఆయన ఆశయాలను నెరవేర్చాలని ఆమ్ ఆద్మీ పార్టీ అల్లూరి జిల్లా ఇంచార్జి సుజాత సాల్మాన్ అన్నారు. సోమవారం అరకులోయ లో మహాత్మ గాంధీ 154 వ జయంతి వేడుకలను ఆమ్ ఆద్మీ పార్టీ నాయకురాలు సుజాత సాల్మాన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. దీనిలో బాగంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళుర్పించారు. అనంతరం స్థానిక ఎన్‌టిఆర్ గార్డెన్, అలాగే వాలీబాల్ క్రీడామైదానం వద్ద పేరుకుపోయిన చెత్తా, చెదారాలను తొలగించారు. ఈ సందర్భంగా సుజాత సాల్మాన్ మాట్లాడుతూ స్థానికంగా ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం పిచ్చిమొక్కల మధ్య ఉండడం చాలా బాధనిపించిందన్నారు. రాజకీయ నాయకులు కనీసం పట్టించుకోకపోవడం విచారకరమని పేర్కొన్నారు. గాంధీజి చెప్పినట్లు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలంటే చీపురు పట్టాలని, అలాగే ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ అధ్యక్షుడు అరవింద్ క్రేజీవాల్ చెప్పినట్లు ప్రస్తుతం ఉన్న రాజకీయాల్లో ఉన్న అవినీతి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ చీపురు పట్టాలని పిలుపునిచ్చినట్లు తెలిపారు. కాగా జాతి పిత మహాత్మ గాంధీజి స్ఫూర్తిగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు భిమల, సామ్యూల్, ఇసాక్ ప్రసాద్, మహేష్, స్టీఫెన్, రాదిక , లక్ష్మి, బాబురావు, మోహన్ మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్మంగా పనిచేయండి

### కార్యకర్తలకు దిశానిర్ధేశం చేసిన వైసీపీ అల్లూరి జిల్లా అధ్యక్షులు భాగ్యలక్ష్మి



అరకులోయ, అక్టోబర్ 2, ప్రభాతవార్త:

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి గెలుపే లక్ష్మంగా కార్యకర్తలంతా ఐక్యంగా పనిచేయాలని ఆ పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షులు, పాడేరు శాశన సభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి అన్నారు. సోమవారం అరకులోయ లో స్థానిక శాశన సభ్యులు చెట్టి ఫాల్గుణ అధ్యక్షతన ఎంపిటిసిలు, పార్టీ ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 45 రోజులు పాటు జరిగే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజల్లో విస్తృతంగా తీసుకువెళ్ళాన్నారు. గ్రామీణ స్థాయి కార్యకర్త నుంచి నియోజకవర్గం స్థాయి ఎమ్మెల్యే వరకు ప్రతి ఒక్కరూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పై ప్రజలకు అవగాహన పరచడం లోనూ, ఆ శిబిరాలను అనారోగ్యానికి గురైన వానికి తీసుకువచ్చి చికిత్స అందించడంలోనూ చొరవ చూపాలని చెప్పారు. దీంతో పాటు వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ప్రజల వద్దకు తీసుకువెళ్ళాన్నారు. గడప గడప కు తిరుగుతూ వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నాలుగున్నరేళ్ళ కాలంలో ఏ తరహా సంక్షేమాన్ని అందించిందన్న విషయాన్ని గణాంకాలతో సహా వివరించే ప్రయత్నం చేయాలని చెప్పారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి గెలుపే ధ్యేయంగా పనిచేయాలన్నారు. కార్యక్రమంకు అధ్యక్షత వహించిన స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ మాట్లాడుతూ వైసిపి విజయం కు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పధకాలను ప్రజలకు వివరించాలని, జగనన్న ఆరోగ్య సురక్ష సేవలను ప్రజలకు అందించేలా చేయాలని చెప్పారు. గతంలో ఉన్న ప్రభుత్వాలు చేయని మేలును వైసిపి ప్రభుత్వం చేసిందన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్ళాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజలకు వివరించాలని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక ఎంపిపి రంజపల్లి ఉషారాణి, అరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కిల్లో రాజా రమేష్ బోస్, డుంబ్రిగుడ జెడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ డైరెక్టర్ శోభా సోమేశ్వరి, డుంబ్రిగుడ ఎంపిపి బాకా ఈశ్వరి, ఎంపిటిసిలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గాంధీ జయంతి

అరకులోయ, అక్టోబర్ 2, ప్రభాతవార్త:




అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం కళాశాలకు చెందిన రాజనీతి శాస్త్ర విభాగం మరియు జాతీయ సేవా పథకం ఆద్వర్యంలో గాంధీ జయంతి వేడక ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ జాతి పిత మహాత్మ గాంధీ మనందరికి ఆదర్శ ప్రాయుడన్నారు. రాజనీతి శాస్త్ర విభాగాధిపతి పి నాగబాబు మాట్లాడుతూ గాంధి గొప్ప రాజనీతి తత్వ వేత్తే కాక గొప్ప స్వాతంత్ర సమర యేధుడని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె పుష్పరాజ్, ఐక్యూఏసి కో ఆర్డినేటర్ పి కొండబాబు, ఎన్‌ఎస్‌స్ పిఓ లు వై విజయలక్ష్మి, ఎం అనిత కుమారి, అధ్యాపకులు ఎల్ గణేష్, పి సుందరి రాణి, బి గుర్రయ్య, ఎస్ రాజు, గోపాలకృష్ణ, జి సంధ్య, వి కామేశ్వరావు, ఎస్ అప్పారావు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, భోదనేతర సిబ్బంది పాల్గొన్నారు



## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

పీఎం పాలెం, అక్టోబర్ 2, ప్రభాతవార్త

మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమాన్ని జోన్-3 డివిజన్ ఆఫీసు పరిధిలో పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3 డివిజన్, మధురవాడ, విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివిజన్ పరిధిలోని జోన్-3 డివిజన్ పరిధిలోని అధికారులు, కార్మికులు, సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని మహాత్మా గాంధీ మన భారత జాతికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఉన్నత ఆలోచన సరళి వలన అందరు మహాత్మా గాంధీ ఫాదర్ ఆఫ్ ద నేషన్, టార్చబీరర్ ఆఫ్ ద నేషన్‌గా అందరి మనస్సులో ఉన్నారని వారి సేవలను కొనియాడారు పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తన ప్రసంగంలో మహాత్మా గాంధీ అందరికి ఆదర్శ ప్రాయులని, వారి నిరాడంబరత, నిజాయితీ, శాంతి, అహింసా తదితర మార్గదర్శకాలు అందరు అలవర్చుకుని సంస్థ ఉన్నత స్థితికి అందరం కలిసి పని చేయాలని కోరారు. తన ప్రసంగంలో ఆయన రచించిన మై ఎక్స్‌పరిమెంట్స్ విత్ ట్రూత్ తదితర రచనలు చదవి మంచి లక్షణాలు అవలంభించు కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని అధికారులు, అనధికారులు, సిబ్బంది పాల్గొని మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమాన్నీ ఘనంగా జరిపించారు.

## మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

పీఎం పాలెం, అక్టోబర్ 2, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా మధురవాడ చంద్రంపాలెం బాపూజీ కళా మందిరం వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి చంద్రంపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పిళ్లా కృష్ణ మూర్తి పాత్రుడు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో 7వ వార్డు వైఎస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు పోతిన శ్రీనివాసరావు సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, వైఎస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు పిళ్లా సూరిబాబు, పి.వి.జి. అప్పారావు, పోతిన పైడిరాజు, పిళ్లా వెంకట రమణ, పిళ్లా అప్పన్న, జగుపిల్లి అప్పారావు, జగుపిల్లి నరేష్, పీస రామారావు, నాగోతి తాతారావు, పిళ్లా అప్పారావు, పోతిన రాంబాబు, పిళ్లా లక్ష్మణ పాత్రుడు, బంగారు ప్రకాష్, టి.వరలక్ష్మి, పిళ్లా రమణ, పిళ్లా సన్యాసిరావు, రాయిన సూరిబాబు, వాసు తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ స్వాతంత్ర్య సాధనలో మహాత్మా గాంధీ ముందుండి అహింసా మార్గంలో పోరాటం చేసి స్వాతంత్ర్యం సాదించారని కొనియాడారు, గాంధీజీ కళలు కన్న స్వరాజ్యం సాధలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రజా అవసరాల గుర్తించి అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పరిపాలన సాగిస్తున్నారని, అదే విధంగా భీమిలి నియోజకవర్గంలో శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు కూడా అదే బాటలో ప్రయనిస్తున్నారని కొనియాడారు.

## ఘనంగా మహాత్మాగాంధీ జయంతి వేడుకలు

పెదబయలు, అక్టోబర్ 2, ప్రభాతవార్త



పెదబయలు మండలంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలు సీకారి పంచాయతీ సచివాలయంలో మహాత్మా గాంధీ జయంతి వేడులకళకు ముఖ్య అతిధిగా సీకారి పంచాయితీ సర్పంచ్ గుల్లెలి కృష్ణారావు ఎంపీటీసీ వంతాల ఆనందరావు ఆగ్రో కార్పొరేషన్ డైరెక్టర్ వనలభ సన్యాసి వైస్సార్సీపీ మండలకన్వీనర్ కొర్రా కనకరాజువార్డు సభ్యులు వి.రాజుబాబు విద్య కమిటీ చైర్మన్ ఎస్.లాలీబాబు సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ అంగ న్వాడీ కార్యకర్తలు విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ సీఎం చంద్రబాబును బేషరతుగా విడుదల చేయాలి : మాజీ మంత్రి కిడారి

పెదబయలు, అక్టోబర్ 2, ప్రభాతవార్త

పెదబయలు మండల కేంద్రంలో మాజీ మంత్రి కిడారి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ మండల కేంద్రంలో గాంధీ జయంతి నాడు గాంధీ విగ్రహం ఆవరణలో తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని బేషరతుగా విడుదల చేయాలనీ అక్రమ అరెస్టుకు నిరసనగా సోమవారం దీక్ష చేశారు. అనంతరం ఆయన వేదిక నుండి మాట్లాడుతూ ప్రజాసమస్యలని వైఎస్సార్సీపీ ప్రభుత్వం సంకెళ్లు వేశారన్నారు. రాజమండ్రి సెంట్రల్ జైలు నుండి పార్టీ అధినేత ఆదేశాలు మేరకు తెలుగుదేశం కార్యకర్తలు చేతులో సంకెళ్లు వేసుకొని దీక్షలో పాల్గొన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా 19రోజులు నుండి దీక్షలు జరుగుతున్నారు చంద్రబాబుకు మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా దీక్షలు చేయాలనీ పార్టీ అధ్యక్షులు అచ్చెంనాయుడు పిలుపు మేరకు అరకువాలీ నియోజకవర్గం పెదబయలు మండల కేంద్రంలో మాజీ మంత్రి శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 154వ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నిరాహారదీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్టీ సెల్ సభ్యులు సివేరి అబ్రహం మండల పార్టీ అధ్యక్షులు సీకారి సుకుమారి ప్రధాన కార్యదర్శి నాగేశ్వరావు అరకువాలీ మండల అధ్యక్షులు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## సేవ్ జర్నలిజం డే సందర్భంగా గాంధీజీ విగ్రహం వద్ద నిరసన



యలమంచిలి, అక్టోబర్ 2, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో యలమంచిలి ప్రెస్ క్లబ్ (ఏపీయు డబ్ల్యూజే) ఆధ్వర్యంలో సేవ్ జర్నలిజం డే సందర్భంగా గాంధీజీ విగ్రహం వద్ద నిరసన, పార్టీల సమస్యలను పరిష్కరం చాలని నినాదాలు చేశారు. పట్టణంలోని ఆర్టీసీ జంక్షన్ నుండి రైల్వే స్టేషన్ రోడ్డు వద్ద గల గాంధీజీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించి వినతిపత్రం సమర్పించారు. యలమంచిలి ప్రెస్ క్లబ్ (ఏపీ యుడబ్ల్యూజే) సెక్రటరీ ఆడారి గంగాధర్ అనకాపల్లి జిల్లా ఏపీయుడబ్ల్యూజే ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యుడు శ్రీమన్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య సమన్వయకర్తగా జర్నలిస్టులు తమ విధులు నిర్వహిస్తున్నారని అలాంటి జర్నలిస్టులకు సరైన సదుపాయాలు లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. పత్రికల్లో ప్రధానంగా జర్నలిస్టులపై దాడులను ఖండించాలని అన్నారు. అర్హత కలిగిన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు గోవింద్, రుద్రరాజు సింహాచలం (చిట్టిబాబు) సుబ్బ రాజు, రమణ, ఏబీఎల్ రాజు, సంతోష్, నాయుడు, శివ, సంతోష్, రాజు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## గాంధీజీకి ఘన నివాళి



యలమంచిలి, అక్టోబర్ 2, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో మున్సిపల్ కార్యాలయం ఆవరణలో సోమవారం గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ కొండలరావు మున్సిపల్ వైస్ చైర్మన్లో బెజవాడ నాగేశ్వరరావు, గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కొండలరావు మాట్లాడుతూ గాంధీజీ చేసిన పోరాట ఫలితమే మనకు స్వాతంత్రం గాంధీజీ స్ఫూర్తి ప్రతి ఒక్కరు లోనే ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొక్కిరాపల్లి ప్రాథమిక వ్యవసాయ శాఖ అధ్యక్షుడు మల్ల కొండబాబు, మున్సిపల్ కార్యాలయం మేనేజర్ ప్రభాకర్ రావు, కాంట్రాక్టర్ పెంటయ్య మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇండియన్ క్రికెటర్ గొంగడి త్రిషని కలిసిన ఎంపీటీసీ...



ఎటపాక, అక్టోబర్ 2, ప్రభాతవార్త

ఇండియన్ క్రికెటర్ తెలంగాణ మహిళల క్రికెట్ జట్టులో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్న తెలుగు అమ్మాయి అయినటువంటి గొంగడి త్రిషని గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి సికింద్రాబాద్ లోని తన నివాసంలో కలిశారు. సరదాగా ముచ్చటిస్తూ ఈనెల 19 నుంచి రాయపూర్‌లో జరిగే స్టేట్ క్రికెట్ మ్యాచ్ ప్రస్తుతం ట్రైనింగ్ మ్యాచ్ ఈనెల ఐదు నుంచి మధ్యప్రదేశ్‌లోని బరోడాలో జరుగుతున్న మ్యాచ్‌లకు ట్రైనింగ్ అవుతున్న అని ఆమె తెలిపారు. ఈ మ్యాచ్‌లో మంచిగా రాణించాలని ఇంకా ఉన్నత స్థాయిలో మంచి మ్యాచ్‌లు ఆడి పేరు ప్రతిష్టలు సంపాదించాలి అని కోరారు.

## సత్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

మాధవధార, అక్టోబర్ 2, ప్రభాతవార్త



సత్యా విద్యాసంస్థలయిన సత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్, సత్య డిగ్రీ, పీజీ కళాశాలల ఎన్‌సిసి విభాగం ఆధ్వర్యంలో 25 నుండి 2 వరకు వారం రోజులు పాటు గాంధీ జయంతిని పురస్కరించుకొని స్వచ్ఛత హై సేవలో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం, విజయనగరం పట్టణంలో ఉన్న గాంధీజీ విగ్రహాలను శుభ్రం చేయడం, పట్టణంలో శుభ్రత, గాంధీజీ నినాదాలతో ర్యాలీ నిర్వహణ, తమ పరిసరాలను గ్రామాలను పరిశుభ్రముగా ఉంచుతామని ప్రతిజ్ఞ, పట్టణంలో గాంధీజీ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళి అర్పించడం వంటి కార్యక్రమాలు ఎన్‌సిసి విద్యార్థులు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 2వ ఆంధ్ర గర్ల్స్ ఎన్‌సిసి బెటాలియన్, విజయనగరం, కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ గోపేందర్, ఎస్ఎం, పిఐ స్టాఫ్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో మొట్టమొదటిగా మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి బాపూజీకి ఘన నివాళులు అర్పించారు. ఎన్‌సిసి విభాగం విద్యార్థులు గాంధీకి సంబంధించిన పాటలను శ్రావ్యంగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సంచాలకులు డాక్టర్ మజ్జి శశి భూషణ రావు మాట్లాడుతూ విద్యార్థులు గాంధీజీ వంటి మహాత్ముల బాటలో నడిచి వారి ఆశయాలను ముందుకు తీసుకొని వెళ్లాలని తద్వారా మన భారతదేశాన్ని పటిష్టమైన దేశంగా మలుచుకోవాలని ఆ బాధ్యత యువతరం మీదనే ఉన్నదని అన్నారు. గాంధీజీ ఏదైతే పరిశుభ్రత గురించి ఆనాడు తెలియజేశారో దాన్ని అందరం తూచా తప్పకుండా పాటించి మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ముఖ్య అతిథి మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రమశిక్షణ అలవాటు చేసుకుని గాంధీ చెప్పిన సిద్ధాంతాలను పాటించి మంచి యువతగా రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.వి సాయి దేవ మణి, ఎన్‌సిసి ఆఫీసర్లు కెప్టెన్ ఎం సత్యవేణి, ఎల్టీ వరలక్ష్మి, ఎం.ఉదయ్ కిరణ్, కళాశాల ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు సతీష్, బి సూరప్ప నాయుడు, సత్యనారాయణ ఎన్‌సిసికెడెట్స్ అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని బాపూజీకి ఘనంగా నివాళులర్పించారు.

## సీపీఐ నేత మంగరాజు ఆశయాలను నెరవేర్చాలి



ఎటపాక, అక్టోబర్ 2, ప్రభాతవార్త

సీపీఐ నేత మంగరాజు ఆశయాలను నెరవేర్చాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి స్వర్ణ ఆయన స్థూపానికి నివాళులు అర్పించి మాట్లాడరు. గన్నవరం గ్రామంలో సోమవారం సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అమర జీవి కామ్రేడ్ కందుకూరి మంగరాజు జయంతి సందర్భంగా ఆయన స్థూపానికి ఎంపిటిసి కంటే రాజు, సిపిఐ మండల కార్యదర్శి నాగరాజు, వెంకన్న బాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీపీఐ నేత మంగరాజు పోలవరం నిర్వాసితులకు పరిహారం కోసం అలుపెరుగని పోరాటం చేశారని, నేడు అయన మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. పోలవరం నిర్వాసితులు గుండెల్లో నిలిచి పోయే నాయకుడు మంగరాజు అని కొనియాడారు. ఆయన చిరకాల కోరిక పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయడమే అని అయన ఆశయాన్ని ముందుకు తీసుకుపోవాలని అన్నారు. పరిహారం ఇచ్చేంతవరకు పోరాటం చేస్తూ మంగరాజు ఆశయాన్ని సాధిస్తాం అని అన్నారు. ఆయన ఆశయాలను సాదిద్దాం అంటూ నినాదాలు చేశారు. సర్పంచ్ గడ్డం భద్రమ్మ, మాజీ ఎంపిటిసి పసుపులేటి ముత్తయ్య, పూసా రాఘవలు, దుర్గా, చంటి, సుబ్బారావు, పిడియాల మోహన్‌రావు, సత్యరాజు, గడ్డం వెంకటేష్, వెంకట రత్నం,పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా గాంధీ జయంతి



గొలుగొండ, అక్టోబర్ 2, ప్రభాతవార్త

మహాత్ముడు చూపిన బాటిలోని ప్రతి ఒక్క పౌరుడు నడుచుకోవాలని జెడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు అన్నారు. గాంధీజీ జయం సందర్భంగా జీడి బొమ్మల గ్రామ సచివాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా స్మరించారు. దేశ స్వాతంత్రంలో స్ఫూర్తిదాస్తుగా నిలిచి అందర్నీ ఒకే మాటపై నడిపించిన స్ఫూర్తి దాతలు అన్నారు. గొలుగొండలో ఆర్టిఐ కార్యదర్శి జక్కు నరసింహమూర్తి మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాల వేశారు. రావణాపల్లిలో ఏఏసి చైర్మన్ కొల్లి సత్యనారాయణ, సర్పంచ్ భర్త కొల్లు సత్యనారాయణ గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేశారు. మండలంలో ఉన్న అన్ని సచివాలయాల్లో ఆయా కార్యదర్శులు సచివాలయ ఉద్యోగులు గాంధీజీకి నివాళులర్పించారు.

### చోడవరం మండలంలో గల సాంఘిక సంక్షేమ హాస్టళ్లను సందర్శించిన

## జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పివిఎస్ఎన్ రాజు



చోడవరం, అక్టోబర్ 2, ప్రభాతవార్త

సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్లో చదువుకుంటున్న విద్యార్థుల వసతులకు సంబంధించి, సమస్యల గుర్తింపు కొరకు చోడవరం మండలంలో చోడవరం పట్టణం నందు గల 7 సాంఘిక సంక్షేమ హాస్టల్స్ అలాగే గోవాడ గ్రామంలో గల మూడు సంక్షేమ హాస్టళ్లను సందర్శించి విద్యార్థులు, అధికారులతో మాట్లాడి పలు విషయాలను తెలుసుకున్నారు. చోడవరం పట్టణంలోని కొత్తూరు జంక్షన్ దగ్గరలో గల హాస్టల్ నందు మురుగునీరు హాస్టల్ ప్రాంగణంలోకి వచ్చి చేరడం వల్ల విద్యార్థులు విష జ్వరాలకు గురయ్య అవకాశం ఉందని గాంధీ గ్రామం నందుగల భవనాలు శిధిలావస్థకు చేరుకొని పిల్లల ప్రాణములకు సంకటంగా మారాయి. కో-ఆపరేటివ్ కాలనీ నందుగల జ్యోతిరావు పూలే బాలికల హాస్టల్ నందు విద్యార్థులకు మరిన్ని టాయిలెట్ సౌకర్యాలు కావాలని బిల్డింగ్ వద్ద గల బిసి బాలుర హాస్టల్ నందు బస్సు సౌకర్యం ఇంకా కావాలని దుర్గా కాలనీ నందు ఎస్సీ బాలికల హాస్టల్ నందు గదుల పైకప్పు నుండి పెచ్చులు రాలుతున్నాయి. అన్నవరం బీసీ బాలికల హాస్టల్ నందు మరిన్ని టాయిలెట్స్ కావల్సిన అవసరం ఉంది. పెద్ద బజార్ నందు గల బాలికల హాస్టల్ నందు మరిన్ని గదులు వారికి కల్పించవలసిన అవసరం ఉందని గోవాడ గ్రామం నందు గల బిసి బాయ్స్ హాస్టల్ నందు విజిట్ సందర్భంగా అక్కడ సుమారు 50 మంది విద్యార్థులు ఉన్నప్పటికీ సిబ్బంది ఒక్కరూ కూడా అందుబాటులో లేరని వార్డెన్ నుంచి దిగువ స్థాయి సిబ్బంది కూడా ఎవరూ లేకపోవడం తీవ్ర ఆందోళన కలిగించింది పక్కనే మెయిన్ రోడ్డు ఉండడం ఆ పక్కనే ఏటికాలవ ప్రవహించడం వల్ల ఈ పిల్లలకి ప్రమాదం కలుగుతుందో అని ఆందోళనకు గురి కావడం జరిగిందని ఈ విషయంపై అక్కడ నుండే అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్‌తో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేయడమైనదని బాలికల బీసీ హాస్టల్ నందు గదుల నుండి వాటర్ లీక్ అవుతుందని ప్రహరి గోడకూడా పూర్తిగా నిర్మాణం కాలేదని అలాగే 140 మంది విద్యార్థులకు కేవలం రెండు బాత్రూములు మాత్రం ఉన్నాయని వీటన్నింటిని సత్వరమే పరిష్కరించాల్సిన అవసరం ఉందని బాలుర ఎస్టీ హాస్టల్ నందు ఇక్కడ వార్డెన్ తప్ప మరి ఏ ఇతర స్టాఫ్ లేరని ఇందుకుగాను పిల్లలనుండి నెలకు రూ.21 వేలు వారి డైట్ చార్జెస్ నుండి మినహాయించి సిబ్బందిని అపాయింట్ చేయడం జరిగిందని పిల్లలకు చేయాల్సిన సౌకర్యాలను పూర్తిస్థాయిలో అందించలేకపోతున్నారని ప్రభుత్వం సత్వరమే స్టాఫ్‌ని అపాయింట్ చేయాల్సిందిగా కోరుచున్నామని అన్నారు. పార్టీ మండల అధ్యక్షులు గూనూరు మూలు నాయుడు, టౌన్ పార్టీ ప్రెసిడెంట్ కర్రి రమేష్, మండల మహిళా అధ్యక్షురాలు నందవరపు రమాదేవి, టౌన్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నరవ సరోజిని, మండల ప్రధాన కార్యదర్శి అల్లం అప్పారావు, పార్టీ నాయకులు వెంకట అప్పారావు, పీల మహేష్, కరనం శేఖర్, మంగా శ్రీనివాసరావు, నాగులపల్లి శ్రీను, రావాడ గణేష్, ఉదయ వంశీ, ముద్దుత శంకర్, గణేష్, చిరంజీవి, బలిజ మహారాజు, పరవాడ దొరబాబు నాయకులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీకి ఘన నివాళి



మాధవధార, అక్టోబర్ 2, ప్రభాతవార్త

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఉప రవాణా కమీషనర్ విశాజపట్నం వారి కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూల దండలు వేసీ నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా డి.టి.సి. రాజరత్నం మాట్లాడుతూ నేడు శ్రీ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయనని స్మరించుకోవడం ఎంతో అవసరమని భారత దేశ స్వాతంత్ర్య కొరకు ఆయన చేసిన సేవలు చిరస్మంణీయమని, అంతేకాకుండా అహింసా మార్గం దేశానికి ఎంతో మేలు జరిగిందని కొనియాడారు. అనంతరం చిత్ర పటానికి పూల దండలు వేసే నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్.టి.ఓ ఆర్.సి.హెచ్.శ్రీనివాస్, మోటారు వాహన తనిఖీదారులు బాలాజీ రావు, గణేష్ రెడ్డి, ఫ్రీ సుధీర్, సహాయక మోటారు వాహన తనిలఖీదారులు మాధవి, పి.శిరీష, ఎ.ఓ.కరుణాకర్, ఐ.రఘుబాబు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడవాలి




రంపచోడవరం, అక్టోబర్ 2, ప్రభాతవార్త

జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించి కొన్ని గాంధీ చిత్రపటానికి రంపచోడవరం ఐటీడీఏ ఏపీవో జనరల్ సిహె. శ్రీనివాసరావు. ఏడిఎం అండ్ హెచ్ ఓ జి.ప్రకాశం, గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.డేవిడ్ రాజ్ గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చైతన్య వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. సోమవారం స్థానిక ఐటిడిఏ సమావేశపు హాలులో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఐటీడీఏ ఎపిఓ జనరల్ సిహెచ్ శ్రీనివాసరావు ఏడి ఎం అండ్ హెచ్ఓ జి.ప్రకాశం. గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.డేవిడ్ రాజ్ గిరిజన సంవత్సరం శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చైతన్యతో పాటు వివిధ శాఖ లకు సంబంధించిన అధికారులు సిబ్బంది గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ఏపీఓ జనరల్ సిహెచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడిచి ఏ సమస్యలైన శాంతియుతంగా పరిష్కరించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ కార్యాలయ సూపరింటెండెంట్ రమణ, సీనియర్ అసిస్టెంట్లు శ్రీనివాసరావు, ఆర్.వెంకటేశ్వరరావు రాజారెడ్డి, పల్లాల లక్ష్మిరెడ్డి, చెదల సోమిరెడ్డి, కత్తుల సోమిరెడ్డి, హెల్త్ మానిటరింగ్ సెల్ అధికారి ఝాన్సీ పాల్గొన్నారు.


## రంపచోడవరం గ్రామ పంచాయితీ పరిధిలో గ్రామ సభ

రంపచోడవరం, అక్టోబర్ 2, ప్రభాతవార్త



రంపచోడవరం గ్రామ పంచాయితీ పరిధిలో సర్పంచ్ మంగా బోజ్జయ్య ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈసందర్భంగా 2023-24 సం.వార్షిక ప్రణాళిక కొరకు చర్చించడం జరిగింది. అంతకు ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ జన్మదినం పురస్కరించుకొని నివాళులు చెల్లించడం జరిగింది. ఈకార్యక్రమానికి వార్డ్ సభ్యులు, వైస్ ఎంపీపీ బాల కృష్ణ, ఎంపిటిసి సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



గాజువాక, అక్టోబర్ 2, ప్రభాతవార్త

జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కుల మతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా నడుపూరులో సోమవారం జరిగిన ఈ వేడుకల్లో బాపూజీ చిత్ర పటాలకు, విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గాజు వాక వైఎస్సార్సీపీ ఇంఛార్జి తిప్పల దేవన్ రెడ్డి పాల్గొని మాట్లా డుతూ బాపూజీ కలలు కన్న స్వరాజం నేడు గ్రామ సచివాలయం ద్వారా చూస్తున్నామని అక్టోబర్ 2న జాతిపిత మహాత్మా గాంధీ జయంతి, మహాత్మా గాంధీ మార్గాన్ని అనుసరించే వారు మన దేశంలోనే కాకుండా విదేశాల్లోనూ ఉన్నారు. ఆయన చెప్పిన గొప్ప మాటలు ఎంతో మందికి స్ఫూర్తి బ్రిటీష్ వారి బానిసత్వం నుండి భారతదేశాన్ని విడిపించడానికి గాంధీజీ ఎన్నో ఉద్యమాలు చేశారు. సత్యం, అహింసను ఆయుధంగా చేసుకున్నారు. స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం రావడంలో ఆయన పాత్ర చాలా గొప్పది. ఆయన కళలు కన్న గ్రామ స్వరాజ్యం నేడు సచివాలయ వ్యవస్థ రూపంలో ముఖ్యమంత్రి జగన్ చేసి చూపెట్టారని అన్నారు. మనందరం కూడా ఏ కార్యక్రమం చేసినా సత్యం ధర్మం, అహింస అనే ఆయుధాలను తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మంత్రి శంకర్ నారాయణ, మంగరాజు, బాబురావు, సుదర్శన్, రమణ, అచ్చిన్నాయుడు, కృష్ణా, శ్రీను, అప్పలనాయుడు, పెంట రావు, అప్పారావు పాల్గొన్నారు.



## దల్లివానిపాలెంలో ఉచిత వైద్య శిబిరం

గాజువాక, అక్టోబర్ 2, ప్రభాతవార్త

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా దల్లివాని పాలెం జంక్షన్‌లో మహాత్మా మదర్ తెరిసా ట్రస్ట్ ఫౌండర్ జాగరపు శ్రీను ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం, నవరాత్రి పూజ మహోత్సవముకు అమ్మవారి రాట పూజ కార్యక్రమంలో గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, మాజీ శాసనసభ్యులు తిప్పల గురుమూర్తి రెడ్డి, 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి పాల్గొన్నారు. 71వ వార్డు కార్పొరేటర్ రాజన్ రామారావు, 64వ వార్డ్ కార్పొరేటర్ దల్లి గోవిందు, గల్లా శంకర్ సాయిరాం, ఖాతా బాలకృష్ణ, పళ్ళ చిన్న తల్లి, పల్ల రమణ, ఈగలపటి యువశ్రీ, గంగుల రోజా రాణి, గొర్సు సత్యం, గొందేసి సత్యారావు, గొందేసి మహేష్ రెడ్డి, తోకడ అప్పారావు, దల్లి పైడికొండ, కింతాడ బుజ్జి, తోకాడ శ్రీను, పల్లా మనోజ్ పళ్ళ త్రినాథ్, గంధం సాయి, సురేష్ రెడ్డి,సానాపుల ఢిల్లీశ్వరరావు, సునీల్ రెడ్డి బొడ్డేపల్లి సంతోష్, మంగరాజు పాల్గొన్నారు.

## ఘనంగా గణనాధుని నిమజ్జన కార్యక్రమం



హుకుంపేట, అక్టోబర్ 2, ప్రభాతవార్త

వినాయక చవితి సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహన్ని సోమవారం ఘనంగా ఊరేగింపు, నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని అమ్మవారి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన విగ్రహన్ని 13 రోజులు పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక యువతి, యువకులు, మహిళలు అధిక సంఖ్యల్లో పాల్గొని ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపు కార్య క్రమంలో పలువేషాలు, ప్రత్యేక నృత్యాలు, చిన్నారుల నృత్యాలు పలు వుర్ని ఆకర్షించాయి. ఈ ఊరేగింపు కార్యక్రమం మండల కేంద్రంలోని ప్రతి వీధిలో నిర్వహించటంతో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. యువతులు, యువకులు నృత్యం, మహిళలు థింసా నృత్యం చేస్తు ఊరేగిస్తుంటే మండల వాసులు తన్మయత్వానికి గురైయ్యారు. విగ్రహం నిమజ్జనం చేస్తున్న గెడ్డల వద్ద ఎటువంటి ప్రమాదలు జరగకుండా కమిటీ సభ్యులు గట్టి నిఘా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వినాయక కమిటీ సభ్యులు వెంకట్, అప్పలస్వామి, నాగేష్, లక్ష్మణ్, సూరి, ఈశ్వరరావు, కిరణ్, వైస్ సర్పంచ్ గోవింద్, విజయ్, రాఘవ, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్ముని ఆశయ సాధనకై కృషి చేయాలి



హుకుంపేట, అక్టోబర్ 2, ప్రభాతవార్త

మహాత్ముని ఆశయ సాధనకై మనమందరం కృషి చేయాలని ఎంపీపీ కూడ రాజబాబు కోరారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా హుకుంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గాంధీ విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో ముఖ్యపాత్ర వహించి ఎన్నోసార్లు చేరశాలలో బందీ కాబడి స్వాతంత్రం తెచ్చినటువంటి మహనీయుడు గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం మనమందరం ఆయన ఆశయా సాధన కోసం కృషి చేయాలన్నారు. స్వాతంత్రం కోసం అహింసా పద్ధతిలో పోరాడిన మహనీయులకు ప్రతి భారతీయుడు స్మరించుకోవాలని కొనియాడారు. జడ్పిటిసి సభ్యులు రేగం మత్య లింగం, స్థానిక ఎంపీడీఓ రోణంకి వెంకటరావు, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు ఒంటబు శామ్యూల్, సర్పంచ్ సమిడే, వెంకటపూర్ణిమ, ఈ.సి. వెంకటేశ్వర్లు, ఈఓపిఆర్డి, అశోక్, దుంబ్రి గుడ మండలం ఎంపీటీసీలు పరుశురాం, తుమనాథ్ కార్యాలయం సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.

## శిశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### పసర మందులు, నాటు వైద్యానికి దూరంగా ఉండాలి

### దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు

గూడెంకొత్తవీధి,అక్టోబర్ 2, ప్రభాతవార్త



శిశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పసర మందులు నాటు వైద్యానికి దూరంగా ఉండాలని దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు అన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో చింతగుప్ప, కొత్తూరు కోట గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. గ్రామంలో శిశువులు, గర్భిణీలు, బాలింతలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి హిమబిందు మాట్లాడుతూ ఐదేళ్లలోపు చిన్నారుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే ఏఎన్ఎం వద్ద చికిత్స పొందాలన్నారు. ఏఎన్ఎం సూచన మేరకు ఆసుపత్రికి వచ్చి మెరుగైన చికిత్స అందించాలన్నారు. శిశువులు, గర్భిణీలు, బాలింతలకు వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే పసర మందులు నాటు వైద్యం చేయిస్తున్నారని, వ్యాధి తీవ్రతరం అయినా చివరి క్షణంలో ఆసుపత్రికి తీసుకొని వస్తున్నారని ఆమె తెలిపారు. ఈ విధంగా చేయడం వల్ల ప్రాణాలకే ప్రమాదం జరుగుతుందని ఆమె తెలిపారు. పీహెచ్సీలో 24 గంటలు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని, వ్యాధి కలిగిన వెంటనే పీహెచ్సీకి వచ్చి చికిత్స పొందాలని, అశ్రద్ధ చేయవద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. అలాగే ఈనెల ఆరవ తేదీన గుమ్మిరేవుల వద్ద నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక వైద్య శిబిరాన్ని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ ఈఓ పోతురాజు, పీహెచ్ఎన్ రాణి, ఏఎన్ఎం మత్స్యకొండ, ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

## జీకేవీధిలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

### జాతిపిత మహాత్మా గాంధీ ప్రపంచ దేశాలకు ఆదర్శం : ఎంపీపీ బోయిన కుమారి



గూడెంకొత్తవీధి,అక్టోబర్ 2, ప్రభాతవార్త

స్వాతంత్ర్య పితామహుడు జాతిపిత మహాత్మా గాంధీ ప్రపంచ దేశాలకు ఆదర్శమని జీకేవీది ఎంపీపీ బోయిన కుమారి అన్నారు. సోమవారం జీకేవీధి మండల కేంద్రం గా అన్ని సచివాలయాలలో పితామహుడు గాంధీజీ చిత్ర పటానికి పూలమాలవేసి గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లా డుతూ ప్రజలు తమ హక్కులను కాపాడుకోవడానికి స్వాతంత్ర సమరయోధుడు శాంతితో పోరాటా విధానాన్ని పాటించాలన్నారు. గాంధీ అడుగుజాడల్లోనే ప్రతి ఒక్కరు నడుచుకోవాలని శాంతియుతంగా పోరాటం చేస్తే సాధించలేనిది ఏదీ లేదని గాంధీజీ స్వాతంత్ర్య పోరాటంలో చేసిన విధానమే ఉదాహరణ ని అన్నారు. కార్యక్రమంలో, పిఓపిఆర్డి పాపారావు, ఎంపీటీసీ నాగమణి, వైసిపి యూత్ ప్రెసిడెంట్, అరుణ్, వెంకట్, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా గాంధీజీ జయంతి

చింతూరు, అక్టోబర్ 2 ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గాంధీజీ జయంతి ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాలర్ల కె.రత్న మాణిక్యం తెలియజేసారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డా.వై.పద్మ మాట్లాడుతూ జాతియోధ్యమంలో గాంధీజీ పాత్ర చాలా గొప్పదని, అహింస మార్గంలో స్వతంత్రత్యం సమూపార్జించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. రాజనీతి శాస్త్ర విభాగాదిపతి ఎస్.అప్పనమ్మ మాట్లాడుతూ జాతియోధ్యమంలో జాతిని ఏకతాటి పైకి తీసుకువచ్చి భారతీయులందరిని జాతియోధ్యమంలో పాల్గొనేటట్టు చేసి ప్రతి భారతీయుడిలో స్వతంత్ర కాంక్షను రగించారని, గాంధీజీ అహింస సత్యాగ్రహ మార్గాలు జాతికి శిరోధార్యాలు అని స్వతంత్రంతో పాటు భారత సమాజంలోని అసమానతలు సామాజిక రుగ్మతలపై అహింసా మార్గంలో పోరాడారని తెలిపారు. చరిత్ర విభాగాధిపతి పి.ఏడుకొండలు మాట్లాడుతూ గాంధీజీ భారతీయులకే కాక ఎందరో ఇతర దేశాధి నేతలను కూడా ప్రభావితం చేసిన వ్యక్తి అని, అహింస మార్గంలో ఆధిపత్యాన్ని అసమానతలను నిర్మూలించడానికి జాతి జాగృతం చేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కె.శకుంతల కె.శైలజ కె.శ్రీదేవి కె.శ్రీలక్ష్మి, ఆర్.మౌనిక పి.గౌతమి జి.సాయికుమార్, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గాంధీ మహాత్ముడు భావితరాలకు ఆదర్శప్రాయుడు : జడ్.పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి

వి.ఆర్.పురం, అక్టోబర్ 2, ప్రభాతవార్త



గాంధీ మహాత్ముడు భావితరాలకు ఆదర్శ ప్రాయుడని, ఎన్ని తరాలు గడిచిన మహాత్మా గాంధీ స్థానం మరెవరికీ దక్కబో దని, జడ్.పి.టి.సి సభ్యులు వాళ్ళ రంగారెడ్డి, మాజీ జడ్.పి.టి.సి ముత్యాల రామారావులు పేర్కొన్నారు. సోమవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని, రేఖపల్లిలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో టిడిపి నాయకులు సత్యమేవ జయతే కార్యక్రమం నిర్వహించి, గాంధీజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి, రామారావులు మాట్లాడారు. జాతిపిత మహాత్మా గాంధీ గొప్పతానాన్ని వివరించారు. గాంధీ మహాత్ముడి కే జైలు జీవితం తప్పలేదన్నారు. గడిచిన 25. రోజులుగా చంద్రబాబు నాయుడును అక్రమ కేసులతో వైసిపి ప్రభుత్వం జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందుతుందన్నారు. ఈ అక్రమ కేసులు వైసిపి ప్రభుత్వ పతనానికేనని వారన్నారు. రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి బొర్రా నరేష్, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాశరావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి అచ్చిరాజ్, సీనియర్ నాయకులు ముత్యాల రమేష్, పాయం రామారావు, హరిబాబు, శివ పాల్గొన్నారు.

## అశోక్‌బంగ్లాలో గాంధీజీకి ఘనంగా నివాళులు

విజయనగరం అర్బన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త



గాంధీ జయంతి సందర్భంగా స్థానిక అశోక్‌బంగ్లాలో మహిళలు, పార్టీ నాయకులు రిలే నిరాహారదీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మగాంధీ చిత్రపటానికి పోలిట్‌బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక్‌గజపతిరాజు, మహిళలు పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అశోక్‌గజపతిరాజు మాట్లాడుతూ స్వతంత్ర దేశంలో బాపూజీ మహాత్మ గాంధీ జన్మనదినం అందరూ సంతోషించాల్సిన రోజు అని, స్వతంత్ర సమరయోధులు మనకు స్వాతంత్ర్యానిన తీసుకొచ్చారన్నారు. తరువాత పెద్దలు మన దేశానికి రాజ్యాంగాన్ని రచించారు. చట్టాలు చేశారు. దురదృష్టవశాత్తూ ప్రజాస్వామ్యంతో సంబంధం లేని ్రభుత్వం రాష్ట్రంలో రావడంతో మా నాయకుని కారణం లేకుండా అరెస్టు చేశారన్నారు. మేజిస్ట్రేట్ మీరు నేరస్తుడు కాదు, మీరు శిక్ష అనుభవిస్తున్నారు అనుకోవద్దంటున్నారు. ఈ ప్రభుత్వానికి సిగ్గు ఉండదా అని ప్రశ్నించారు. రాజ్యాంగం, చట్టాలు అమలు కావాలి, దౌర్జన్యాలు ప్రశ్నించాలన్నారు. ఇంకా నేరం ఏంటో వెతుకుతున్నారంట రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగాన్ని గౌరవించే బాధ్యత ఉంది, కేంద్ర ప్రభుత్వానికి కూడా బాధ్యత ఉంది, తెలుగువాళ్ళు కూడా భారతదేశంలోనే బాగమే అని అన్నారు. మంత్రులు రాళ్ల విసురుతారు, చొక్కాలు చింపుతారు, భూతులు మాట్లాడతారు వారిపై ఒక కేసు కూడా ఉండదా అని అశోక్ ప్రశ్నించారు. శాంతియుతంగా ప్రశ్నించే వారిపై కేసులు పెడుతున్నారు. ఇంత కన్నా దౌర్భగ్య స్థితి ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. 20 రోజులు అయింది చంద్రబాబు జైలులో నిర్బందించి, ఇంతవరకు దౌర్భగ్య స్థితి ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం ప్రభుత్వం తన బాధ్యతను నిర్వహిస్తే ఈ విషయం ఐదు నిముషాల్లో పరిష్కారమవుతుందన్నారు. రాష్ట్రంలో ప్రాథమిక హక్కులు ఉన్నాయా, లేవా అని ప్రశ్నించారు. ఇలాంటి పనులు చేయడం వల్లనే సైకో అని బిరుదు వచ్చిందని, ఇప్పటికైనా మంచి బుద్ధి రావాలని ఆ భగవంతుడుని ప్రార్థిస్తున్నామని, స్వాతంత్ర్యన్ని కాపాడే బాధ్యత ప్రతి పౌరుడిదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన ఐవిపి రాజు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ప్రసాదుల లక్ష్మీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ శాంతి సత్యానికి ప్రతీక : ఎమ్మెల్సీ

శృంగవరపుకోట, అక్టోబర్ 2 ప్రభాతవార్త



గాంధీజీ శాంతి సత్యానికి ప్రతీకని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. సోమవారం జాతిపిత మహాత్మాగాంధీ 154వ జయంతి వేడుకలు ఎస్.కోటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ కార్యాలయం, ఆర్టీసీ కాంప్లెక్స్, బాపూజీ భవన్‌లో ఎమ్మెల్సీ రఘురాజు ముఖ్య అతిథిగా పాల్గొని గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ భారతదేశంకు స్వాతంత్ర్యం సాధించడం కోసం ఎన్నో కష్టాలు అవమనాలు భరించి అహింసతోనే ప్రపంచాన్నే జయించవచ్చని జాతిపిత మహాత్మగాంధీ నిరూపించేరని ఆయన కొనియాడారు. ప్రపంచలో ఎన్నో ఉద్యమాలకు పౌరహక్కుల పోరాటాలకు గాంధీజీ ఒక స్పూర్తి ప్రదాతగా నిలిచారని ఆయన తెలిపారు. ప్రతీ ఒక్కరూ గాంధీజీ అడుగు జాడలోనే నడవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోమేశ్వరరావు, వైస్ఎంపిపి సధారాజు, ఎస్.కోట సర్పంచ్ సంతోషికుమారి, ఎంపిడివో కార్యాలయం సిబ్బంది, ఆర్టీసీ సిబ్బంది, ఎంపటిసిలు, వార్డుమెంబర్లు, పలువురు వైసిపినాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయులు ఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలి

విజయనగరం అర్బన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త



మహాత్మగాంధీ, లాల్‌బహుదూర్‌శాస్త్రి జయంతులను పురస్కరించుకుని సోమవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో గాంధీజీ, లాల్‌బహుదూర్‌శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ సమసమాజ స్థాపన కోసం మహనీయులు ఎంతో కృషి చేశారని, వారిని ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు సాగాలన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కనిపించడం లేదని, రాజ్యాంగాన్ని ప్రభుత్వం గౌరవించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న అనిశ్చిత పరిస్థితుల నుంచి గటెక్కాంటే ప్రజాపాలన రావాల్సిందేనన్నారు. సీఎం జగన్ కబంధ హస్తాల్లో చిక్కుకున్న రాష్త్ర ఆటనికి జనసేన, టీడీపీ కూమిటితో విముక్తి కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్మంలో జనసేన నేతలు డి.రామచంద్రరాజు, మాతా గాయత్రి, పితాల లక్ష్మి, దుప్పాడ జ్యోతి, పిడుగు సతీష్, ఆడబాల వెంకటేష్, ఏంటి రాజేష్, ఎం.పవన్‌కుమార్, వజ్రపు నవీన్‌కుమార్, పృధ్వీ బార్గవ్, కె.సాయి సురేష్‌కుమార్, హేమంత్‌కుమార్, కోలగట్ల తేజ తదితరులు పాల్గొన్నారు.

## బాపూజీ కన్న కలలు సాకారం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

### జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విజయనగరం అర్బన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త



సోమవారం గ్రామ స్వరాజ్యం కోసం బాపూజీ కన్న కలలను సాకారం చేసే దివగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు చేపడుతోందని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. గ్రామీణ చెంతకే పరిపాలన వ్యవస్థను తీసుకొచ్చి సుపరిపాలన అందించడం ద్వారా గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలన్న మహాత్ముని ఆశయాలను వాస్తవ రూపంలోకి తీసుకొచ్చిన ఘనత మన ముఖ్యమంత్రిదేనని పేర్కొన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ 154వ జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గాంధీజీ చిత్రపటానికి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు సీఈఓ రాజకుమార్, డిపిఒ నిర్మలాదేవి, పలువురు జిల్లా పరిషత్ సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ శాంతియుత ఉద్యమాల ద్వారా అహింసా ద్వారా ఎలాంటి కార్యాన్నయినా సాధించవచ్చని నిరూపించిన గొప్ప వ్యక్తి మహాత్మాగాంధీ అని పేర్కొన్నారు. భారతీయులు ఎక్కడ ఉన్నా మహాత్మాగాంధీని స్మరించుకోవడం వారి కర్తవ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాకార్యక్రమాల సమన్వయ కర్త దోల మన్మథకుమార్, జడ్పీ సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధీజీకి ఎస్.ఎస్.ఎ ఉద్యోగుల వినతి

గజపతినగరం, అక్టోబర్ 2 ప్రభాతవార్త



మండలంలో వివిధ విభాగాల్లో పని చేస్తున్న ఎస్.ఎస్.ఎ ఉద్యోగులు గాంధీ జయంతిని పురస్కరించుకుని స్థానిక జాతీయ రహదారి పక్కన గల గాంధీ విగ్రహానికి వినతి పత్రం సోమవారం అందజేశారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మొరపెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు సూరిరెడ్డి, అమర్నాద్, లక్ష్మి, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 5న స్టీల్‌ప్లాంట్ కోసం భారీ బహిరంగ సభ

కొత్తవలస, అక్టోబర్ 2 ప్రభాతవార్త



సీపీఎం పార్టీ కొత్తవలస మండలం కమిటీ ఆధ్వర్యంలో ఉత్తరపల్లి గాంధీనగర్ గ్రామంలో పోస్టర్ల ఆవిష్కరణ చేయడం జరిగింది. దీని ముఖ్య ఉద్దేశ్యం సీపీఎం పార్టీ జిల్లా కమిటీ నాయకులు గాడి అప్పారావు మాట్లాడుతూ విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను కేంద్ర బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని తెలుగు ప్రజలు పోరాడి 32 మంది రైతన్నలు ప్రాణత్యాగాలతో 16 వేల మంది రైతులు 22 వేల ఎకరాల భూమి త్యాగాలతో లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను రక్షించుకుని తీరుతామని స్టీల్‌ప్లాంట్ కార్మికులు ఈ ప్రాంత ప్రజలు గత 10,15 రోజులుగా పోరాడుతున్నారు.అయినా కేంద్ర ప్రభుత్వం వైఖరిలో మార్పురాలేదని సరికదా దీనిని అమ్మడం సాధ్యం కాకపోతే మూసివేస్తామని ప్రజల మెడలపై సాక్షిగా బెదిరింపులు పూనుకున్నారు. ఆలస్యం అవుతున్న కొద్ది ప్రజలు కార్మికులు నీరసపడిపోయి ఉద్యమాన్ని ఆపివేస్తారని మోడీ ప్రభుత్వం భావించింది అయితే వారి అంచనాలను భిన్నంగా రెట్టింపు ఉత్సాహంతో పట్టుదలతో కార్మికులు పోరాడుతున్నారు. ఈ నెల 6న స్టీల్‌ప్లాంట్ మెయిన్‌గేట్ దగ్గర కూర్మన్న పాలెం వద్ద సాయంత్రం ఐదు గంటలకు భారీ బహిరంగ సభ జరగనుంది. ఈ భారీ కార్మికులు ప్రజలు వ్యాపారులు సానుభూపరులు విద్యార్థిని విద్యార్థులు నిరుద్యోగ యువకులు అందరూ హాజరు కావాలని జయప్రదం చేయాలని సీపీఎం పార్టీగా విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పి.వి రమణ పి.సూర్యనారాయణ, ఎస్.నర్సింగరావు, కె.పైడిరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

కురుపాం, అక్టోబర్ 2 ప్రభాతవార్త



సరస్వతీ విద్యానికేతన్ ఆధ్వర్యంలో సామాజిక ఆరోగ్య కేంద్రంలో గాంధీజీ విగ్రహానికు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు, ఆపిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అశోక్, ఐసిటిసి కౌన్సిలర్ ఎ.మోహన్, పాఠశాల యాజమాన్యం ఎస్.శ్రీనివాస్, వి.శ్రీనివాస్, ప్రిన్సిపాల్ రామారావు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ సాగులో ఏటీఎం పద్ధతి మేలు

గుర్ల, అక్టోబర్ 2 ప్రభాతవార్త



ప్రకృతి వ్యవసాయ సాగులో ఏటిఎం పద్ధతిలో కూరగాయలు పంటలు సాగు వల్ల లాభాలు వస్తుంటాయని ప్రకృతి వ్యవసాయ డివిజనల్ ట్రైనర్ సత్యనారాయణ తెలిపారు. సోమవారం గరిడ గ్రామంలో మీసాల కనకదుర్గ పొలంలో కూరగాయలు పంటలు ఏటీఎం పద్ధతిలో వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటీఎం మోడల్‌లో ఒక బెడ్ వెడల్పు నాలుగడుగులు మధ్యలో ఒక అడుగు కాలువ ఏర్పాటు చేసుకుని ఫొటోలో చూపేన ప్రకారం చేసుక్ను బెడ్డపై దంపజాతి, కూయగూరలు,ఆకుకూరల బహువార్షిక జొన్న, సజ్జ తదితర పండ్లు నిర్ణీత కొలతలు ప్రకారం చేసుకున్న 365రోజులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు మంచిగా ఆదరించడం వల్ల నిరంతరం కూరగాయలు దిగుబడిన పొందవచ్చునన్నారు. నేలను 365 రోజులు కప్పి ఉంచి ఇలా చేయడం వల్ల పౌష్టిక ఆహారంతో పాటు మంచి నేలలు కూడా తయారవుతాయన్నారు. యాజమాన్యం పద్ధతిలో సలువుగా చేసుకుని ఈ విధంగా మోడల్స్ చేయడం వల్ల తక్కువ ప్రదేశంలో ఎక్కువ ఆదాయం ఎక్కువ రకాల పంటలు పండించుకోవచ్చని రైతులకు వివరించారు. అలాగే చీడ పీడలు బెడద తక్కువగా ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సూర్యకుమారి రైతులు పాల్గొన్నారు.

## మహాత్మా! మన్నించు

### గాంధీ జయంతి వేడుకలకు నగరపాలక సంస్థ అధికారులు దూరం

విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త



విజయనగరం నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం జరిగిన జాతిపిత మహాత్మగాంధీ జయంతి వేడుకలకు పలు విభాగాల అధికారులు గైర్హాజరయ్యారు. మేయర్ వెంపడాపు విజయలక్ష్మి పాల్గొని ఈ కార్యక్రమంలో దిగువస్థాయి ఉద్యోగులు, సిబ్బంది హాజరయ్యారు. దీంతో మేయర్ విజయలక్ష్మి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దేశం యావత్తూ జాతిపితకు నివాళులు అర్పిస్తే నగరపాలక సంస్థ అధికారులకు తీరిక లేకపోవడం చాలా బాధకరమని విజయలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండేళ్ళ నుంచి గాంధీ జయంతి వేడుకలకు అధికారులు హాజరు కావడం లేదని ఆమె అసహనం వ్యక్తం చేశారు. ఇది సరైన పద్ధతి కాదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రోటోకాల్ ప్రకారం మేయర్ పాల్గొనే అధికారిక కార్యక్రమాలకు సంబంధిత అధికారులు విధిగా హాజరు కావాల్సి ఉన్నప్పటికీ నగరపాలక సంస్థ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పట్ల పలువురు విమర్శిస్తున్నారు. సోమవారం జరిగిన గాంధీ జన్మదినోత్సవ వేడుకల్లో గాంధీ చిత్రపటానికి విజయలక్ష్మి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## గురుకుల సమస్యల పరిష్కారానికి కృషి

### ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ శంకరరావు

విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త



గురుకులంలో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డి.వి.జి శంకరరావు అన్నారు. గురుకులంలో దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గిరిజన అధ్యాపకుల సంఘం నాయకులు సోమవారం డాక్టర్ శంకరరావుకు ఒక వినతి పత్రాన్ని అందజేశారు. గత మూడు సంవత్సరాలుగా గురుకులానికి కార్యదర్శి లేరని రాష్ట్రంలో 39 కళాశాలలకు గాను, కేవలం పది కళాశాలల్లో మాత్రమే రెగ్యులర్ ప్రిన్సిపాల్ ఉన్నారని గిరిజన అద్యాపకుల సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ టి. శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ వై.పారయ్య, కోశాధికారి ఎ.గణపతినాయుడు తెలిపారు. 62 సంవత్సరాల పదవీ విరమణ వయస్సు పెంపుదల గురుకుల ఉద్యోగులకు అమలు కావడం లేదని, ప్రభుత్వం వెంటనే కల్పించుకుని పదవీ విరమణ వయస్సు పెంపుదల చేయాలని కోరారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ డాక్టర్ శంకరరావు మాట్లాడుతూ గురుకులంలో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానన్నారు. వ్యక్తిగతంగా గరుకులాన్ని సందర్శించి సమస్యల పరిష్కారానికి ప్రయత్నాలు చేస్తానని హామీ ఇచ్చారు.

## కుట్రపూరితంగా చంద్రబాబు అరెస్టు : టీడీపీ మాజీ ఎమ్మెల్యే గీత

విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కుట్రపూరితంగానే అరెస్టు చేశారని విజయనగరం టీడీపీ మాజీ ఎమ్మెల్యే మీసాల గీత అన్నారు. చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా, ఆయన సతీమణి నారా భువనేశ్వరి రాజమండ్రిలో చేపడుతున్న దీక్షకు మద్దతుగా కన్యకాపరమేశ్వరి కోవెల వద్ద మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడమే కాకుండా కన్యకాపరమేశ్వరి కోవెలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆమె విమర్శించారు. రాజకీయంగా చంద్రబాబునాయుడును దెబ్బ కొట్టేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆమె ఆరోపించారు. రాజకీయ కక్షలతో చంద్రబాబుపై కేసులు పెట్టడం వైసిపి ప్రభుత్వ దిగజారుడు తనానికి నిదర్శనమని ఆమె దుయ్యబట్టారు. వైసిపి చెత్త రాజకీయాలను పరిపాలనను ప్రజలు గమనిస్తున్నారని, 2024 ఎన్నికల్లో వైసిపి నేతలు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని గీత హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## జీతాలు చెల్లించకుంటే పోరాటం ఉధృతం


విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త



ప్రభుత్వ ఆసుపత్రిల్లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు, సెక్యూరిటీ గార్డులకు, సూపర్‌వైజర్లకు జీతాలు చెల్లించకపోతే పోరాటాలు ఉదృతం చేస్తామని ఏపి మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి అనుబంధం) రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పూదోట ప్రకాష్ హెచ్చరించారు. సోమవారం డిఎన్ఆర్ అమర్‌భవన్‌లో ఎఐటియు జిల్లా ప్రదాన కార్యదర్శి బుగత అశోక్ ఆధ్వర్యంలో ఏపి మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ విజయనగరం జిల్లా సర్వసభ్య సమావేశం బి.లక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పూదోట ప్రకాష్ మాట్లాడుతూ సకాలంలో కార్మికులకు జీతాలు చెల్లించకపోవడం వల్ల ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నెలలు తరబడి పనులు చేయించుకుంటే జీతాలు చెల్లించుకోకపోవడం సరైన పద్ధతి కాదని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎఐటియు జిల్లా అధ్యక్షుడు ఎస్.రంగరాజు, జిల్లా కార్యదర్శులు పురం అప్పారావు, బాలి గౌరినాయుడు, పిఆర్ఓ కాళ్ల పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్‌లో సేవ్ జర్నలిజం డే

విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త



విజయనగరం ప్రెస్‌క్లబ్‌లో ఎపియుడబ్ల్యుజె జిల్లాశాఖ ఆధ్వర్యంలో సేవ్‌జర్నలిజం డే కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పలువురు నాయకులు కనీస హక్కులు లేకుండా పాత్రికేయుల మీద మానసిక భౌతిక దాడులకు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్థలాలు మంజూరు విషయంలో లేనిపోని ఆంక్షలు తీసుకువస్తున్నారని తెలిపారు. ప్రతీ ప్రాతికేయుడు తమ విశ్వసనీయతను కోల్పోకుండా విలువలతో కూడిన జర్నలిజం బాటలో నడిచి తమ హక్కులను కాపాడుకునేందుకు ఐక్యతతో ముందుకెళ్ళాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పి.ఎస్.ఎస్.వి ప్రసాద్, సీనియర్ పాత్రికేయులు ఎలిశెట్టి సురేష్‌కుమార్, గాలిదేవి వరప్రసాద్, వెంకటేశ్వర మహాపాత్రో, ఎం.ఎస్.ఎన్.రాజు, ఎం.విజయభాస్కర్, ఆరిపాక రాము, తులసీదాసు, లింగాల నర్సింగరావు, గొట్టాపు త్రినాద్, పంచాది అప్పారావు, కె.జె.శర్మ, భరద్వాజ్ చక్రవర్తి, సముద్రాల నాగరాజు, బి.డేవిడ్‌రాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గాంధీజయంతి సందర్భంగా మహాత్ముని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## గాంధీజీ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

### లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ శ్రీనివాసరావు

విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త



మహాత్మగాంధీ ఆశయసాధన కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని లీడ్‌బ్యాంకు జిల్లా మేనేజర్ శ్రీనివాసరావు కోరారు. మహాత్మగాంధీ జయంతి కార్యక్రమంలో భాగంగా శిల్పరామంలోని మహాత్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్ముని జీవన విధానం ప్రతీ ఒక్కరికి ఆదర్శం కావాలన్నారు. గాంధీ సిద్దాతాలు నేటి సమాజానికి ఎంతో అవసరమని చెప్పారు. ఈ క్యాక్రమంలో పలువురు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## గాంధీ విగ్రహానికి వినతి

మక్కువ, అక్టోబర్ 2 ప్రభాతవార్త :



మండలంలో గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి తెలుగుదేశంపార్టీ నాయకులు వినతిని అందించారు. ఈ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఈ ప్రభుత్వానికి బుద్ధి వచ్చులా చూడాలని ఈ సందర్భంగా టీడీపీ నాయకులు అన్నారు. గాంధీజీ స్థాపించిన గ్రామ స్వరాజ్యం అవలంబించడం జరగడం లేదని ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు మావుడి ప్రసాదరావు, మండల అధ్యక్షుడు వేణుగోపాలరావు, చింతల తవిటినాయుడు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్యమేవ జయతే సామూహిక నిరాహారదీక్ష

లక్కవరపుకోట, అక్టోబర్ 2 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ఎల్.కోట పరిధిలోగల సంతపేట జంక్షన్ వద్ద సోమవారం గాందీ జయంతి సందర్భంగా టీడీపీ మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి ఆధ్వర్యంలో చంద్రబాబునాయుడు అరెస్టుకి నిరసనగా జైల్లో చంద్రబాబు చేస్తునన సత్యమేవ జయతే దీక్షకు మద్దతుగా టీడీపీ నాయకులు సత్యమేవ జయతే పేరుతో సామూహిక నిరాహారదీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి లలిత కుమారి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ దీక్షకు నియోజక వర్గ జనసేన పార్టీ నాయకులు ఒబ్బిన సత్యనారాయణ మద్దతు తెలుపుతూ దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిరసన దీక్షలో ఉన్న వారంతా సత్యమేవ జయతే అంటూ వైకాపా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సామూహిక రిలే నిరాహారదీక్షలో రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పల రాంప్రసాద్, మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, మాజీ ఎంపిపి కొల్లి రమణమూర్తి, ఎల్.కోట మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు చొక్కాకుల మల్లు నాయుడు, ఉపాధ్యక్షుడు తూర్పాటి రామారావు మాస్టార్, ప్రదాన కార్యదర్శి కొటా ్యడ ఈశ్వరరావు, మాజీ ఎంపిటిసి మళ్ళా రామకృష్ణ, ఎల్.కోట గ్రామ అధ్యఒఉడు పుట్టా శ్రీనివాసరావు, యూనిట్ ఇన్‌చార్జిలు సంగం వెంకట సూర్యసతీస్, గొట్టాం అక్కిరెడ్డి వెంకరటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఏపియుడబ్ల్యుజె ఆధ్వర్యంలో సేవ్ జర్నలిజం డే

పార్వతీపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త



రాష్ట్ర ఏపియుడబ్ల్యుజె పిలుపు మేరకు పార్వతీపురం ఏపియుడబ్ల్యుజె ఆధ్వర్యంలో సేవ్ జర్నలిజం డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం గాంధీ బొమ్మకు వినతి పత్రం అందజేయడం జరిగింది. సోమవారం నాడు పార్వతీపురంలో ఉన్న జర్నలిస్టుల అంతా కలిసి ఏపియుడబ్ల్యుఎ జాతీయ కౌన్సిల్ సభ్యులు గంగి శ్రీనివాసరావు, మన్యం జిల్లా కన్వీనర్ అల్లువాడ కిశోర్, సీనియర్ పారతియులు సత్యనారాయణ, పాణిగ్రహి, ఆర్గనైజర్ సెక్రటరీ బత్తుల రాజశేఖర్ పిలుపు మరకు జర్నలిస్టులు ఎమ్మార్లో కార్యాలయంలో మహాత్మ గాందీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొని సేవ్ జర్నలిజం అంటూ నినాదాలు చేశారు. అనంతరం సభ్యులు మాట్లాడుతూ మహాత్మగాంధీ కృషి వల్లే భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని ఆయన చేసిన పోరాటాలను మనం స్పూర్తితో ముందుకు తీసుకెళ్ళాలని కొనియాడారు. జర్నలిస్టులపై దాడులు దౌర్జన్యాలు అరికట్టాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు గోపాల్, మూర్తి, భగవాన్‌దాస్, రవి, సత్యనంద్, అనంత్, నూకరాజు, చింతాడ వేణు, ఉపేంద్ర, దీవాని, ఎస్.స్.నాయుడు, రామకృష్ణ. గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## లాడ్జీలు తనిఖీలు

రామభద్రపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త

ఇటీవల కాలంలో కొన్ని లాడ్జిలలో అవాంఛనీయ సంఘటనలు జరగడమే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కొంత మంది అక్రమంగా లాడ్జిలలో చొరబడి అవినీతి క్యాక్రమాలు చేడం మత్తు పదార్థాలను సరఫరా అక్రమ సంబందాలకు దోహదపడటం అలాంటి అసంఘటిత కార్యక్రమాలు జరుగుతున్నందున ఎస్.ఐ ప్రతీ లాడ్జిలో ముమ్మరంగా తనిఖీ నిర్వహించి లాడ్జి రికార్డులు పరిశీలించినట్లు ఎస్.ఐ బి.సురేంద్రనాయుడు తెలిపారు.

## పాచిపెంటలో ఘనంగా గాంధీ జయంతి

పాచిపెంట, అక్టోబర్ 2 ప్రభాతవార్త



మండల కేంద్రమైన పాచిపెంట మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం గాంఈ జయంతి పురస్కరించుకుని ఎంపిపి బి.ప్రమీల జాతిపతి మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాలల వేసి ఘన నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ జీవితం ప్రపంచానికే స్పూర్తిదాయకం అహింసా మార్గంలో నడించి విజయం సాధించ నిరూపించిన విధానం ఎందరిలోనో స్వాతంత్ర్య కాంక్షను రగిలిచింది కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి పాచిపెంట వీరంనాయుడు, పాచిపెంట ఎంపిటిసి గండి ఏడుకొండలు, ఎంపిడిఒ సిబ్బంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశానికే గాంధీజీయే జీవిత మన రాష్ట్రానికి చంద్రబాబే జీవితం

రామభద్రపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త



మండంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో మన నాయకుడు చంద్రబాబునాయుడు దీక్షకు మద్దతుగా రాష్ట్ర కార్యవర్గ చింతల రామకృష్ణ మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులతో మిగతా వారు పోల్చడం అమానుషమని మళ్ళీ యావత్ ఆంధ్ర ప్రజలు అందరూ ముఖ్యమంత్రి చేసి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీజీ జయంతి

గజపతినగరం, అక్టోబర్ 2 ప్రభాతవార్త



జాతిపిత మహాత్మగాంధీ జయంతి వేడుకలు సోమవారం మండలంలో వాడవాడలా ఘనంగా జరిగాయి. మాజీ మంత్రి జనసేన నాయకురాలు పడాల అరుణ స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద గాంధీ విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించారు. అలాగే మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కెఎ.నాయుడు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణలు కూడా గాంధీ విగ్రహానికి పూల మాలమాటలతో నివాళులు అరిపంచారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన కార్యరకమంలో ఎంపిపి బెల్లాన జ్ఞాన దీపిక, జడ్పీటీసీ గార తవుడు గాంధీ విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించారు. అనంతరం 22 మంది పారిశుద్ధ్య కార్మికులకు ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ నరవ కొండమ్మ ఉప సర్పంచ్ మండల సరేష్, గాంధీ చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ దేవర ఈశ్వరరావు గాంధీ విగ్రహానికి పాలాభేషికం చేసి పూలమాలతో నివాళులు అర్పించారు.

## మహాత్ముని సేవలు మరువలేనివి

దత్తిరాజేరు, అక్టోబర్ 2 ప్రభాతవార్త



గాంధీ మహత్ముని సేవలు మరువలేనివని పిఎసిఎస్ చైర్మన్ సుమల శ్రీనివాసరావు అన్నారు. మహాత్మగాంధీ జయంతి సందర్భంగా కె.కృష్ణాపురం యుపి స్కూల్లో గాంధీ విగ్రహానికి, లాల్‌బహూదాద్ శాస్త్రికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యస్థాపన ధ్యేయంగా గ్రామాల్లో సచివాలయాలను నిర్మించి ప్రజలకు సుపరిపాలన అందిసు ంతన్నారని ప్రతి పేదవాడి కళ్లల్లో ఆనందం నింపేలా ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసి వాలంటీరి వ్యవస్థను ఏర్పాటు చేసి నేరుగా అర్హులైన లబ్దిదారులకు పార్టీలకతీతంగా ఇంటికి అందిస్తున్న సీఎం జగన్మోహన్ఎడ్డికి ప్రజలు ఎన్నికల్లో ఓటు వేసి ఆయన రుణం తీర్చుకోవాలని అన్నారు. పరిపాలన పర్యవేక్షణలో సుపరిపాలన ఉండాలనే దిశగా మనమంతా నడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు

3-10 Pg 9cheli :Layout 1 1/1/02 6:19 AM Page 1



# ఒకే వర్ణంలో ఒకింత అందం..



అందం కోసం ఇండోర్ మొక్కలపైనే కాదు.. వాటిని ఉంచే తొట్టెలపైనా దృషిపెట్టాలంటున్నారు నిపుణులు. ఇవన్నీ ఒకే వర్ణంలో ఉంటే ఒకింత అందం పెరుగుతుంది అంటున్నారు.

**పింగాణీలో...** తొట్టెలనిప్పుడు పలు రకాల పదార్థాలతో సృజనాత్మకంగా తయారు చేస్తున్నారు. గదికి తగ్గట్టుగా వాటిని ఎంచుకుంటే ఇంటి అందాన్ని మరింత పెంచుకోవచ్చు. అయితే ఆకారం ఏదైనా భిన్న పరిణామాల్లో ఉన్న రెండు మూడింటిని ఒకే వర్ణంలో ఉన్నవి తెచ్చుకోండి. ఇంటి కళే మారిపోతుంది. పాత జాడీలు ఇంట్లో వృథాగా పడి ఉన్నాయా? వాటినీ బయటికి తీసి మొక్కలతోపాటు పూల కొమ్మలను ఉంచి డైనింగ్ లేదా రీడింగ్ టేబుల్‌పై సర్దితే చాలు. అలనాటి సంప్రదాయానికి కొత్త అందాన్ని అద్దినట్లు అనిపిస్తుంది.

**లోహాలతో...** ఇత్తడి, రాగి, కంచు వంటి లోహాల తొట్టెలు చూడముచ్చటగా ఉంటాయి కదూ! మట్టి తొట్టెతో సహా మొక్కను ఈ లోహ కుండీల్లో సర్దితే సరి. బాల్కనీ కిటికీ వద్ద, ముందు గది సోఫా పక్కగా వీటిని ఉంచితే గదికి కొత్త రూపు ఇచ్చినట్లు అవుతుంది. కొత్తవే కొనక్కర్లేదు. ఇంట్లో వృథాగా పడిఉన్న అలనాటి సంప్రదాయ పాత్రలనూ ఇలా కుండీలా మార్చేయొచ్చు.

**గాజులో..** పగులుతాయేమో అని భయపడతాం కానీ.. గాజు కుండీలూ ఇంటి అందాన్ని పెంచుతాయి. పైగా ఇప్పుడు సెల్ఫ్ వాటరింగ్‌ని ట్రెండ్ కూడా. వీటిలో ఇండోర్



మొక్కలను పెంచి ముందుగది లేదా భోజనబల్లపై అమర్చి చూడండి. లోపల నుంచి మట్టి కుండీలు పైకి పాదర్శ కంగా కనిపించినా అది అందమే. వీటన్నింటినీ సైజులవారీగా వరసగా ఒకేచోట సర్దితే చాలు. ❑

**చెలి చిట్కా**



ఇంట్లో అల్లం, వెల్లుల్లి పేస్ట్ చేసేటప్పుడు.. అందులో చిటికెడు పసుపు, కొద్దిగా వంటనూనె, ధనియాలు కూడా చేరిస్తే ఎక్కువ కాలం సువాసనతో నిల్వ ఉంటుంది.

# కష్టాల్లో ఉన్నవారి కన్నీళ్లు తుడుస్తూ..



**సాయం చేయడానికి డబ్బులుంటే సరిపోదు.. స్పందించే గుణమూ ఉండాలని నిరూపిస్తున్నారు గోవిందు థెరిస్సా. వయసు ఏడు పదులు దాటినా.. కష్టాల్లో ఉన్నవారి కన్నీళ్లు తుడవడానికి వయోభారాన్ని సైతం లెక్క చేయకుండా శ్రమిస్తున్నారు. స్ఫూర్తిదాయకమైన ఆవిడ ప్రయాణమిది..**

మనిషికి మరణం ఉంటుంది కానీ మానవత్వానికి కాదన్న మదర్ థెరిస్సా మాటలే తనకి స్ఫూర్తి అని చెబుతారు గోవిందు థెరిస్సా. ఆమెది యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం ధర్మారం. ఉద్యోగ విరమణ తర్వాత హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నా.. సేవా కార్యక్రమాల నిర్వహణ నిమిత్తం ఎక్కువగా ఊళ్లోనే గడుపుతుంటారు. ఈ క్రమంలోనే ఆ గ్రామంతో పాటు చుట్టుపక్కల పల్లెల్లోని నిరుపేదల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తుంటారు. చిన్నప్పటి నుంచీ కూడా ఎదుటివారికి కష్టమొస్తే చలించిపోయే తత్వం నాది. అందుకే ఎవరికి ఏ అవసర ముందన్నా వెంటనే అక్కడికి వెళ్లిపోయే దాన్ని. కుటుంబం, పిల్లలు, వృత్తి బాధ్యతల్లో ఏళ్ల సమయం గడిచిపోయింది. ఖాజీపేట సికింద్రాబాద్‌లోని బాలికల పాఠశాలల్లో పనిచేశా. మా ఇద్దరమ్మాయిలూ విదేశాల్లో స్థిరపడ్డారు. మావారు రామూర్తి ఇరవై ఏళ్ల క్రితం మరణించారు. ఆ బాధనూ, ఒంటరితనాన్నీ మర్చిపోవడానికి హైదరాబాద్‌లోని దేశ జనసేనా మండలిలో కొన్నాళ్ళు పనిచేశా. అప్పుడే. నాకొచ్చే జీతాన్నీ, సమయాన్నీ సేవకోసమే అంకితం చేయాలనుకున్నా' అంటారామె..

**ఉపకార వేతనాలు ఇస్తూ..** ప్రభుత్వ బడులకు వచ్చేది ఎక్కువగా పేద పిల్లలే. వీరిలో కొందరు కనీస ఖర్చులకూ డబ్బులేక మధ్యలోనే చదువుకి స్వస్తి చెబుతుండటం చూసి బాధనిపించేది. అందుకే, ప్రతిభావంతులైన పేద విద్యార్థినులను గుర్తించి ఉపకార వేతనాలు అందించడం మొదటుపెట్టా అంటారు థెరిస్సా. ఇలా ఇప్పటివరకూ సుమారు 200 మందికిపైగా విద్యార్థులకు చేయూతనిచ్చారు. ఇందుకోసం ఏటా మూడు లక్షల రూపాయలకు పైగా వెచ్చిస్తున్నారు. అలాగే ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న కుటుంబాల్లోని మహిళలకు నైపుణ్యాల శిక్షణ ఇచ్చి వారి కాళ్లపై వాళ్లు నిలబడేలా చేస్తున్నారు. నిలువ నీడలేక అష్టకష్టాలు పడుతున్న 113 కుటుంబాల ఇంటి నిర్మాణానికి అవసరమైన సిమెంట్ అందించి సాయపడ్డారు.

**వారందరి సాయంతో..** సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్న ఆలోచన రాగానే నా జీతం. తర్వాత పింఛను డబ్బుల్నీ ఇందుకోసమే ఖర్చు పెట్టాలని నిర్ణయించుకున్నా. నా ఆలోచనను పిల్లలకు చెబితే సంతోషించారు. తామూ కొంత సాయం చేస్తామని ముందుకొచ్చారు. నా స్నేహితులు జూలియన్, శాంతిరెడ్డితో పాటు ఇరుగుపొరుగువారూ, బంధువులు అంతా తలా ఓ చేయి వేస్తుంటారు. అని చెబుతారు థెరిస్సా. ఈ సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలోకి ఆహ్వానించడమే కాదు.. ఈమెను జిల్లా డైరెక్టర్‌గానూ ఎంపిక చేశారు.



**నేత్ర పరీక్షలు...** పేదరికంతో అనారోగ్యాల్ని సైతం పట్టించుకోని వారెందరో పల్లెల్లో కనిపిస్తుంటారు. అలా ఓ ఇద్దరు మహిళలు అవసరమైన డబ్బులు లేవని అత్యవసరం శస్త్రచికిత్సలకు దూరంగా ఉండటం గమనించా. అందుకే కామినేని ఆసుపత్రుల సహకారంతో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించా. మోత్కూరు, అడ్డగూడురు మండలాల్లోని సుమారు 30కి పైగా గ్రామాల్లో ఉచిత కంటి శస్త్ర చికిత్సల శిబిరాలు నిర్వహించి 500 మందికి కంటి ఆపరేషన్లు చేయించా. 2 వేల మందికిపైగా కంటి అద్దాలు అందించా. అంటారామె. ధర్మారం గ్రామంలో ప్రజల దాహార్తిని తీర్చడానికిరూ.3.50 లక్షలు వెచ్చించి జోరు, మోటార్‌పైపు లైను ఏర్పాటు చేయించారు.❑

# రుచికి, ఆరోగ్యానికి మేలు..




**దోసకాయ పప్పు. దోసకాయ పచ్చడి, వింటేనే నోరూరుతుంది. అల్లం దట్టించి కూర చేసినా, ఇతర కూరగాయలతో కలిపి వండినా వహ్వా అనిపిస్తుంది. ఏడాది పొడవునా దొరికే దోస రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం. ఇదెంత మేలు చేస్తుందో చూద్దాం..**

- దోసలో విటమిన్లు, ప్రొటీన్లు, పీచరు, మాంగనీస్, ఐరన్ క్యాల్షియం, పొటాషియం, మెగ్నీషియంలు ఉన్నందున మంచి పోషకాహారం. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది.
- ఇందులో క్యాల్షియం, విటమిన్–కె అధికంగా ఉన్నందున ఎముకలు, దంతాలు దృఢంగా ఉంటాయి. అధిరశాతం నీరు ఉంటుంది. కనుక డీహైడ్రేషన్ సమస్య రాదు.
- యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్లెవనాయిడ్స్ యాంటీక్యాన్సర్ గుణాలు ఉన్నందున క్యాన్సర్‌తో సహా అనేక రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. చర్మం మీద చేరిన మలినాలు, మృతకణాలు నశించి మెరుపు వస్తుంది.
- రక్తపోటును, బ్లడ్‌సుగర్‌ను నివారిస్తుంది. టాక్సిన్స్‌ను నివారిస్తుంది. పీచు పదార్థం అధి కంగా ఉన్నందున శరీరంలో చేరిన వ్యర్థాలు తొలగుతాయి. కళ్లకు చలవ చేస్తుంది. ❑

# వీకెండ్‌లో స్కిన్ కేర్ ముఖ్యం





**ట్యాన్ తగ్గాలంటే..**

- స్పూను కాఫీ పొడిలో స్పూను తేనె, స్పూను బంగాళదుంప రసం, స్పూను గంధం పొడివేసి చక్కగా కలిపితే డీ ట్యాన్ ప్యాక్ రెడీ. ఈ ప్యాక్‌ను ముఖం, చేతులు, మడపైన పూతలా వేసి పది హేను నిమిషాలు అరనివ్వాలి. తరువాత తడి బట్టతో తుడిచేసి, నీటితో కడిగేయాలి.
- వారానికి రెండు–మూడుసార్లు ఈ ప్యాక్ వేసుకుంటే నలుపుపోయి, చర్మం నిగారింపు సంతరించుకుంటుంది. ప్యాక్ వేసుకునే సమయం లేనప్పుడు..టొమాటో రసాన్ని ముఖానికి రాసుకుంటే ట్యాన్ తగ్గుతుంది.
- నిమ్మరసంలో బంగాళదుంప రసం కలిపి ముఖానికి పెట్టుకున్నా ట్యాన్ పోతుంది.
- ఈ ప్యాక్‌లు వేసుకున్నప్పటికీ రాత్రి పడుకునేముందు చేతులు, కాళ్లకు నైట్‌క్రీమ్ రాసుకుంటే ట్యాన్ తొలగి చర్మం కాంతిమంతంగా మెరుస్తుంది.

**హెయిర్ కేర్ ...** యాపిల్ సైడర్ వెనిగర్‌లో కొద్దిగా నీళ్ల కలిపి, తలస్నానం చేసిన జుట్టుకు కుదళ్ల నుంచి చివర్ల వరకు పట్టాంచాలి. ఇలా చేయడం వల్ల తలస్నానం చేసిన తరువాత కూడా జుట్టుకు పట్టి ఉండే జిడ్డు వదులుతుంది. వారానికి ఒకసారి ఇలా చేయాలి. ❖ఉసిరి పొడిలో నిమ్మరసం వేసి పేస్టులా కలపాలి. ఈ పేస్టుని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు పట్టించి క్యాప్ పెట్టుకోవాలి. గంట తరువాత మైల్డ్ షాంపూతో తల స్నానం చేయాలి.

❖. ఈ ప్యాక్‌లో విటమిన్ సి పుష్కలంగా ఉండి కురులను దృఢంగా మారుస్తుంది. జుట్టురాలడం కూడా తగ్గుతుంది. త్వరగా తెల్లబడదు.

❑



# అరటి కాయ పెరుగు పచ్చడి

**కావలసిన పదార్థాలు :** అరటికాయలు – మూడు, పెరుగు–ఒకటిన్నర కప్పు, చింతపండు– కొద్దిగ, పచ్చిమిర్చి–పది, కరివేపాకు–రెండు రెబ్బలు, ఉప్పు, నూనె–తగినంత, పోపుగింజలు – ఓ స్పూను

**తయారు చేసే విధానం :** ఒక్కో అరటికాయని మూడు ముక్క లుగా కోసం ఉడికించాలి. ఓ పాన్‌లో నూనెవేసి పచ్చిమిర్చి, పోపుగింజలు, చింతపండు వేయించి గ్రైండ్ చేసి పెరుగులో కలపాలి. ఆ తర్వా ఉప్పు జతచేయాలి. అరటికాయ ముక్కల తొక్కతీసి పెరుగులో వేసి గరిటతో బాగా కలపాలి. దీనికి జీలకర్ర, కరివేపాకు పోపు పెడితే అరటికాయ పెరుగుపచ్చడి సిద్ధం. ❑

# ఫ్రిజ్‌లో ప్రతీది పెట్టేస్తున్నారా !



**రిఫ్రిజిరేటర్‌లో ప్రతిదీ.. తోసేయకండి. సీజన్‌తో పనిలేకుండా అన్ని రకాల ఆహార పదార్థాలను రిఫ్రిజిరేటర్‌లో పెట్టేస్తుంటారు కొందరు. అయితే అన్నింటిని రిఫ్రిజిరేటర్‌లో పెట్టాల్సిన అవసరం లేదని చెబుతూన్నరు నిపుణులు. ఐదురకాల ఆహారాలను రిఫ్రిజిరేటర్లో పెట్టాల్సిన అవసరం అసలు లేదు. అవేంటో చూండి.**

**ఫ్రిజ్‌లో పెట్టకూడని పదార్థాలు...**




- టొమాటోలను ఫ్రిడ్జ్‌లోపెట్టడడం వల్ల వాటిలోని సహజసిద్ధమైన రుచిపోతుంది. వాటిని బయట ఉంచితేనే తాజాగా రుచిగా ఉంటాయి.
- సాస్, జామ్, జెల్లీలను రిఫ్రిజిరేటర్ లో పెట్టాల్సిన అవసరంలేదు. ◗ సాస్, జామ్, జెల్లీలను రిఫ్రిజిరేటర్ లో పెట్టాల్సిన అవసరంలేదు. అరటి పండ్లు త్వరగా పండిపోతాయని రిఫ్రిజిరేటర్‌లో పెడుతుంటారు. ఇది మంచిదికాదు. అరటిపంట్లను గది ఉష్ణోగ్రత వద్ద ఉంచితేనే మంచిది.



- సాస్, జామ్, జెల్లీలను రిఫ్రిజి రేటర్‌లో పెట్టాల్సిన అవసరంలేదు. మీరు తులసి లేదా రోజ్మేరీని ఫ్రిజ్‌లో నిల్వ చేస్తే, అవి త్వరగా ఎండిపోతాయి. మీరు ఈ మూలికలను ఒక చిన్న గ్లాసులో కొద్దిగా గది ఉష్ణోగ్రత నీటిలో ఉంచవచ్చు. లేదా వంటగదిలో స్యూకాంతి నుంచి దూరంగా ఉంచవచ్చు.



- సాస్, జామ్, జెల్లీలను రిఫ్రిజిరేటర్ లో పెట్టాల్సిన అవసరంలేదు. కాఫీను, కాఫీ పౌడర్‌ను ఫ్రిజ్‌లో ఉంచకూడదు. ఒకవేళ ఉంచితే.. అది దాని చుట్టూ ఉన్న ఆహార పదార్థాల రుచిని తీసేసుకుంటుంది.
- సాస్, జామ్, జెల్లీలను రిఫ్రిజిరేటర్ లో పెట్టాల్సిన అవసరంలేదు. పుచ్చకాయలను కట్ చేయకుంటే వాటిని బయటే ఉంచాలంటున్నారు నిపుణులు, వాటిని ముక్కలు చేసిన తర్వాతనే ఫ్రీజ్‌లో నిల్వ చేయవచ్చని తెలిపారు. ◗ సాస్, జామ్, జెల్లీలను రిఫ్రిజిరేటర్ లో పెట్టాల్సిన అవసరంలేదు. . బ్రెడ్ స్లైసులను రిఫ్రిజిరేటర్‌లో ఉంచితే త్వరగా పాడైపోతాయి.



- . పీచ్, ప్లమ్, బ్లాక్‌బెర్రీ, అవకాడోలు రిఫ్రిజిరేటర్‌లోకంటే బయటే ఉంచాలి. ❑

# చదువులో ఇబ్బంది పడుతుంటే ..



**బడి నుంచి పిల్లలు ఇంటికి రాగానే హోం వర్క్‌లు, పాఠాలు చదవడం వంటి బాధ్యతలు మొదలయ్యాయి. కొంత మంది పుస్తకం తీయమంటే ఏదో వంకతో తప్పించుకు తిరుగుతుంటారు. ఇలాంటి పిల్లల మనసులోని ఇబ్బందిని తెలుసుకొని పరిష్కరించక పోతే చదువులో వెనకబడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.**

కొంత మంది కొవిడ్ ప్రభావంతో పుస్తకాలు, పరీక్షలకు దూరమైన పిల్లలకు తిరిగి పాఠాలు చదవాలంటే కాస్తంత ఇబ్బంది ఉండటం సహజమే. అయితే వారి నిరాశక్తతను అమ్మానాన్న కనిపెట్టగలగాలి. వారిని పుస్తకాల వైపు మళ్లించే ప్రయత్నం చేయాలి. చదువుకోండి అని చెప్పి ఇంకేదో పని చేసుకోకుండా.. పిల్లలతోపాటు కూర్చోవాలి. పాఠాలను పైకి చదువుతూ, వారితో చెప్పించాలి. పెద్దవాళ్ల ఉత్సాహాన్ని చూసి చిన్నారులు పాఠ్యాంశాలపై ఆసక్తిని తెచ్చుకుంటారు. సమయానికి హోం వర్క్ పూర్తిచేస్తే చిన్న చిన్న కానుకలు అందించడం, లేదా ఓ గంట ఆటలకు అనుమతించడం వంటివన్నీ చిన్నారుల్లో చదువుకోవాలనే ఆలోచనను తెస్తాయి.

**తరగతిలో...** కొందరు పిల్లలకు తరగతిలోనే సమస్య ఉంటుంది. పాఠాలు అర్థం కాకపోవడం లేదా తోటివారి వేగంతో సమానంగా పాఠ్యాంశాలను అనుసరించ లేకపోవడం కారణాలు కావొచ్చు. పిల్లల్లో చదువుపట్ల అనాసక్తి పెరుగుతున్నప్పుడు వారి ఉపాధ్యాయులను కలిసి మాట్లాడాలి. పిల్లల ప్రవర్తన, వారు తరగతిలో ఏకాగ్రతగా ఉంటూన్నరా లేదా వంటివన్నీ తెలుసుకోవాలి. అప్పుడే సరైన కారణాన్ని కనిపెట్టి, పరిష్కారాన్ని అందించవచ్చు. చదవడం, రాయడంలో సమస్య ఉందని తెలిస్తే ఇంటివద్ద సాధన చేయించాలి. వారితోపాటు కలిసి పాఠాలు చదవడం, రాయడానికి ఆసక్తిని పెంచేలా చేయడం వంటివి పిల్లలను తిరిగి చదువువైపు అడుగులేసేలా చేస్తాయి.

**వేరే మార్గంలో...** హోంవర్క్ చేయాలంటే కొందరు చిన్నారులకు కాసేపైనా ఒకచోట కూర్చోవడానికి ఇష్టపడరు. అటువంటప్పుడు కోపాన్ని ప్రదర్శించ కూడదు. చదువు మాన్పించేస్తా అంటూ బెదిరింపు మాటలతో బాధపెట్ట కూడదు. ముందు వారిలో ఏకాగ్రత పెరిగేలా చేయడానికి కృషి చేయాలి. తోటపని చేయించడం, కథలు చదివి వినిపించడం వంటివి అలవరచాలి. రోజూ తమతో కలిసి చిన్న చిన్న వ్యాయామాలు చేయాలంటూ తల్లిదండ్రులు పిల్లలతో వర్కవుట్లు చేయాంచాలి. ఆడుతూ పాడుతూ చేసేవ్యాయా మాలను అలవాటు చేయాలి. వారి ఆసక్తులను గుర్తించి ప్రోత్సహించాలి. సరదాగా మొదలు పెట్టినా.. ఇవన్నీ వారిలో క్రమేపీ ఏకాగ్రతను పెంచుతాయి. అలా చదువుకోవడానికి ఆసక్తినీ తెచ్చుకుంటారు.❑

# దైవం మానుషరూపం

**అఖిలాండ కోటి** బ్రహ్మాండ నాయకుడైన భగవంతుడి బిడ్డలుగా, మానవ జన్మ ఉంటుంది. పశుపక్షా కాయలకూ. వృక్ష జాలాని కీ లేనిమాట, మనుషులకు దైవం ఇచ్చాడు. అలాగే జ్ఞానసంపదతో మసలుకుంటూ, మంచీచెడుల వివక్షలను గ్రహించే శక్తి కూడా మానవులకే సాధ్యం. పుట్టుక అనేది కర్మాను సారంగా సంభవిస్తుంది కనుక నరులుగా, జన్మించిన వారందరు ఒకేలా ఉండరు.

కులమతాలు, భోగ భాగ్యాలు, సిరిసం పదలు, ధనికపేద వర్గాలు, మనుషులు సృష్టించుకున్న మార్గా లేకాని భగవంతుడికి అందరూ సమానులే. ఎవరూ కావాలని, ఫలానా చోట, గొప్పవారిగా, అగ్రకులాలలో అందరి కంటే వచ్చేవి కావు. పూర్వజన్మ ఫలాలుగానే అవి లభిస్తాయి. అంగ వైకల్యం మానసిక దౌర్భల్యాలు, పేద రికం మానవులకు శాపాలుగా కాకుండా. సాటి మనుషుల కరుణదయ, సహాయసహ కారాలు, మంచి గుణాలతో, వాటిని కనునురుగు కావించాలంటే, మనుషులతో మానవత్వం ఉంటేనే, దైవత్వం వారిలో చోటు చేసుకుని, మనిషే గోచరిస్తాడు. అన్ని జన్మలలో మానవజన్మ ఉత్తమం కనుక, తోటివారిని కూడా తమలాగే అనుకుని ఆదరాభిమానాలు, ప్రేమవంటి భావాలతో, సేవానిరతితో, మానవ జీవితం పునీతం కాగలదు. తానే అన్నిటా అధిపతిని అనుకుని, పక్కవారి పట్ల నిరాదరణ నిర్లక్ష్య ధోరణులతో, అహం కార స్వభావులైనవారికి దైవకృప లభించదు. వారెన్ని పూజలు చేసినా వ్యర్థమే. నరులను, పరాయిలుగా దూరంగా మసలే వారికి, పరమాత్ముడు కూడా దూరమే. దురదృష్టవ శాత్తు కలికాలంలో పరిస్థి తులన్నీ తారుమారయి మానవ మనుగడ అస్తవ్యస్తమై, మనుషుల మధ్య అగాధాలు పెరిగి కుటుంబ సౌఖ్యాల, సంఘ జీవనాలు స్వార్థంతో నిండిపోయి, ఒకరికి ఒకరు అకారణ వైరాలతో సంబంధ బాంధవ్యాలను విడనాడి, నిస్సార మైన నిత్యజీవితాలతో కాలం వెళ్ల దీస్తున్నారు. ఈ పరిణామాలు పరమాత్మకు రుచించవు. తన సంతానంగా, సుఖసంతోషాలతో సమిష్టిగా సమాజంలో వర్ధిల్లాలనుకునే భగవంతుడికి, ఈ విచ్ఛిన్న, విభిన్న, భయకర, మానవుల ధోరణులు, వారి నాశనాన్ని వారే కొనితెచ్చుకునే వారిలా కనిపిస్తారు. అందుకే అందరూ దుష్ట స్వభావాలకు స్వస్తి చెప్పి పరోపకారం ఇదం శరీరం అనుకుంటూ, స్వంత లాభాలు కొంతైనా మానుకుంటే, ప్రతీ మనిషీ దేవుడే అయి శాంతిగా ఆనందాన్ని అందుకుంటాడు. ❑

ఆధ్యాత్మికం

# అధిక రేట్లుకు ఎరువులు...?

## గగ్గోలు పెడుతున్న రైతులు

ఆమదాలవలస, అక్టోబర్ 2 ప్రభాతవార్త

ఆమదాలవలస పట్టణంలో ఎరువుల డీలర్లు సిండికేట్లుగా ఏర్పడి రైతులను నిలువునా ముంచేస్తున్నారు. రైతుల యొక్క అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఎరులను కృత్రిమ కొరత సృష్టించి వ్యాపారస్తులు సొమ్ము చేసుకుంటున్నారు. రైతులు ఎరువుల డీలర్ల దగ్గరకు వచ్చి ఫలనా పురుగు, తెగులు పట్టిందని చెబితే వెంటనే ఆ డీలరే వ్యవసాయానికి మందు ఇవ్వడంతో డీలర్లు ఎంత చెబితే అంతే ఇచ్చి రైతులు మోసపోతున్నారని తోటి రైతులు ఆరోపిస్తున్నారు. వారికి బిల్లు అడిగితే లేదు ఇవ్వం అని చెప్పి రైతులను నిలువుగా మోసం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. సచివాలయాల్లో ఆర్‌బికెల్లో ఎరువులు అరకొరగా ఉండడంతో రైతులు పట్టణంలో ఉన్న ఎరువుల దుఖాణాలు చుట్టూ రైతులు తిరుగుతున్నారు. ఒక బస్తా ఎరువు ప్రభుత్వ ధర రూ.265లు కాగా డీలర్లు రూ.350 నుంచి రూ.400 వరకు వసూలు చేస్తున్నారు. అలాగే పొటాష్ ఎంఆర్‌పి రూ.1500 ఉండగా రూ.1700 వసూలు చేస్తున్నారు. అలాగే కొన్ని రకాల వ్యవసాయ మందులు నకిలీవి ఎటువంటి బిల్లులు లేకుండా తెచ్చి రైతులకు అంటగట్టి సొమ్ము చేసుకుంటున్నారనే విమర్శలు బలంగా ఉన్నాయి. అంతే కాకుండా రైతులు కొనుగోలు చేసిన ఏ వస్తువులకి బిల్లులు ఇవ్వరు. ఎరువులను కృత్రిమ కొరత సృష్టించి ఎరువులను అధిక రేట్లుకు అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. ఎరువుల డీలర్లు చాలా సంవత్సరాల నుంచి పాతుకుపోవడం వల్ల ఇలా రైతులను మోసం చేస్తున్నారనే విమర్శలు రైతులు వినిపిస్తున్నారు. ఈ విషయంపై వ్యవసాయశాఖ ఎడిఎను వివరణ కోరగా ఎవరైనా అధిక రేట్లుకు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# మహాత్మునికి తూట్లు...!

## విచ్చలవిడిగా మద్యం, మాంసం విక్రయాలు -చోద్యం చూస్తున్న అధికారులు

ఆమదాలవలస, అక్టోబర్ 2 ప్రభాతవార్త

జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా నాయకులతో పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తుంటే మరో పక్క రెస్టారెంట్ నిర్వాహకులు, దాబా నిర్వాహకులు మద్యం విపరీతంగా విక్రయాలు చేపట్టారు. దాబా నిర్వాహకులు ముందురోజు మద్యం నిల్వలు చేసుకుని దాబాకు వచ్చే వారికి విక్రయాలు అధిక రేట్లుకు అమ్మ చూపారు. బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులు వెనుక నుంచి మద్యం విక్రయాలు జోరుగా సాగించారు. రైల్వేస్టేషన్ ఆవరణలో ఉన్న బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌ల్లో ముందురోజు నిల్వలు చేసుకుని అధిక రేట్లుకు అమ్ముకుని సొమ్ము చేసుకున్నారు.ఆ మహాత్ముని జయంతి రోజు అధికారులు తూట్లు పొడిచారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆ మహాత్ముని జయంతి రోజు కూడా అక్రమంగా ఈ మద్యం అమ్మకాలు ఏమిటని పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే చేపల విక్రయాలు, చికెన్ షాపులు, మటన్‌షాపులు ఎక్కడ మూసివేయలేదు. మూసివేయడంలో మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని పుర ప్రజలు ఆరోపిస్తున్నారు. ముందురోజే వ్యాపారస్తులతో అధికారులు కుమ్మక్కై చూసి చూడనట్లు వ్యవహరించారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇటు ఎక్సైజ్ అధికారులు అటు మున్సిపల్ అధికారులు మద్యం విక్రయాలపై అటు దాబాల్లో విక్రయించే మద్యంపై, చేపలు, చికెన్, మటన్ షాపులపై కన్నెత్తి చూడకపోవడంపై పలు విమర్శలకు తావిస్తుంది.

# ఎంఎల్ఆర్ డిగ్రీ కళాశాలలో ఉచిత మెగా వైద్యశిబిరం

నరసన్నపేట, అక్టోబర్ 2 ప్రభాతవార్త



స్థానిక ముద్దాడ లక్ష్మిరఘుపతి నాయుడు ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఎంఎల్ఆర్ డిగ్రీ కళాశాల నందు సోమవారం ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. చాలా మంది సీనియర్ సిటిజెన్లు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రోగులకు ఉచిత పరీక్షలు నిర్వహించి జెమ్స్ హాస్పిటల్ సీనియర్ వైద్యుల సమక్షంలో సలహాలు, సూచనలు చేశామని అనంతరం వారికి కొన్ని మందులను ఉచితంగా పంపిణీ చేశామని కళాశాల కరస్పాండెంట్, సెక్రటరీ ముద్దాడ బాల భూపాలనాయుడు తెలిపారు. తమ కళాశాల వేదికగా ప్రతి ఏటా విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను, అవగాహన సదస్సులను, ఉచిత మెగా వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరం చాలామంది వృద్ధులకు ఆరోగ్య సలహాలు పరంగా ఉపయోగపడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, అధికార ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# మూలపేట పోర్టు నిర్వాసితుల మహాధర్నా జయప్రదం చేయండి



## అఖిలపక్ష నాయకులు విజ్ఞప్తి

సంతబొమ్మాళి, అక్టోబర్ 2 ప్రభాతవార్త

మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టు నిర్వాసితుల సమస్యలపై ఈ నెల 6న చేయనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని చాపర వెంకటరమణ కోరారు. అఖిలపక్ష కమిటీ నిర్ణయం మేరకు సోమవారం పలువురు నాయకులతో కలిసి మూలపేట, విష్ణుచక్రం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోర్టు నిర్వాసితుల బలవంతపు భూసేకరణ ఆపాలని, నివాస యోగ్యమైన స్థలంలో ఇల్లు నిర్మించి ఇవ్వాలని, పంటలను ధ్వంసం చేసిన దానికి న్యాయమైన నష్టపరిహారం ఇవ్వాలని, ప్రతి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ ఉపాధి కల్పించాలని తదితర డిమాండ్లపై ఈ నెల 6వ తేదీన మూలపేటలో ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఐ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యన్నారాయణమూర్తి, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్, కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పేడాడ పరమేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామమూర్తి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు తామాడ సన్యాసిరావులు పాల్గొంటారని ఆయన తెలిపారు. గత నెల 11వ తేదీన జరగవల్సిన మహాధర్నా వాయిదా పడిన సందర్భంగా ఈ నెల 6వ తేదీన ఈ ధర్నా నిర్వహించి అనంతరం విశ్వ సముద్ర కంపెనీ జనరల్ మేనేజర్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందిస్తామని వారు తెలిపారు. సోమవారం జరిగిన అఖిలపక్ష సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.యుగంధర్, జీరు సుందరరావు, నారం నాయుడు, గిన్ని మల్లేష్ తదితరులు పాల్గొననున్నారు.

# కులం పేరుతో దూషించారన్న ఫిర్యాదుపై డిఎస్పీ దర్యాప్తు

వీరఘట్టం, అక్టోబర్ 2 ప్రభాతవార్త



మండలంలోని నడిమికెళ్ల గ్రామానికి చెందిన చింతాడ శ్రావణ్‌కుమార్‌ను అదే గ్రామానికి చెందిన కొంగరాపు గంగరాజు, ముద్ద కృష్ణ, బమ్మిడి పోలిరాజు అనే ముగ్గురు వ్యక్తులు కొట్టడమే కాకుండా కులం పేరుతో దూషించారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు పాలకొండ డిఎస్పీ జి.వి.కృష్ణారావు, సిఐ కె.మురళీధర్‌లు సోమవారం గ్రామానికి వెళ్లి స్వయంగా దర్యాప్తు నిర్వహించినట్లు స్థానిక ఎస్సై ఎం.వి.రమణ విలేకర్లకు తెలిపారు. గత నెల 27వ తేదీన వినాయకుని నిమజ్జనం చేస్తున్న సమయంలో ఎస్టీ పైడి కులానికి చెందిన శ్రావణ్‌కుమార్‌ను కొట్టడమే కాకుండా కులం పేరుతో నానా దుర్భాషలాడారని వచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు నిర్వహించడం జరిగిందని ఎస్సై తెలిపారు. ఫిర్యాదుదారుడు శ్రావణ్‌కుమార్ నుంచి డిఎస్పీ సమక్షంలో వాంగ్మూలాన్ని కూడా రికార్డు చేయడం జరిగిందన్నారు. దీనిపై అప్పట్లో తాను కేసు నమోదు చేయగా డిఎస్‌పి దర్యాప్తు నిర్వహించినట్లు ఎస్సై తెలిపారు. డిఎస్పీ కృష్ణారావుతో పాటు సిఐ కె.మురళీధర్ కూడా ఉన్నారు.

# సంతబొమ్మాళిలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



సంతబొమ్మాళి, అక్టోబర్ 2 ప్రభాతవార్త

జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలు సోమవారం సంతబొమ్మాళిలో ఘనంగా జరిగాయి. ఖాదీ బాండారు వద్ద గాంధీజీ విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు కోత మధుసూదనరావు, మాజీ సర్పంచ్ కూచెట్టి కాంతారావు పూలమాలలు వేసి అంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం చేశారు. అలాగే దండుగోపాలపురం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కోట చైతన్య ఆధ్వర్యంలో గాంధీజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గాంధీజీ జీవిత చరిత్రపై క్విజ్‌పోటీలు పెట్టారు. అలాగే సీతానగరం పాఠశాలలో పాఠవాల హెచ్‌ఎం బొడ్డేపల్లి పాపారావు ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సత్యాగ్రహం అనే ఆయుధాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన మహావ్యక్తి గాంధీజీ అని కొనియాడారు. ఆయన అడుగు జాడలలో మనమంతా పయనించాలని పిలుపునిచ్చారు. ఖాదీ సంస్థ మేనేజర్ రామారావుతో పాటు మాజీ ఎంపీటీసీలు పప్పు కృష్ణ, దాచెట్టి కృష్ణ, భానుప్రకాష్, జగ్గారావు, రమేష్, వీరాస్వామి, ఎన్ని విశ్వనాథం, రుక్మంగధర్, రిక్క బాబ్జి ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు మద్దతుగా నిరసన

కంచిలి, అక్టోబర్ 2 ప్రభాతవార్త



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు మద్దతుగా మండల తెలుగుదేశం పార్టీ నాయకులు దీపాలతో నిరసన తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి లోకేష్ పిలుపు మేరకు స్థానిక తెదేపా నాయకుడు జగదీష్ పట్నాయక్ స్వగృహం బయట దీపాలు, కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సైకో జగన్ పరిపాలన చివరిదశలో ఉందని త్వరలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలు వైఎస్సార్‌పార్టీకి పాడి కడతారని అన్నారు. మండల నాయకులు పాల్గొన్నారు.

# గణేశ్వరరావు మాస్టారికి అంతర్జాతీయ పురస్కారం



రేగిడి, అక్టోబర్ 2 ప్రభాతవార్త

మండలం పుర్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న బి.వి.గణేశ్వరరావు మాస్టారు స్పందన ఇదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ పురస్కారం లభించింది. ఆంధ్రా యూనివర్సిటీ టిఎన్ఎ సభా హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రా యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.కృష్ణమోహన్, ఇదా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శామ్యూల్‌రెడ్డి, విశాఖపట్నం మేయర్ హరికుమారి, జిల్లా వినియోగదారుల హక్కుల సంఘం అధ్యక్షులు రామనుజ సూరిల చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. క్షణికావేశంలో జీవితాలను త్యజించడం వల్ల ఆయా కుటుంబాలకు కలిగే క్షోభను తన పత్ర సమర్పణ ద్వారా తెలియజేసినందుకు ఉపాధ్యాయులే ఇలాంటి సమస్యలకు చక్కని మార్గనిర్దేశం చేయగలరని ప్రోత్సహిస్తూ ఈ గురు స్పందన పురస్కారం అందజేశారని ఆయన తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక పురస్కారం లభించడం పట్ల మండల విద్యాశాఖాధికారులు ఎం.వి.ప్రసాదరావు, బి.ఎరకయ్యలు పలు ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు, రాజాం రచయితల వేదిక అధ్యక్షులు గార రంగనాధం, సూర్య చంద్ర కళాసమితి అధ్యక్షులు శంకరరావు, ఉపాధ్యాయులు, తదితరులు అభినందించారు.



# ప్రజాస్వామ్యానికే మాయని మచ్చ

కోటబొమ్మాళి, అక్టోబర్ 2 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ ప్రజాస్వామ్యానికే మాయని మచ్చ అని తెలుగుదేశం పార్టీ టెక్కలి నియోజకవర్గం పరిశీలకుడు లోడగల కృష్ణారావు అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్‌టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయ ఆవరణలో చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ టీడీపీ శ్రేణులు చేపడుతున్న రిలే నిరాహారదీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. రోజురోజుకు చంద్రబాబునాయుడుకు ప్రజల నుంచి మద్దతు పెరుగుతుందన్నారు. రాజమహేంద్రవరం జైలులో చంద్రబాబునాయుడు, ఢిల్లీలో తెలుగుదేం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ చంద్రబాబునాయుడు సతీమణి భువనేశ్వరి రాజమండ్రిలో నిరాహారదీక్షలు చేపట్టడం జరిగిందన్నారు. ముందుగా టీడీపీ శ్రేణులంతా పార్టీ కార్యాలయం నుంచి మోటారు బైక్‌లపై ర్యాలీగా గ్రామంలోని గాంధీజీ విగ్రహం వద్దకు చేరుకుని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయనకు వినతిపత్రం అందజేశారు. మానవహారంగా ఏర్పడి పలు నినాదాలు చేశారు. అనంతరం శిబిరం వద్దకుచేరుకుని దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలు సాయంత్రం 5 గంటల వరకు కొనసాగాయి. నాయకులంతా నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింపజేశారు. అలాగే రాత్రి 7 గంటల సమయంలో కొవ్వొత్తులు ప్రదర్శించి గ్రామగ్రామాల్లో నిరసనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, తర్ర రామకృష్ణ, మట్ట సుందరమ్మ, పురుషోత్తం, టెక్కలి, సంతబొమ్మాళి, నందిగాం మండల పార్టీ అధ్యక్షులు బగాది శేషు, జీరు భీమారావు, పినకాన అజయ్‌కుమార్, మామిడి రాము, కూన జనార్ధనరావు, టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షులు జి.నర్సింగరావు, మహిళ నాయకులు మెండ దమయంతి బాడాన రమణమ్మ, దేవాది సింహాద్రి, వాన లక్ష్మిలతో పాటు హనుమంతు అప్పలరాజు, కర్రి అప్పారావు, మెండ అప్పారావు, కోరాడ పెద్ద గోవింద, చిన్న గోవింద, గుండ లక్ష్మణరావు, తంగుడు సునీల్, తంగుడు చక్రధర తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

సోంపేట, అక్టోబర్ 2 ప్రభాతవార్త

సోంపేట పట్టణంలో గల తహశీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం, పంచాయతీ కార్యాలయం ఆవరణలో గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ సాయిరాజ్, సోంపేట మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు డాక్టర్ నిమ్మన దాసు, మేజర్‌పంచాయతీ సర్పంచ్ నగిరి ప్రభావతి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు శిలగాన భాస్కరరావు, ఎంపీడీఓ బి.వెంకటరమణ, ఎపిఓ బి.ప్రమీల, ఎంపీటీసీ సభ్యులు బొమ్మిడి ధర్మ, నర్తు జోగారావు, వైస్ సర్పంచ్ మల్లా వెంకటరమణ, వార్డు మెంబర్లు తోట ఢిల్లీ, కొంచాడ నెహ్రు, జానకి, తంగుడు సురేష్, బుజ్జి, ఈఓ వరప్రసాద్, వివిఎన్ నెహ్రూ, తెల్లి వైకుంతరావు, ముఖ్య నాయకులు, సిఎఫ్‌లు, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది,పంచాయతీ కార్యాలయ ఎబ్బంది, అభిమానులు పాల్గొన్నారు.

# బిజెపి కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి

మందస, అక్టోబర్ 2 ప్రభాతవార్త

మండలంలో బిజెపి కార్యాలయం జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి కొర్ల కన్నారావు ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కన్నారావు మాట్లాడుతూ మహాత్మాగాంధీ దేశానికి అందించిన సేవలను కొనియాడారు. గాంధీజీ సిద్ధాంతాలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కన్నారావు, కొంచాడ సురేష్‌కుమార్, ఉగ్రపల్లి మోహనరావు, డొక్కరి పున్నయ్య, కృష్ణారావు, జనకిరాం, పిల్లలు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



జలుమూరు, అక్టోబర్ 2 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయం, జలుమూరు పోలీస్ కార్యాలయంలో, బసివాడ ప్రాథమిక పాఠశాలలో మండల రెవెన్యూ కార్యాలయంతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపిపి వాన గోపి, పిఎసిఎస్ అధ్యక్షులు రాజప్పలనాయుడు, ఎంపిడిఓ ఎల్.వి.అప్పారావు, ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో బి.సత్యం, బసివాడ పాఠశాలలో సర్పంచ్ బుద్దాల శ్రీనువాసరావు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఎంపిపి వానగోపి మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీ ముఖ్యపాత్ర గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.



# నడుకూరులో వినూత్న నిరసన

వీరఘట్టం, అక్టోబర్ 2 ప్రభాతవార్త

మండలంలోని నడుకూరు గ్రామంలో సోమవారం మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా జనసేన నాయకులు వినూత్న నిరసన కార్యక్రమాన్ని చేపట్టి అందరినీ ఆకట్టుకున్నారు. మహాత్మాగాంధీకి చెబుదాం, మహాత్మ మన్నించు, వైఎస్సార్‌సీపీ పాలన నుంచి ఆంధ్రప్రదేశ్‌ను రక్షించు అనే నినాదాన్ని గాంధీ విగ్రహం చెవిలో చెబుతూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన క్రియాశీలక సభ్యులు మత్స పుండరీకం, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మాగాంధీ జయంతి

సంతకవిటి, అక్టోబర్ 2 ప్రభాతవార్త

మండలంలో శ్రీహరినాయుడుపేట పాఠశాలలో సోమవారం మహాత్మాగాంధీ చిత్రపటానికి పాఠశాల హెచ్‌ఎం రమణమూర్తి సహోపాధ్యాయులు ప్రకాశరావు, విద్యావలంటీర్ అచ్యుతరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే విద్యార్థులు గాంధీ చిత్రపటానికి పుష్పాలను వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చేందుకు జాతిపిత చేసిన సేవలను విద్యార్థులకు తెలియపర్చడం జరిగింది. అలాగే జిల్లా పరిషత్‌లో జిల్లా వైస్ చైర్మన్ సిరిపరపు జగన్‌బాబు గాంధీ విగ్రహానికి పూలమాలలను సమర్పించడం జరిగింది. అలాగే అని ్న పంచాయతీలకు ఈ సందర్భంగా డస్ట్ బిన్‌లను ఇవ్వడం జరిగింది.

# ఢిల్లీలో సత్యాగ్రహ దీక్ష కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి కొండ్రు

రాజాం, అక్టోబర్ 2 ప్రభాతవార్త

తెలుగుదేం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సేవ్ ఆంధ్రప్రదేశ్ సేవ్ డెమోక్రసీ అనే నినాదంతో బాబుకు తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం అనే కార్యక్రమంలో భాగంగా న్యూఢిల్లీలో సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొండ్రు మురళీమోహన్, లోకేష్‌తో కలిసి సత్యాగ్రహ దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్రమ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులకు నిరసన తెలుపుతూ గాంధీ జయంతి రోజున సత్యాగ్రహ దీక్షను చేపట్టినట్లు తెలిపారు. ఈ నిరసన దీక్షలో కోండ్రు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్‌రెడ్డి అధికారం చేపట్టిన నుంచి నేటి వరకు ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు, దాడులు చేయించడమే పరిపాటిగా మారిందన్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి రాష్ట్రాన్ని దివాళా తీసే స్థితికి తీసుకొచ్చారని మండిపడ్డారు. జగన్‌రెడ్డి పోలీసులను,సిఐడిలను అడ్డు పెట్టుకుని నియంత పాలన కొనసాగిస్తున్నారని ప్రభుత ంపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం పార్లమెంటరీ సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, కేశినేని నాని, గల్లా జయదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో జరుగుతున్న జర్నలిస్టులపై దాడులు ఖండించాలి

పాతపట్నం, అక్టోబర్ 2 ప్రభాతవార్త



పాతపట్నంలో జరుగుతున్న ఎపిడబ్ల్యుజె కి సంబంధించిన జర్నలిస్టులు పాతపట్నంలో ఉన్న గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి అనంతరం మాట్లాడుతూ జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్టం తేవాలి. దేశ వ్యాప్తంగా జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల ను ఆపాలని పాతపట్నం, మెళియాపుట్టి మండలాల జర్నలిస్టులు నినదించారు. అక్టోబర్ 2 గాంధీ జయంతిని పురస్కరించుకుని జర్నలిస్టులకు భద్రత కల్పించాలని కోరుతూ గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం శాంతియుతంగా ధర్నా నిర్వహించారు.



శ్రీకాకుళం వార్త

25 Glorious years

# మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపిన పారిశుధ్య కార్మికులు

రాజాం, అక్టోబర్ 2 ప్రభాతవార్త

మున్సిపల్ కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ కార్మికుల మొర పట్టించుకోకుండా మొండిగా వ్యవహరించడాన్ని నిరసిస్తూ రాజాంలో మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహం ముందు మోకాళ్లపై నిలబడుతూ నిరసన వ్యక్తం చేశారు. నిరసనలో భాగంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రామ్మూర్తినాయుడు రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించారు. ఈ నిరసనలో రామ్మూర్తినాయుడు మాట్లాడుతూ ప్రతిపక్ష నేత హోదాలో ఇచ్చినమాట తప్పే ప్రసక్తి లేదని చెబుతూ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ విధానాన్ని ఆరు మాసాల్లో రద్దు చేసి పర్మినెంట్ చేస్తామని చెప్పి ఔట్‌సోర్సింగ్ కార్మికులను ఆప్కాస్ విధానంలోకి నెట్టేసి బానిస బతుకు చేశారని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమ్యల పరిష్కరించకపోతే దశల వారీగా పోరాటాలను ఉధృతం చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శ్రీనివాసరావు, అనిల్‌కుమార్, రాజేష్, రవి, దాస్ అప్పలరాజు, హరికృష్ణ, గురువులు ప్రసన్నలక్ష్మి, గిరిబాబు, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ అడుగుజాడల్లో నడవాలి



కంచిలి, అక్టోబర్ 2 ప్రభాతవార్త

జాతిపిత మహాత్మాగాంధీ అడుగు జాడల్లో నడవాలని పలువురు పిలుపునిచ్చారు. కంచిలి సచివాలయం వద్ద గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అలాగే తహశీల్దార్ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అయితే కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో గాంధీజయంతిని మర్చినట్లు తెలుస్తోంది.

# మహాత్ముని అడుగుజాడల్లో పయనిద్దాం

కోటబొమ్మాళి, అక్టోబర్ 2 ప్రభాతవార్త



మహాత్మాగాంధీ అడుగు జాడల్లో మనందరం పయనించి ఆయన ఆశయాలను కొనసాగిద్దామని ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావులు అన్నారు. మహాత్ముని 154వ జయంతిని పురస్కరించుకుని స్థానికమండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని రాష్ట్ర ప్రజలందరికీ సంక్షేమమే లక్ష్యంగా వైసీసీ ప్రభుత్వం పాలన చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యం నిజం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఎస్.హేమసుందర రాజు, మండల ఉపాధ్యక్షుడు దుక్క రోజా రామకృష్ణారెడ్డి, స్థానిక సర్పంచ్ కాళ్ల సంజీవరావు, సీనియర్ నాయకులు పేడాడ వెంకటరావు, ఎంపీటీసీ ప్రతినిధి బొడ్డు చెంచులు, రామేశ్వరం సర్పంచ్ బెలమర మహేష్, మాజీ సర్పంచ్ ఎస్.వినోద్, ఎపిఎం కె.రాము పాల్గొన్నవారిలో ఉన్నారు.

## కోర్టు ఆవరణలో..

స్థానిక కోర్టు ఆవరణలో గాంధీజీ 154వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి కోర్టు సిబ్బంది న్యాయసేవల సిబ్బంది, పోలీసులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా కోర్టు లోపల ఆవరణంతా శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో సూపరింటెం డెంట్ ఎం.వెంకటరావు, పి.వి.రమణ, ఈవిఎల్‌వి ప్రసాద్, సుమన్, జి.హేమసుందర్, ఎం.డి.ఆలీభాషా, విసిఎస్ సువర్చన, కె.ప్రభాకరరావు, బి.లక్ష్మీదేవి, ఆర్.వినోద్‌కుమార్, ఎస్.శాంతారావు, జయశంకర్, నవతేజ, మహేశ్వరరావు, సంతబొమ్మాళి పిసి మహేశ్వరరావు, షైక్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం పెరుగుతుంది



కోటబొమ్మాళి, అక్టోబర్ 2 ప్రభాతవార్త

ప్రతి వ్యక్తికి పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం పెరుగుతుందని ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ వాణిజ్య సముదాయాల ఎదురుగా విశాలాంధ్ర సంచార పుస్తకశాలను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విలువైన పుస్తకాలు ప్రజల ముందుకే రావడం సంతోషకర విషయమన్నారు. ఈ అవకాశం చదువుకున్న ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, మండల ఉపాధ్యక్షులు దుక్క రోజా రామకృష్ణారెడ్డి, ఎంపీటీసీ ప్రతినిధి బొడ్డు చెంచులు, ఎస్.వినోద్, కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, పేడాడ వెంకటరావు, స్థానిక పాత్రికేయుడు సనపల రమేష్, తదితరులు ఉన్నారు.

# ఎంజీఆర్ హెల్త్‌కేర్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం

పాతపట్నం, అక్టోబర్ 2 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం హిరమండలం మండల కేంద్రం పాతబస్టాండ్ దగ్గర గాంధీ జయంతి, హెల్పింగ్ హ్యాండ్స్ 6వ వార్షికోత్సవం సందర్భంగా ఎంజీఆర్ హెల్త్ కేర్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ శ్రీకాకుళం వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈక్యాంపుకి హిరమండలం పరిసర ప్రాంతాల నుంచి సుమారు 500 మందికి పైగా హాజరయ్యారు. అవసరమైన వారికి డాక్టర్లు ఉచిత మందులతో పాటు వైద్యపరీక్షలు చేయడం జరిగింది. కార్యక్రమంలో డాక్టర్ మామిడి సాయి గణేష్, డాక్టర్ శశిధర్‌తో పాటు ఇతర విభాగాలకు సంబంధించిన వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్ఎన్ఎల్ టవర్ పనులను అడ్డగింత

## రోడ్డుపై అడ్డంగా తవ్వడంతో చింతపల్లిలో ఉద్రిక్తత

పాతపట్నం, అక్టోబర్ 2 ప్రభాతవార్త

మెళియాపుట్టి మండలం సుందరాడ పంచాయతీ చింతపల్లి గ్రామం ఎన్నో ఏళ్ల కల నెరవేరుతుందన్న సమయంలో మనకు టవర్‌వర్క్ అవుతుందనే సంతోషం పొందే సమయంలో బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ టవర్ పనులను కొందరు స్వార్ధపరులు పనులను అడ్డుకుంటున్నారు. సామాగ్రిని రాకుండా రోడ్లు తవ్వుతూ వాహన రాకపోకలకు ఇబ్బంది పెడుతూ సెల్ సిగ్నల్ టవర్ వర్క్ చేయకుండా ఇబ్బంది చేస్తున్నారు. దీనిని ప్రభుత్వ అధికారులు స్పందించి సెల్ టవర్ వర్క్ అయ్యే విధంగా చేయిస్తారని చింతపల్లి, రంకిని, భగంతర గిరిజనులు విన్నవించుకుంటున్నారు. ఈ టవరు అందుబాటులోకి వస్తే గిరిజన గ్రామాలే కాక తిడ్డిమి పంచాయతీ, కోదూరు పంచాయతీ, పాతపట్నం జగనన్న కాలనీ, ఇందిరమ్మ కాలనీలకు సెల్ సిగ్నల్ అందుబాటులో ఉంటాయని, అలాగే టవర్ పనులను వేగవంతం చేయాలని ఎవరు అడ్డుకున్నా చట్టరీత్యా నేరమని పది గ్రామాలకు ఉపయోగపడే పనులను అడ్డుకుంటే శిక్షార్హులని గిరిజనులకు ఉపయోగపడే విధంగా సపోర్టు చేయాలి తప్ప దీన్ని అడ్డుకోవద్దంటూ గిరిజన ఐక్యవేదిక అధ్యక్షులు బరండి గోపాలరావు తెలిపారు.

# అక్రమ అరెస్ట్ నుంచి బయటకు రావాలని మదనాపురంలో మహాకుంభాషికం

కొత్తూరు, అక్టోబర్ 2 ప్రభాతవార్త



కక్ష పూరితంగా చేసిన అక్రమ అరెస్ట్ నుంచి చంద్రబాబునాయుడు బయటకు రావాలని కోరుతూ మదనాపురంలో తెదేపా, జనసేన నాయకులు మహా కుంభాభిషేకం చేశారు. సోమవారం మండలంలోని మదనాపురంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు అగతముడి మాధవరావు, జనసేన నాయకులు, మహిళలు, చిన్నపిల్లలు స్థానికంగా ఉన్న వంశధార నది నుంచి నీటిని తీసుకు వచ్చి గ్రామంలో గల శ్రీసోమేశ్వరస్వామి వారిని మహాకుంభాషికం చేసి హోమం చేపట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాతపట్నం మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణమూర్తి మాట్లాడుతూ చంద్రబాబునాయుడుపై తప్పుడు కేసులు పెట్టిన జగన్మోహన్‌రెడ్డి సైకో ఆనందాన్ని పొందుతున్నారని అతి తొందరలోనే కడిగిన ముత్యంలా చంద్రబాబునాయుడు బయటకు వస్తారని తెలిపారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.







# కొనసాగుతన్న భారత్ పతకాల వేట

## టేబుల్ టెన్నిస్‌లో ముఖర్జీ సిస్టర్స్‌కు కాంస్యం

## రోలర్ స్కేటింగ్‌లోనూ ఇండియా జట్లకు బ్రాంజ్ మెడల్

**బీజింగ్:** ఆసియా క్రీడలు 2023 పోటల్లో భారత్ పథకాల వేట కొనసాగుతుంది. చైనాలోని హాంగ్జూ వేదికగా జరుగుతన్న ఈటోర్నమెంట్‌లో ఇప్పటివరకు 13స్వర్ణాలు, 21వెండి ,21 కాంస్యలు సొంతం చేసుకుంది.

ఆదివారం ఒక్కరోజే భారత క్రీడాకారఉలు 15మెడల్స్ గెలుచుకోగా సోమవారం టేబుల్ టెన్నిల్ ఉమెన్స్‌డబుల్స్ విభాగంలో భారత్‌కు బ్రాంజ్ మెడల్ లబించింది. సుతీర్థ ముఖర్జి, ఐహిక ముఖర్జీ సోమవారం నాటి మ్యాచ్‌లో గెలుపొంది.

ఆసియా క్రీడల్లో టేబుల్ టెన్నిస్ డబుల్స్ విభాగంలో భారత్‌కు తొలిపతకం అందించారు. తద్వారా ముఖర్జీ సిస్టర్స్ సరికొత్త చరిత్ర సృష్టించారు.

**రోలర్ స్కేటింగ్‌లో ..** భారత్ స్కేటింగ్ రిలే టీమ్ కాంస్య పతకం సాధించింది. ఉమెన్స్ స్పీడ్ స్పెటింగ్ 3000మీ.లో భారత ప్లేయర్లు కార్తిక జగదీశ్వరన్ , హీరాల్ సధూ, ఆరతి కస్తూరి బ్రాంచ్‌మెడల్ సొంతం చేసుకున్నారు. సమన్వయలో పానికి తావులేకుండా సమిష్టిగా రాణించి 4:34 నిమిషాల్లో లక్ష్యాన్ని చేరుకుని పతకం ఖాయం చేసుకున్నారు. అలాగే స్కేటింగ్‌లో అబ్బాయిలు సైతం అదరగొట్టారు. మెన్స్ స్పీడ్ స్కేటింగ్ రిలే టీం ఈవెంట్‌లో కాంస్య కైవసం చేసుకున్నారు. అర్యన్‌పాల్, ఆనంద్ కుమార్, సిద్దాంత్, విక్రం కలిసి భారత్‌కు మరో పతకం అందించారు.

# సౌరాష్ట్రను దెబ్బకొట్టిన కావేరప్ప సౌరబ్ కుమార్

## రెస్ట్ ఆఫ్ ఇండియా జట్టు స్వల్ప ఆధిక్యం

## ఇరానీ ట్రోఫీ 2023



**న్యూఢిల్లీ:** ఇరానీ ట్రోఫీ 2023లో రెస్ట్ ఆఫ్ ఇండియా జట్టు స్వల్ప ఆధిక్యం దిశగాసాగుతుంది. ఈమ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన రెస్ట్ ఆఫ్ ఇండియా తొలి ఇన్నింగ్స్‌లో 308 పరుగులకు ఆలౌట్ కాగా..రెండో రోజు ఆట ముగిసే సమయానికి సౌరాష్ట్ర జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 9 వికెట్ల నష్టానికి 212 పరుగులు చేసింది. ప్రస్తుతం సౌరాష్ట్ర ..రెస్ట్ ఆఫ్ ఇండియా స్కోర్‌కు 96 పరుగులు వెనకబడింది.

**ఐదేసిన పార్థ్‌భట్ ..** ఈమ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన రెస్ట్‌ఆఫ్ ఇండియా ..సాయి సుదర్శన్ (72), మయాంక్ ఆగర్వాల్ (32) హనుమ విహారి ( 33), శ్రీకర్ భరత్ (36), షమ్స్ ములానీ (32), సౌరభ్ కమార్ (39) ఓ మోస్తారు స్కోర్లతో పర్యాలేదనిపించడంతో తొలి ఇన్నింగ్స్‌లో 308 పరుగులకు ఆలౌటైంది.సౌరాష్ట్ర బౌలర్ పార్థ్ భట్ 5వికెట్లతో రెస్ట్ ఆఫ్ ఇండియాను దెబ్బకొట్టాడు. ధరేంద్ర జడేజా (3/,20) ,యువరాజ్ సింగ్ దోడియా (2/74)తో చేరో చేయి వేశారు.

అనంతరం తొలి ఇన్నింగ్ ప్రారంభించిన సౌరాష్ట్రను విధ్వత్ కావేరప్ప (3/28), సౌరభ్ కుమార్ (3/64) దెబ్బకొట్టారు. వీరిద్దరికీ షమ్స్ ములానీ (2/46), పుల్కిత్ నారంగ్ (1/56) తోడవ్వడంతో సౌరాష్ట్ర తొలి ఇన్నింగ్‌లో 9వికేట్లు కోల్పోయి 212 పరుగులు చేసింది. హార్విక్ దేశాయి (0), చిరాగ్ జానీ (2), షెల్డన్ జాక్సన్ (13), జడేజా (11) విఫలం కాగా ..సమర్థ్ వ్యాస్ (29), చతేశ్వర్ పుజారా (29), ప్రేరక్ మస్కద్ (29), పార్థ్‌భట్ (20) ఓమోస్తారు స్కోర్లు చేశారు. సౌరాష్ట్ర ఇన్నింగ్స్‌లో ఆర్పిత్ వసవద (54) ఒక్కడే అర్థసెంచరీతో రాణించాడు. జడదేవ్ ఉనద్కత్ (17), దోడియా(0) క్రీజ్‌లో ఉన్నారు.




19వ ఆసియా గేమ్స్ (2022) క్రీడాకారులకు సోమవారం న్యూఢిల్లీలో నగదు బహుమతి అందజేస్తున్న కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్

## వరల్డ్‌కప్‌లో అఫ్ఘాన్ టీం మెంటర్‌గా అజయ్ జడేజా

**న్యూఢిల్లీ:** త్వరలో ప్రారంభం కానున్న వన్డే వరల్డ్‌కప్‌లో ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ టీం మెంటర్‌గా టీంఇండియా మాజీ కెప్టెన్ అజయ్ జడేజా వ్యవహరించనున్నాడు. ఈమేరకు ఆఫ్గనిస్తాన్ జట్టుజడేజాతో ఒప్పందం కుదుర్చుకుంది. 52ఏళ్ల జడేజా 1992-2000 మధ్యలో టీం ఇండియా తరపున 15టెస్టు మ్యాచ్‌లు, 196 వన్డేలు ఆడాడు. టెస్టుల్లో అంతగా ప్రభావం చూపని ఈ గుజరాత్‌ఆల్‌రౌండర్,వన్డేల్లో అద్భుతంగా రాణించాడు. 15టెస్టుల్లో 4అర్థసెంచరీల సాయంతో 576 పరుగులు చేసిన జడేజా ..196 వన్డేల్లో 6సెంచరీలు ,30 అర్థ సెంచరీల సాయంతో 5359 పరుగులు చేశాడు. లోయర్ అర్డర్ బ్యాటింగ్‌కు వచ్చే జడేజా ధాటిగా ఆడటంలోసిద్ధహస్తుడు. తమజమానాలో ఎంతటి బౌలింగ్‌లోనైనా ఆలవోకగా సిక్సర్లు బాదేవాడు. 1996వరల్డ్‌కప్‌లో పాక్‌తోజరిగిన క్వార్టర్ ఫైనల్‌లోజడేజా 25బంతుల్లో 45 పరుగులు చేసి, నాటిఅరివీర భయంకరుడైన ఫాస్ట్‌బౌలర్ వకార్‌యూనిస్‌కు ముచ్చెమటలు పట్టించారు.




# భారత్ చెస్ జట్ల గెలుపు

## ఇండోనేసియాపై మహిళలజట్టు, కజకిస్థాన్‌పై పురుషుల జట్టు విజయం

**బీజింగ్:** ఆసియా క్రీడల టీమ్ టెచ్ ఈవెంట్‌లో భారత పురుషుల, మహిళల జట్లు మూడో రౌండ్‌లో గెలుపొంగాయి. ఇరిగేశి అర్జున్, ప్రజ్ఞానంద, గుకేశ్, పెంటేల హరికృష్ణతో కూడిన భారత జట్టు 3-1తో కజకిస్తాన్‌ను ఓడించింది. మరోవైపు ..కోనేరు హంపి ,ద్రోణపల్లి హారిక ,వంతిక అగర్వాల్, వైశాలిలతో కూడిన భారత జట్టు 3.5-0.5తో ఇండోనేషియాపై గెలిచింది. మూడోరౌండ్‌తర్వాత భారత మహిళ జట్టు ఆరుపాయింట్లతో టాప్ ర్యాంక్‌లో ఐదుపాయింట్లతో భారత పురుషుల జట్టు రెండో ర్యాంక్‌లో ఉన్నాయి.



**భారత్ -కొరియా మ్యాచ్ డ్రా ..**

ఆసియా క్రీడల మహిళల హాకీ ఈవెంట్‌లో భారత్ జట్టు తొలిడ్రా నమోదు చేసుకుంది. దక్షిణకొరియాతో జరిగిన పూల్ ఏ మూడో లీగ్ మ్యాచ్‌ను భారత్ 1-1 గోల్‌తో డ్రా చేసుకుంది. కొరియా తరుపున చో హైజిన్ (12వ నిమిషంలో) భారత్ తరపున నవ్‌నీత్ కౌర్ (44వ నిమిషంలో (ఒక్కోగోల్ చేశారు. ప్రస్తుతం మూడు మ్యాచ్‌ల తర్వాత భారత్ ,కొరియా ఏడు పాయింట్లతో సమానంగా ఉన్నా..మెరఉగైన గోల్స్ అంతరం కారణంగా భారత్ టాప్ ర్యాంకులో ,కొరియా రెండోర్యాంక్‌లో ఉంది. లీగ్ దశ తర్వాత టాప్ -2లో నిలిచిన జట్లు సెమీఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. భారత్ తమ చివరి లీగ్ మ్యాచ్‌ను హాంకాంగ్‌తో మంగళవారం ఆడుతుంది.

## రోరల్ స్కేటింగ్‌లో మూడు బంగారు పతకాలు సాధించిన జాహ్నవి

**అనంతపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం రోరల్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ 35వ ఇంటర్ డిస్ట్రిక్ట్ సెలక్షన్స్ సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 1 వరకు రామ్‌నగర్‌లోని మాక్ రోరల్ స్కేటింగ్ గ్రౌండ్‌లో జరిగాయి. మాక్ రోరల్ గ్రౌండ్‌లో రింక్ ఈవెంట్స్ జరిగాయి. అద్వైత టౌన్ షిప్ లోరోడ్ ఈవెంట్స్ జరిగాయి. ఈ పోటీల్లో అనంతపురం తాడిపత్రి విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ పోటీల్లో పాల్గొన్న 100 మందిలో 25 మందిస్టేట్‌కి సెలెక్ట్ అయ్యారు. 14 నుంచి 17 ఇజిఇ విభాగంలో జాహ్నవి 3 గోల్డ్ మోడల్స్ సాధించింది.. స్టేట్‌కి సెలెక్ట్ కావడంపై కోచ్‌లు నాగేంద్ర అంజి అనిల్, హేమంత్, హేమాద్రి, హర్షం వ్యక్తం చేశారు.



# బిలియనీర్ కుటుంబంలో విషాదం..

**జింబాబ్వే, అక్టోబరు 2:** జింబాబ్వేలో జరిగిన విమాన ప్రమాదం భారత్‌కు చెందిన మైనింగ్ దిగ్గజం కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది. నైరుతి జింబాబ్వేలోని వజ్రాల గని సమీపంలో వారి ప్రైవేట్ విమానం కూలిపోయింది. ఈ ప్రమాదంలో మరణించిన ఆరుగురు వ్యక్తులలో ఒక భారతీయ బిలియనీర్, ఆయన కుమారుడు ఉన్నట్లు స్థానిక మీడియా నివేదికలు వెల్లడించాయి. బంగారం, బొగ్గుతో పాటు నికెల్, రాగిని వెలికితీసి శుద్ధి చేసే 'రియోజిమ్' అనే డైవర్సిఫైడ్ మైనింగ్ కంపెనీ యజమాని హర్పాల్ రంధావా, ఆయన కొడుకుతో పాటు మరో నలుగురు మషావా, ఐహారారేలోని జ్వామహండే ప్రాంతంలో విమానం కూలిపోవడంతో మృతి చెందినట్లు జింబాబ్వేకు చెందిన ఓ వెబ్‌సైట్ వెల్లడించింది. రియోజిమ్ కంపెనీకి చెందిన 'సెస్నా 206' విమానం హరారే నుంచి మురోవా వజ్రాల గనికి వెళ్తుండగా ఈ విషాద ఘటన చోటు



చేసుకుంది. ఈ కంపెనీకి చెందిన మురోవా డైమండ్స్ గని సమీపంలోనే ఈ సింగిల్-ఇంజిన్ విమానం కూలిపోవడం విశేషం. జ్వామహండే ప్రాంతంలోని పీటర్‌ఫామ్‌లోకి దూసుకెళ్లేముందు విమానం సాంకేతిక లోపం తలెత్తినట్లుగా తెలుస్తోంది. గాల్లోనే విమానం పేలిపోయినట్లు భావిస్తున్నారు. ఈ ఘోర ప్రమాదంలో విమానంలోని ప్రయాణికులు, సిబ్బంది అందరూ ప్రాణాలు కోల్పోయారని కూడా నివేదిక పేర్కొంది. మృతుల్లో నలుగురు విదేశీయులు కాగా, మిగిలిన ఇద్దరు జింబాబ్వే దేశీయులు అని పోలీసులను ఉటంకిస్తూ ప్రభుత్వ యాజమాన్యంలోని ఒక కథనం పేర్కొంది. మృతుల పేర్లను పోలీసులు ఇంకా విడుదల చేయలేదు.

# కళతగ్గిన బులియన్ మార్కెట్

**ముంబై, అక్టోబరు 2:** అమెరికా డాలర్ ధర పెరగడంతో బంగారం ధరలు రెండు నెలల కనిష్టానికి పడిపోయాయి. దాదాపు వారం రోజులుగా పసిడి ధరలు పడిపోతూనే ఉన్నాయి. 22 క్యారెట్ల



పసిడి ధర 10 గ్రాములకు రూ.150మేర తగ్గింది. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో రిటైల్ గోల్డ్ ధరలను గమనిస్తే, చెన్నైలో రూ.53,356, ముంబైలో రూ.53,200, ఢిల్లీలో రూ.53,350, కోల్‌కతాలో రూ.53,200,బెంగళూరులో రూ.53,200, కేరళలో 53,200 రూపాయలుగా, పుణెలో రూ.53,200, జైపూర్‌లో రూ.53,350, పాట్నాలో రూ.53,250, నాసిక్‌లో రూ.53,230, మైసూరులో రూ.53,200, గురుగావ్‌లో రూ.53,350, బళ్లారిలో రూ.53,200గా విక్రయించబడుతున్నాయి. ఇదే సమయంలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.160 మేర తగ్గింది. చెన్నైలో 58,430 రూపాయలు, ముంబైలో రూ.58,040, ఢిల్లీలో రూ.58,190, కోల్‌కతాలో రూ.58,040, బెంగళూరులోరూ.58,040, కేరళలో రూ.58,040, పుణెలో 58,040 రూపాయలు, జైపూర్‌లో రూ.58,190, పాట్నాలో రూ.58,090, నాసిక్‌లో రూ.58,070, మైసూరులో రూ.58,040, గురుగావ్‌లో రూ.58,350, బళ్లారిలో రూ.58,040గా ఉన్నాయి. ఇక విజయవాడ, గుంటూరు, నెల్లూరు, కాకినాడ, తిరుపతి, కడప, అనంతపురం, విశాఖపట్నం, హైదరాబాద్, నిజాంబాద్, ఖమ్మం, కరీంనగర్, వరంగల్‌లలో 22క్యారెట్ల బంగారం ధర రూ.53,200గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్‌ధర రూ.58,040గాఉన్నాయి. ఇక వెండి ధరలను గమనిస్తే కేజీకి రూ.500 తగ్గి ఎపి, తెలంగాణవ్యాప్తంగా రూ.75,700 వద్ద కొనసాగుతోంది.

# అల్ట్రాటెక్ సిమెంట్ ఉత్పత్తి భేష్!

**ముంబై, అక్టోబరు 2:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబరు త్రైమాసికానికి సంబంధించి సిమెంట్ తయారీ సంస్థ అల్ట్రాటెక్ సిమెంట్ అమ్మకాలు 15.54 శాతం పెరిగి 2.66 కోట్ల టన్నులకు చేరుకున్నాయని వెల్లడించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో కంపెనీ 2.3 కోట్ల టన్నుల సిమెంట్‌ను ఉత్పత్తి చేసినట్లు ఆదిత్య బిర్లా తెలిపింది. సమీక్షించిన త్రైమాసికంలో కంపెనీ దేశీయ అమ్మకాలు మాత్రమే 15.37 శాతం పెరిగి 2.56 కోట్ల టన్నులకు చేరుకున్నాయి. ఎగుమతులు 21.64 శాతం పెరిగి 11.8 లక్షల టన్నులుగా నమోదయ్యాయి. ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద సిమెంట్ ఉత్పత్తి కంపెనీగా ఉన్న అల్ట్రాటెక్ సిమెంట్ యేటా 13.78 కోట్ల టన్నుల గ్రే సిమెంట్ తయారీ సామర్థ్యాన్ని కలిగి ఉంది. సంస్థకు 23 ఇంటిగ్రేటెడ్ తయారీ యూనిట్లు, 29 గ్రైండింగ్ యూనిట్లు, ఒక క్లింకరైజేషన్ యూనిట్, ఎనిమిది బల్క్ ప్యాకేజింగ్ టెర్మినల్స్ ఉన్నాయి.




# 74 లక్షల వాట్సాప్ అకౌంట్లు బ్యాన్!

**వాషింగ్టన్, అక్టోబరు 2:** మెటా యాజమాన్యంలోని ప్రముఖ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ వాట్సాప్ భారత్‌లో ఒక్క నెలలో ఏకంగా 74 లక్షల అకౌంట్లు బ్యాన్ చేసింది. ఐటి నిబంధనలకు అనుగుణంగా ఆగస్టు నెలలో 74 లక్షల ఖాతాలను నిషేధించినట్లు వాట్సాప్ తాజాగా విడుదల చేసిన ఇండియా నెలవారీ నివేదిక పేర్కొంది. ఆగస్టు నెలలో మొత్తం 74లక్షల ఖాతాలను బ్యాన్ చేయగా వీటిలో 35 లక్షల అకౌంట్లపై యూజర్ల నుంచి ఫిర్యాదులు రాకముందే ముందస్తుగా చర్యలు తీసుకున్నారు. సంబంధిత అకౌంట్లపై యూజర్ల నుంచి అందిన ఫిర్యాదులు, వాటిపై తీసుకున్న చర్యలతో పాటు ప్లాట్‌ఫామ్‌లో దుర్వినియగాన్ని అరికట్టడానికి వాట్సాప్ సొంతంగా తీసుకున్న నివారణ చర్యల వివరాలు




'యూజర్ల-సేఫ్టీ రిపోర్ట్'లో ఉన్నాయి. ఆగస్టు 1 నుంచి ఆగస్టు 31 మధ్య మొత్తం 74,20,748 వాట్సాప్ ఖాతాలను బ్యాన్ చేశామని, వీటిలో 3,506,905 ఖాతాలపై యూజర్ల నుంచి ఫిర్యాదులు రాకపోయినా ముందస్తుగా చర్యలు తీసుకున్నట్లు వాట్సాప్ తెలిపింది.వాట్సాప్ గత జూన్ నెలలోనూ 66 లక్షలకుపైగా అకౌంట్లను బ్యాన్ చేసింది. 2023 జూన్ 1 నుంచి 30వ తేదీ మధ్య మొత్తం 6,611,700 వాట్సాప్ అకౌంట్లను బ్యాన్ చేసింది. ఇందులో 2,434,200 అకౌంట్లను ఫిర్యాదులతో సంబంధం లేకుండా ముందస్తుగా నిషేధించింది.

# 'నేచురల్' గ్యాస్ ధరల తగ్గింపు

**ముంబై, అక్టోబరు 2:** సాంప్రదాయ పెట్రోడీజిల్ వినియోగం నుంచిగ్యాస్, ఎలక్ట్రిక్ ఆధారిత ఇంధన యూసేజ్‌కు మారాలని కేంద్రం భావిస్తోంది. ఇందుకు సంబంధించి పలు చర్యలు తీసుకుంటోంది. తాజాగా దేశీయంగా ఉత్పత్తి చేయబడిన హై-ప్రెజర్ హై టెంపరేచర్ నేచురల్ గ్యాస్ ధరలను తగ్గించింది. తన దేశీయ పైప్డ్ నేచురల్ గ్యాస్, కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ ధరలను తగ్గిస్తున్నట్లు మహానగర గ్యాస్ లిమిటెడ్ (ఎంజిఎల్) ప్రకటించింది. ఈ ధరలు అక్టోబరు 1 నుంచి అమల్లో వచ్చినట్లు తెలిపింది. అయితే చమురు మంత్రిత్వ శాఖ సహజవాయు ధరలు సవరించిన వెంటనే ఎంజిఎల్ రేట్లు తగ్గించడం విశేషం. ఎంజిఎల్ సర్క్యులర్ ప్రకారం, ముంబై సహా చుట్టుపక్కల ప్రాంతాల్లో జిఎన్‌జి ధర కిలోకు రూ.3, డొమెస్టిక్ పిఎన్‌జి 2 రూపాయల చొప్పున తగ్గింది. కాగా సవరించిన సిఎన్‌జి ధరలు 76/కెజి, పిఎన్‌జి ధర 47/ఎస్‌సిఎం చొప్పున అక్టోబరు 1 అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చాయని తెలిపింది. తాజా తగ్గింపుతో ముంబైలో ప్రస్తుత పెట్రోల్ ధరలతో పోలిస్తే 50 శాతం, డీజిల్‌తోచూస్తే 20శాతం తక్కువకే సిఎన్‌జి లభిస్తోంది. వంటింట్లో వినియోగించే ఎల్‌పిజి కంటే పిఎన్‌జి చౌక ధరలో అందుబాటులో ఉన్నట్లు ఎంజిఎల్ తెలిపింది. పొదుపుకు తోడు భద్రత, విశ్వసనీయత, పర్యావరణ అనుకూలతలు మరో ప్లస్‌గా పేర్కొంది. కేంద్రం ధరల తగ్గింపును ఎంజిఎల్ స్వాగతించింది. సహజ వాయువ వినియోగాన్ని ఇది మరింత ప్రోత్సహిస్తుందని అంచనా వేసింది. త్వరలోనే ఈ తగ్గింపు ధరలు దేశం మొత్తానికి అందుబాటులోకి వస్తాయని విశ్లేషకులు భావిస్తున్నారు.



# వాణిజ్యం

## బైజూస్ ఉద్యోగులకు ఉద్వాసన

**ముంబై, అక్టోబరు 2:** దేశంలోని టెక్ ఉద్యోగులు లాక్‌డౌన్ సమయంలో భారీగా 3-4 రెట్లు వేతన పెంపులను అందుకున్నారు. ఎక్కువగా ఉద్యోగ అవకాశాలతో పాటు మూన్ లైటింగ్, ఫ్రీలాన్సింగ్ వంటి ఇతర మార్గాల్లో భారీగా ఆర్జించారు. ఆర్థిక అనిశ్చితుల కారణంగా ఫండింగ్ నిలిచిపోవడంతో స్టార్టప్‌లతో పాటు టెక్ కంపెనీలు ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. 2022 నుంచి ఇప్పటివరకు, దేశంలోని 95 స్టార్టప్‌లు దాదాపు 31,965 మంది ఉద్యోగులను తొలగించాయని మార్కెట్ డేటా వెల్లడించింది. ఇటీవల దేశీయ ఎడ్‌టెక్ స్టార్టప్ కంపెనీ బైజూస్ సైతం సంస్థ పునర్నిర్మాణంలో భాగంగా




3-4 వేల మంది ఉద్యోగులను తొలగించాలని చూస్తున్నట్లు వెల్లడైంది. లేఆఫ్స్ ద్వారా ఖర్చులను తగ్గించుకోవాలని, లాభాల బాటపట్టాలని అనేక స్టార్టప్ కంపెనీలు చూస్తున్నాయి. అలాగే ఫండింగ్ కొరత సమయంలో ఉన్న నిధులను సమర్థవంతంగా వినియోగించుకుని తమ వ్యాపారాలను దివాలా తీయకుండా తప్పించుకోవాలని, వాటిని దివాలా నుంచి కాపాడేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నాయని చెప్పడం అతిశయోక్తి అస్సలు కాదు. గత కొన్ని నెలలుగా భారతీయ స్టార్టప్ మార్కెట్లో తొలగింపుల సంఖ్య తగ్గినప్పటికీ, కొత్త ఉద్యోగాల ఆశలు కనిపించడం లేదు. 2023లో కూడా తొలగింపులు కొనసాగుతూనే ఉన్నాయి. 2023లో 49 స్టార్టప్‌లు దాదాపు 13వేల మంది ఉద్యోగులను తొలగించాయి. అనేక స్టార్టప్ కంపెనీలు ఉద్యోగుల తొలగింపులను చాలా నిశ్శబ్దంగా ఉంచుతున్నందున తొలగింపుల వాస్తవ లెక్కలు బయటకురావడంలేదు. ఈ క్రమంలో 2022-23లో అత్యధిక తొలగింపులను ఎదుర్కొంటున్న కంపెనీల జాబితాలో బైజూస్ అగ్రస్థానంలో ఉంది. మరింతకాలం ఈ తొలగింపులు కొనసాగుతాయా లేదా కొత్త ఉద్యోగుల ఆశలుచిగురిస్తాయా అనే విషయం రానున్న కాలంలో వచ్చే పెట్టుబడుల ప్రవాహంపై ఆధారపడి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.